సంపుటము–I
సమావేశము–I - 15వ శాసన సభ
నంబరు. 5

వెల : రూ. 18–00
18 జూన్, 2019
మంగళవారం (ఐదవ రోజు)
(శక సంవత్సరము–1941
జ్యేష్ఠ – 16)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | | పేజీ నం. |
|---|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ.గం.9.00 లకు) | .... | 01–01 |
| 2. | సంతాప తీర్మానాలు | .... | 01–01 |
| 3. | గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ | .... | 01–80 |
| 4. | గౌ.ఉపసభాపతి ఎన్నిక | .... | 80–92 |
| 5. | తీర్మానం ప్రతిపాదన (రాష్ట్రానికి ప్రత్యేక హోదాకి సంబంధించి) మరియు చర్చ | .... | 92–114 |
| 6. | గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం మరియు ప్రత్యేక హోదాకు సంబంధించి గౌ.ముఖ్యమంత్రిగారి సమాధానం మరియు సభచే ఆమోదం | .... | 114–141 |
| 7. | గౌ.సభాపతిచే గణాంకాల ప్రకటన | .... | 142–142 |
| 8. | సభ నిరవధిక వాయిదా(మ.3.26ని.లకు) | .... | 142–142 |

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| గౌరవ సభాపతి | : | శ్రీ తమ్మినేని సీతారాం |
| గౌరవ ఉప సభాపతి | : | శ్రీ కోన రఘుపతి |
| కార్యదర్శి(ఇన్‌చార్జ్) | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె.రాజకుమార్ |
| | | శ్రీమతి ఆర్.వనితారాణి |
| | | శ్రీమతి డా.వై.కామేశ్వరి |
| | | శ్రీ కె.వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి.జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| | | శ్రీమతి కె. భారతి |
| | | శ్రీమతి డి. విజయకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## వెలగపూడి,అమరావతి

## 15వ శాసనసభ, మొదటి సమావేశం

## మంగళవారం, 18వ తేది, జూన్ 2019

**(సభ ఉదయం గం. 9.00లకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

MR. SPEAKER: Now Condolence Motions.

01. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎం.సంజీవ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

02. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వై.ఎస్. వివేకానంద రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

03. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బి.సుబ్బారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

ఇందుకు సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు నిల్చొని మౌనం పాటిద్దాం.

( సభలోని సభ్యులందరూ వారి వారి స్థానాల్లో నిల్చొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు)

దయచేసి కూర్చోండి.

ఇప్పుడు గౌరవ గవర్నర్ గారి ప్రసంగంపై శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు ఉరఫ్ శ్రీ అవంతి శ్రీనివాస్‌గారు మాట్లాడతారు. ఇవాళ హౌస్‌లో మనకు heavy schedule ఉంది. ఉప సభాపతి గారి ఎన్నిక కూడా ఉంది. తరువాత Hon'ble Chief Minister would like to make a statement on the Floor of August House. దాని మీద మళ్లీ మనకు చర్చ ఉంటుంది. కాబట్టి కొద్దిగా సభ్యులు సమయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడవల్సిందిగా కోరుతున్నాను.

M.Srinivasa Rao garu, Minister for Tourism and Youth Services.

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) (భీమిలి): అధ్యక్షా, సభకు నమస్కారం. ముందుగా ఈ అవకాశం కల్పించిన మీకు హృదయపూర్వక నమస్కారాలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ఎన్నో ఆశలతో ఈ కొత్త అసెంబ్లీలో అడుగుపెట్టిన నూతన సభ్యులందరికీ మనస్ఫూర్తిగా నా అభినందనలు తెలియజేస్తున్నాను. మరి ఈరోజున గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైన నాకు మాట్లాడే అవకాశం కల్పించిన మీకు మరొకసారి నమస్కారాలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నేను గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా పనిచేశాను. మొన్న పార్లమెంట్ సభ్యుడిగా కూడా పనిచేశాను. ఇప్పుడు ఈ కొత్త రాష్ట్రంలో, ఈ కొత్త అసెంబ్లీలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసే అవకాశం నాకు రావడం, అటువంటి అవకాశం కల్పించిన శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారికి హృదయపూర్వక నమస్కారాలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈరోజున కొన్ని విషయాలు సభ ముందుంచాలి. మరి ఆనాడు రాష్ట్రం విడిపోతుందని చెప్పినప్పుడు సమైక్యాంధ్ర ఉద్యమంలో మొట్టమొదటిగా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన అధికార పార్టీ సభ్యుడిని నేను. ఐదు రోజులు ఆమరణ నిరాహారదీక్ష కూడా చేశాను. ఆనాడు రాష్ట్రం విడిపోయిన తరువాత రాష్ట్రానికి ఒక సీనియర్ నాయకుడు, అనుభవజ్ఞుడు అని అందరూ నమ్మినట్టుగానే నేను కూడా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని నమ్మడం, అలాగే ఆయనకు ప్రజలందరూ కూడా ఐదు సంవత్సరాల పాటు పాలించే అవకాశం వారికి కల్పించడం జరిగింది. కానీ, ప్రజలిచ్చిన అవకాశాన్ని ఏ మాత్రం కూడా సద్వినియోగపర్చుకోకుండా, నేను చెప్పిందే వేదం, ప్రజలు నేను చెప్పిందే నమ్ముతారు, నా వల్లనే ఎమ్మెల్యేలు, ఎం.పి.లందరూ ఎన్నికల్లో గెలిచారనే విధంగా వారు ప్రవర్తించి ఎవరి సలహాలు, సూచనలు తీసుకోకుండా ఒంటెద్దు పోకడలకుపోయి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు. వారు ఎప్పుడూ అమరావతి గురించి, అమరావతి గురించి అని చెబుతుంటారు. వారిని నేను కోరేదొకటే. ఇది ఎవరినీ విమర్శించడానికో, బాధ పెట్టడానికో కాదు. ఒక ఆత్మపరిశీలన...........

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యుడు శ్రీ వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ "సార్ ఇది క్లాసెస్ కాదు కదా!", గవర్నర్ స్పీచ్‌లో మాట్లాడకూడదు కదా!" అని అన్నారు)

గౌరవ సభ్యులకు తెలియజేసేది ఏమిటంటే, గవర్నర్ స్పీచ్‌లో ఏదైనా మాట్లాడవచ్చు. గవర్నర్ స్పీచ్‌లో no boundaries........

(సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, శ్రీనివాస రావు గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) : అధ్యక్షా, వారు అమరావతి, అమరావతి అని చెబుతుంటారు. వారు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. అమరావతి గురించి గొప్పగా చెప్పుకునే వారు మొన్న ఎలక్షన్స్‌లో రెండు సీట్లు ఎందుకు ఓడిపోయారో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి.

(ఆ సందర్భంగా సభ్యులు శ్రీ అవంతి శ్రీనివాస్ గారు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ గారి వైపు చూస్తూ "కొంచెం cool కాండి సార్, కూల్‌గా వినండి. Cool గా విని ఆత్మపరిశీలన చేసుకోండి, ఎందుకంటే ఐదు సంవత్సరాలు టైమ్ ఉంది" అని అన్నారు)

మిస్టర్ స్పీకర్: మీరు మాట్లాడండి శ్రీనివాస్ గారూ...........

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) : తరువాత వారు స్పెషల్ స్టేటస్ గురించి మాట్లాడుతుంటారు. ఈ స్పెషల్ స్టేటస్ అనేది ఇక్కడ మొట్టమొదటి నుంచి కూడా ఇద్దరు వ్యక్తులు రాష్ట్రంలో స్పెషల్ స్టేటస్ గురించి మాట్లాడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు అప్పుడు ప్రతిపక్షనాయకుడు. ఆయన మొట్టమొదటి నుంచి ఒకే మాట మీద ఉన్నారు. ప్రతిపక్షనాయకుడిగా ఉండి, ఆయన తరఫున ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు రాష్ట్రం నుంచి గెలిస్తే, అందులో ముగ్గురు పార్లమెంట్ సభ్యులను ఇంకా లోక్‌సభలో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయకముందే, అవసరం లేకపోయినా కూడా వాళ్లను తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించి, వారికి పార్టీ కండువాలు కప్పి, వారిని పార్టీలో ఉంచుకున్న మాట వాస్తవం.

(ఆ సందర్భంగా ప్రతిపక్ష సభ్యుడు శ్రీ కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ "రాయభారం మీరే చేశారు" అని అన్నారు)

నేనేమి చేయలేదు. అచ్చెన్నాయుడు గారు మీరు సైడ్ సెటైర్లు వేయవద్దు. మీరన్నా, మీ అన్నగారైన ఎర్రన్నాయుడు గారంటే నాకు చాలా గౌరవం. మీరు ఈ రన్నింగ్ కామెంట్రీని ఆపాలి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ ..........

MR.SPEAKER: No, Point of Order ఏమిటండి? Member is speaking, why you are disturbing? Let him complete............

(ఆ సందర్భంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు, శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ "సార్, గవర్నర్ ప్రసంగం పైన ఎవరైనా మాట్లాడవచ్చు గానీ, మంత్రి గారైన అవంతి శ్రీనివాస్ గారు మాట్లాడటమేమిటండి, మామీద చూపిస్తారు అవన్నీ" అని అన్నారు. )

Please......... Please............. Yes, Srinivas garu............

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) : (ఆ సందర్భంగా ప్రతిపక్ష పార్టీ సభ్యుల వైపు చూస్తూ ప్రసంగించసాగారు) అవంతి గారు ఏమి చేశారు? మీకు కొంచెం ఓర్పు, సహనం ఉండాలి. దయచేసి మాట్లాడేటప్పుడు రన్నింగ్ కామెంట్రీ ఆపండి.

("మాకు సహనం ఉంది, మీకు లేదు కాబట్టే ఆ మాటలు మాట్లాడుతున్నారు" అని ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.)

మిస్టర్ స్పీకర్: గౌరవ సభ్యులకు చెబుతున్నాను. ఎవరు పడితే వాళ్లు, వాళ్ల అభిప్రాయాలను యథేచ్ఛగా వ్యక్తీకరించడానికి అవకాశం ఉంటుంది. Please............

(ఆ సమయంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ "వాస్తవాలు చెప్పండి" అని అన్నారు)

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) : వాస్తవాలే చెబుతున్నాను. ఐదుగురు పార్లమెంట్ సభ్యులు ఉంటే, ఐదుగురు పార్లమెంట్ సభ్యులతో పోరాటం చేసి, ఇంకా వాళ్లకు 18 నెలలు పదవీ కాలం ఉన్నా కూడా ఆయన వాళ్లతో రాజీనామా చేయించిన మాట వాస్తవం కాదా అనే విషయం సభ్యులందరూ తెలుసుకోవాలి..

**9.10 AM**

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులచే వాస్తవాలు చెప్పమనండి అధ్యక్షా అంటూ అంతరాయం )

చెబుతున్నాను వినండి, మీకు 23 మంది శాసనసభ్యులను ప్రజలు ఇచ్చారు. అయినప్పటికీ మీకు ఓపిక లేకపోతే ఆ సంఖ్య కూడా ఇక రాదు. మాట్లాడుతున్నప్పటికీ వారికీ తెలుసు. నేను ఆ రాత్రి అరుణ్‌జైట్లీ గారు, సుజనా చౌదరి గారు ఇద్దరం దిల్లీలో స్టేట్‌మెంట్ ఇచ్చాము. మర్నాడు నేను విశాఖపట్నంలో నిరాహార దీక్షకు కూర్చున్నాను. అధికార పార్టీలో ఉండి కూడా అవసరం అయితే రాజీనామ చేస్తానన్నాను. ఎందుకంటే రాష్ట్ర ప్రయోజనాల కోసం, విశాఖ రైల్వేజోన్ కోసం, ప్రత్యేక హోదా కోసం నిరాహార దీక్షకు కూర్చున్న మాట వాస్తవమో కాదో సభ్యులు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ గారు, పిజివిఆర్ నాయుడు (గణబాబు) గారు ఉన్నారు, వారికి తెలుసు. నేను నిరాహారదీక్షకు కూర్చుంటే చంద్రబాబు నాయుడు గారు నామీద చాలా కోపగించుకున్నారు. మీరు రాజీనామ చేస్తే చెయ్యండి, ఉప ఎన్నికలు వస్తాయి, మీరు ఒక్కరే ఎంపీ అనుకుంటున్నారా అంటూ కోపగించుకున్నారు. తరువాత అదే పెద్దమనిషి ఆయన టర్న్ తీసుకుని ఒకసారి ప్యాకేజికి ఒప్పుకోవాలంటూ మమ్మల్ని బలవంతంగా ఒప్పించారు. ఒప్పుకుని ఎన్‌డీఏ నుండి వైదొలగిన తరువాత ప్యాకేజి వేస్ట్, హోదా కావాలి అని చెప్పారు.

అంటే ఒక రాష్ట్రాన్ని పరిపాలించే నాయకునికి.. రాజకీయాల్లో గెలుపు, ఓటమిలు వచ్చిపోతుంటాయి సర్వసాధారణమే. ఎవరూ శాశ్వతం కాదు. భారతదేశంలో ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి గారిని, రాష్ట్రంలో నందమూరి తారక రామారావు గారిని కూడా ప్రజలు ఓడించారు. ఒక Fair Politics, Winning Politics అని ఉంటాయి సార్. జగన్మోహన్‌రెడ్డి గారు గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఓడిపోయాము కదా అని వారు నమ్మిన సిద్ధాంతాన్ని వదలిపెట్టలేదు. 2014వ సంవత్సరంలో రాష్ట్రాన్ని అడ్డగోలుగా కాంగ్రెస్ పార్టీ విభజించింది, భూస్థాపితం చేయండి, భారతీయ జనతాపార్టీ న్యాయం చేస్తుంది గెలిపిద్దాం అని చంద్రబాబు నాయుడు గారు అన్నారు, ప్రజలు నమ్మి ఓట్లు వేశారు. మళ్లా అదే పెద్ద మనిషి 2019 వచ్చేసరికి కాంగ్రెస్ పార్టీలో కలుస్తున్నాము, భారతీయ జనతాపార్టీని భూ స్థాపితం చేయండి అంటూ మేమంతా ఉండగా ఈయన వెళ్లి రాహుల్ గాంధీ గారికి శాలువాలు కప్పడం వంటివి జరిగాయి. చాలా మంది, సభ్యులు బుచ్చయ్య చౌదరి గారిలాంటి ఎన్‌టీఆర్ అభిమానులు పైకి మాట్లాడలేక పోయినప్పటికీ అంతర్గత సమావేశాల్లో చాలా బాధపడ్డారు. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ స్థాపించబడిందే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ గారికి చంద్రబాబు నాయుడు రోజూ వెళ్లి శాలువాలు కప్పడం, తిరుపతి ప్రసాదం ఇవ్వడం, రోజూ కలవడం వంటివి, వారిని ప్రధానమంత్రిని చేయాలని ఆలోచించడం ఎవరికీ నచ్చలేదు. నచ్చకనే నేను ఆ పార్టీకి, పార్లమెంట్ సభ్యుత్వానికి ముందుగా రాజీనామ చేసి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచాను తప్ప వారి లాగా ఒక పార్టీ గుర్తు మీద గెలిచి మరొక పార్టీలోకి రాలేదన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నేను ఎప్పుడూ కూడా ప్రజా ప్రతినిధిగా శాసనసభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా మంత్రిగా పనిచేసినా నా వ్యక్తిగత స్వార్థం కోసమో, వ్యక్తిగత ప్రయోజనాల కోసమో పనిచేయలేదు. అది నా పద్ధతి కాదు. నేను చెప్పేది ఒకటే అధ్యక్షా, రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరం అని జగన్మోహన్ రెడ్డి గారు ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, నేడు అధికారపక్షంలో ఉన్నప్పుడు కూడా అదే చెబుతున్నారు. కానీ వారి చేతుల్లో మీడియా ఉందని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా "ప్రత్యేక హోదా" వదిలేశారని చెబుతున్నారు, అది చాలా పొరపాటు.

రెండవ విషయం ఏమనగా ఆనాడు నవరత్నాలు గురించి చెబితే చాలా మంది హేళన చేశారు. ఆయన రూ.1,000/- పెన్షన్ ఇచ్చారు సంతోషం. జగన్మోహన్ రెడ్డి గారు చాలా ఫెయిర్‌గా ఉంటారు కాబట్టి సంవత్సరం ముందుగానే నవరత్నాలు ప్రకటిస్తే ఆ నవరత్నాలను కాపీ కొట్టడం, ఆయన ఎన్నికలకు ముందుగా పింఛను సొమ్ము నెలకు రూ.2000/-లకు పెంచుతానంటే ఎన్నికల వరకు మరచిపోయిన ఆయన నేను కూడా రూ.2000/-లు ఇస్తానని పెంచడం జరిగింది. ఆయన రెండు

వేలు ఇస్తే జగన్మోహన్‌రెడ్డి గారు ఆగకుండా దశల వారీగా రూ.3000/-లకు పెంపుదల చేస్తున్నారు. దానిపై కూడా దశల వారీగా ఎలా పెంచుతారు అంటూ విమర్శలు చేస్తున్నారు.

నేను ఈసభ ద్వారా ఒకటే తెలియజేస్తున్నాను. ఈ ఐదు సంవత్సరాల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఒక వ్యక్తికి రూ.64,000/- ఇస్తే వైఎస్ఆర్ ప్రభుత్వం ఈ అయిదు సంవత్సరాల్లో రూ.1.64 లక్షలు ఇవ్వబోతుంది, అలాగే వయస్సు కూడా తగ్గించబోతుంది. నవరత్నాలే కాదు ఎన్నికల ప్రణాళికలో మొన్న జగన్మోహన్‌రెడ్డి గారు ఏమి పెట్టారో అవి చేస్తారు. చాలా మంది రాజకీయ నాయకులు మైండ్‌తో పనిచేస్తుంటారు కాని చాలా తక్కువ మంది హృదయంతో పనిచేస్తుంటారు. నేను 1989 నుండి చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను. వారు శ్రీ మర్రి చెన్నారెడ్డి, శ్రీ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి గారి నుండి చూస్తున్నాను. కాని చాలా మంది చెబుతుంటారు మాకు పెద్ద అనుభవం, వయస్సు ఉందని చెబుతుంటారు. అనుభవం, వయస్సు కాదు కావాల్సింది. పరిపాలించే నాయకునికి పెద్ద హృదయం కావాలి. జగన్మోహన్‌రెడ్డిగారి గురించి ఏవైతే చెప్పారో అవి పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడీ వర్కర్స్ జీతాలు పెంపకం కావచ్చు, ఎన్నికల ప్రణాళికలో చెప్పినవన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తారనడంలో ఎటువంటి సందేహం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మాలో కొందరు సీనియర్ నాయకులు ఎన్నికల ప్రణాళికలోని అంశాలన్నీ అమలు చేసే విషయమై సందేహం వ్యక్తం చేయగా ఇబ్బందులు తలెత్తినా ఫర్వాలేదు అన్నారు మా నాయకుడు. పేద ప్రజలకు ఇప్పటికీ గుర్తుండే నాయకులు దివంగత నేత డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు, ఆ తరహాలోనే మళ్లా నేను పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రిని అయ్యాను తప్ప, డబ్బున్న వారిని ఇంకా డబ్బున్న వారిని చేయడానికి, పేద వారిని ఇంకా పేద వారిని చేయడానికి కాదు అని అన్నారు మా నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారు. ఈనాడు చాలా గ్రామాలు నిర్లక్ష్యానికి గురి కాబడి ఉన్నాయి. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడం, అలాగే నిరుద్యోగ యువతకు గ్రామ వాలంటీర్స్‌గా నియమించడం, పార్టీలతో నిమిత్తం లేకుండా అర్హతలు కలిగిన వారిని వాలంటీర్స్‌గా నియమించడం జరుగుతుంది.

మనది వ్యవసాయక రాష్ట్రం. గౌరవ సభ్యులు మాట్లాడుతూ గవర్నర్ గారి ప్రసంగంలో పారిశ్రామిక విధానం గురించి చెప్పలేదని మాట్లాడారు. ఎక్కడా కూడా ఈ ప్రభుత్వం పారిశ్రామిక విధానానికి వ్యతిరేకం కాదు. అధ్యక్షా, తమరు కూడా కోస్తా జిల్లాలకు చెందిన వారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం వెనుకబడిన జిల్లాలు. ఉపాధి నిమిత్తం చాలా మంది వలసలు

వెళుతుంటారు. గతంలో ఆ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించాలంటే మా శాసనసభ్యులపై, పార్లమెంట్ సభ్యులపై చాలా సార్లు చంద్రబాబు నాయుడు గారు కోపం చెందారు. కానీ పరిశ్రమలకు వ్యతిరేకం కాదు, పరిశ్రమలను తీసుకొస్తాం, పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జగన్మోహన్‌రెడ్డి గారు చెప్పారు. అమరావతి నిర్మాణం ఆపేస్తామనేది, పరిశ్రమలు స్థాపించము అనేవి చెడు ప్రచారం అని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మరొక ముఖ్యమైన విషయం పోలవరం ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు విషయంలో వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. పోలవరం ప్రాజెక్టు మా కల, సోమవారం పోలవారం చేశామన్నారు. మరి అంతగా చేసినప్పుడు రాష్ట్రం అంతటా కాకపోయినా పోలవరం ప్రాంత ప్రజలు ఎందుకు నమ్మలేదు. అక్కడ స్థానిక శాసనసభ్యులు ఎందుకు గెలవలేదు అన్న విషయాన్ని ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. నేను విమర్శించడం లేదు, దయచేసి ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి. రాజకీయాల్లో ఓడిపోతుంటాము, గెలుస్తుంటాము నేను ఎవరినీ కించపర్చడానికి మాట్లాడటం లేదు. నేను ఎవరినీ బాధపెట్టడానికి కాదు, నేను దేవుడును నమ్మే వ్యక్తిని. నామీద ఓటమి చెందిన వ్యక్తి కూడా బాగుండాలని కోరుకునే మనసున్న వ్యక్తిని నేను. ఆ విషయాలన్నీ వారికి తెలుసు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తామని చెప్పింది. పోలవరం ప్రాజెక్టు కాలువల నిర్మాణ పనులు 90శాతం రాజశేఖరరెడ్డి గారి పాలనలో పూర్తయ్యాయి. తోటపల్లి ప్రాజెక్టు కూడా పూర్తి చేశారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రారంభించారు సంతోషం. ఎందుకంటే పరిపాలన అనేది కొనసాగుతుంటుంది కాబట్టి. కాని రాజశేఖరరెడ్డి గారి పరిపాలనలో ప్రాజక్టుల నిర్మాణంపై జలయజ్ఞం కాదు ధనయజ్ఞం అంటూ విమర్శలు చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఎంత అవినీతి జరిగిందనే విషయాన్ని ఈ ప్రభుత్వం కమిటీ వేసి నిగ్గు తేల్చబోతుంది. దానిని ఫేస్ చేయడానికి వారు సిద్ధంగా ఉండాలని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం "అమ్మ ఒడి" పథకం తీసుకు వస్తే దానిని కూడా విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వంలో చూస్తే ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడ్డాయో మనం చూశాం. ఎన్ని ప్రైవేట్ స్కూల్స్, కాలేజెస్ ఉన్నప్పటికీ కూడా ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలు బాగుండాలని కోరుకునే వ్యక్తిని. ఎందుకంటే మా ఊరిలో స్కూలు లేకపోతే రోజూ ఐదు కిలోమీటర్లు నడచిపోయి చదువుకున్న వ్యక్తిని గనుక. ఇప్పటికీ 50 శాతం మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోగలరు, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పరిస్థితుల్లో లేరు. ఈరోజు భగవంతుడు మనకు ప్రజాప్రతినిధులుగా పనిచేసే అవకాశం ఇచ్చారు.

మన లక్ష్యం ఏమంటే మనందరం ప్రభుత్వ పాఠశాల విద్యను ప్రోత్సహించాల్సిన అవసరం, బాధ్యత మనందరిపై ఉంది.

**9.20AM**

మరి ఆ సందర్భంలోనే గతంలో నేను భీమిలి ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు నా సొంత డబ్బులు సంవత్సరానికి రూ.6 లక్షలు ఖర్చుపెట్టి గవర్నమెంట్ స్కూల్స్‌కు స్టడీ మెటీరియల్‌ను కొనుక్కొచ్చి 50శాతం రిజల్ట్ ఉన్న స్కూల్స్‌ను 80శాతం రిజల్ట్‌కు ఎమ్మెల్యేగా 5 సంవత్సరాలు పూర్తయ్యేవరకు తీసుకొచ్చిన మాట వాస్తవం. కావాలంటే భీమిలిలో ఎంక్వైరీ చేసుకోండి. మరి అలాంటి పథకాన్ని ఈరోజున వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు సంవత్సరానికి రూ.15,000లు తల్లుల అకౌంట్‌లో వేస్తానని చెప్పారు. మనం బాల కార్మికులను చూస్తున్నాం. మనం ఏ హోటల్‌కు వెళ్లినా, డాబాలకు వెళ్లినా చిన్న చిన్న పిల్లలు పనిచేస్తూ ఉంటారు. వాళ్ల కోసం ఈ "అమ్మ ఒడి" పథకం పెట్టారు. దానిని కూడా ప్రైవేటు స్కూల్స్ అని వారు (ప్రతిపక్షం) విమర్శిస్తున్నారు. మా ఎడ్యుకేషన్ మినిష్టరుగారు దానికి ఒకటే సమాధానం చెప్పారు. "మీరు అన్ని స్కూల్స్ ఫొటోలు తీపించండి. ఈరోజున 2019లో స్కూల్స్ ఎలా ఉన్నాయి, 2024కు ఎలా ఉంటాయి. ఆ స్కూల్స్‌కు మౌలికవసతులు ఏమి కావాలి, టీచర్స్ ఎంతమంది కావాలి, సదుపాయాలు ఏమి కావాలి, అవన్నీ కూడా అభివృద్ధి చేద్దాం. అలాగే అన్నింటిలో కూడా ఇంగ్లీషు మీడియం స్కూల్స్ పెట్టండి, అప్పుడు ఈ పిల్లలు ఎందుకు చేరరో నేను చూస్తాను" అని చెప్పారు. అలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్నందున ఈరోజు మనం చూస్తున్నాము. అధ్యక్షా, ఉత్తరాంధ్ర కావచ్చు, రాయలసీమ కావచ్చు, వెనుకబడిన జిల్లాలు. మనం కేంద్రంతో ప్యాకేజీ గురించి అడుగుతున్నాం. ఇవన్నీ కూడా తాత్కాలికం. కానీ ఏ సమాజం అయినా అభివృద్ధి చెందాలీ అంటే విద్య ద్వారానే అభివృద్ధి చెందుతుంది. అది గొప్పగా, బలంగా నమ్మిన నాయకుడు వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు. కాబట్టి ఈ "అమ్మ ఒడి" పథకం పెట్టి చదువుకునే పిల్లలందరికీ కూడా తమ తల్లుల అకౌంట్‌లో సంవత్సరానికి రూ.15,000లు వేస్తానన్నారు. తప్పనిసరిగా దీనిని అందరూ కూడా హర్షించాలి. ఎందుకంటే చదువుతోనే ఈ సమాజం ముందుకు వెళ్తుందని బలంగా నమ్మే వ్యక్తిని నేను. తప్పనిసరిగా ఈ పథకం చాలా గొప్ప పథకం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ. మనం చూస్తున్నాం. శ్రీకాకుళం నుంచి మీ దగ్గరకూ వస్తుంటారు, మా దగ్గరకు కూడా వస్తుంటారు. మనకు ఏంటంటే ఇప్పుడు ఇవన్నీ కూడా, సంక్షేమ పథకాలు గాని, అభివృద్ధి పథకాలు అన్నీ కూడా టెక్నాలజీ పుణ్యమా అని ఆన్‌లైన్ ద్వారా అయిపోయాయి. మనదగ్గరకు వచ్చేవి రెండే కేసులు. ఒకటి, హాస్పిటల్‌లో రికమెండేషన్, రెండవది

ఏదైనా గొడవలు అయితే పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేయమని. వాళ్లను చూసినప్పుడు చాలా బాధేస్తుంటుంది. ఒక కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసుకోవాలన్నా, ఒక పెద్ద జబ్బు వచ్చినా, వాళ్లు హాస్పిటల్‌లో వైద్యం చేయించుకోలేని పరిస్థితి. మరి మహానుభావుడు ఆయన స్వతహాగా డాక్టరు కాబట్టి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పెట్టడం, కొన్ని లక్షల మందికి ప్రాణదానం చేసిన వ్యక్తి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు. ఆయనకు పేరు వస్తాదని ఆ పథకాన్ని గత 5 సంవత్సరాలు నిర్వీర్యం చేశారు. నేను ఒకటే కోరుతున్నాను. పేద ప్రజలకు ఉపయోగపడే పథకాన్ని ఎవరు పెట్టినా దాన్ని మనం ప్రజాప్రతినిధులుగా హర్షించాలి, స్వాగతించాలి. మళ్లీ ఈరోజున జగన్మోహన్‌రెడ్డిగారు ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చారు. ఈరోజుకి కూడా చాలా మంది ఇండ్లల్లో రాజశేఖరరెడ్డిగారి ఫొటో ఉందంటే దానికి కారణం ఆరోగ్యశ్రీ పథకమే. మరి దేశంలోనే ఒక ఆదర్శవంతమైన పథకం ఈ ఆరోగ్యశ్రీ పథకం. రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి దానిని మళ్లీ ఈరోజున ఈ ప్రభుత్వం తీసుకురాబోతుందని మీకు సభ ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే కిడ్నీ రోగులకు కూడా నెలకు రూ.10,000లు పింఛను ఇవ్వడమంటే మామూలు విషయం కాదు. మీకు తెలుసు, శ్రీకాకుళం జిల్లాలో కొన్ని వేల మంది కిడ్నీ బాధితులు ఉన్నారు. వారందరికీ కూడా ఇది ఎంతో ఉపయోగపడే పథకం.

ఇక సామాజిక సమీకరణాలు ఒకసారి మనం చూసుకుంటే ఈరోజున వాళ్లకు (ప్రతిపక్షం) అర్థం కావడం లేదు. కొంతమంది అంటారు. 151 సీట్లు వచ్చాయంటే EVMs tampering చేశారని అంటారు. మరి EVMs tampering చేస్తే ఆ 23మంది ప్రతిపక్ష సభ్యులు ఎలా గెలిచారు అధ్యక్షా? అంటే వీళ్లు కూడా EVMs tampering చేసి గెలిచారా? నేను అనేది ఒకటే. గెలిచినా, ఓడినా మనం ఎప్పుడూ కూడా నిజాయితీ... మనం అక్కడ "సత్యమేవ జయతే" అని పెట్టుకున్నాము అధ్యక్షా. Truth remains for our. నేను చెప్పేది ఒకటే.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వాసుపల్లి గణేశ్‌కుమార్‌గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

తప్పనిసరిగా వాళ్లు (ప్రతిపక్షం) ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఈరోజున జగన్మోహన్‌రెడ్డిగారికి అంత పెద్ద మెజార్టీ రావడానికి కారణం, గత 5 సంవత్సరాల్లో చాలా సామాజికవర్గాలు అభద్రతా భావానికి లోనైన మాట వాస్తవం. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఈ రాష్ట్రంలో మనకు భద్రత లేదు, సెక్యూరిటీ లేదు, కొన్ని వర్గాలకే ముఖ్యమంత్రిగారు ప్రయోజనాలు చేకూరుస్తున్నారనే అభద్రతాభావం లోనవ్వబట్టే ఆ వర్గాలన్నీ

కూడా గంపగుత్తగా మన రాజశేఖరరెడ్డి గారి తనయుడు జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగారు అయితేనే ఈ వర్గాలకు మేలు జరుగుతుందని, ఆయన ఈరోజు 151 సీట్లు, 86శాతం ఎమ్మెల్యేలుగా గెలిపొందారంటే దేశంలో చరిత్ర. ఎందుకు గెలిపించారో అది ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇంకా మనం ఊకదంపుడు ఉపన్యాసాలు, చంద్రబాబునాయుడుగారిని మెప్పించడానికి ఇవన్నీ కూడా అనవసరం అని తెలియజేసుకుంటూ, మరి దానికి ఆయనకు గుర్తుగా వారేం చేశారు, వారి సామాజికవర్గంలో 51మంది ఎమ్మెల్యేలు గెలిస్తే వాళ్లకు ఒక నాలుగు మంత్రి పదవులు ఇచ్చారు. కానీ ఇప్పుడు, మన రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఒక బడుగు, బలహీనవర్గాలకు, బీసీలకు, ఎస్సీలకు 5 మంత్రి పదవులు, ఒక హోం మినిష్టరు ఇచ్చారు. అలాగే ఎస్సీలకు ఒక డెప్యూటీ సిఎం, ఎస్టీలకు ఒక గిరిజన మహిళకు డెప్యూటీ సిఎం, మైనార్టీలకు డెప్యూటీ సిఎం ఇచ్చారు. మరి గత 5 సంవత్సరాల్లో మనం (ప్రస్తుత ప్రతిపక్షం) ఎందుకు ఇవ్వలేకపోయాం అనేది ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు.

అలాగే గతంలో కాపులకు కూడా సంవత్సరానికి రూ.1,000కోట్లు ఇస్తామన్నారు. అది ఇవ్వకుండా శ్రీ ముద్రగడ పద్మనాభం గారు ఉద్యమం చేసిన తర్వాత అప్పుడు కాపు కార్పోరేషన్ వేసి రూ.2,000కోట్లు ఇచ్చారు. అదే జగన్మోహన్‌రెడ్డి గారు కాపులకు రూ.10,000 కోట్లు ఇస్తానని చెప్పారు. అంటే జగన్మోహన్‌రెడ్డిగారు ఆలోచిస్తున్నది ఆయన కోసమో, ఆయన కుటుంబం కోసమో, ఆయన సామాజికవర్గం కోసమో కాకుండా ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ఆయన ఆలోచిస్తున్నారు. ఎంత గొప్ప మనసు అంటే అధ్యక్షా, పాపం చంద్రబాబునాయుడుగారు మొన్న సంతోషంగా నిద్ర పోయి ఉంటారు. మీ ఎమ్మెల్యేలు వచ్చినా కూడా తీసుకోను అని అసెంబ్లీలో చెప్పిన దమ్మున్న ఏకైక నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఆయన పొజిషన్‌లో చంద్రబాబునాయుడుగారు ఉంటే తెల్లారే, ఎంతమంది వస్తారో తీసుకోండి. ఆ పార్టీని భూస్థాపితం చేయండీ అని చెప్పే వ్యక్తి ఆయన. కాబట్టి ఇప్పుడైనా మీరు హర్షించండి. ఈరోజున ఎవరైనా సరే, సొసైటీలో ప్రతిపక్షం ఉండాలి. అధ్యక్షా ప్రకృతి అనేది.. ఎప్పుడూ కూడా పోజిటివ్, నెగిటివ్ అని రెండు ఉంటాయి. అది ప్రకృతి ధర్మం. అపోజిషన్ లేకుండా కూడా మనం చేయలేము. వీరు లేకపోతే ఇంకొకరు వస్తారు, ఇంకొకళ్లు లేకపోతే ఇంకొకళ్లు వస్తారు. అది మన భ్రమ. చాలాసార్లు మాజీ ముఖ్యమంత్రిగారికి చెప్పాను. ఇక్కడ హౌస్‌లో మాట్లాడటం కాదు, పార్లమెంటరీ పార్టీ మీటింగ్‌లో కూడా ఇదేరకంగా ఆయనకు నేను చెప్పాను.

అధ్యక్షా, అలాగే ఎడ్యుకేషన్ గురించి చూసుకుంటే, దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఎప్పుడూ కూడా ప్రైవేటు స్కూల్స్ గాని, కాలేజీలు గాని, యూనివర్సిటీలను గాని encourage చేయలేదు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో చాలా ప్రభుత్వ యూనివర్సిటీలు పెట్టించారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పెట్టించారు. ఈయన (మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని ఉద్దేశించి) ఎప్పుడు వచ్చినా కూడా ఎవరైనా సూటు బూటు వేసుకురావడం, సింగపూర్ నుంచి వచ్చారని చెప్పటం, ఒక లాప్‌టాప్ ప్రెజెంటేషన్. అందరికీ కొన్ని వేల ఎకరాల భూమి ఇచ్చారు. ప్రైవేటు యూనివర్సిటీలు, SRM అంట, అదంట ఇదంట, వాళ్లందరికీ కూడా వాళ్లకు మన భూమి ఇవ్వటం, మన పిల్లలనేమో అక్కడ చేర్పించటం, మన డబ్బులన్నీ తీసుకెళ్లి ఆ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టటం.

(ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వాసుపల్లి గణేశ్‌కుమార్ తన స్థానం వద్ద నిలబడి తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

మీకు అవకాశం వస్తుంది, అప్పుడు మాట్లాడండి. పార్లమెంటరీ పార్టీ మీటింగ్ గురించి చెబుతాను.

(బెల్స్)

మిస్టర్ స్పీకర్ః గణేశ్‌గారూ, మీ పార్టీకి కూడా అవకాశం వస్తుంది.

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్)ః అప్పుడు చెప్పండి. You are an educated person. Please present yourself.

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం శ్రీనివాసరావుగారూ. గణేశ్‌గారూ, మీకు అవకాశం వస్తే మీ పార్టీ వాళ్లు మీకు అవకాశం ఇస్తే మీరు మాట్లాడండి. లేదూ అనుకుంటే మీ పార్టీ తరఫున ఎవరు మాట్లాడతారో వాళ్ల ద్వారా మీకున్న అభిప్రాయాలను వాళ్లకు పాస్‌ఆన్ చేయండి. They will speak about all these things. కానీ మధ్యలో ఒక గౌరవ సభ్యులు మాట్లాడుతున్నప్పుడు మీరు క్రాస్ టాకింగ్, interruption అన్నది మాత్రం మంచిది కాదు. అనవసరంగా సభ disorder లోకి వెళ్తుంది. గణేశ్‌గారూ, తర్వాత మీ మాటల్లో మీరు అది ఖండించండి. గౌరవ సభ్యులు మాట్లాడుతున్నప్పుడు వెంటవెంటనే స్పందించాలని మీరు అనుకోకండి. మీరు అన్ని పాయింట్లు నోట్ చేసుకోండి, ఆయన మాట్లాడేది ఏదైతే రిలవెంట్‌గా లేదు అని మీరు అనుకుంటున్నారో అది మీరు నోట్ చేసుకొని మీకు వచ్చిన అవకాశంలో మీరు మాట్లాడండి. అంతేగానీ గౌరవ సభ్యులు మాట్లాడుతున్నప్పుడు ఇంటరప్షన్

అనేది ఎట్టి పరిస్థితిలో కూడా అలా చేయను. దయచేసి కూర్చోండి. నేను మీకు అవకాశం ఇస్తాను, అప్పుడు మీరు మాట్లాండి. Please, don't interrupt.. శ్రీనివాసరావుగారూ మాట్లాడండి.

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) (భీమిలి)ః అధ్యక్షా, అలాగే హౌసింగ్. ఇప్పటికీ కూడా దేశంలో ఒక రికార్డు. ముఖ్యమంత్రిగా రాజశేఖరరెడ్డిగారు ఉన్నంత కాలంలో ఒక 25 లక్షల ఇండ్లు కట్టించిన ఘనత ఆయనది. ఆయన తర్వాత మళ్లీ ఈ 5 సంవత్సరాలు అలా కాలయాపన చేసుకుంటూ వచ్చి మొన్న ఎన్నికలకు ముందు డీడీలు ఇవ్వండి, ఇండ్లు కట్టిస్తామని చెప్పారు. నేను చెప్పేది ఒకటే. ఈరోజున ఇల్లు లేని పేదవాడికి ఇల్లు కట్టించాలని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. తప్పనిసరిగా రేపు రాబోయే 5 సంవత్సరాల్లో కూడా 25 లక్షల ఇండ్లు కట్టిస్తామని మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏంటంటే చాలాచోట్ల, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ప్రభుత్వ భూములు ఉండవు. లేనిచోట అవసరమైతే ప్రైవేటు ల్యాండ్ అయినా సరే కొని పేదవారికి ఇండ్లు కట్టిస్తామని చెప్పిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు. తప్పనిసరిగా ఇండ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలియజేస్తున్నాను.

అలాగే ఇంత అనుభవం ఉంది అని చెప్పుకున్న నాయకులు ఈ ఆర్.టి.సి. సమస్యను పరిష్కారం చేయలేకపోయారు. ఆర్.టి.సి. సమస్య అనేది కొన్ని దశాబ్ధాలుగా ఉంది. ఎ.పి.ఎస్. ఆర్.టి.సి.ని ప్రభుత్వంలో మెర్జ్ చేయాలని వెంటనే కమిటీ వేయటం, ఆనాడు పాదయాత్రలో ఆయన ఏమైతే చెప్పారో అదే చిత్తశుద్ధితో తప్పనిసరిగా ఎ.పి.ఎస్. ఆర్.టి.సి.ని ప్రభుత్వంలో మెర్జ్ చేస్తాం, ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. ఎంప్లాయిస్‌ని కూడా ఆదుకుంటామని తెలియజేసుకుంటూ, అలాగే ఉద్యోగులకు కూడా మధ్యంతర భృతి 27శాతం, మొన్న ఉద్యోగులంతా కూడా గంపగుత్తగా జగన్మోహన్‌రెడ్డిగారికి ఓట్లు వేశారు. తప్పనిసరిగా ప్రతీ ఉద్యోగస్తున్ని కూడా ఆదుకునే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా నేను చెప్పేది ఒకటే. ఈ సభలో కొన్ని సంప్రదాయాలు ఉన్నాయి. మనందరం కూడా చదువుకున్నవాళ్లం, దేవున్ని నమ్మేవాళ్లం. నేను కోరేది ఒకటే. జగన్మోహన్‌రెడ్డిగారు గాని, మా మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గాని ఏదైనా సమస్య తెలుగుదేశం గురించి ఎత్తితే వాళ్లు (ప్రతిపక్షం) ప్రతీసారి రాజశేఖరరెడ్డిగారి గురించి ఎత్తుతున్నారు. నేను అనేది ఒకటే. మేము ఎన్.టి. రామారావుగారి గురించి ఎత్తం, వాళ్లు రాజశేఖరరెడ్డిగారి గురించి ఎత్తొద్దు. రాజశేఖరరెడ్డిగారు అజేయుడు. ఆయన ఎప్పుడూ కూడా ఎన్నికల్లో ఓడిపోలేదు. ముఖ్యమంత్రిగా ఉంటూనే ప్రమాదవశాత్తు ఆయన హెలికాప్టర్

ప్రమాదంలో చనిపోయారు. అలానే ఎన్.టి. రామారావుగారు కూడా ఎప్పుడూ ముఖ్యమంత్రిగా ఉంటూనే, ఆయనకు వెన్నుపోటు పొడవడం వల్ల ఆయన చనిపోయారు. కాబట్టి చనిపోయిన వాళ్ల గురించి ఈ సభలో మనం మాట్లాడకుండా, దూషించకుండా, ఎందుకంటే వాళ్లు వచ్చి ఇక్కడ సమాధానం చెప్పలేరు. ఇక్కడ జగన్మోహన్‌రెడ్డిగారు ఉన్నారు, వారు (ప్రతిపక్షం) ఉన్నారు, కాబట్టి మనం, మన విషయాలు మాట్లాడదాం. కానీ పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడితే 1967, 1978, మనం పుట్టకముందు నుంచీ మాట్లాడటం, కొన్ని అవాస్తవాలు కూడా మాట్లాడటం.... బుచ్చయ్యచౌదరిగారు మొన్న చెబుతున్నారు. ఆయన ఒకసారి చూసుకోవాలి. రాజశేఖరరెడ్డిగారు 1978లో పార్టీ మారలేదు. ఆ పార్టీ కాంగ్రెస్ (ఐ)లో మెర్జ్ అయింది.

**9.30 AM**

ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్ పార్టీలో మెర్జ్ అయినట్టే రాజశేఖర్ రెడ్డి గారు గెలిచిన "రెడ్డి-కాంగ్రెస్ పార్టీ" కాంగ్రెస్(ఐ)లో మెర్జ్ అయ్యింది. దాన్ని సభలో తప్పుదోవ పట్టించేవిధంగా, రాజశేఖరరెడ్డి గారు పార్టీ మారారని చెబుతున్నారు. అది అవాస్తవం.

(బెల్)

మిస్టర్ స్పీకర్ : మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్)ః ఇప్పటికైన మనమందరం కూడా... రాబోయే ఐదు సంవత్సరాల్లో మా ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ఉంది. అవినీతి రహిత పరిపాలనను అందచేస్తారని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

(బెల్)

సర్పంచ్ కావచ్చు, ఎంపీటీసీ కావచ్చు, ఎమ్మెల్యే కావచ్చు, ఎంపీ కావచ్చు, మినిష్టర్ కావచ్చు, ఎవ్వరైనా అవినీతి చేస్తే పీకిపారేస్తానని మా ముఖ్యమంత్రి గారు చెప్పారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎటువంటి పరిపాలనను కోరుకుంటున్నారో, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండేవిధంగా ఈ పరిపాలన సాగుతుంది. దానికి చాలామంది ప్రతిపక్ష నాయకులు, కరణం బలరాం గారు, బుచ్చయ్య చౌదరి గారు, సీనియర్స్ ఉన్నారు.

(బెల్)

మీ (ప్రతిపక్షం) విలువైన సలహాలు, సూచనలు ఇవ్వండి, కుర్రోళ్లలాగా ఆవేశ పడొద్దని హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి : (మైక్ లేకుండా) అధ్యక్షా, నా గురించి, నా పేరును సభ్యులు ప్రస్తావించారు, ఒక పాయింట్‌ను రైజ్ చేశారు, దానికి క్లారిటీ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ : చౌదరి గారు, దీనిపై మాట్లాడడానికి మీరు మీ పేరు ఇచ్చారు, అప్పుడు మాట్లాడండి. Please sit down.

శ్రీ రాపాక వరప్రసాద రావు (రాజోలు): గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం కలుగజేసిన మీకు ధన్యవాదాలు అధ్యక్షా. గవర్నర్ గారి ప్రసంగంలో అనేక కార్యక్రమాలు ప్రభుత్వం అమలుచేసే, అమలుచేయబోయే కార్యక్రమాలు కూడా చాలా ప్రకటించడం జరిగింది. ఇవన్నీ కూడా పేదవాడికి ఉపయోగపడేవిధంగా ఉన్నాయి. ఇవన్నీ సమర్థవంతంగా అమలుజరిపినట్లైతే పేదవాడికి చాలా ఉపయోగం జరుగుతుంది.

అదేవిధంగా కొన్ని పథకాలున్నాయి. ప్రభుత్వ స్కూల్స్‌ల్లో చూసినట్లైతే ఎనిమిది, పదిమంది పిల్లలు ఉండే పరిస్థితులున్నాయి. స్కూల్స్ మూసివేసే పరిస్థితులు వచ్చాయి. పాదయాత్రలో గమనించిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఇటువంటి పరిస్థితులు చూసి, వాటిని చక్కదిద్దాలనే ఆలోచనతో 'అమ్మఒడి' కార్యక్రమాన్ని పెట్టి, ఒక్కొక్క బిడ్డ చదువుకోడానికి వెళితే వారికి రూ.15,000 రాబోయే రిపబ్లిక్ డే నాడు ఇచ్చే నిర్ణయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుకునే పిల్లల సంఖ్య పెరుగుతుంది. అలాగే ప్రభుత్వ స్కూల్స్‌ల్లో పేదపిల్లలు ఉన్నారంటే ఇవాళ కాన్వెంట్‌లో చదివించుకోలేని పరిస్థితులున్నాయి. కానీ ఆ స్కూల్స్ మూసేస్తే ఐదారు కిలోమీటర్లు నడిచి వేరే స్కూల్స్‌కు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. ఈనాడు ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల ఆ స్కూల్స్ మూయకపోవడంతో పిల్లలందరూ చదువుకొనే అవకాశం వస్తుంది.

ఇందులో (గవర్నర్ గారి ప్రసంగం) ప్రస్తావించిన విషయాలు కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రి గారి గురించి చెప్పాలంటే మంత్రివర్గ కూర్పు బాగా చేశారు. సుమారు అరవై శాతం బడుగు బలహీనవర్గాలకు మంత్రిపదవులు కేటాయించడం జరిగింది. సాధారణంగా ఏ సామాజికవర్గం వాళ్లు అధికారంలోవుంటే ఆ సామాజికవర్గం వాళ్లు మాత్రమే ఎక్కువ పదవుల్లో ఉండే పరిస్థితి ఉండేది. దానికి

విరుద్ధంగా ఈరోజున ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని బడుగు, బలహీనవర్గాలకు అరవై శాతం మంత్రిపదవులు ఇవ్వడం జరిగింది. అలాగే ఎస్సీ వర్గానికి చెందినవారికి ఐదు మంత్రిపదవులు, అందులో ముఖ్యమైన హోంశాఖను ఎస్సీ మహిళకు కేటాయించడం నిజంగా ముఖ్యమంత్రి గారిని అభినందించాలి. ఆనాడు రాజశేఖరరెడ్డి గారు ఒక మహిళను శ్రీమతి సబిత ఇంద్రారెడ్డి గారిని హోంమంత్రిగా ఆయన కేబినెట్‌లో తీసుకోవడం జరిగింది. ఈనాడు జగన్‌మోహన్‌రెడ్డిగారు ఒక అడుగు ముందుకు వేసి ఎస్సీ మహిళకు హోం శాఖను అప్పగించడం జరిగింది. దానికి మా ఎస్సీల తరఫునుంచి ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.

అదేవిధంగా ఎస్సీలపైన చాలా దాడులు జరుగుతున్నాయి. ఇప్పుడైతే అందరూ చదువుకున్న వ్యక్తులు.. పూర్వం జరిగేటటువంటి పరిస్థితులు కొద్దిగా మారాయి. అయినప్పటికీ కూడా అక్కడక్కడ అనాగరికంగా కొన్ని దాడులు చేయడం జరుగుతోంది. దానిని అరికట్టడానికి ఎస్సీ మహిళకు హోం మంత్రి పదవి ఇవ్వడంతో కొంత మేలు జరుగుతుందని ఆశిస్తున్నాను.

అలాగే హౌసింగ్ విషయంలో చూసినట్లైతే ఇల్లులేని పేదవారు ఎంతోమంది ఉన్నారు. గతంలో 2004కు ముందు ఇంటిలోన్స్ ఇస్తుంటే.. నియోజకవర్గానికి వెయ్యి ఇళ్లు కేటాయిస్తే అందులో ఎస్సీలకు యాభై శాతం, మిగతా యాభై శాతం బీసీలతోపాటు కలిపి అన్ని వర్గాలకు కేటాయించేవారు. బీసీ గానీ, ఓసీ గానీ ఒక ఇల్లు నిర్మించుకోవాలంటే చాలా కష్టమైన పరిస్థితులు ఉండేవి. లోన్స్ ఇచ్చే పరిస్థితులు ఉండేవికావు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన యాభై శాతం ఇళ్లు నిర్మించుకొనే పరిస్థితులు ఉండేవి కావు. ఒకరిపై ఉండే హౌసింగ్ లోన్స్ వేరేవాళ్లకు ఇచ్చే అవకాశం లేదు. అటువంటి సమయంలో 2004లో రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరువాత, కులాలతో సంబంధం లేకుండా ప్రతిపేదవాడు ఇల్లు కట్టుకునేవిధంగా, అడిగిన వారందరికీ, పార్టీలతో సంబంధం లేకుండా, తెలుగుదేశం పార్టీ కానీ, ఏ పార్టీ అయిన గానీ అందరూ ఇళ్లు కట్టుకునేవిధంగా ఒక నిర్ణయం తీసుకుని అభివృద్ధి చేయడం జరిగింది.

నేను 2009లో రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీలో శాసనసభ్యుడిగా మొదటిసారి ఎన్నిక కావడం జరిగింది. ఆ ఐదు సంవత్సరాల్లో హౌస్‌లోన్స్ అడిగిన వెంటనే, ఒక పార్టీ కానీ, ఎవరైనా కానీ ఇల్లు కట్టుకునే పరిస్థితులు ఉండేవి. పూర్వం జరిగిన పరిస్థితులు మరలా వచ్చాయి.

గత ప్రభుత్వంలో, ఒక పేదవాడు ఇల్లు కట్టుకోవాలంటే చాలా కష్టం, కొన్ని మాత్రమే మంజూరు చేయడంతో జన్మభూమి కమిటీ సభ్యుడు.. సర్పంచ్‌కు గానీ, ప్రజలచే ఎన్నుకోబడిన ఎంపీటీసీకు గానీ ఎటువంటి హక్కూ లేదు, వారు మాట్లాడే పరిస్థితులు కూడా లేవు. ముందుగా జన్మభూమి కమిటీ

సభ్యుడు సంతకం పెట్టాల్సిన పరిస్థితులు ఉండేవి. హౌస్‌లోన్స్ కావాలంటే ముందుగా జన్మభూమి కమిటీ సభ్యుడ్ని ప్రసన్నం చేసుకోవల్సిన పరిస్థితి ఉండేది. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత నేను 25 లక్షల ఇళ్లు తప్పనిసరిగా కట్టిస్తానని, ప్రతి పేదవాడికి, ప్రతిఒక్కరికీ ఇల్లు ఉండేవిధంగా చూస్తానని చెప్పారు.

మా ఇంటిదగ్గర ఒక కుటుంబం ఉంది, వాళ్లకు ఇద్దరు కొడుకులు, వారికి ఒక ఇల్లు రెండు గదులతో ఉంటుంది. వాళ్లిద్దరికీ పెళ్ళి చేసిన తరువాత చెరో కొడుక్కి చెరో గది ఇచ్చిన తరువాత ఆ తల్లిదండ్రులు పంచన చేరే పరిస్థితి ఉంది. ఇప్పుడు వేసవికాలం అయితే ఫరవాలేదు, కొద్దిగా చెమటలు పట్టినా వాళ్లు ఉండగలరు. వర్షాకాలం, సీతాకాలం వచ్చేసరికి ఆ ముసలివాళ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంటుంది. ఇల్లు కట్టుకోడానికి వారి సమర్థత ఉన్నంతవరకు కూడగట్టుకొని ఇల్లు కట్టుకున్నారు. కానీ ఇంటిలోన్ ఇచ్చే పరిస్థితులు ఉండేవికావు.

ఈవాళ ముఖ్యమంత్రి గారు ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం, ప్రతిఒక్కరికీ ఇళ్లు ఇస్తామని చెప్పడం కూడా చాలా సంతోషం. అదేవిధంగా రాజశేఖర రెడ్డి గారు ఉండగా ఎవరైతే పేదవారు ఉన్నారో, ఇళ్లు లేనివారికి ప్రభుత్వ భూమి లేకపోతే ప్రభుత్వమే భూమిని కొని వారికి ఇంటిస్థలాలు ఇచ్చే పరిస్థితి ఉండేది. మా ఏరియాలో కొన్ని ప్రభుత్వ భూములు తీసుకునే పరిస్థితులు ఉన్నాయి. చేళ్లు పూర్చి స్థలాలు ఇచ్చే పరిస్థితి లేదు.

**ఉ.9.40**

సుమారు 13 సంవత్సరాల క్రితం పట్టాలు ఇవ్వడం జరిగింది. వాళ్లు ఇళ్లు కట్టుకోవాలంటే కష్టం. ఎందుకంటే ఆ పల్లం పూడ్చుకొని, మెరకు చేసుకొని, ఇళ్లు కట్టుకోవాలి. ఈ విషయాన్ని ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీనిపైన ప్రభుత్వం బాధ్యత తీసుకొని, ఇలా ఇచ్చిన పట్టాలు పూడ్చలేనటువంటి స్థలాలన్నింటిని కూడా పూడ్చే విధంగా, పేదవాళ్లకు ఇళ్లు ఉండే విధంగా ముఖ్యమంత్రి గారు దీనిపైన తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

అదేవిధంగా నిరుద్యోగ యువత. చదువుకున్న యువకులకు ఉద్యోగాలు లేక చాలా అవస్థలు పడుతున్న పరిస్థితి. ఇవాళ నిరుద్యోగ యువత ఖాళీగా ఉండి పెడదారి పడుతున్న పరిస్థితి ఉంది. వీళ్లందరికి ఉద్యోగాలు ప్రభుత్వం కల్పించలేదు కనుక ప్రైవేటు సెక్టారు ... మన ప్రాంతాల్లో పరిశ్రమలు రావాలి. మొన్న ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని గ్రామ సచివాలయంలో పంచాయతీకి ఒక పది మందిని వేస్తామంటే కొంతమందికి అందులో ఉపాధి కలిగింది. తప్పనిసరిగా ఈ పరిశ్రమలను మన

ప్రాంతానికి ఆహ్వానించి వాళ్లకు కొంత రాయితీని కల్పించినట్లయితే ఆ పరిశ్రమలు ఇక్కడికి రావడం జరుగుతుంది. ఇవాళ రాయితీలు కల్పించే పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌కి లేదు. అయినప్పటికి కూడా గౌ.ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో సన్నిహితంగా మెలుగుతున్నారు కాబట్టి కేంద్రం నుండి ఈ ప్రత్యేక హోదా తీసుకురావాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రత్యేకహోదా అనేది జగన్మోహన్‌రెడ్డిగారి ఆశయం. జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్రలో తిరుగుతూ ఈ ప్రత్యేక హోదాపై చాలా కార్యక్రమాలు చేయడం జరిగింది. అలాగే ఇవాళ మిత్రపక్షంగా ఉన్న జగన్మోహన్‌రెడ్డిగారికి మిత్రులుగా ఉన్న బిజేపి ప్రభుత్వాన్ని ఒప్పించి ఆ ప్రత్యేక హోదా తీసుకువచ్చే విధంగా ....

(చీఫ్ విప్ శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి గారు మాది మిత్రపక్షం కాదు అని అన్నారు)

మిత్రపక్షం కాదు సర్... సారీ సర్ ... సారీ సర్....

(చీఫ్ విప్ శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి గారు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ : వరప్రసాదరావు గారు వన్ మినిట్ ప్లీజ్....

శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి): అధ్యక్షా, జనసేన, తెలుగుదేశానికి మిత్రపక్షమని కలిసి పోటీ చేశారు. సెపరేట్‌గా పోటీ చేస్తూనే లోపల మిత్రపక్షంగా కలిసి ఉన్నారనే విషయం దేశానికి అంతా తెలుసు. మీరు మిత్రపక్షమని మమ్మల్ని ఎలా అంటారండి. ప్రత్యేక హోదా కావాలని చెప్పి, నిన్న జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో గానీ, ప్రధానమంత్రిగారిని కలిసినప్పుడు గానీ, ప్రధానమంత్రి తిరుపతికి వచ్చినప్పుడు గానీ నా ఏకైక డిమాండ్ "స్పెషల్ స్టేటస్" అని మాత్రమే ప్రతీసారి పేపర్‌ను చూపించే మా నాయకుడు వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు మాత్రమే... ఆయన (జనసేన పార్టీ సభ్యులు శ్రీ రాపాక వరప్రసాదరావుగారిని ఉద్దేశించి) ఏదంటే అది మాట్లాడితే ఎలా సర్... మేము ఎలా మిత్రపక్షం అవుతాం? మేము కలిసి పోటీ చేశామా, పొత్తులు పెట్టుకున్నామా? వాళ్లు 2014వ సంవత్సరంలో కలిసి పోటీ చేశారు, తరువాత 2019లో ఎవరి బి-ఫార్మ్‌లు వాళ్ల చేతులకు ఇచ్చి మీరే పంచండని చెప్పి పంచుకునే పరిస్థితి వారిది. ఎవరెవరూ కేఏపాల్ గారు, జనసేన, తెలుగుదేశం పార్టీ.. ఒక్క తెలుగుదేశం అభ్యర్థికి మూడు బి-ఫార్మ్‌లు వచ్చిన పరిస్థితి మనందరికీ తెలిసిన విషయమే.. ఇప్పుడు మాతో బిజేపి మిత్రపక్షమని ఎట్లా మాట్లాడతారండి. మా ధ్యేయం ఒక్కటే ... మేము ఈరోజు కొట్లాడే పరిస్థితిలో లేము. ఈరోజు వాళ్లది సింగిల్ మెజారిటీగా ఉంది. ప్రత్యేక హోదా గురించి వాళ్లతో పోరాడుతూనే, ఎక్కడ మీటింగ్ జరిగినా, ఏ కేంద్ర మంత్రి, ప్రధాన మంత్రి వచ్చినా, మా ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లినా మా ఏకైక డిమాండ్ "ప్రత్యేక హోదా" ఉంటుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : వర ప్రసాదరావు గారు కంటిన్యూ చేయండి.

శ్రీ రాపాక వరప్రసాద రావు (రాజోలు) : అధ్యక్షా, శ్రీకాంత్‌రెడ్డిగారు అన్నెన్ని బాణాలు నాపైన ఎక్కు పెట్టక్కరలేదు. (నవ్వుతూ) మా పార్టీ తరఫున ఎవ్వరూ లేరు... నేను ఒక్కడినే ఉన్నాను. నాపై జాలి చూపించాలి.

(సభలో సభ్యులందరూ నవ్వసాగారు)

MR.SPEAKER: I will come to your rescue... Please conclude..

శ్రీ రాపాక వరప్రసాద రావుః అధ్యక్షా, మిత్రపక్షం అనడం నాదే తప్పు. మీరు కేంద్ర ప్రభుత్వంతో సఖ్యత ఉంటున్నందువల్ల ప్రత్యేక హోదా తీసుకురావాలని కోరడం జరిగింది. ఇదంతా కూడా నిరుద్యోగ యువత గురించి ఎందుకంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే నిరుద్యోగ యువతకు ఉపాధి కలుగుతుందనే ఆలోచనతో మాట్లాడటం జరిగింది కానీ మరో విధంగా కాదు. అదేవిధంగా చాలా మంచి కార్యక్రమాలు ప్రభుత్వం తలపెట్టింది. వీటన్నింటినీ సమర్థవంతంగా నిర్వహించినట్లయితే పేదవాడికి ఉపయోగం కలుగుతుంది. ముఖ్యమంత్రిగారు ఒక పట్టుదల కలిగిన వ్యక్తి. మాట తప్పనూ మడం తిప్పనూ అన్న నినాదంతో ముందుకు వెళ్లిన వ్యక్తి ముఖ్యమంత్రిగారు. గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పిన వాటిని అమలు చేయడానికి జనసేన పార్టీ కూడా సపోర్టుగా ఉంటుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీ మేరుగ నాగార్జున గారు.. ఒక్క నిమిషం...

(సభ్యులు శ్రీ నిమ్మల రామానాయుడు గారు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని సభాపతిగారిని కోరారు)

శ్రీ నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): అధ్యక్షా, నిన్న గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైన సభ ఆరు గంటలు జరిగింది. అదేవిధంగా ఈరోజు కూడా సుమారు 45 నిమిషాలు జరిగింది.. ఇందులో ప్రధాన ప్రతిపక్షంలో ఒకరికే అవకాశమిచ్చారు. మళ్లీ ఇప్పుడు రెండు మూడు డిమాండ్స్ మరియు సభాధ్యక్షుడిని మాట్లాడాలని చెబుతున్నారు. ఒక్కరికే అవకాశమిచ్చారు. ఆయన 15నిమిషాలే మట్లాడటం జరిగింది. దయచేసి సమయాన్ని అధికార పార్టీకి ఏకపక్షంగా ఇవ్వకుండా ప్రతి పక్షం గొంతు వినిపించే విధంగా సమయం ఇవ్వాల్సిందిగా మిమ్మల్ని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్‌: మీకు అలాట్ చేసిన టైం బట్టి నిన్న మీరు 36నిమిషాలు మాట్లాడటం జరిగింది. ఈరోజు కాదు, నిన్న మాట్లాడారు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి గారు వారి స్థానంవద్ద నిలబడి నిన్న **disturbances** తో 15 నిమిషాలు సరిపోయింది అని అన్నారు)

బుచ్చయ్యచౌదరి గారు మీరు టైం అడగడంలో తప్పు లేదు. మీరు సభా కార్యక్రమం కానివ్వండి. నేను ఎట్లా అకామిడేట్ చేయాలో చేస్తానని అంటున్నాను కదా!

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి గారు రికార్డ్స్ వెరిఫై చేసుకోండి సర్ అని అన్నారు)

(అధికార పక్ష సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ఒక్క నిమిషం... శ్రీధర్‌రెడ్డిగారూ మీరు మధ్యలో మాట్లాడవద్దు. వాళ్ల అభిప్రాయం చెప్పారు. ఏమి చేయాలో నిర్ణయిద్దాం... నాగార్జునగారు మాట్లాడండి.

శ్రీ మేరుగు నాగార్జున (వేమూరు): అధ్యక్షా, మీ ముందు మొట్టమొదటిసారి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. నేను ప్రధానంగా ఇక్కడికి రావడానికి ముగ్గురు వ్యక్తులు కారణం. ఈ చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించి భారతదేశానికి రాజ్యాంగం ప్రసాదించిన అంబేడ్కర్ మహనీయుడు ఒకరైతే, విద్యార్థి రాజకీయాలనుంచి నన్ను వెన్నుతట్టి రాజకీయలవైపు తీసుకువచ్చిన మహనీయులు డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారు. అదేకోణంలోనే ఈరోజు శాసనసభలో అడుగుపెట్టిన మా ప్రియతమ నాయకులు శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు ఇచ్చిన అంశం గవర్నర్ గారి ప్రసంగం పైన ధన్యవాదాలు తెలిపే తీర్మానం. గవర్నర్ గారి ప్రసంగం అత్యాద్భుతం. భారతదేశ రాజకీయాల్లో పర్టిక్యులర్‌గా ఆంధ్రప్రదేశ్‌లో డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారి పరిపాలన సువర్ణాక్షరాలతో లిఖించాలి. ఈ సమాజంలో ఉన్న దళిత, గిరిజన బహుజన కుటుంబాలకు ఒక దిక్సూచి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు అందించిన మహనీయుడు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు. పేద ప్రజల స్థితిగతులు మెరుగుపరచడానికి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టిన మహనీయుడు డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారు. పర్టిక్యులర్‌గా దళిత సంక్షేమాన్ని కోరిన వ్యక్తిగా, అంబేడ్కర్‌గారి ఆలోచనా విధానంలో పనిచేసిన ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు. అదేవిధంగా డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి పరిపాలనలో శాచ్యురేషన్ విధానంలో దళితులకు, గిరిజనులకు, బౌద్ధులకు, పేద కులాల్లో ఉన్న ప్రతీ వారికి అనేక సహాయాలు అందాయి.

పర్టిక్యులర్‌గా విద్య ఉంటేనే ఆ కుటుంబాలు బాగుపడతాయి, సమాజం బాగుపడుతుందనే ఆలోచనతో పనిచేసిన ముఖ్యమంత్రి డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారు. విద్య కోసం అనేక కార్యక్రమాలు చేసి పేదల స్థితిగతులు మెరుగుపరచడం కోసం పరిస్థితులు కల్పించిన మహనీయుడు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు. అదేగాకుండా ఈరోజు చూస్తూ ఉన్నాం. రాజశేఖర రెడ్డిగారి టైంలో భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి పేదల కోసం ఆలోచించిన పరిస్థితి కన్నా మిన్నగా 30శాతం స్కాలర్‌షిప్పులు పెంచిన వ్యక్తి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు. ఆనాడు శాసనసభ్యులు వెళ్లి హాస్టల్స్‌లో పడుకొని హాస్టల్స్ బాగు చేయాలని, పిల్లలు చదువుకోవాలనే ఆలోచన కల్పించిన వ్యక్తి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు. అదేవిధంగా ఇళ్లు లేని పేదవారికి ఇళ్లు, అటవీహక్కుల చట్టాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వంలో అమలు చేసిన మహనీయులు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు. అదేగాకుండా రాష్ట్రంలో ఇళ్లు లేని పేదవారికి, భూమి లేని వారికి మంచి అవకాశాలు కల్పించి భూమి కొనుగోలు పథకాన్ని ప్రవేశపెట్టి ఈ రాష్ట్రంలో పేదవారికి లక్షల ఎకరాల భూమిని పంచిన మహనీయులు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు.

ఉ.9.50

ఆనాడు సబ్‌ప్లాన్ లేకపోయినా డా.రాజశేఖర రెడ్డిగారు నోడల్ ఏజెన్సీలు పెట్టి పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక కార్యక్రమాలు చేశారు. ఒక సామెత కూడా ఉంది. "విద్యానేవ విజానాతి విద్వజ్జనపరిశ్రమం న హి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనామ్" అన్నారు. విద్యలోని మాధుర్యం చదువుకున్నవారికే తెలుస్తుంది. కష్టసాధ్యమైన ప్రసవవేదన గురించి తల్లికి తెలుస్తుందనే విధంగా పేదప్రజల స్థితిగతులు, పేద ప్రజల బాగోగులు తెలిసిన కుటుంబం డా.రాజశేఖరరెడ్డిగారిది. కాబట్టే ఆయనకు తెలిసింది. మనం గత అయిదు సంవత్సరాలలో తెలుగుదేశం వారి పరిపాలన చూశాం. పేద ప్రజలకోసం ఆలోచించిన దాఖలాలు ఎక్కడా లేవు. గతంలో నిండు సభలో ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు ఒక అంశంపై మాట్లాడుతుంటే అంబేడ్కర్‌గారిని ప్రస్తావించేవారు. అంబేడ్కర్‌గారి స్మృతివనం నిర్మిస్తున్నారట, అంబేడ్కర్‌గారి 125 అడుగుల విగ్రహం ఏర్పాటు గురించి చర్చ పెట్టారు. అంబేడ్కర్‌గారి స్మృతివనం ఎక్కడ ఉంది? దయచేసి ఆలోచించమని కోరుతున్నాను. అంబేడ్కర్‌గారి విగ్రహానికి రు.100కోట్లు ఖర్చుచేస్తే ఆయనకు రెండు వచ్చాయి. దళితుల మీద, పేద ప్రజలమీద ఎక్కడా ఒక్క మంచి ఆలోచన లేని ప్రభుత్వం వారిది. అందుకనే ఈరోజు వారు ప్రతిపక్షస్థానంలో కూర్చున్నారు. పేదలను మోసంచేసిన వ్యక్తిగా చరిత్రలో చంద్రబాబు నాయుడుగారు నిలిచిపోయారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీలకు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ల ద్వారా వచ్చే నిధుల గురించి చట్టసభలోని సభ్యులందరికీ తెలుసు. ఆ సబ్‌ప్లాన్ నిధులను జనాభా ప్రాతిపదికన వారి వారి ప్రాంతాలలో మాత్రమే ఖర్చుపెట్టాలి. ఎక్కడో ప్రాజెక్టులకు, పొలాలకు, వారి స్థలాలకు, తెలుగుదేశం పార్టీవారి ఇళ్లకు దారులు వేసుకున్నారు. ఈరోజు సబ్‌ప్లాన్ నిధులు తీసుకొచ్చి విపరీతంగా ఖర్చుపెట్టి.....

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

తొందరపడవద్దు. వీరు హాస్టళ్లలో దళితులు చదువుకోవడానికి అవకాశం లేకుండా చేయడాన్ని ఈరోజు చూస్తున్నాం . పదిహేను వందల దళితుల హాస్టళ్లను మూసివేసేందుకు వారు సిగ్గుపడాలి.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

అధ్యక్షా, వారికి సమయం వచ్చినపుడు అన్ని విషయాలు మాట్లాడమనండి. నేను మాట్లాడే ప్రతి అక్షరం సత్యం కాబట్టి ప్రతిపక్షపార్టీలవారు సిగ్గుపడాలి. హాస్టళ్లను మూసివేశారు. సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చాలా అవినీతి జరిగింది. సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగారు జిరాక్స్ బిల్లులతో కోట్ల రూపాయలు కాజేశారు. సంబంధిత అధికారులు ఇన్‌వాల్వ్ అయి డ్యూయల్ టెస్ట్ టెండర్ అని ఒకటి పెట్టారు. హైదారాబాదులోని డిజిటల్ ఫ్యాక్టరీకి టెండర్ వచ్చింది. ఈఎండీ కూడా కట్టకుండా పొన్నూరులోని సంస్థకు ఇచ్చారు. ఒక డిక్షనరీ విలువ రూ.90 ఉంటే రూ.190లెక్కన 1,06,012 పుస్తకాలు కొన్నారు. వీటి గురించి నా వద్ద పూర్తి ఆధారాలున్నాయి. ఆ శాఖలో ఫైనాన్స్ అధికారిగా పనిచేసిన మాల్యాద్రిగారు ప్రభుత్వానికి ఒక రిపోర్టు ఇచ్చారు. దానికి ప్రతిఫలంగా అప్పటి ప్రభుత్వం ఏమి మూల్యం చెల్లించిందంటే రిపోర్టు సమర్పించిన అయిదు రోజుల్లోనే వారిని అక్కడనుంచి బదిలీ చేశారు. ఇలాంటి పరిస్థితులలో వారు సంక్షేమం, అభివృద్ధిని ఎలా చేస్తారు? చంద్రబాబు నాయుడుగారి పాలనలో దళితులమీద విపరీతమైన దాడులు చేశారు. అవమానాలు, అసమానతలు పెరిగిపోయాయి. గత అయిదు సంవత్సరాలలో దళితుల మీద జరిగిన దాడులలో భారతదేశంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నాల్గోస్థానంలో ఉంది. ఇది నేను చెబుతున్నదికాదు, ఎన్‌సిఆర్‌బి రిపోర్టులు చెబుతున్నాయి. పశ్చిమగోదావరి జిల్లా గరగపర్రులో అంబేడ్కర్ విగ్రహం పెడుతుంటే వద్దని దళితులను నిలువరించి వెలివేస్తే గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమీ చేయలేదు. మా నాయకుడు, ప్రజానాయకుడు, దళితుల సంక్షేమాన్ని, దళితుల అభివృద్ధిని కోరే నాయకుడు అక్కడకు వెళ్లి అందరూ కలిసి ఉండాలని, దళితుల కంచాల్లో అన్నం తిని వారి మనస్తత్వాన్ని తెలిపి వారికి మద్ధతు ప్రకటించారు, ప్రజలకు అందించారు. అధ్యక్షా, మీకు దగ్గరగా ఉన్న విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గంలో జెర్రిపోతుల పాలెంలో స్థానిక శాసనసభ్యుని కుమారుడు, వారి అనుయాయులు కలిసి ఒక మహిళను వివస్త్రను చేసినా పట్టించుకొనే నాథుడు లేడు. అమలాపురంలో మాదిగ సోదరులు ఆవుచర్మాన్ని వొలిచారని బహిరంగంగా వారిని వెలివేసి చెట్టుకు కట్టేసి కొడితే మా నాయకుడు అక్కడికి వెళ్లి దళితులకు మనోధైర్యం కల్పించి అందరూ కలిసి ఉండాలని చెప్పి వచ్చారు. అయినా కూడా అప్పటి ముఖ్యమంత్రిగారికి చీమ కుట్టినట్లు కూడా లేదు. వీటన్నింటికన్నా మిన్న శ్రీకాకుళం జిల్లాలో, మీ నియోజకవర్గంలో కళ్యాణి అనే ఆర్అండ్‌బి శాఖ ఉద్యోగిని పనికోసం వెళితే ఎవతివే నువ్వు అని కాలితో తన్నారు ఇక్కడ కూర్చున్నవారు. మీకు, పోలీసు అధికారులకు రెప్రజెంటేషన్లు ఇచ్చాం. ఏమీ చర్యలు తీసుకోకపోవడంతో ఆమె ఆత్మహత్య

చేసుకోబోయింది. అప్పుడు వారిలో చలనంలేదు, కానీ వారు ఇపుడు నీతులు చెబుతున్నారు. ఈ రాష్ట్రంలో దళితులకు ఉపయోగపడే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేయాల్సి ఉన్నా చేయని పరిస్థితులున్నాయి. జగన్మోహన్‌రెడ్డిగారు ఈ రాష్ట్ర ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్లలాగా చూస్తారని, ఆనాడు రాజశేఖరరెడ్డిగారి కంటె మిన్నలాగా పనిచేయాలనే ఆకాంక్షతో ఉన్నారని ప్రజలు వారికి పట్టం కట్టారు. చంద్రబాబు నాయుడుగారి కాలంలో ఎస్సీ కార్పోరేషన్ పేద ఎస్సీలకు సాయం జరగాలని, వారి కుటుంబాలు బాగుపడాలని, ఆ కార్పోరేషన్‌ద్వారా రుణాలు వస్తుంటే అందులో రూ.700కోట్లకు పైగా అవినీతి జరిగిందని విజిలెన్స్ కమీషన్ రిపోర్టు ఇచ్చింది. కానీ బాధ్యులపై ఎటువంటి చర్యలు లేవు. ఎస్సీ కార్పోరేషన్‌ద్వారా రుణం మీద కార్లు ఇస్తే ఆ కార్ల మీద చంద్రబాబు నాయుడుగారి బొమ్మవేశారు. చంద్రబాబుగారి బొమ్మ ఎందుకు వేశారు? అంబేడ్కర్‌గారి బొమ్మ ఎందుకు వేయలేదు. రూ.700కోట్ల అవినీతి ఎస్సీ కార్పోరేషన్‌లో జరిగితే బాధ్యులపై ఎటువంటి చర్యలు లేవు. దయచేసి ఈ విషయాలను గమనించాలని కోరుతున్నాను.

కొత్తగా జరిగిన ఎన్నికలలో 151 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులను ప్రజలు హారతి పట్టి గెలిపించారు. 151 శాసనసభ్యులు గెలవడానికి కారణం ఈ రాష్ట్రంలోని దళిత, గిరిజన, బహుజన, మైనారిటీలు వెన్నుదన్నుగా ఉన్నారు కాబట్టే జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు. తరవాత వారు చేసిన పని ఏమిటంటే, ఎవరూ ఏ ముఖ్యమంత్రి ఇంత ధైర్యంగా చేయలేరు. వారి మంత్రివర్గ కూర్పు నభూతో నభవిష్యత్. ఈ శాసనసభలోకి సభ్యులుగా, మంత్రులుగా రాకముందే ఐఏఎస్, ఐపిఎస్ అధికార్లను బదిలీచేసిన తీరు తెల్లకాగితం. ఏ ముఖ్యమంత్రి అయినా మంత్రులందరితో చర్చించి వారి సూచనలతో బదిలీలు చేసే పరిస్థితి ఉంది. మా నాయకుడు తెల్లకాగితంలాంటి వారు. ప్రజలకు ఉపయోగపడాలనే ఆలోచనతో బదిలీలు చేస్తే వారికి మాట్లాడడానికి అవకాశం లేదు. గవర్నర్‌గారి ప్రసంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకోసం ఎన్నో కార్యక్రమాలు పొందుపరచారు. తెలుగుదేశం పార్టీ 2014లో తన మేనిఫెస్టోలో అనేక అంశాలు పెట్టి ఆ మేనిఫెస్టో కూడా కనపడకుండా చేస్తే మా నాయకుడు తన రెండు పేజీల మేనిఫెస్టోలో అ నుంచి ఱ వరకు, ఎ నుంచి జడ్ వరకు తన మేనిఫెస్టోలో పొందుపరచినవన్నీ చేసి చూపిస్తానని గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపరచారు. అందువలన వారికి మాట్లాడడానికి అవకాశం ఎక్కడుంది? ఈ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేయడం జరిగింది. రైతులకు ప్రతి సంవత్సరం రూ.12,500లు ఇస్తామని త్రికరణశుద్ధిగా తీసుకొచ్చారు. తొమ్మిది గంటలపాటు రైతులకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తామని, వడ్డీలేని రుణం ఇస్తామని, బోరు బావులు ఇస్తామని, పండిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తామని చెప్పారు. ఇవన్నీ ఎవరు చేస్తారు? మాట ఇచ్చి నెరవేర్చకుండా తప్పుకుపోయి, పారిపోయి దబాయించి నడుస్తున్న ఈ ప్రభుత్వాల తీరును జగన్మోహన్‌రెడ్డిగారు పటాపంచలు చేశారు. విద్య గురించి బాగా తెలిసినవారు కాబట్టే "తల్లి ఊర్వశి వేశ్య తనయాలి హరిజన తాను విప్రుడయ్యే ధరవిశుష్ఠ తపస్సుచే విప్రుండయ్యె తర్కింప కులమేది". తల్లి ఊర్వశి, భార్య ఎస్సీ, కానీ తపస్సు చేత బ్రాహ్మణుడయ్యాడు. పనిచేయడం, నిబద్ధతతోనే

జగన్మోహన్‌రెడ్డిగారు కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా పనిచేసే నాయకుడిగా వెలుగొందుతున్నారు. ఇటీవల రాజన్న బడిబాటకు నేను కూడా వెళ్లాను. అక్కడ చూసిన నాకు కళ్ల వెంట నీరు వచ్చాయి.

**10.00 & 10.10 AM**

అధ్యక్ష, కళ్ల వెంబడి నీళ్లు వచ్చాయి. జగన్మోహన్ రెడ్డి గారు పేద ప్రజల కోసం ఆలోచించిన తీరు, విద్యా వ్యవస్థను సమూలంగా ముందుకు తీసుకు వెళతామన్న తీరు గురించి జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడారు. రెండు సంవత్సరాల తరువాత ప్రాథమిక విద్య, స్కూళ్లను పునరుద్ధిరిస్తామని ఆనాడు చెప్పడం జరిగింది. బిడ్డను స్కూలుకు పంపించే తల్లికి ప్రతీ సంవత్సరం రూ.15,000 ఇచ్చి ప్రోత్సహించడం, విద్య కొరకు నామీద బాధ్యత వదిలేయండి అన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. ఇలాంటి పరిస్థితి ఉంటే కుటుంబాలు బాగుపడక ఏమి చేస్తాయి, విద్య బాగుండక ఏమి చేస్తుంది? గత ప్రభుత్వంలో విద్య పూర్తిగా సమూలంగా కూకటి వేళ్లతో ప్రక్కకు వెళ్లిపోయింది. స్కూల్ ఎడ్యుకేషన్ ఒకవైపు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఒకవైపు, కాలేజీ ఎడ్యుకేషన్ ఒకవైపు, యూనివర్సిటీ ఎడ్యుకేషన్ మరోవైపు కకావికలమైపోయింది. ఈరోజు స్కూళ్లు మూతపడుతున్నాయి. టీచర్లు లేరు. కాలేజీల్లో సరిగా క్లాసులు జరగని పరిస్థితి ఉంది. మీరు యూనివర్సిటీలు చూస్తున్నారు. ఒక ప్రత్యేకమైన యుజిసి కొలాబొరేషన్‌తో పని చేయవలసిన యూనివర్సిటీలు చాలా దారుణంగా ఉన్నాయి. (బెల్) చదువుకున్న పిల్లలు, పీహెచ్ డి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు రోడ్లమీద తిరిగే పరిస్థితికి తీసుకుని వచ్చారు. అధ్యక్షా, గమనించండి. గత 5 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎన్ని రిక్రూట్‌మెంట్లకు అడ్వర్టయిజ్ చేసిందో కనుక్కోండి. సిగ్గుపడాలి. డా.రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో ప్రతీ నెలకు ఒక రిక్రూట్‌మెంటు జరిగింది. కానీ గత ప్రభుత్వంలో ఎక్కడుంది, ఎవరా ఉదయ్ భాస్కర్? ఏమిటా తప్పిదాలు, గమనించి దానిమీద చర్యలు కూడా తీసుకోవాలి. యూనివర్సిటీలో స్కెలిటిన్ స్టాఫ్ ఉన్నారు. డిపార్ట్‌మెంటులో స్టాఫ్ లేరు, పీహెచ్‌డీలు చేసిన వారు ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్నారు. వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. విశ్వ విద్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్‌ను సమూలంగా మార్పు చేయవలసిన పరిస్థితి ఉంది. హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌ను గుత్తాధికారులను పెట్టుకుని నడుపుతున్నారు. దయచేసి ఈరోజు ఆ పరిస్థితి ఉండదు. ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్న ఆలోచనతో మా నాయకుడు ఉన్నాడు. గమనించమని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు చూస్తున్నాం. దగాపడిన డ్వాక్రా మహిళలకు సాయం, అలాగే ఆశా వర్కర్లకు జీతాలు పెంచిన పరిస్థితి. అలాగే ప్రాజెక్టులు చూస్తున్నాం. నాది కృష్ణా డెల్టా పరీవాహక ప్రాంతం. కృష్ణా జిల్లాలో వ్యవసాయం మీద ఆధారపడిన ప్రాంతం. నాది వేమూరు నియోజక వర్గం. ఉద్ధండులు అక్కడి

నుంచి పోటీ చేసి గెలిచిన పరిస్థితి. అక్కడ రెండో పంటకు నీళ్లుండవు. పండిన పంటకు గిట్టుబాటు ధర ఉండదు. ఏదైనా ఇస్తే సొసైటీలో వాళ్ల పార్టీ వాళ్లకు ఇచ్చుకున్నారు. పోలవరాన్ని 2018కి పూర్తి చేస్తామని మీనమేషాలు లెక్కేశారు. వాళ్లు ఏమైపోయారు. పులిచింతలకు రూ.100 కోట్లు ఖర్చు చేస్తే డా.రాజశేఖర రెడ్డి గారికి పేరు వస్తుందని దానిని ప్రక్కన బెట్టారు. పట్టిసీమను తెచ్చి గాజులు, పెంకులు, కుంకుమ కలిపారు. ఆ నీళ్లు ఎక్కడున్నాయో అర్థం కావడం లేదు. (బెల్)

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 40 సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళకు పింఛను ఇచ్చి సాయం చేసే కార్యక్రమం జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్నారు. తప్పకుండా ఈ రాష్ట్రానికి మహర్దశ పట్టబోతోంది. ప్రతీవాళ్లు గమనించాలి. ప్రతీవాళ్లు చేదోడు,వాదోడుగా జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో పనిచేయవలసిన బాధ్యత ఉంది. అదేకాకుండా ఈరోజు చూస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి గారిలో ఉన్న నిజాయితీకి, నిబద్ధతకు అనేక కారణాలు చూపేంచేందుకు ఆస్కారం ఉంది. రెండు విషయాలు చెబుతాను. ఈ రాష్ట్రానికి సిబిఐని తీసుకు రావద్దని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి గారు తిరిగి తీసుకు వచ్చారు. అలాగే రివర్స్ టెండరింగ్ విధానాన్ని తీసుకుని వచ్చారు. భారతదేశంలో రాజకీయాల్లో ఉన్న ఏ రాజకీయ నాయకుడు చేయని సాహసాలు చేస్తున్న మా నాయకుడిని కన్నెత్తి చూసే అవకాశం కూడా ఎవరికీ లేదు. అలాంటి మహనీయుడి వెంట నడవాల్సిన బాధ్యత అందరి మీదా ఉందని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఒక విషయాన్ని చెప్పాలనుకుంటున్నాను. నిన్న అంబటి రాంబాబు గారు మాట్లాడుతున్నప్పుడు అచ్చెన్నాయుడు గారు ఒక మాట మాట్లాడారు. మేము బ్రహ్మాండంగా పనిచేశాము, మాకు హారతులు పడతారనుకున్నాం అయినా ఓడిపోయాము అన్నారు.

పాల నీడిగింటఁ గ్రోలుచు నుండెనా
మనుజులెల్లగూడి మద్యమందు

అధ్యక్షా, పాలు తీసుకుని ఇంటికి వెళ్లి కల్లు తాగితే చూసేవాళ్లు అందరూ పాలు అనుకోరు. కల్లు అనుకుంటారు. మీరు ఎన్ని చెప్పినా మీ ఓటమికి మీరు పనిచేసిన పనులే తార్కాణమని వారికి తెలియచేస్తూ మంచి సదవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగం అత్యద్భుతంగా ఉంది. థ్యాంక్యూ.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు కరణం ధర్మశ్రీ గారు మాట్లాడతారు. ధర్మశ్రీ గారూ, మనకు ఇంకా చాలా బిజినెస్ ఉంది. డెప్యూటీ స్పీకర్ గారి ఎన్నిక ఉంది. ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంటు ఇస్తారు. కాబట్టి మీరు టైముకి confine కావాలి.

డా.నిమ్మల రామానాయుడు (మైకు లేకుండా)ః అధ్యక్షా, మీరు మాకు కేటాయించిన 54 నిమిషాల్లో 15 నిమిషాలు అచ్చెన్నాయుడు గారు మాట్లాడారు. మాకు ఇంకా దాదాపుగా 40 నిమిషాల సమయముంది. దయచేసి మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః తప్పనిసరిగా ఇస్తాను. Time is allotted as per the party strength in the House. Don't waste your time. Please sit down. I will provide time to you.

శ్రీ కరణం ధర్మశ్రీ (చోడవరం)ః నమస్కారం అధ్యక్ష. ఈరోజు ఈ కొత్త రాష్ట్రంలో, ఈ కొత్త శాసనసభలో తొలిసారిగా మాట్లాడే అవకాశం, సద్భాగ్యం నాకు కల్పించినందుకు మీకు సభ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నిన్న గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పడంలో భాగంగా ఈరోజు నాకు అవకాశం కల్పించి ప్రభుత్వం తాలూక విధానాన్ని, ఉద్దేశాన్ని, ప్రభుత్వ పనితీరు తాలూక సారాంశాన్ని సవివరంగా విశదీకరించి, విపులీకరించి ఈరోజు మీ ముందుంచే అవకాశం నాకు కలిగించినందుకు మీకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఒక అద్భుతమైన ప్రభుత్వం తరపు నుంచి గవర్నర్ గారు ఇచ్చిన ప్రసంగం కేవలం 15 పేజీల డాక్యుమెంటు, 5 సంవత్సరాల తాలూకు రాబోయే రోజుల్లో జరగబోతున్న, వర్తమానంలో ప్రభుత్వ పనితీరుని కొట్టొచ్చినట్లుగా క్లియర్‌గా లిఖితపూర్వకంగా చూపించి మా ప్రభుత్వ విధానాలు ఇవి, ఆ విధానాల్లో మేము చేయదలుస్తున్న పనులు ఇవి అని మా రెండు పేజీల మేనిఫెస్టోను కేవలం 15 పేజీల్లో ఈరోజు వివరణాత్మకంగా వివరించిన గవర్నర్ గారి ప్రసంగం అద్భుతం, చాలా అమోఘం, చాలా ఆహ్లాదకరమని ఈ సందర్భంగా చెబుతున్నాను.

అధ్యక్షా, ఆనాడు రాజశేఖర రెడ్డి గారు ఒక అద్భుతమైన పరిపాలనను అందించి ఆరోజున్న సమిష్టి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 8 కోట్ల మంది జనాభా ఉంటే వారందరి హృదయాల్లో దేవుడిగా కొలువై ఉండటానికి కారణం బ్రహ్మాండమైన పథకాలు ఏ విధంగా అయితే ప్రవేశ పెట్టారో అదే రీతిలో మరలా అలాంటి పరిపాలన అందించడం కోసం మా నాయకులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు అకుంఠిత దీక్షతో, తప్పనిసరిగా నాన్న ఆశయాలు సాధించడం కోసం పేద ప్రజలు, బలహీన వర్గాలు, సామాన్యులందరూ మావైపు చూస్తున్నారు, నాన్నగారు అర్థాంతరంగా పరమపదించారు, ఇలాంటి తరుణంలో అభాగ్యులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది, పేద ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత నాపై ఉందని ఆయన భుజాన వేసుకుని వెళితే ఆనాటి ప్రభుత్వంలో గానీ, ఆనాడు ప్రభుత్వంలో ఉన్న పెద్దలతోబాటు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న పెద్దలందరూ కూడా కేవలం ఈ నాయకుడు ఎదిగితే మాకు పుట్టగతులుండవనే భావనతో లేదూ మాకు రాజకీయంగా మనుగడ కనుమరుగు అయిపోయే ప్రమాదముందని ఎన్ని ఇబ్బందులు పెట్టారో మనందరికీ తెలిసిన విషయమే. కానీ ఒక మాట చెబుతున్నాను. వారి నాన్నగారు ఏ విధంగానైతే అద్భుతమైన కార్యక్రమాలు చేసి ప్రజల

హృదయాల్లో కొలువై ఉండి రైతులకు ఉచిత విద్యుత్ ఏవిధంగా ఇచ్చారో దానిని ఆసరాగా తీసుకుని ఈరోజున రైతు భరోసా అనే ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఆ సంకల్ప బలంతో ప్రజల ముందుకు వెళ్లారు. అభాగ్యులు ఎదురు చూస్తున్నారు, ప్రజలు మీకు కొత్త రాష్ట్రంలో అవకాశం ఇచ్చారు. మీరు అధికారాన్ని చేపట్టారు. మీరు ఆదుకోవలసిన అవసరముందని మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు ఆయన గొంతును వేయి గొంతులుగా ఈ శాసనసభలో వినిపిస్తే గొంతు నొక్కే కార్యక్రమం కేవలం అప్పుడున్న స్పీకర్ ద్వారా చేసిన ఆగడాలు ఇప్పటికీ కూడా కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నాయి. అందుకనే ఇది ఈరోజు చేస్తున్న ప్రక్రియ కాదు. నిన్న గవర్నర్ గారి ప్రసంగంలో ఏదో ఒకరోజో, రెండు రోజులో, మూడు రోజుల ముందు రాసుకున్న ప్రక్రియ కాదు. అది కేవలం ఆయన తలంపులో, ఆయన హృదయంలో లిఖితమైన రెండున్నర సంవత్సరాల క్రితం తలపెట్టిన కార్యక్రమంలో ఆయన మదిలో ప్రత్యక్షమైన, ఒక అద్భుతమైన ఘట్టమే నిన్న గవర్నర్ గారు చేసిన ప్రసంగం. అదే నవరత్నాల పట్టిక. ఆ నవరత్నాల పట్టికలో రైతు భరోసాను వాళ్ల నాన్న గారి మాదిరిగానే ఈరోజు ప్రజల్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో దేశంలోనే ఒక ఆదర్శవంతమైన పథకంగా ఉండాలని ఒక బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. మా నాయకుడు ఆ కార్యక్రమం చేస్తున్న తరుణంలో ఒకే ఒక్క విషయాన్ని ఆదర్శంగా తీసుకున్నారు. స్వర్గీయ అబ్దుల్ కలాంగారు ఒక మాట చెప్పారు. కష్టాలు ఎప్పుడూ కూడా మనల్ని నాశనం చేయడానికి రావు.

(బెల్)

మనలో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీయడానికి వస్తాయి. కానీ మనం అనుకున్నది సాధిస్తే ఆ కష్టానికి కూడా తెలుస్తుంది మనల్ని జయించడం కష్టమని. అందుచేత ఎన్నో కష్టాలు, ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఎన్ని ఆగడాలు చేసినా సరే ప్రతీ పల్లె పల్లెకు తిరిగి, ప్రతీ గల్లీలో తిరిగి ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా ముందుకు వెళ్లారు. అది కేవలం అబ్దుల్ కలాం గారు ఇచ్చిన స్ఫూర్తి కష్టాలు ఎప్పుడూ మనల్ని నాశనం చేయడానికి రావు, అవి ఎప్పుడూ మనలో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీయడానికి వస్తాయి, ఆ కష్టాలకు కూడా తెలియాలి, మనం అనుకున్నది సాధించిన నాడే తప్పనిసరిగా కష్టం కూడా మన దరిదాపులోకి రాదనే భావనలో భాగంగా ఈరోజు బ్రహ్మాండమైన సంచలన విజయాన్ని సాధించడం జరిగింది. మనం జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో అది కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుందని అనడంలో ఎటువంటి సందేహం లేదు. అంతేకాదు, ఆనాటి కృష్ణదేవరాయలు వలె, ఆనాటి రాజశేఖర రెడ్డి గారి వలె, ఒక బ్రహ్మాండమైన పరిపాలన అందించడం కోసం నవరత్నాలను పెట్టడం జరిగింది. నవరత్నాల్లో భాగంగా ఆయనకు ఒక ధ్యాస వచ్చింది. మా నాయకుడైన జగన్మోహన్ రెడ్డి గారి శ్వాస గానీ, ధ్యాస గానీ ఒకటే. "రైతు భరోసా" అనే కార్యక్రమాన్ని పెట్టి రైతు భరోసా ద్వారా ప్రతీ ఏడాది ప్రతీ రైతుకు వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం రూ.12,500 ఇవ్వాలని శ్రీకారం చుట్టారు. మొన్న గవర్నర్‌గారి ప్రసంగంలో ఆ విషయం చెప్పినప్పుడు, ఆహా వచ్చే ఏడాది మే నెలలో వస్తుందని మన ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రైతాంగం అంతా భావిస్తే లేదూ ఒక రైతుబిడ్డగా, ఒక రైతన్న అయినటు వంటి రాజన్న నాయకుడు

కొడుకుగా ఆయన ఒక సంకల్పం చేసుకుని అది రబీ సీజన్‌కే ఏర్పాటు చేయాలి, ఒక్కొక్క రైతుకి రూ.12,500 చొప్పున దాదాపుగా రూ.10,000 కోట్లు ప్రజలకు ఉపయోగపడే విధంగా 90 శాతం రైతాంగానికి మేలు జరిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనే ఉద్దేశంతో రబీ సీజన్‌కే వర్తింప చేసేలా రైతు భరోసా అనే కార్యక్రమం పెట్టారు. ఆరోజు రాజశేఖర రెడ్డి గారు రైతులకు ఉచిత విద్యుత్ మొదటి ఎజెండాగా పెడితే ఈరోజు మా నాయకులు జగన్మోహన్ రెడ్డి గారు మొదటి ఎజెండా క్రింద రైతు భరోసా పెట్టారు. ఆ రైతు భరోసా ద్వారా యావత్తు రైతాంగానికి మేలు జరగడంతోబాటు ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక్క రిగ్ ఏర్పాటు చేసి ఎవరైతే సాగునీరు, తాగునీరు వాళ్లు కావాలనుకుంటే ఒక్కొక్క రిగ్గును కేటాయించాలనే ఉద్దేశంతో, 200 రిగ్గులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రతీ నియోజకవర్గానికి ఇవ్వాలనే ఉద్దేశంతో, ఏ ముఖ్యమంత్రీ ఇలాంటి కార్యక్రమం రైతులకు కోసం, రైతుల మేలుకోసం, క్షేమం కోసం ఆలోచించిన దాఖలాలు లేవు. కేవలం జగన్మోహన్ రెడ్డి గారు ఒక రైతుబిడ్డగా ఆలోచన చేసి ఈరోజు చేశారు. చాలా మంది అనుకోవచ్చు. రాజశేఖర రెడ్డి గారి పంచెకట్టు చూసి ఎంతో ఆదర్శవంతమైన నాయకుడిగా, ఈరోజు రైతాంగానికి రైతు బాంధవుడిగా పేరుగాంచిన ఆ రైతుబిడ్డ కొడుకుగా ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది.

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టంగా చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరోజు రాజశేఖర రెడ్డి గారు ఏ విధంగానైతే డ్వాక్రా చెల్లెమ్మలకు పావలా వడ్డీకే రుణ సదుపాయం కల్పించారో, వేలాది రూపాయలతో బ్రహ్మాండంగా పటిష్టమైన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్లారో, దానిని గడిచిన ప్రభుత్వంలోని పెద్దలందరూ ఎన్ని అనుకున్నా సరే వ్యవస్థను కుదేలు చేసి డ్వాక్రా సంఘాల వాళ్లకు టోకరా చూపించి డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి, మాఫీ మాఫీ అని చెప్పి హ్యాపీగా అధికారంలోకి వచ్చి వాళ్లందరికీ టోపీ పెట్టి ఈరోజు గట్టిగా బీపీ వచ్చినట్లుగా మాట్లాడుతున్నటు వంటి పెద్దలు ఒకసారి గమనించాలని ప్రతిపక్షంలో ఉన్న నాయకులందర్నీ అడుగుతున్నాను. సంకల్పబలంతో ముందుకు వెళుతున్న తరుణంలో ఆరోజు నాయకులు రాజశేఖర రెడ్డిగారు రైతాంగానికి ఏ విధంగా మేలు చేశారో అదే రీతిలో జగన్మోహన్ రెడ్డి గారు చేస్తూ డ్వాక్రా చెల్లెమ్మలకు రెండో ఎజెండాగా పెట్టిన అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని కేవలం డ్వాక్రా చెల్లెమ్మలందరికీ ఎన్ని రుణాలైతే ఉన్నాయో, ఎన్నికల వరకు ఎంత అప్పు ఉందో, ఆ అప్పులతో మీరు తిప్పలు పడవలసిన అవసరం లేదు, గత ప్రభుత్వం మాదిరిగా కాదు. ఇది మీకోసం పుట్టింది. అక్కచెల్లెళ్లు అందరికీ అండగా ఉంటానని చెప్పి ఈరోజు డ్వాక్రా చెల్లెమ్మలందరికీ ఎంతైతే అప్పు ఉందో ఆ అప్పు అంతా నాలుగు విడతలుగా మీచేతికే నేరుగా అందించే అద్భుతమైన వై.ఎస్.ఆర్. ఆసరా అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రెండవ నవరత్నంగా చేపట్టారు. గవర్నర్ గారి ప్రసంగంలో క్లియర్‌గా పొందుపరిచారు.

అధ్యక్షా, మూడవ నవరత్నం క్రింద ఆరోజు రాజశేఖర రెడ్డిగారు కేవలం రూ.70 ఉన్న పింఛనును, ఎవరైనా ఒకరు పోతేనే ఇస్తామని గత ప్రభుత్వంలో ఉన్న ఆలోచనలు గానీ, గతంలో ఉన్న విధానాలు గానీ అలా కాదని శాచ్యురేషన్ విధానంతో అర్హులు ఎవరైతే ఉన్నారో వాళ్లందరికీ రూ.70 నుంచి రూ.200 చేస్తే మా నాయకులు మూడవ నవరత్నం కింద రూ.2000 చేస్తామని సగర్వంగా ప్రకటించారు. రూ.2000 చేయాలనే ఆలోచన మీకు లేదు. ఆ ఆలోచన మీకు లేకున్నా కేవలం రెండు నెలల్లో ఎన్నికలు ఉన్నాయని అకస్మాత్తుగా పింఛను తీసుకునే వాళ్లందరూ మీకు గుర్తుకు వచ్చారు. ఇక్కడ దుకాణం ఖాళీ అయిపోతుంది. కేవలం రెండు నెలల్లో దుకాణం ఖాళీ చేయాలి, మన వ్యాపారం మూసేయాలి, అంతా ఖాళీ అయిపోతుందని అమాంతం వాళ్ల మీద ప్రేమ వచ్చి వాళ్లకు పింఛను మేము రూ.2000 ఇస్తామన్నారు. అందుచేత మా నాయకుడు కన్నా నువ్వు రూ.2000 ఇస్తే నీకన్నా నేను రూ.3000 వరకూ పింఛను మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని జగన్మోహన్ రెడ్డి గారు గట్టిగా భరోసా ఇచ్చారు. భరోసా ఇచ్చారు కాబట్టే ఈరోజు మహిళలందరూ మావైపు తిరిగే కార్యక్రమం చేయడం జరిగింది. అధ్యక్షా, వృద్ధులు గానీ, వికలాంగులు గానీ ఎవరూ కూడా టెన్షన్ లేకుండా ఎప్పుడైతే జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిందో, ఆనాటి రాజన్న ప్రభుత్వం లాగా బ్రహ్మాండంగా ఫంక్షన్స్ చేసుకునే అవకాశం వచ్చిందంటే అది కేవలం ప్రజలు ఎంత నీరాజనాలు పట్టారో ఒక్కసారి ఆలోచన చేయమని తెలియచేస్తున్నాను. ఇదొక్క అంశమే కాదు.

అధ్యక్షా, అమ్మఒడి, చదువుల బడి అనే కార్యక్రమం ద్వారా ఈరోజు ఇక్కడున్న పేద తల్లులందరూ కూడా పాపం వాళ్ల దగ్గర డబ్బులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒకటి మనం ఆలోచించుకోవాలి. ఎందుకంటే గవర్నర్ గారి ప్రసంగం అద్భుతమైన ప్రసంగం అని చెప్పడానికి కూడా మీరు ఒకసారి ఆలోచన చేసుకుంటే ఎప్పుడైనా సరే చేసిన చేసిన తప్పు ఒప్పుకున్నప్పుడు ఆ "తప్పు తిప్పలు తప్పు గొప్పయే కానీ గొప్ప గొప్పలు గూర్చి టప్పాలు గుప్పితే తప్పక తిప్పలతో కుప్పకూలు" అని ఒక కవి చెప్పిన ఒక పద్యాన్ని మీకు వర్తిస్తుంది. ఎటువంటి సందేహం లేదు(బెల్). మీరు చూపించిన ఏ స్కీము అయినా మీకు ఒక్కటైనా గుర్తుందా? ఆదరణ అన్నారు, నిరాదరణ అన్నారు, దీపం అన్నారు, ధూపం అన్నారు. ఇక్కడున్న ఒక వర్గాన్ని కత్తి అన్నారు. మరొక వర్గాన్ని సుత్తి అన్నారు. ఇంటి ముందు గొయ్యి అన్నారు. ఇంటి వెనకాల నుయ్యి అన్నారు. వ్యవసాయం అంటే నోరుముయ్యి ఇలాంటి స్కీములన్నీ మీరు పెట్టి పప్పు బెల్లాలట, పసుపు కుంకాలట, మొగుడు పెళ్లాలట, ఏమిటండీ ఈ స్కీములు? ఎన్నికల వరకూ మీకు ఇవి జ్ఞాపకం రాలేదా? అప్పుడా పసుపు, కుంకుమలు. మీకు బాగా పసుపు సున్నం రాశారు. మాకు కుంకుమతో విజయ తిలకం రాశారు. కాబట్టి మీరు ఆలోచన చేసుకోవాలి. మీరు చేస్తున్న స్కీములన్నీ స్కాముల కింద మారిపోవడానికి తెలుగు తమ్ముళ్లకు అవకాశం ఇచ్చిన విధంగా ఉన్నాయి గానీ ఒక్కటైనా అద్భుతమైన కార్యక్రమం ఉందా? మా నాయకుడు ఆరోజు రాజన్న రాజ్యంలో ఆరోజు ఏ పథకాలున్నాయో వాటిలో పథకాలన్నీ మీరు నీరుగార్చే కార్యక్రమం చేశారు తప్ప ఏ పథకాన్నైనా కొనసాగించారా?

(బెల్)

అంటే మీకు భయం. దయచేసి మీరు ఆలోచన చేసుకుని ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాల్లో ఈరోజు నవరత్నాలని గవర్నర్‌గారు చెప్పిన ప్రసంగంలో (బెల్) ఈరోజు పొందుపరచిన కేవలం రెండు పేజీల మేనిఫెస్టోను 15 పేజీలు గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచిన డాక్యుమెంటుని (మైకు కట్ చేయబడింది) అమలు చేస్తే పది కాలాల పాటు భవిష్యత్తు ఉంటుందని తెలియచేసుకుంటూ నాకు ఈ అవకాశం కల్పించిన స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: డా.సీదిరి అప్పలరాజు గారు.

శ్రీ సీదిరి అప్పలరాజు (పలాస): అధ్యక్షా, నమస్కారం. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేసే కార్యక్రమంలో నాకు అవకాశం ఇచ్చినందుకు, వెనుకబడిన జిల్లా నుంచి, వెనుకబడిన నియోజక వర్గం నుంచి, వెనుకబడిన తరగతి నుంచి వచ్చిన వాడిని.

మిస్టర్ స్పీకర్: డాక్టర్ గారూ, సమయాన్ని కొద్దిగా గమనంలోకి పెట్టుకోండి.

శ్రీ సీదిరి అప్పల రాజు (పలాస): అధ్యక్షా, అందరికన్నా జూనియర్‌ని. నాకు అవకాశం ఇచ్చిన సభకు, అధ్యక్షుల వారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ముందుగా మా మంత్రిగారు అవంతిశ్రీనివాస్ గారు మాట్లాడుతున్నప్పుడు చాలా మంది తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్డు తగులుతున్నారు. ఈ సందర్భంగా నాకు అనిపించింది ఏమిటంటే అయ్యో మంత్రి గారు మాతో ఈ ప్రక్కన ఉండవలసిన వారు, ఆ ప్రక్కన ఉండటం వలన మంత్రి అయిపోయారనే అసూయ, బాధ కళ్లల్లో, మొహాల్లో కనిపిస్తుందే తప్ప మరొకటి కాదనే విషయాన్ని మీదృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ సందర్భంగా గవర్నర్ గారు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఆరోగ్యానికి సంబంధించి చాలా బ్రహ్మాండమైన విషయాలు చెప్పారు. ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో వెళుతుంది అని చెప్పడానికి మనం మూడు పేరామీటర్లు తీసుకుంటాము. Human development index అని తలసరి ఆదాయం, అక్షరాస్యత, జీవిత కాలం ఈ మూడింటినీ పరిగణనలోకి తీసుకుని human development index అన్న దానిని కాలిక్యులేట్ చేసి అభివృద్ధి పథంలోకి వెళ్లిందా లేదా అన్న విషయాలు మాట్లాడతాం. ఈ మూడింటిలో ప్రధానమైనది జీవిత కాలం. అంటే ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం. ఈ సందర్భంగా మనందరికీ తెలుసు. దివంగత నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ప్రజారోగ్యమే పరమావధిగా ఒక అద్భుతమైన ఆరోగ్యశ్రీ పథకాన్ని మన ముందుకు తీసుకుని రావడం జరిగింది.

10.20 AM

ఈ ఆరోగ్యశ్రీ పథకాన్ని గత ప్రభుత్వం ఏ రకంగా తుంగలో త్రొక్కిందనే విషయాన్ని మీ ముందు ఉంచబోతున్నాను.

అధ్యక్షా, 2014-15వ సంవత్సర కాలానికి ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి రూ.650.00 కోట్లు అవసరమని చెప్పి ప్రపోజల్స్ పెడితే, రూ. 150.00 కోట్లు కోత విధించి రూ. 500.00 కోట్లు శాంక్షన్ చేశారు. అలాగే, 2015-16 వ సంవత్సర కాలానికి రూ. 860.00 కోట్లు ప్రపోజల్స్ పెడితే, మళ్లీ అందులో రూ. 500.00 కోట్లే శాంక్షన్ చేశారు. 2016-17వ సంవత్సరానికి చూస్తే రూ. 910.00 కోట్లు ప్రపోజల్స్ పెడితే మళ్లీ as it is గా అదే కోత అదే రూ. 500.00 కోట్లు ఆ నాటి ప్రభుత్వం శాంక్షన్ చేయడం జరిగింది. 2017-18వ సంవత్సరానికి చూస్తే, రూ. 1,450.00 కోట్లు ప్రపోజల్స్ పెడితే రూ. 1,000.00 కోట్లు ఆనాటి ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగింది. అందులో కూడా రూ. 400.00 కోట్లు బకాయిల రూపంలో ఉంచేసిన పరిస్థితి కనబడింది.

అధ్యక్షా, నిధుల్లోనే కోత పెట్టలేదు. జబ్బుల్లో సైతం గత ప్రభుత్వం కోత పెట్టిన పరిస్థితి ఉంది. గతంలో 1,400 జబ్బులు ఆరోగ్యశ్రీ పథకం క్రింద కవర్ అయ్యే పరిస్థితి ఉంటే, ఇంచుమించుగా 400 జబ్బులకు కోత విధించి 1,044 జబ్బులకు పరిమితం చేసిన పరిస్థితి ఉంది. అంతేకాదు, ఈ 1,044 జబ్బుల్లో 133 జబ్బులకు కేవలం ప్రభుత్వాసుపత్రులోనే వైద్యం చేసుకోవాలని చెప్పి నియమ, నిబంధనలు పెట్టిన పరిస్థితి ఉంది. ఈ ఐదు సంవత్సరాల్లో ఒక జబ్బు పరిమితి రూ. 2.00 లక్షల నుంచి రూ. 2.50 లక్షలకు పెంచారు. కానీ, ఆసుపత్రులకు శాంక్షన్ చేసినటువంటి ఒక జబ్బుకు ఎంతైతే రేటు ఉందో ఆ రేటులో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. దానివల్ల ఏమిటంటే, ప్రతి సంవత్సరం కూడా ఈ ప్రైవేట్ ఆసుపత్రులు ఏవైతే ఈ ఆరోగ్యశ్రీ హాస్పిటల్స్ ఉన్నాయో, ఆయా ఆసుపత్రుల్లో పనిచేసే వైద్య సిబ్బంది సమ్మె ప్రారంభించిన పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని మనం చాలా తీవ్రంగా పరిగణించాల్సిన అంశం. చాలా ముఖ్యమైన విషయం. ఇప్పుడు నిధుల విషయం గురించి మాట్లాడాం. ఇప్పుడు ఫ్యాకల్టీ విషయం గురించి మాట్లాడితే, ఈ ఐదు సంవత్సరాల్లో అనేక రకాలైన ఖాళీ పోస్ట్‌లను భర్తీ చేయకుండా అలాగే ఉంచేసిన పరిస్థితి ఉంది. సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు టోటల్‌గా 2,207 పోస్టులు అవసరమైతే, ఖాళీలేమో 434 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ఉన్నాయి. స్టాఫ్ నర్స్ పోస్టుల విషయానికొస్తే, 4,935 స్టాఫ్ నర్స్ పోస్టులకు గానూ 1,210 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయకుండా గత ప్రభుత్వం ఖాళీగా ఉంచడం జరిగింది. అదే విధంగా Male Multi-purpose Health Assistant పోస్టుల విషయంలో 4,973 పోస్టులకు గానూ 1,681 పోస్టులను ఖాళీగా ఉంచారు. అదే విధంగా Female Multi-purpose Health Assistant పోస్టుల విషయాన్ని చూస్తే 6,701 పోస్టులకు గానూ,

1,672 పోస్టులను గత ప్రభుత్వం ఖాళీగా ఉంచడం జరిగింది. ల్యాబ్ టెక్నీషియన్స్ పోస్టుల విషయంలోనైతే 253 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫార్మసిస్ట్ పోస్టులను చూస్తే 241 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సాధారణ ఎన్నికలకు గడువు మరొక రెండు నెలల సమయం ఉందనగా ఆదరాబాదరాగా ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ నందు చాలా మంది డాక్టర్స్‌ను రిక్రూట్ చేయడం జరిగింది. ఎన్నికల ముందు వీళ్లు చేసిన రకరకాల విన్యాసాల్ని ప్రజలెవ్వరూ విశ్వసించలేదు. అలాగే చాలా ముఖ్యమైన అంశం. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఇంచుమించుగా 40 లక్షల కుటుంబాలను ఆరోగ్యశ్రీ పథకం నుంచి దూరం చేసిన పరిస్థితి ఉంది. ఇది చాలా mythological గా చేశారు. మనం చూస్తుంటాం. ప్రతి నెల రేషన్ తీసుకునే పరిస్థితి బీద కుటుంబాల్లో ఉంటుంది. వివిధ రకాలుగా కారణాలు చెప్పి ఇంచుమించుగా రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల కుటుంబాలు ప్రతి నెల రేషన్ తీసుకోవడం లేదు. 10 లక్షల కుటుంబాలేమో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయిన పరిస్థితి ఉంది. అంటే, ఈ 26 లక్షల కుటుంబాలకు సంబంధించి ఎవరైతే ప్రతి నెల రేషన్ తీసుకోవడంలేదో వాళ్లకు Finger print పడటం లేదని ఆరోగ్యశ్రీ కార్డు కూడా కట్ చేసిన పరిస్థితి ఉంది. 20 లక్షల కుటుంబాలంటే ఇంచుమించుగా 40 లక్షల మందికి ఆరోగ్యశ్రీ పథకం నుంచి కోత విధించి ఈ ఆరోగ్యశ్రీ ద్వారా అందే సేవలను పేదవాళ్లకు అందనీయకుండా దూరం చేసిన పరిస్థితి ఉంది. అంతేకాదు, ఆ టైమ్ అప్పుడు మనం చూశాం. స్వర్గీయ డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి హయాంలో 104 పథకం, 108 పథకం రెండింటినీ చాలా బ్రహ్మాండంగా ఆర్గనైజ్ చేసిన పరిస్థితి ఉంది. కానీ, ఈ ఐదు సంవత్సరాల్లో 108 పథకం అన్న దాన్ని ఒక చరిత్ర క్రింద మార్చేసిన దౌర్భాగ్యమైన పరిపాలనను మనం చూశాం. ఆ 104 పథకం క్రింద నడుస్తోన్న వాహనంలో ఆనాడు ఒక డాక్టర్ కూడా అందుబాటులో ఉండే పరిస్థితి కనబడేది. ఎం.బి.బి.ఎస్. డాక్టర్ ఆ 104 వాహనంలో అవసరమైనప్పుడు వైద్యం అందించే నిమిత్తం అందుబాటులో ఉండేవారు. దాన్నేమో గత ప్రభుత్వ హయాంలో "చంద్రన్న సంచార చికిత్స" అని పేరు మార్చడం జరిగింది. మనం చాలా రకాలైన పేర్లను గత ఐదు సంవత్సరాల క్రితం నుంచి చూశాం. ఇప్పుడే గౌరవ సభ్యులు కరణం ధర్మశ్రీ గారు చాలా పేర్లను చెప్పడం జరిగింది. అలాంటిదే ఇదొక పేరు. చంద్రన్న సంచార చికిత్స అనే పేరుతో ప్రారంభించి అందులో నుంచి అప్పటి వరకు ఉన్న డాక్టర్లను తొలగించారు. 108 గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పరిస్థితి మనకందరికీ తెలిసిన విషయమే. ఇలాంటి పరిస్థితుల్లో మొన్న గవర్నర్ గారు మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనలకు అద్దం పట్టే విధంగా ఒక అద్భుతమైన మాటను వారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. ప్రధానమైన అంశం. రూ.5.00 లక్షల వార్షిక ఆదాయం మించనటువంటి కుటుంబాలన్నింటికీ కూడా ఆరోగ్యశ్రీ క్రింద కవర్ చేస్తామని ప్రభుత్వం తరఫున గవర్నర్ గారు చెప్పడం

జరిగింది. చాలా బ్రహ్మాండమైన విషయం. రూ.5.00 లక్షల వరకు పరిమితం అనేది ఏమిటంటే, రాష్ట్రంలో ఉన్న అన్ని మ్యాగ్జిమమ్ కుటుంబాలను ఆరోగ్యశ్రీ క్రింద కవర్ చేయడానికి మనకు అవకాశం ఉంటుంది. అంతేకాదు, వైద్య ఖర్చులు రూ. 1,000/- లు దాటితే ఆరోగ్యశ్రీ క్రింద పేదవాళ్లకు ఉచితంగా వైద్యం అందిస్తామని చెప్పడమనే విషయం చరిత్రాత్మకమైన విషయం. దీనిని ఏ విధంగా అమలుపర్చాలనే విషయం కోసం ప్రత్యేకమైన నిపుణులతో కూడిన కమిటీని కూడా మొన్ననే constitute చేయడం జరిగింది.

అధ్యక్షా, చాలా ప్రధానమైన అంశం గురించి గవర్నర్ గారు చెప్పారు. 1,095 జబ్బులేవైతే ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ పథకం క్రింద కవర్ అవుతున్నాయో, వాటికి అదనంగా 936 జబ్బులను జోడించి మొత్తం కలిపి రెండు వేల పైచిలుకు జబ్బులను కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చి ప్రతి పేదవాడు కూడా అద్భుతమైన వైద్యాన్ని పొందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోందని చెప్పి గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. చాలా ముఖ్యమైన అంశం. Chronic diseases, young stage లో renal diseases తో బాధపడే వారి కోసం, అలాగే, Thalassemia వ్యాధితో బాధపడే వారి కోసం నెల నెల రూ.10 వేల మొత్తాన్ని పెన్షన్ క్రింద ఇస్తామని చెప్పడమనేది నిజంగా చరిత్రలో మిగిలిపోయే అంశం.

అధ్యక్షా, ఈ సందర్భంగా మరొక రెండు విషయాలను మీ ముందుకు తీసుకురాబోతున్నాను. దివంగతనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి హయాంలో చాలా ప్రభుత్వాసుపత్రుల్లో కూడా ఆరోగ్యశ్రీ పథకం అమలు జరిగేది. ఆరోగ్యశ్రీ పథకం క్రింద వచ్చిన ఫండింగ్ ఏదైతే ఉందో దాంట్లో 40% ఫండింగ్ ఆ ఆసుపత్రుల్లో ఉన్న వైద్యులకు జీతం కింద ఇచ్చి, మిగిలిన 60% ఫండింగ్‌తో ఆ ఆసుపత్రి infrastructure development కు ఉపయోగించే విధంగా వారి హయాంలో నియమ నిబంధనలు ఉండేవి. అలాంటిది గత ఐదు సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఏ రకంగా చేసిందనడానికి ఉదాహరణలు కోకొల్లలు. ప్రజలకు కూడా వివరించలేనటువంటి పరిస్థితి ప్రస్తుతం ఉంది. చాలా ముఖ్యమైన అంశం.

Primary Health Care ను strengthen చేయడం కోసం గవర్నర్ గారు రెండు విషయాలను చెప్పారు. ఈ రాష్ట్రంలో ఉన్న 45 వేల పైచిలుకు ఆశా వర్కర్ల జీతాన్ని రూ. 10 వేలకు పెంచబోతున్నామని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, చాలా ప్రధానమైన role వీళ్లు గ్రామ స్థాయిలో బాలికల పోషణ విషయంలో గానీ, చిన్న పిల్లల సంరక్షణ విషయంలో గానీ, అలాగే వృద్ధుల ఆరోగ్య విషయంలో గానీ, immunization విషయంలో గానీ చాలా ప్రధానమైన భూమికను ఆశా వర్కర్లు పోషిస్తారు. వీళ్లకు జీతాలు పెంచుతామని చెప్పడం చాలా అద్భుతమైన విషయమని నేను ఈ సందర్భంగా సభ ముందుకు తీసుకువస్తున్నాను. అంతేకాదు అంగన్‌వాడీ ఆయాలకు రూ. 6,000/- ల నుంచి రూ. 7,500/- లు, అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే జీతం రూ.10,500/- లు ఉండగా, ఆ మొత్తాన్ని రూ.11,500/- లు చేయడం జరిగింది. వీళ్లు కూడా Primary Health Care విషయంలో చాలా ప్రధానమైన భూమికను పోషించబోతున్నారని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మరో ముఖ్యమైన అంశం.

Tribal Health Care Workers – వాళ్లకు గత ప్రభుత్వంలో నెలకు honorarium క్రింద రూ. 400/- లు ఇచ్చేడిది. ఆ మొత్తాన్ని కూడా పెంచడం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రి గారు నిజంగానే కరుణామయుడు. రూ.400/- ల మొత్తాన్ని రూ.4 వేల రూపాయలకు పెంచుతామని చెప్పడం నిజంగా గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపర్చడానికి ఇది దోహదం చేస్తుందని, ఇది చాలా ముఖ్యమైన అంశమనే విషయాన్ని నేను మీ ముందుకు తీసుకువస్తున్నాను. అదే విధంగా Secondary Care Hospitals strengthen చేయాలంటే స్టాఫ్‌ను పెంచాల్సిన అవసరం ఉంది. దాని కోసం మొన్ననే నోటిఫికేషన్ చూశాం. 3 వేల పైచిలుకు స్టాఫ్ నర్సు పోస్టులను యుద్ధప్రాతిపదికన రిక్రూట్ చేయబోతున్నామని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు చెప్పడం నిజంగా సెకండరీ కేర్‌లో ఉన్న హాస్పిటల్స్‌కు అదొక వరం లాంటిదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతే కాదు Child Care Hospitals, Arogya Sri Net Work Hospitals ఉన్నాయి. అలాగే గవర్నమెంట్ సెక్టార్‌లో టీచింగ్ హాస్పిటల్స్ ఉన్నాయి. వీటన్నింటినీ ఆధునీకరించడం కోసం ఒక అద్భుతమైన ప్రణాళికను రచించడం కోసం ఒక హెల్త్ కమిటీని జగన్మోహన్ రెడ్డి గారు ఏర్పాటుచేయడాన్ని మొన్ననే మనం చూశాం. ఈ సందర్భంగా ఒక మాట చెబుతాను. నేను శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతం నుంచి వచ్చాను. ఉద్దానం ప్రాంతమంటే మీకందరికీ తెలుసు. ఉద్దానం అంటే ఉద్యానవనం. ఆ ఉద్యానవనం ఇప్పుడు పచ్చగా లేదు.

10.30 AM

కిడ్నీ వ్యాధులు సంభవించడం నిత్యం పత్రికల్లో చూస్తున్నాము. రోజుకు ఇద్దరూ, ముగ్గురు మరణిస్తున్నారు. 20సంవత్సరాల యువకుడు మరణించారని ఒక రోజు, 45 సంవత్సరాల నడి

వయస్కుడు మరణించారని, 65 సంవత్సరాల వృద్ధురాలు మరణించారంటూ మరొక రోజు దిన పత్రికల్లో రావడం నిత్యకృత్యం అయిపోయింది. ఇటువంటి ఉద్దాన ప్రాంతానికి ఊపిరి పీల్చే విధంగా జగన్మోహన్‌రెడ్డి గారు ఒక అద్భుతమైన కార్యాచరణ ప్రణాళికను సూచించడం జరిగింది. ఈ ప్రభుత్వ హయాంలో మా ఉద్దాన ప్రాంతంలోని కిడ్నీ బాధితుల కళ్లల్లో ఆనందాన్ని చూడబోతున్నామన్న ఆశతో ఉన్నాము. ఇదే సందర్భంలో **end stage renal disease**లో ఉండి **dialysis** చికిత్స చేసుకుంటున్న కిడ్నీ రోగులకు రూ.10,000/- లు చొప్పున పింఛను ఇస్తామనడం ఉద్దాన ప్రాంతంలోని కిడ్నీ రోగులకు ఊపిరి ఊదినటువంటి దివ్య ఔషదమని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

చివరగా ఒక్క మాట అధ్యక్షా, నేను వృత్తిరీత్యా డాక్టరును. గత నాలుగైదు రోజులుగా మనం దినపత్రికలు, టీవీల్లో చూస్తున్నాము, డాక్టర్లు సమ్మె చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా డాక్టర్లు సమ్మెబాట పడుతున్నారు. నెలకో, రెండు నెలలకో, ఆరు నెలలకో, సంవత్సరానికో డాక్టర్లు దేశంలో, రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట సమ్మె బాట పట్టడం మనందరం చూస్తున్నాము. చంద్రబాబు నాయుడు గారు 2003లో ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో జూనియర్ డాక్టర్లు అందరి చేత 45రోజులు సమ్మె చేయించిన విషయాన్ని ఇప్పటి ప్రతిపక్ష నాయకులు ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. డాక్టర్ల మీద దాడులు పెరిగిపోయాయి. దీనికోసం ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకురమ్మని దీనిని గవర్నరు గారి దృష్టిలో, అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో పెట్టి అర్జెంటుగా యుద్ధ ప్రాతిపతికన డాక్టర్ల సమస్యలను పరిష్కరించే విధంగా మీరొక సూచన చేయాలని ఈ సభాముఖంగా కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : వరప్రసాద రావు గారు..

శ్రీ వెలగపల్లి వరప్రసాదరావు (గూడూరు): అధ్యక్షా, నాకు ఈ గొప్ప అవకాశం ఇచ్చినందుకు గౌరవ సభాధ్యక్షులకు మనస్ఫూర్తిగా వందనాలు తెలియజేస్తున్నాను. ఇదే విధంగా గత ఆరుసార్లు శాసనసభ్యునిగా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారో, అలాగే పది కాలాల పాటు ఉంటూ రాష్ట్ర సేవ చేసుకుంటూ మాలాంటి వాళ్లకు దారి చూపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అదేవిధంగా ఒక మంచి వ్యక్తిని సభాధ్యక్షులుగా ఇచ్చినందుకు, ఉన్నమాటను ఉన్నట్లుగా చెప్పే వ్యక్తిని, ఏ కల్మషం లేని వ్యక్తిని మాకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి కూడా అభినందనలు తెలియజేస్తున్నాను. అదే సమయంలో నేను ఐఏఎస్‌ను విడచిపెట్టి ప్రజలలో ఉండాలని కోరుకున్నందుకు జగన్మోహన్ రెడ్డి గారు 2014లో పార్లమెంట్ సభ్యులుగా, 2019లో శాసనసభ్యునిగా నాకు అవకాశం ఇచ్చినందుకు నా తరఫున

మరియు నాకుటుంబం తరఫున వారికి చేతులు జోడించి నమస్కారాలు తెలియజేస్తున్నాను. వయస్సులో చాలా పెద్ద వాడిని, ఐఏఎస్ అనుభవం వల్ల కాని, చదువుకోవడం వల్ల కాని అన్ని రాష్ట్రాలు, దాదాపు ఇరవై అయిదు దేశాలు చూడటం జరిగింది. చాలామంది ముఖ్యమంత్రులతో పనిచేయడం కూడా జరిగింది. కాని ఇప్పుడున్న ముఖ్యమంత్రిని అటువంటి ధైర్యశాలిని, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని, పట్టుదల ఉన్న వ్యక్తిని నేను ఎక్కడా చూడలేదు. ఇంత వయస్సులో ఉన్న మేము కూడా వారిని చూసి నేర్చుకోవాలనిపించే విధంగా వారు ప్రవర్తిస్తుంటారు. వారు కూడా పది కాలాల పాటు ఉండి ప్రజల సేవ చేసుకోవాలి, వాళ్ల నాన్న గారు ఏవింధంగా ప్రజల సేవ చేసి, సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల గుండెల్లో ఉండి పోయారో వీరు కూడా అదే విధంగా ఉండాలని, వారు, వారి కుటుంబ సభ్యులు బాగుండాలని మనస్ఫూర్తిగా నేను ఆశిస్తున్నాను.

చాలా మంది వారి మీద దుష్ప్రచారం చేస్తారు, చేసినట్లుగా నేను విన్నాను. పెద్దలను గౌరవించరు, అహంకారం, కోపి అని ప్రచారం చేశారు. నా అనుభవం ఒక ఎంపీగా, పెద్దవాడిగా ఇక్కడున్న సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని ఒక్కసారి ఆశ పడుతున్నాను. వారి దగ్గర నేను ఐదు సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు ఆయన ఒక్కసారి కూడా నన్ను ఏక వచనంతో ఉచ్చరించ లేదు. ప్రతిసారి కూడా, ఒక కుటుంబ సభ్యులు చిన్న వారు పెద్ద వారిని ఎలా పిలుచుకుంటారో "ప్రసాదన్నా" అని పలకరించడంలో నేను ఎంతో సంతోషపడే వాడిని, గర్వించే వాడిని. ఏ రోజు కూడా వారు నన్ను ఒక్క మాట కూడా అనలేదని ఈ సభకు కూడా తెలియపరుచుకుంటున్నాను. అది మాత్రమే కాకుండా చక్కని సంప్రదాయాలు, సంస్కారాలతో మమ్మల్ని చూసేవారు. మాకు డిన్నర్లు, లంచ్‌లు ఏర్పాటు చేసేటప్పుడు ఏది ఉన్నా చక్కగా చెప్పేవారు, మాట్లాడుకునే వారిమి. ప్రతిపక్షంలో ఉండే వారు తెలుసుకోవల్సింది ఏమిటంటే జగన్మోహన్‌రెడ్డిగారు సంప్రదాయాలు, సంస్కారాలు ఉన్న వ్యక్తి అనిచెప్పి వారు తెలుసుకోవాలని కోరుకుంటున్నాను. పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయించి ప్రత్యేక హోదా సాధనలో నన్ను భాగస్వామ్యం చేయించినందుకు వారికి మనస్ఫూర్తిగా వందనాలు తెలియజేస్తున్నాను. నేను కూడా భాగస్వామిని అయినందుకు చాలా తృప్తి, సంతోషంగా ఉందని తెలియజేస్తున్నాను. ఒక విధంగా చూస్తే ఇంత ఎక్కువ మెజారిటీ మాకు రావడానికి కారణం 75 శాతం జగన్మోహన్‌రెడ్డిగారి కృషి , సంకల్పం, కష్టం కాగా మిగిలిన 25 శాతం ఇక్కడున్న ప్రతిపక్షం వారే ఈ అవకాశం ఇచ్చారని నాకు తెలుస్తోంది. ప్రతిసారి కూడా కారణం లేకుండా "ముద్దాయి" అని చెప్పడం, నిందలు వేయడం, అపరాదం అని చెప్పడం, అవమానాలు చేయడం, 2014లో జగన్మోహన్‌రెడ్డి గారిని సగం నిద్రపోయే సింహాన్ని లేపితే, 2019లో

పూర్తిగా నూరు శాతం నిద్ర లేపి బాగా దెబ్బతిన్న వారు ఇక్కడున్న తెలుగుదేశం వారు. వారు అలా అని ఉండక పోతే వారిలో ఆ దీక్ష, ఆ పట్టుదల ఇంత దూరం వచ్చి ఉండేది కాదు. వారు చేసిన ప్రజా సంకల్ప యాత్ర చూస్తుంటే, వారిని దగ్గరగా చూస్తుంటే ఒక్కొక్కసారి ఒక్కొక్క అడుగులో కూడా తెలుగుదేశం ప్రభుత్వ అన్యాయాలను, అక్రమాలను, అప్రజాస్వామ్యాన్ని, అహంకారాన్ని అణగద్రొక్కాలనే ఉద్దేశాన్ని నేను చూసేవాడిని. అదే చివరకు జరిగింది. చాలా సహన పరుడు, చాలా మందికి తెలియకపోవచ్చు. మేము వైఎస్ఆర్ పార్టీ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నాం, అక్కడ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు కూడా ఉన్నారు. మాకు ఎంతటి స్వతంత్రత ఉండేదంటే మేము ఏమి అనుకుంటే అది, అంత చక్కగా ఎప్పుడూ, ప్రత్యేక హోదా వంటి ముఖ్యమైన విషయాలు వచ్చినప్పుడు తప్ప, ఏనాడూ మాకు కట్టుబాట్లు లేకుండా ఎంతో స్వతంత్రతను కల్పించారు. అదే పక్కపార్టీ వారిని చూస్తే స్కూలు పిల్లలు తరహాలో హాజరు రాసుకుని పోయే పరిస్థితి ఉండేది. వీరి నుండి నేర్చుకోవాల్సిన పరిస్థితి వారికి చాలా ఉందని చెప్పి నేను భావిస్తున్నాను. సంక్షేమ పథకాలు చూస్తుంటే, ఏదో ఒక 70-80 సంవత్సరాలు అనుభవం ఉన్న వ్యక్తి లాగా ఈరోజు ముఖ్యమంత్రి గారు ఆవిధంగా చర్యలు తీసుకుంటున్నారని, ముఖ్యమంత్రి గారు అటువంటి చర్యలు తీసుకుంటున్నందుకు నాకు ఎంతో గర్వంగా ఉంది. ఏనాడు ఆకలు తెలియని వ్యక్తి, ఒక పెద్ద కుటుంబంలో అగ్ర కులంలో పుట్టి ఈ విధంగా పేద ప్రజల గురించి, అడుగున ఉన్న వారి గురించి ఎస్సీ, ఎస్టీ , బీసీల గురించి అంత దూరం ఆలోచిస్తున్నారంటే మాకు చాలా గర్వంగా ఉంది. ఒక వేళ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలో ఒక ముఖ్యమంత్రి అయ్యి ఉన్నా కూడా ఈ విధంగా, ఇంత ధైర్యంగా, ఇంత ఆలోచనతో సామాజిక న్యాయం కొరకు చేసి ఉండే వారా అన్నది నాకు అనుమానం వస్తుంది.

**10.40AM**

వారు మాకు అనేక సంక్షేమ పథకాలు చేసినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. తర్వాత అసలు విషయానికి వస్తే గవర్నర్‌గారి ప్రసంగంపైన మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ ఆశయాలను, పథకాలను ఏవిధంగా పొందుపరచారో ఇప్పటికే చాలామంది చక్కగా చెప్పారు. కానీ, నాకు నచ్చిన రెండు, మూడు పాయింట్లను మాత్రం చెప్పదలుచుకున్నాను. ముఖ్యంగా వైద్యం విషయం, మెరుగైన ఆరోగ్యశ్రీ. ప్రతీ పేదవాడికీ వెళ్తుంది గనుక ధైర్యంగా ప్రతీ ఒక్కరూ కూడా ఉండేటట్లుగా చేశారు గనుక వారికి అభినందనలు తెలియజేస్తున్నాను.

అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా మెరుగ్గా చేశారు. కేవలం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయడమే కాకుండా స్టూడెంట్స్ గౌరవంగా, ఆత్మాభిమానంతో ఉండేటట్టు, వారి చేతి ఖర్చులకు కూడా రూ.25,000లు ఇవ్వడం అన్నది కూడా సంతోషకరం.

అలాగే, ఏ ఒక్కరికీ రాని ఆలోచన గ్రామ సచివాలయం. ఒక్కసారి మనం ఆలోచిస్తే భారతదేశంలో ఏ ఒక్క ముఖ్యమంత్రికి కూడా ఇంత విప్లవాత్మకమైన ఆలోచన రాలేదు, ప్రజల దగ్గరకు పాలన తీసుకెళ్లాలని చెప్పి ప్రతీ ఒక్కరూ చెప్పేవారే తప్ప ఎవరూ ఆచరించినట్టుగా నేను గత 40, 50 సంవత్సరాల్లో చూడలేదు. ఇప్పుడు కార్యాచరణలో పెట్టడం చాలా సంతోషకరం. అందులో మేము భాగస్వాములుగా ఉండడమన్నది మేము ఏ జన్మలో చేసుకున్న సుకృతం అని భావిస్తున్నాము. అది ప్రతీ ఒక్క డోరు దగ్గరకు వెళ్లే విధంగా, ప్రజలు అధికారుల చుట్టూ, మంత్రుల చుట్టూ, ఎమ్మెల్యేల చుట్టూ, ఎంపీల చుట్టూ తిరగకుండా వారి పథకాలు వారి దగ్గరికే వచ్చేటట్టుగా ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు అన్నట్టుగా నిరూపించే విధంగా వారు చేసినందుకు వారికి వ్యక్తిగతంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

తర్వాత నిజమైన సామాజిక న్యాయం అన్నది 2009లో... ఒక విషయం కూడా, పేరు చెప్పడం తప్పు లేదు అనుకుంటాను. చిరంజీవిగారు సామాజిక న్యాయం పిలుపు ఇచ్చినప్పుడు నా IAS కి రాజీనామా చేసి వచ్చాను. అప్పుడు ప్రజలు ఆదరించ లేదు. వారు (చిరంజీవిగారు) కూడా ఎన్నోసార్లు వరప్రసాద్‌గారూ మీరు IAS కి రాజీనామా చేసి వచ్చారు. మిమ్మల్ని ఎంపీ చేయలేకపోయాను అని చెప్పి బాధ పడ్డారు. కానీ, ఇప్పుడు నిజమైన సామాజిక న్యాయాన్ని నేను చూస్తున్నాను. నాకెంతో గర్వంగా, గౌరవంగా ఉంది. ఎందుకంటే ఎప్పుడైనా ఒక్కసారి గనుక మనం ఆలోచించి చూస్తే ఒక్క శాతం అయినా ప్రజలు రాష్ట్ర సంపద, దేశ సంపద దాదాపు 60 శాతం తింటున్నారన్నది అందరికీ తెలిసిన విషయమే. మరొక 10 శాతం ఉన్న ప్రజలు మరో 30శాతం రాష్ట్ర సంపద, దేశ సంపద తింటున్నారు. అంటే 89శాతం ఉన్న ప్రజలు కేవలం ఆ 10శాతం ఉన్న రాష్ట్ర సంపద కొరకు బాధపడుతూ, ఏరోజుకారోజు గడవటానికి కూడా కష్టమున్న పరిస్థితి. అలాంటిదానికి ఒక నాంది పలికి, ఒక పునాది వేస్తున్నారు మా యువనాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు అన్నది నాకెంతో గర్వంగా ఉంది. ఏదో ఒక రోజు ఈవిధంగా రాష్ట్ర సంపద, దేశ సంపద సమానంగా ప్రజలకు వెళ్లకపోతే అది నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకోదన్నది నా భావన. వారికి వ్యక్తిగతంగా కూడా నా అభినందనలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు గౌరవంగా ఉండాలనే ఉద్దేశంతో వివాహ సమయంలో రూ.1 లక్ష ఇవ్వడం గాని, బీసీలు వారి సమస్యలను తెలుసుకోడానికి ఒక పర్మినెంట్ బీసీ కమిషన్ వేయడం, పింఛన్ వయస్సును 60ఏళ్లకు తగ్గించడం, అంతకుముందు ఉన్నవాళ్లు 65 ఏళ్లు చేసి చాలామందిని అనర్హులుగా చేశారన్న విషయం తెలుసు. అంతకుముందున్న ప్రభుత్వం 2014 నుంచి

2019కు దాదాపు 10 లక్షల పింఛన్లను పీకేశారు. ఆ విధంగా అనర్హులుగా చేయడం చాలా దురదృష్టకరం. ఈ సమయంలో కొన్ని విషయాలు, ఎంపీగా నేను ఉన్నప్పుడు గత ప్రభుత్వం గురించి, మాజీ ముఖ్యమంత్రిగారి గురించి, నా అనుభవం గురించి రాష్ట్ర ప్రజలకు, నా సహచరులకు తెలియజేయాలని చెప్పి ఆశ పడుతున్నాను. ఏవిధంగా వారు కోపరేటివ్ సంస్థలను నాశనం చేసుకుంటూ వచ్చారో, రేణిగుంటలో కారణం లేకుండా ఆ చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీని మూయడం గాని, అలాగే మిల్క్ కోపరేటివ్స్‌ని ఏవిధంగా నాశనం చేసుకుంటూ వచ్చారన్నది అందరికీ తెలిసిన విషయమే. అందరికీ దారి చూపించాల్సిన ఒక వ్యక్తి లబ్ధి కొరకు ఈవిధంగా చేయడమన్నది చాలా దురదృష్టకరం. మార్గదర్శకంగా ఉండవలసిన వ్యక్తి ఈవిధంగా ఉండవలసిన అవసరం వారికి లేదు అని ఒక్కసారి ఆలోచించుకుంటూ చూస్తే... చిన్న కుటుంబం, ఒకే బిడ్డ, బిడ్డకు మరో బిడ్డ. ఈవిధంగా ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజల కొరకు ఉన్న కోపరేటివ్స్‌ని నాశనం చేయడమన్నది చాలా దురదృష్టకరం. ఇప్పటికైనా వారు తెలుసుకుంటే చాలా బాగుంటుందనేది నా భావన.

అలాగే ప్రభుత్వ సంస్థలను ఏవిధంగా నాశనం చేసుకుంటూ వచ్చారంటే, నేను మూడు సంవత్సరాలు కలెక్టర్‌గా ఉన్నవాన్ని. ఆరోజు బ్రిటిష్ కాలం నుంచి ప్రభుత్వాన్ని ఎందుకు వేశారంటే గ్రామ ప్రజలు, పేద ప్రజలు ముఖ్యమంత్రిని, మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపీలను చూడలేరు గనుక వారికి అందుబాటులో ఉండేవిధంగా ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క కలెక్టరును వేసి ప్రభుత్వ పథకాల అన్నింటికీ వారే ఒక ముఖ్యమంత్రిలాగా ఉండే విధంగా వారు చేస్తే, చాలాసార్లు నేను కలెక్టరుగారి దగ్గరికి ప్రజలను, అర్హులను తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలు ఇవ్వండీ, ట్రాక్టర్స్ ఇవ్వండీ అని మేము కోరినప్పుడు ఒక కలెక్టరుగారు ఏమి చెప్పారూ అంటే, “సార్, మీకు తెలుసు కదా” అన్నారు. ఏమిటీ అని అంటే, “అది ఒక జన్మభూమి కమిటీ సార్, ఆ కమిటీ సంతకాలు చేస్తే తప్ప నేనేమీ చేయలేను” అని చెప్పారు. అంటే ఆ ప్రభుత్వ సంస్థను ఏవిధంగా నిర్వీర్యం చేశారనేది చెబుతున్నాను. దాని ఫలితంగా శాశ్వతంగా ఈ ప్రజాస్వామ్యం కూలిపోతుందన్నది అనుభవజ్ఞుడైన ఒక ముఖ్యమంత్రిగారికి తెలియలేదంటే చాలా చాలా దురదృష్టకరం.

మరొక విషయం, నేను చూసింది ఏమిటంటే, ఎంత అప్రజాస్వామ్యంగా, మా నెల్లూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిలో ఏమి జరిగిందంటే, మా వైఎస్సార్ పార్టీకి 35 జెడ్‌పిటిసీలు, తెలుగుదేశం వాళ్లకి కేవలం 15మంది జెడ్‌పిటిసీలు వస్తే ఎస్పీలతో, డిఎస్పీలతో, పట్టపగలు మా జెడ్‌పిటీసీలను చేత్తో లాక్కుపోవడం మేము చూశాము. మాకు కేవలం రెండు జిల్లా పరిషత్ ఛైర్మన్లకు మాత్రమే అవకాశం వస్తే ఒకటి కడప, రెండు నెల్లూరు. ఆ రెండూ కూడా ఏదోవిధంగా లాక్కోవాలని చెప్పి అప్రజాస్వామ్యంగా చేశారంటే చంద్రబాబునాయుడుగారు ఒక ముఖ్యమంత్రిగా ఉండటానికి అర్హులా అని అడుగుతున్నాను. ఎంత బాధ అంటే, ఏమంత అవసరం వచ్చింది? ప్రజలు ఎన్నుకున్నారు, వారికి అవకాశం ఇచ్చారు. 50లో 35 జెడ్‌పిటీసీలు అంటే హుందాగా విడిచిపెట్టి ఉండొచ్చు కదా. అది ఎన్నిసార్లు పోస్ట్‌పోన్ అయిందీ అంటే, ఎంతో మంది పోలీసులు నాముందే తీసుకెళ్తుంటే, మేము

అడిగినప్పుడు కూడా, కలెక్టరు గారు మాట్లాడితే వారి చేతిలో నుంచి ఫోన్‌ను తెలుగుదేశం ఎమ్మెల్యేలు లాక్కొని పారేశారు, ఎంత బాధాకరం? అప్పటికి కూడా, వారి **intelligence system** ఏమయింది? ఈ చంద్రబాబునాయుడుగారికి ఆపు చేయాలని చెప్పి మనసు రాలేదా? ఈ విధంగా చేసుకుంటూ వెళ్తే ప్రజాస్వామ్యం ఏమవుతుందో వారు తెలుసుకోవలసిన అవసరం ఉందని నేను తెలియజేస్తున్నాను.

(బెల్స్)

అలాగే, చివరికి 300 లెటర్లు రాస్తే, ముఖ్యమైన సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్తే, ఒక్కదానికి కూడా సమాధానం చెప్పలేదంటే నాకు చాలా బాధాకరంగా ఉంది. చాలా బాధాకరం. రెండు, మూడు ఉదాహరణలు చెబుతాను. సత్యవేడులో, అంటే ముఖ్యమంత్రిగారి జిల్లాలో ఒక మహిళా జూనియర్ కళాశాలలో తలుపులు లేకపోవడం వలన పశువులు అక్కడ పడుకొని రాత్రంతా పేడ వేస్తే అది తీయడానికి మనుషులు, వాచ్‌మెన్ లేక పట్టపగలు ఈ కళాశాల పిల్లలు చెట్టుకింద పాఠాలు నేర్చుకునే పరిస్థితి వస్తోంది, మీరు ఏమైనా చూడమని చెబితే కనీసం ఆ లెటర్ అందినట్టు కూడా, ఒక కార్యాలయం పెట్టుకుని ఉంటే ఎంత బాగుండేది? కనీసం, ఒక ఎంపీ లేఖ రాసినందుకు దానికి **acknowledgement** కూడా రాలేదు, పని ఎలాగూ చేయలేదు.

అలాగే ఇనుపూర్ అనే గ్రామంలో వంద ఇండ్లు ఉన్నచోట 5 బెల్టు షాపులు పెట్టి ఆ ఎస్సీ, ఎస్టీ, బీసీల దగ్గర సాయంకాలం వచ్చిన వేతనాల్ని ఆ బెల్టుషాపుల వాళ్లు తీసుకుపోతున్నారు, ఒక్కసారి ఆలోచించండీ, మహిళలు ఆత్మహత్యలు చేసుకున్నారు అని చెప్పి లేఖ రాస్తే దానికి కూడా సమాధానం లేదు.

అలాగే ఫింగర్ ప్రింట్స్ పడకపోవడం వలన చాలామంది రేషన్ తీసుకోలేకపోతున్నారు, ఒక్కసారి ఆలోచించండి, టెక్నాలజీ ఒకవైపు, నిజాలు ఒకవైపు అని చెప్పి ప్రాధేయపడితే దానికి కూడా సమాధానం లేదు. NREGS లో వచ్చిన గ్రాంట్లు అది రాష్ట్ర ప్రభుత్వం సొమ్ము కాదండీ, వేతనాల కొరకు కేంద్రం నుండి వచ్చిందండీ, అప్పుడున్న రాజశేఖరరెడ్డిగారు కేవలం 60శాతం మాత్రమే వేతనాలు ఈయటానికి అవకాశం ఉంటే, వారు 90శాతం వేతనాలు ఇచ్చి పేదవారిని ఆదుకున్నారు.

(బెల్స్)

మీ సమయంలో మెషీన్స్ పెట్టకూడదు, మెషీన్స్ పెట్టేలా చేస్తున్నారని చెప్పి చేసినా కూడా ఒక్క సమాధానం లేదు. ఆ విధంగా ప్రవర్తించారు. తర్వాత అహంకారంతో బీసీలను, ఎస్సీలను తిట్టారు. ఎస్సీలను తిట్టి ఎంత మాట అన్నారంటే, ఇప్పటికైనా సరే వారు (చంద్రబాబునాయుడుగారు) క్షమాపణ చెప్పకపోతే మాలాంటి దళితుల్లో, గుండెల్లో శాశ్వతంగా ఉండిపోతుంది. మాజీ ముఖ్యమంత్రిగారు ఇప్పుడైనా సరే "ఏ దళితుడు కూడా దళితుడుగా పుట్టకూడదు" అని వారు చెప్పారు గనుక ఒక్కసారి క్షమాపణ చెప్పకపోతే ఆ సమాజం ఎప్పుడూ కూడా మిమ్మల్ని క్షమించదు. మీకు చరిత్ర తెలియదు అనుకుంటా. చంద్రబాబునాయుడుగారూ చరిత్ర తెలుసుకోవలసిన అవసరం ఉంది.

10.50 AM

స్వాతంత్ర్యం రాకముందు వారికి నాలుగు ఆంక్షలు ఉన్నాయి. ఏ దళితులు కూడా చదువుకోడానికి, ఉద్యోగం చేయడానికి, వారి పేరు మీద భూమి పెట్టడానికి అవకాశం లేదు, వ్యాపారం చేయకూడదు. ఈ నాలుగు ఆంక్షలు ఉన్నప్పుడు ఏవిధంగా ఒక దళితుడు గానీ, బీసీ గానీ మంచి పదవుల్లో ఎలా ఉంటారో మీరు (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) ఆలోచించవద్దా! చరిత్ర తెలియని వాళ్లను ఏమంటారు? చాలా దురదృష్టకరం.

ఒక ముఖ్య విషయం చెబుతాను, నేను ఎంపీగా ఉన్నప్పుడు, నంద్యాల్లో నేను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయినపుడు...

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి : (మైక్ లేకుండా) సమయం తక్కువగా ఉన్నందున, ఉప సభాపతి గారి ఎన్నిక ఉన్నందున మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు : ముందు నన్ను మాట్లాడనివ్వండి, సమయం చాలా తక్కువగా ఉంది, నేను పూర్తి చేసిన తరువాత మాట్లాడండి. ఏది కూడా, ఒక్కటి నిజం కాని మాటను మాట్లాడను.

(బెల్)

ఒక్క నిమిషం అధ్యక్షా, నేను చాలాసార్లు చెప్పాను, గతంలో ఏవిధంగా నాకు ప్రలోభాలు పెట్టారో..

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

ప్రజాస్వామ్యాన్ని ఎలా నాశనం చేసుకుంటూ వస్తున్నారో చూడండి..

(బెల్)

(ప్రతిపక్షపార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

అవమానంతో, సిగ్గుతో తలవంచుకుంటారు.

(అధికార, విపక్షాల సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్రసాద్ గారూ మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు : నిజం కాని ఏ ఒక్క మాటనూ నేను చెప్పను.

(అంతరాయం కొనసాగింపు)

దయచేసి ఓపికగా వినాలి. మన భావితరాలకు మంచి ప్రజాస్వామ్యాన్ని ఇవ్వాలి తప్ప, ఈవిధంగా వ్యక్తిగత ప్రలోభాల కోసం చేయకూడదు. నంద్యాలలో మేము ఓడిపోయిన తరువాత..

మిస్టర్ స్పీకర్ : ప్రసాద్ గారూ ముందు మీరు కంక్లూడ్ చేయండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని పదే పదే కోరసాగారు)

చౌదరి గారూ.. ఒక్క నిమిషం వినండి. ఉప సభాపతి ఎన్నిక 11 గంటలకు అనుకున్నాం. 11.30 గం. లకు పోస్ట్‌పోన్ చేస్తున్నాం. మీరు (బుచ్చయ్య చౌదరి గారిని ఉద్దేశించి) మాట్లాడిన తరువాత డెప్యూటీ స్పీకర్ గారి ఎన్నిక ఉంటుంది. Let him complete in one minute, ప్రసాద్ గారు కంక్లూడ్ చేసిన తరువాత మీరు మాట్లాడండి. రిక్వెస్ట్ చేస్తున్నాం.

శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు : ప్రజాస్వామ్యాన్ని ఎలా ఖూనీ చేయాలనుకున్నారో, నాకు ఎలా ప్రలోభాలు పెట్టారో నేను చెప్పాలనుకున్నాను. నంద్యాల్లో నేను ఓడిపోయిన తరువాత ఒక రాజ్యసభ ఎంపీ, పేరు చెప్పొచ్చో, చెప్పకూడదో నాకు తెలియదు, కానీ కొన్ని క్లూలు ఇస్తాను.

( 'కడప' అని అధికారపక్ష పార్టీ సభ్యులు అన్నారు)

కడప అని ఎవరో చెప్పేశారు.

(బెల్)

ఏవిధంగా చేశారంటే, అప్పుడున్న ముఖ్యమంత్రి గారి కొడుకుని దగ్గర పెట్టుకొని నలుగురు మంత్రులతో మీకు యాభై కోట్లు ఇస్తాం, మరొక యాభై కోట్లతో మీరు పనులు చేసుకోవచ్చు, మొత్తం వందకోట్ల ఆశ చూపించి ప్రజాస్వామ్యాన్ని ఎలా ఖూనీ చేసుకుంటూ వచ్చారో అలాంటివాళ్లు ప్రజాసేవలో ఉండడానికి అర్హులా? పక్కన నలుగురు మంత్రులు ఉన్నారు, ఏవిధంగా ప్రజాస్వామ్యాన్ని తయారుచేస్తున్నారో చూడండి. నేను ప్రలోభాలకు లొంగని వ్యక్తిని కనుక నేను ఒకే ఒక మాట అన్నాను. నీ తల్లి నీకు ఎంత ముఖ్యమో, అంటే తల్లితో పార్టీ సమానం అని ఒకే ఒక మాట అన్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నీ పార్టీ కొరకు నీవు అంత ప్రాధేయ పడుతున్నావే, నా పార్టీ అని జగన్మోహన్ రెడ్డి గారి కుటుంబంలోని ఒక్కొక్కరు వెళ్లి, వారి తల్లి, సోదరి వెళ్లి, తన కొడుకు అంతంత కష్టపడి, వీధి వీధి వెళ్లి ఓట్లు వేయించుకున్న వారిని నేనూ గౌరవించాల కదా, పార్టీ మారనని ధైర్యంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఆవిధంగా 23 మంది ఎమ్మెల్యేలు ఏవిధంగా వెళ్లారో వారికి మనస్సాక్షి ఉండి ఉంటే ఆ ఇరవై ముగ్గుర్లో ఏ ఒక్కరూ పార్టీ మారేవాళ్లు కాదు. ఎందుకంటే ఆరోజు ఒకరు ప్రాధేయపడి జగన్మోహన్ రెడ్డి గారి దగ్గరకు వెళ్లి చేతులు జోడించి సీటు తెచ్చుకున్న తరువాత వారు కష్టపడి మనల్ని గెలిపిస్తే.. ఆవిధంగా పార్టీ మారడానికి ఆ ఇరవై ముగ్గురి ఎమ్మెల్యేలకు మనసు ఎలా వచ్చింది, కొనుక్కోడానికి వీరికి (ప్రతిపక్షంనుద్దేశించి) మనసు ఎలా వచ్చింది.

మిస్టర్ స్పీకర్ : ప్రసాద్ గారూ కంక్లూడ్ చేయండి.

శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు : అలాగే అధ్యక్షా, ప్రజాస్వామ్యమంటే వీరు (ప్రతిపక్షం) ఒక బొమ్మలాగ అనుకున్నారు. ప్రజలు బొమ్మలు అనుకున్నారు. వీళ్లకు ప్రజాస్వామ్యం యొక్క విలువ తెలియదు. ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యంలా ఉండాలి. ఒక ఆదర్శంగా వారు (ప్రతిపక్షం) రాజకీయం చూపిస్తే బాగుంటుంది. భావితరాలకు మనం మంచి ఆలోచన ఇవ్వాలి తప్ప ఈవిధంగా కేవలం డబ్బులతో ఓట్లు కొనాలన్న ఉద్దేశంతో గత నాలుగు సంవత్సరాల ఆరు నెలలు వారికి గుర్తుకు రాలేదా? అన్న క్యాంటిన్ అని ఇప్పుడు మొదలు పెట్టారు. ఒక మైనారిటీకి ఒక మంత్రి పదవి ఇవ్వాలని నాలుగు సంవత్సరాల ఆరు నెలలు వారికి (ప్రతిపక్షం) గుర్తుకురాలేదా? బీసీలను 'అంతుచూస్తా, తాటవలుస్తా' అన్న మాటలు వారు ఉపయోగించారంటే ప్రజాసేవలో ఉండడానికి వారు అర్హులా అని అడుగుతున్నాను.

(బెల్)

ఈవిధంగా వారు (ప్రతిపక్షం) చేసుకుంటూ వస్తే ఎక్కడికి వెళ్తామనేది ఒకసారి తెలియజేస్తున్నాను. వారిలో మార్పు రావాలి, ఆరోజు కారణం లేకుండా జగన్మోహన్ రెడ్డి గారిని తిట్టిన వ్యక్తి క్షమాపణ చెప్పాలి.

(బెల్)

అలాగే చంద్రబాబు నాయుడు గారు కూడా ఆవిధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినందుకు ఏదో ఒకరోజు ప్రజలకు క్షమాపణ చెప్పకపోతే వారు శాశ్వతంగా చరిత్రహీనులుగా మిగిలిపోతారని తెలియజేస్తూ నాకు ఈ గొప్ప అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుడికి మనస్ఫూర్తిగా వందనాలు తెలియజేస్తున్నాను. అలాగే ఇప్పుడున్న మా ముఖ్యమంత్రి గారికి నాకు ఈ గొప్ప అవకాశం ఇచ్చిన వారికి వందనాలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్: కోలగట్ల వీరభద్ర స్వామి గారూ, time constraint ఉన్నందువల్ల మీరు తొందరగా ముగించండి.

శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి (విజయనగరం): అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం మీద మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభలో గవర్నర్ గారు చేసిన ప్రసంగం వల్ల ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి, మనోధైర్యం ప్రజలకు తెలియజేసినట్లైంది. చిత్తశుద్ధి అంటే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామని, ఇప్పటికే ఈ ప్రభుత్వం ఆ వాగ్దానాలు అమలు చేసే దారిలో పయనం చేస్తుందని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఆశావర్కర్లకు రూ.3,000 ఉన్న జీతం రూ.10,000లకు పెంచడం గానీ, పోలీసులకు వారంలో ఒకరోజు సెలవుదినంగా ప్రకటించడం గానీ, ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి ప్రకటించని విధంగా 27 శాతం మధ్యంతర భృతిని ప్రకటించడం గానీ, ఇంకా చెప్పుకుంటూపోతే అనేక వాగ్దానాలు ఇప్పటికే అమలు చేయడం జరిగింది.

గత ప్రభుత్వాన్ని మనం ఒకసారి గుర్తుతెచ్చుకుంటే వారు (ప్రతిపక్షం) 2014 ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇస్తూ ఒక ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగింది. ఎన్నికల తరువాత ఆ మేనిఫెస్టోను ప్రజలు మరచిపోయేవిధంగా, ప్రజలకు మరలా మరలా గుర్తుకు రానివిధంగా ఆ మేనిఫెస్టోను మరిపించే విధంగా కొత్త వాగ్దానాలు ఆనాడు ముఖ్యమంత్రి గారు చేయడం జరిగింది. మరి ఈనాటి ఈ ప్రభుత్వం మేనిఫెస్టోను ప్రభుత్వం దగ్గరే కాదు ప్రజల హృదయాల్లో ఉండేవిధంగా చేశారు. ఈనాటి ముఖ్యమంత్రి గారు చెప్పారు మా మేనిఫెస్టో.. మేనిఫెస్టో కాదు, దాన్ని ఒక భగవద్గీతగా, ఒక బైబిల్‌గా, ఒక ఖురాన్‌గా పరిగణిస్తామని, సామాన్య ప్రజలకు గుర్తుండేవిధంగా అతి

తక్కువ వాగ్దానాలతో చేసిన మేనిఫోస్టో ఈరోజు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పెట్టాలంటే.. చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం ఉందని ప్రజలకు తెలియజేస్తున్నాం.

ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి మనోధైర్యం యావత్తు ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు అధ్యక్షా. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీచేసి అప్పులపాలు చేసి బాధ్యత అప్పజెప్పితే, చేసిన వాగ్దానాలు ఏవిధంగా అమలుచేస్తాం, ప్రజలకు ఇచ్చిన మాటను ఏవిధంగా నెరవేరుస్తాం అనే భయం లేకుండా ఒక మనోధైర్యంతో ఈ రాష్ట్రానికి ఆదాయాలు తెచ్చే కొత్త మార్గాలను అన్వేసిస్తూ, రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టి చేస్తూ తద్వారా ఎన్నికల హామీలు అమలుచేయడమే కాకుండా ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో కూడా అభివృద్ధిపథంలో తెచ్చే ఆలోచన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు.

11.00 AM

ఇంకా చెప్పుకుంటూ వెళితే నిన్నటి రోజున గౌ. సభ్యులు అచ్చెన్నాయుడు గారు గత ఐదు సంవత్సరాల కాలంలో మేము చాలా అభివృద్ధి చేశాం, కావాలనుకుంటే లాటరీ నిర్వహించి లాటరీలో వచ్చిన ప్రాంతానికి వెళ్దాం, మేము చేసిన అభివృద్ధి చూపిస్తామని ఒక అసత్య మాటలు చెప్పడం జరిగింది. మీరు లాటరీల వరకు వెళ్లవలసిన అవసరం లేదు. మా విజయనగరం నియోజకవర్గానికి రండి. 2014 ఎన్నికల ముందుకంటే ఈరోజు 2019కి వచ్చేసరికి అభివృద్ధి పథంలో నా నియోజకవర్గం నడిచిందని అంటే నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. మీకు నచ్చిన మనుషులను, మీకు నచ్చిన పెద్దలను తీసుకురండి. ఒకవేళ మీరు నిరూపించలేకపోతే సభకు క్షమాపణ చెప్పాల్సినవసరం ఉంది. అసత్యమాటలు చెబితే సభ వరకే పరిమితం అవుతుందనుకుంటున్నారా? యావత్తు ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం మనల్ని చూస్తుంది. మనం మాట్లాడే మాటలు ఎంతవరకు వాస్తవం, ఎంతవరకు అవాస్తవమనేది తెలుస్తుంది. ఒక్క విజయనగరం నియోజకవర్గమేగాకుండా యావత్తు రాష్ట్రం కూడా అభివృద్ధిపథంలో నడవలేదు. కట్టిన తాత్కాలిక రాజధానిని, పోలవరం ప్రాజెక్టుని చూపించేందుకు ప్రభుత్వ డబ్బులు ఖర్చు పెట్టి, బస్సులు పెట్టినా వాళ్లకు ఓట్లు వేయలేదు. ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి గారు చేయని ప్రయత్నం, చేయని ఆలోచన ఈ రాష్ట్రాన్ని అవినీతి రహితంగా తయారు చేస్తామని ఈ రాష్ట్రంలో లంచగొండితనాలు లేకుండా చేస్తామని చెప్పడం ముఖ్యమంత్రిగారి ధైర్యం. ఈరోజు ఆయనకు ఆలోచన ఉన్నందునే ఈరోజు టెండర్ల విషయంలో, భారీ టెండర్లు వచ్చినప్పుడు హైకోర్టు న్యాయమూర్తి గారి సమక్షంలో టెండర్లు పెడతామని చెప్పడం ప్రతిపక్షపార్టీ నోరు మూయించడం. మేము రానున్న కాలంలో మీలాగా అవినీతి, అక్రమాలకు పాల్పడము, ధైర్యంగా ప్రజలకు ఒక నీతివంతమైన పరిపాలన అందిస్తామని తెలియజేస్తున్నాను. మా నియోజకవర్గంలో జ్యూట్‌మిల్లు పరిశ్రమలు మూతపడి సుమారు

7వేల మంది కార్మిక కుటుంబాలు రోడ్డున పడితే అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారు మా విజయనగరం నియోజకవర్గానికి వచ్చినప్పుడు, నేను త్వరలోనే జ్యూట్‌మిల్లు తెరిపిస్తాను అని చెప్పిన వైనం, ఈరోజుకి కూడా జ్యూట్‌మిల్లులు మూతపడే ఉన్నాయి. జిల్లా కేంద్రంగా 1978లో ఏర్పడిన మా విజయనగరం నియోజకవర్గంలో మంచి నీటి ఎద్దడి ఉంది, ఎండకాలంలోనే కాదు మామూలు కాలంలో కూడా నీటి ఎద్దడి ఉంది, మరి మాకు మంచినీటి సమస్య తీరాలంటే మా పక్కనే ఉన్న తాటిపూడి నుంచి విశాఖనగరానికి మంచినీరుని సరఫరా చేస్తున్నారు. మరి మాకు కూడా అక్కడ నుంచి నీరు ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే తారకరామతీర్థ సాగరం పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తయితే 0.5 టిఎంసిల వాటర్ మా విజయనగరానికి వస్తుంది. ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో మా విజయనగరాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. తెలుగుదేశం పార్టీ వాళ్లు మేము మాట్లాడుతుంటే ఇబ్బంది పడుతున్నారు.(బెల్) మరి ఆరోజు వాళ్లు అధికార పక్షంలో ఉన్నప్పుడు మా పార్టీ నాయకుడిని గానీ, మా పార్టీ శాసనసభ్యులను గానీ ఏవిధంగా తులనాడి మాట్లాడారో ఒక్కమారు రికార్డులు చూస్తే తెలుస్తుంది. ఆరోజు జగన్మోహన్‌రెడ్డిగారు ఒక విషయం చెప్పారు. ఏ విత్తనం నాటితే ఆ మొక్కే వస్తుందని చెప్పి మరి ఆరోజు ఆ ఆలోచనలు చేయకపోవడం వలన వాళ్లు ఈరోజు బాధపడే పరిస్థితి వచ్చింది. అంతం కాదు ఇది ఆరంభం. రానున్న కాలంలో ఇంకా పశ్చాత్తాపపడే రోజులు వస్తాయి. ఇంకొక విషయం మీ ద్వారా మా ముఖ్యమంత్రిగారికి తెలియజేయాలి.

మొన్నటి రోజున మాట్లాడుతూ ఎవరైనా అవతల పార్టీనుంచి వస్తే రాజీనామా చేసి వస్తేనే తీసుకుంటామని చెప్పడం జరిగింది. కానీ మా శాసనసభ్యులు గానీ, మా పార్టీ నాయకుల ఆలోచన గానీ ఆ విధంగా వస్తే అందరికీ అవకాశం ఇవ్వకూడదు. వారి రాజకీయ గత చరిత్రను దృష్టిలో పెట్టుకొని తెలుసుకొని వారిని తీసుకురావాలి. ఎందుకంటే మా వైపు ఒక సామెత ఉంది. "సుయ్ అని శబ్ధం వస్తే పెనం మీద అట్టు అనుకొని నాకొకటి  అని అడుగుతారు". అలాగే ముఖ్యమంత్రిగారు ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇస్తుంటే నాకొక ఇల్లు ఇవ్వండని దరఖాస్తు వచ్చింది. అలాగే ఆయన చెప్పిన అవకాశాన్ని ఉపయోగించుకొని రాజీనామా చేసి వస్తామంటే అందర్నీ తీసుకోడానికి అవకాశం లేదు. వారి (ప్రస్తుత ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) గత రాజకీయ చరిత్ర చూడాలి. 1982వ సంవత్సరంలో స్వర్గీయ ఎన్టీ రామారావు గారు పార్టీ స్థాపించినప్పుడు,  ఎవరయ్యా ఈ ఎన్టీ రామారావు , సినిమా వాళ్లకు ఓట్లు వేస్తారా, అవసరమైతే నేనే పోటీ చేస్తాను అని ప్రకటించిన పెద్ద మనుషులు, 1983వ సంవత్సరంలో వారు అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ వీడి ఆయన వెనుకకు వెళ్లిన పరిస్థితి. పోని ఆయనేమన్నా

సక్రమంగా పరిపాలన చేయించారా అంటే 1995వ సంవత్సరంలో వెన్నుపోటు పొడిచి కిందకు దించిన పరిస్థితి...

(బెల్స్)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీసభ్యులు శ్రీ గద్దె రామ్మోహనరావు గారు అభ్యంతరం తెలిపారు)

మీకు సంబంధం లేని విషయం (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) వారు అంతటితో ఆగలేదు. ఈరాష్ట్రంలో గానీ, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో గానీ ఉన్న అన్ని రాజకీయ పార్టీలతో కలిసి అధికారాన్ని అనుభవించారు. వారికి అధికారమే పరమావది.. బిజేపితో పొత్తు పెట్టుకున్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు టిఆర్ఎస్‌తో మరియు కమ్యూనిస్ట్ పార్టీలతో పొత్తు పెట్టుకున్నారు.

మిస్టర్ స్పీకర్ : వీరభద్ర స్వామిగారు ప్లీజ్...

శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామిః అధ్యక్షా, నేను చెప్పేది ఆఖరి విషయం అధ్యక్షా. అటువంటి వ్యక్తులను రాజీనామా చేసొచ్చినా కూడా పార్టీలోకి తీసుకోవద్దని మీద్వారా ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను. ఆయన చేసిన తప్పులను నేను చెప్పను. అటువంటి వాళ్లను తీసుకుంటే ఆరోజు ఎన్టీ రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఈరోజు "తెగులు దేశం" పార్టీగా మారిందో, అటువంటి పరిస్థితి మాకు కూడా వస్తుందనే భయం తప్పితే ఇంకొక ఆలోచన లేదు.

జగన్మోహన్‌రెడ్డిగారికి ఒక ప్రత్యేక విన్నపం. ఈరాష్ట్రంలో ఉన్న అన్ని సామాజిక కులాలకు ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) కార్పొరేషన్లు ఇస్తామని చెప్పారు. మేము ఆర్య వైశ్యులము. మేము ఆర్థికంగా బాగా ఉన్నప్పటికి మాలో కూడా అనేకమంది పేదవాళ్లు ఉన్నారు. వాళ్లు షాపుల్లో పనిచేసుకొని, టీ కొట్టులు, టిఫిన్ కొట్టులు పెట్టుకొని బ్రతుకుతున్నారు. అటువంటి వారికి ఏర్పాటైన కార్పొరేషక్కి నిధులు కేటాయించి ఆర్యవైశ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఇవ్వమని కోరుకుంటున్నాను. మరి ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారు అధికారం దిగిపోయే ముందు మా నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ, ఒక డిగ్రి కాలేజి తూతూ మంత్రంగా మంజూరు చేశారు. అది ప్రొసీజర్ కూడా మొదలు కాలేదు. అది మంజూరు చేసి జిల్లా కేంద్రానికి వైద్య కళాశాల, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరుకుంటున్నాను. మరొక్కసారి గవర్నర్ గారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైన మాట్లాడే అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి గ్రామీణం): అధ్యక్షా, ప్రస్తుతం సమయం ఉ.11.09 నిమిషాలు అయ్యింది. గత శాసనసభలో మీరు లేరు. ఆనాడు సభ జరిగిన విధానం. ఎన్ని గంటలు అధికార పక్షం మాట్లాడిందో, ఎన్ని గంటలు ప్రతిపక్షానికి వచ్చాయో చూస్తే .. సభను ఏవిధంగా స్టాల్ చేసే వాళ్లో, అవకాశాలు ఎలా పుచ్చుకొనేవారో గమనిస్తే ఇది ...

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

మేమేమీ టిఏలు, డిఏలు తీసుకోడానికి రాలేదు... ప్రజా సమస్యల మీద స్పందించడం కోసం, నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వడం కోసం వచ్చాం....

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేయసాగారు)

ఉ.11.10

గవర్నర్‌గారి ప్రసంగం చూస్తే ఒకటి గుర్తుకు వస్తున్నది. మీరు కూడా కళాకారులే కాబట్టి ఆ విషయం మీకు కూడా తెలుసు. తొందరపడి కోయిల ముందే కూసింది అన్న విధంగా ఇప్పటివరకు నాయకులు మాట్లాడిన ప్రసంగాలు చూస్తుంటే అలా ఉంది. గవర్నర్‌గారి ప్రసంగం దశ దిశ లేని విధంగా కొట్టె, కట్టె, తెచ్చె అన్న విధంగా ఉంది. ప్రభుత్వ విధానపత్రంగా రాబోయే అయిదు సంవత్సరాలలో దిశానిర్దేశం చేసే విధంగా, మార్గదర్శకంగా ఉండాల్సిన ప్రసంగం అరగంటలోనే ముగించాం, పద్నాలుగు పేజీలలో ముగించామని చెప్పడం కాదు. ఆర్థిక శ్వేతపత్రంలాగా ఉండాలి. ఆర్థిక వనరులెలా ఉన్నాయి, అప్పులెలా ఉన్నాయి, రాబోయే కాలంలో నవరత్నాలకు, ఇతర పథకాలకు నిధులెలా కేటాయించబోతున్నారో, నవరత్నాలలో చెప్పబడ్డ విధానాలకు ఏవిధంగా రూపకల్పన చేస్తున్నారో ఎక్కడా చెప్పలేదు. తెలుగుదేశం పాలనలో రాష్ట్రం దివాలా తీయించారని, అవినీతిమయం అయిందన్నారు. కానీ, మేం వారం వారం కోర్టులకు వెళ్లడంలేదు, అవినీతి పనులు చేయలేదు.

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

మీరు రుజువు చేయండి, మాట్లాడదాం.

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

నేనేమన్నాను? ఎవరి పేరైనా ఎత్తానా? మీకెందుకయ్యా ఆవేశం?

మిస్టర్ స్పీకర్: రాజేంద్రనాథ్ గారూ.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (డోన్): అధ్యక్షా, గౌరవసభ్యులు బుచ్చయ్యచౌదరి గారు చాలా అనుభవమున్న సభ్యులు. మొదలుపెట్టడమే గత సభలో ఎంత సమయం ఇచ్చారు, ఈ సభలో ఎంత సమయం ఇచ్చారంటున్నారు, కానీ వారికి అన్ని విషయాలు తెలుసు. అపుడు ప్రతిపక్షంలో వైఎస్సార్‌సీపీవారు 67మంది ఉండగా, అధికారపక్షంలో 103మంది ఉన్నారు. దానికి తగినట్లుగా దామాషా పద్ధతిలో సమయం వస్తుంది. వారి అయిదు సంవత్సరాల బ్రహ్మాండమైన పరిపాలన తరవాత ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం ఇపుడు సభలో 23మంది సభ్యులు మాత్రమే ఉన్నారు, అధికారపక్షంలో 151 మంది సభ్యులున్నారు. దానికి తగినట్లుగానే సమయం వస్తుంది. ఇక్కడ అయిదు గంటలు ఇస్తే వారికి ఒక గంట సమయం వస్తుంది. వారికి ఎక్కువ సమయం రాలేదంటే, వారి పాలనాకాలంలో పరిపాలన ఏవిధంగా చేశారో అది నిదర్శనం. గౌరవసభ్యులు కోర్టు అని ప్రస్తావించారు. సబ్‌జుడిస్ మ్యాటర్‌ను సభలో సభ్యులు ప్రస్తావించరాదు. వారు మాట్లాడుతున్నారు కాబట్టి అది వారి విజ్ఞత. అయినా ఏ పరిస్థితులలో హుటాహుటిన మనం హైదరాబాదు నుంచి ఇక్కడికి వచ్చాం? తల్లి ఒక పక్క, తండ్రి ఒక పక్క, పిల్లలు ఒక పక్క ఉంటూ ఇక్కడకు వస్తున్నారు. వాస్తవానికి వారు ఆ అంశాన్ని ఇక్కడ ఎత్తరాదు. వారు ఆ అంశం లేవనెత్తినందుకు మేం సమాధానం ఇవ్వక తప్పడంలేదు. అక్కడ అనవసరంగా పక్క రాష్ట్రం విషయాలలో జోక్యం చేసుకొని ఇక్కడ టెంపరరీ బిల్డింగులు కట్టుకొని వారు ఇబ్బంది పడడమే గాకుండా మొత్తం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరినీ కూడా అయిదు రోజులు ఇక్కడ ఉంటూ వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు? ఎందుకంటే "ఓటుకు నోటు". ఇంత అనుభవం ఉండి వారే ఆ సబ్జెక్టు మాట్లాడాల్సిన అవసరం ఉందా?

శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, వృద్ధిరేటు గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రస్తావన లేదు. రాష్ట్రాన్ని దివాలా తీయించారని, అప్పులు చేతికిచ్చారనే విధానంలో అసలు రాష్ట్రంలో జరిగిన విషయాలను గవర్నర్‌గారి ప్రసంగంలో ఎందుకు చెప్పలేదు. వృద్ధిరేటు గురించి మాట్లాడుతూ జాతీయస్థాయిలో వృద్ధి రేటు 5.7శాతం ఉండగా, రాష్ట్ర వృద్ధిరేటు 10.65శాతం ఉంది. దాని గురించి ఎందుకు మాట్లాడలేదు? గత అయిదు సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో అత్యంత వృద్ధిరేటు సాధించిన రాష్ట్రాలలో మన రాష్ట్రం కూడా ఉంది. మీరు అంకెల గారడీ చేశారు, దానివలన మన రాష్ట్రానికి రావలసిన నిధులు రాకుండా పోయాయని, ప్రత్యేక హోదా రాలేదని వక్రభాష్యం చెబుతున్నారు. ఈ విషయంలో ఆర్థికశాఖమంత్రిగారు వివరణ ఇవ్వాలి. ఇవి రాష్ట్ర ప్రభుత్వం వేసిన లెక్కలా, లేక కేంద్ర జాతీయ అంకెల గణన నుంచి వచ్చిన లెక్కలా అని ఒకసారి ఆలోచన చేయండి. ప్రజలకు వాస్తవాలు ఎందుకు చెప్పడంలేదు. జిఎస్‌డిపి గత ఐదేళ్లలో సగటున 10.5శాతం ఉంది. కాగ్ లెక్కలలో ఇవన్నీ ఉంటాయి. ప్రస్తుత ఆర్థికశాఖమంత్రిగారు గతంలో ప్రజా పద్దుల సంఘానికి అధ్యక్షులుగా చేశారు. వారికి తెలియనిది ఉండదు. కాగ్‌కు సంబధించి ఏమైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే అన్ని శాఖల

అధికారులు వివరణ ఇస్తారు. ఆ వివరణ ఇచ్చిన తరవాతనే దానిలో లోటుపాట్లు ఉంటే ఫైనల్ రిపోర్టులో వస్తాయి. ఆ మాత్రం వారికి తెలియదా? అది కూడా తెలియకుండా కాగ్ చెప్పింది కనుక కాగ్ కొన్ని ప్రశ్నలు లేవనెత్తింది కనుక.....

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్: అధ్యక్షా, గౌరవసభ్యుల ప్రసంగం పూర్తయిన తరవాత ఆయన చెప్పిన పాయింట్లు అన్నీ రాసుకొని చెప్పాలని అనుకున్నాను. కానీ పదే పదే ఆర్థిక శాఖ మంత్రిగారు గతంలో పీఏసీ కమిటీ చైర్మన్‌గా పనిచేశారని చెప్పినందుకు నేను చెబుతున్నాను. వృద్ధిరేటు గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో ఎందుకు పొందుపరచలేదని అంటున్నారు. గవర్నర్‌గారి ప్రసంగంలో ఆయా ప్రభుత్వం వారి పాలన గురించి రెండు మూడు సంవత్సరాల తరవాత అవసరమైతే చెప్పడం, కొత్త ప్రభుత్వమైతే ఆ ప్రభుత్వం ఏవిధంగా పరిపాలన చేయాలనుకుంటుందో చెప్పడాన్ని బట్టి గవర్నర్‌గారి ప్రసంగంలో ఉంటుంది. ఇది మొట్టమొదటి గవర్నర్‌గారి ప్రసంగం కాబట్టి చిన్నగా కేవలం 15 పేజీలలో మాత్రమే ప్రస్తుత ప్రభుత్వ ప్రాధాన్యతలను తెలియపరచాం. మొదటి ప్రాధాన్యతగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇంకా నెరవేర్చని అంశాలు ఏమున్నాయో చూసి, మన రాష్ట్రానికి న్యాయం జరిగేలా చేయాలని ఉన్నామనడంలో ఉంది. అదే దిశలో గౌరవ సభానాయకుడు ఈ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు అత్యంత కీలకమైన విషయం కాబట్టి దానిగురించి కూడా ప్రస్తావించడం జరిగింది. అదే విధంగా గత అయిదు సంవత్సరాలలో కిందిస్థాయి నుంచి పైస్థాయివరకు అవినీతి ఎక్కువగా ఉంది కాబట్టి రాష్ట్రంలో అవినీతిరహిత పాలన ఇవ్వాలని, ఆ దిశలో జుడీషియల్ కమీషన్ గానీ, రివర్స్ టెండరింగ్ మెకానిజం కానీ తీసుకురావాలని నిర్ణయించాం. కాబట్టి వాటిని కూడా పొందుపరచాం. అదే విధంగా ఎన్నికల ప్రణాళికలో పొందుపరచిన అంశాలను ప్రజలు నమ్మి మాకు పట్టం కట్టారు కాబట్టి ఆ మేనిఫెస్టోలోని ముఖ్యమైన అంశాలైన అమ్మ ఒడి, పింఛన్లు, వైఎస్సార్ రైతు భరోసా, ఆరోగ్యశ్రీ పథకాలతోబాటు ఆశా వర్కర్లు, శానిటేషన్ వర్కర్లకు భత్యాలు పెంపు గురించి సూక్ష్మంగా 15 పేజీలలో గవర్నర్‌గారి ప్రసంగం ఉంది. 2014లో గవర్నర్‌గారి ప్రసంగం 58 పేజీలు ఉండడంతో గవర్నర్‌గారు చదవలేక, చదవలేక మూడు నాలుగుసార్లు నీరు తాగుతూ చదివారు. 2014లో వారు గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపరచిన విషయాలేమంటే, మొదటి ప్రసంగంలోనే ఎన్టీరామారావుగారి జ్ఞాపకార్థం ప్రజలే దేవుళ్లు, ప్రజాసేవ అన్నారు. రామారావుగారు స్థాపించిన పార్టీని వీరు దొంగిలించి తీసుకొని మరలా రామారావుగారి గురించి మొదలుపెడతారు. 2014లో వారు గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపరిచిన అంశాలకు, అమలుకు ఎక్కడా పొంతన లేదు. హై లాంగ్వేజ్‌లో 30, 40 పేజీలు దానిలో ఎన్ని ఇంగ్లీష్ పదాలు వాడాలో అన్నిరకాల ఇంగ్లీష్ పదాలు ఉంటాయి. గడ్డి నుంచి, ఆకాశం నుంచి, గ్లాసు నుంచి, నీటినుంచి అన్ని పదాలు అందులో ఉన్నాయి. వాటిలో ఏ ఒక్కటి కూడా అమలుజరగలేదు. అందులో రాజధాని గురించి పొందుపరచారు. రాజధానిలో ఏముందో మనమందరం చూశాం. టెంపరరీ బిల్డింగులు ఆరు తప్ప ఏమీ లేవు. పోలవరం గురించి పొందుపరచారు, పోలవరం ఏ పరిస్థితుల్లో ఉందో మనకు తెలుసు. 2016

డిసెంబరు వరకు పోలవరం గురించి ఊసే లేదు. పోలవరం ఆలస్యమైంది అంటే కేవలం వారి వలనేనని ప్రతి ఒక్కరికీ తెలుసు. ప్రత్యేక హోదాను నీరుగార్చి ప్రత్యేక ప్యాకేజీకు మార్చిన ఘనత కూడా వారికే (గత ప్రభుత్వానికే) దక్కుతుంది. సోలార్, ఐటీ, ఉద్యోగాలు అంటారు. కానీ వాటి అమలులో ఎక్కడా పొంతన లేకుండా చేశారు. కానీ వృద్ధిరేటు గురించి ప్రస్తావనలేదు, ఆర్థిక మంత్రి గతంలో పీఏసీ ఛైర్మన్‌గా పనిచేశారు, ఆయనకు తెలియదా అంటున్నారు. వృద్ధిరేటు ఎపుడైనా ప్రైమరీగా అంచనాలు తయారైన తర్వాత, మూడు సంవత్సరాల తర్వాత వస్తుంది. వారికి వృద్ధిరేటు గురించి ప్రాధాన్యత ఉండవచ్చు, ఈ ప్రభుత్వానికి మేనిఫెస్టో ప్రాధాన్యత కాబట్టి గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపరచామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తున్నారా, లేక మా సభ్యులు మాట్లాడిన విషయాలకు వివరణ ఇస్తున్నారో అర్థం కావడంలేదు. మొత్తం సమాధానం చెప్పినట్లుగా అంతా చెబుతున్నారు. రిప్లై అయితే దానినే చెప్పమనండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరిః అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి.

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

మీరు గత శాసనసభలో మీరు లేరు తమ్ముళ్లూ. అపుడు ఉంటే మీరూ చూసి ఉండేవారు. నేను గవర్నర్‌గారి ప్రసంగం మీద మాట్లాడుతున్నాను.

**11.20 to 11.30 AM**

మధ్య మధ్యలో మంత్రిగారు కూడా మాట్లాడకుండా సహకరిస్తే బాగుంటుంది. మేము మాట్లాడే ప్రతి అంశాన్ని నోట్ చేసుకొని తర్వాత ఆన్సర్ చెప్పమనండి మేము కాదనడం లేదు. ఇవాళ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ 10.78 శాతం అభివృద్ధిలో ముందుంది. నేషనల్ యావరేజ్ 2.7 శాతం గ్యాప్ 8.87 శాతంగా ఉంది. మరి అభివృద్ధి ఎక్కడ లేదు? పారిశ్రామిక రంగంలో ఏపీ 10.24 శాతం వృద్ధి రేటును సాధిస్తే జాతీయ స్థాయిలో 7.7 శాతం ఉంది. కేంద్రం కంటే ఏపీలో 2.54 శాతం ఎక్కువ ఉంది. మొన్న తిరుపతిలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి గారి సమక్షంలో ప్రధానమంత్రిగారు చెప్పారు. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లింది, వెళ్లుతుంది అని ప్రధానమంత్రిగారే చెప్పారు. మాకు ఊరకనే అవార్డులు, రివార్డులను ఇవ్వలేదు. 674 అవార్డులు, రివార్డులు ఈ రాష్ట్రానికి వచ్చాయంటే సక్రమమైన పరిపాలన ఉండబట్టే వచ్చాయి.

(" మరి ఎందుకు ఓడిపోయారు " అనే మాటలు ట్రెజరీ బెంచీల వైపు నుంచి వినిపించింది)

గెలుపు ఓటములా.. చూస్తాం.. ఇరవై ముగ్గురు మళ్లా 200 సీట్లకు పెరగొచ్చు. సీట్లు పెరుగుతాయి, సీట్లు పెరుగుతాయి, తొందరపడి ఒక కోయిల ముందే కూసిందంట. ఇలా కూస్తే మళ్లా బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అవుతాయంట తప్పదు.

రైతుల ఆదాయం రెట్టింపయ్యింది. రైతుల ఆదాయం వ్యవసాయ అనుబంధ రంగాల ఎకానమి 2013-14లో రూ.1.29 లక్షల కోట్ల నుంచి 2018-19కి రూ.2.88 లక్షల కోట్లకు పెరిగింది. నెట్ ఇంక్రీజ్ రూ.1.59 లక్షల కోట్లు. అయిదేళ్లలో రెట్టింపుకన్నా ఎక్కువ అయ్యింది. వ్యవసాయ రంగంలో అభివృద్ధి వచ్చిందా లేదా? ఎందుకంటే ప్రభుత్వానికి దాదాపు ఖాళీ ఖజానాను ఇచ్చారని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పించారు. ప్రభుత్వ విధానం గనుక నేను అడుగుతున్నాను. వ్యవసాయంలో 2014లో రూ.1.20 లక్షల కోట్లు ఉంటే 2018లో రూ.2.53 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 97 శాతం పెరుగుదల. పరిశ్రమలలో 2014లో రూ.1.07 లక్షల కోట్లు ఆదాయం అయితే, 2018లో రూ.1.62 లక్షల కోట్లు ఆదాయం వచ్చింది. 51 శాతం పెరుగుదల. సేవా రంగంలో 2014లో రూ.1.90 లక్షల కోట్లు అయితే 2018లో రూ.3.30 లక్షల కోట్లు ఆదాయం వచ్చింది. ఇంత ఆదాయం వస్తే ఖాళీ అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం మనకు సహకరించనందువల్ల రూ.12 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉంది. అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేసుకున్నాం. పోలవరం లాంటి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు రాకపోయినా ప్రాజెక్టు పనుల విషయంలో ముందుకెళ్లాము. మిత్రులు అంటున్నారు, నిన్న మంత్రిగారు కూడా చెప్పారు. మీరు అవినీతి చేశారు, అవినీతి చేసి పోలవరం ప్రాజెక్టు కాస్ట్ అంతా పెంచేశారు, ఎవరికో దోచిపెట్టారని చెప్పారు. నేను అడుగుతున్నాను. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అనేది ఎన్నో సంవత్సరాలుగా మన కోరిక. అంజయ్యగారి దగ్గర నుంచి, రామారావు గారి దగ్గర నుంచి, వైఎస్ రాజశేఖరరెడ్డిగారి దగ్గర నుంచి, చంద్రబాబు నాయుడుగారి దాకా కొనసాగుతోంది. ఆ ప్రాజెక్టును ఆనాడు జలయజ్ఞంలో భాగంగా మొదలుపెట్టిన ప్రాజెక్టు. కేవలం కాలువల్లో 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. కేవలం మట్టి కాలువలను మాత్రమే తవ్వడం జరిగింది. గట్టి నిర్మాణాలను కూడా ఎక్కడా చేయలేదు. పోలవరం మెయిన్ ప్రాజెక్టులో ఎక్కడా ఒక తట్టెడు కాంక్రీట్ వేసిన పాపాన పోలేదు. ఇవాళ ఎందుకు పెరిగాయని అడుగుతున్నారు. నేను అడుగుతున్నాను. 2013లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన భూసేకరణ చట్టం వల్ల భూసేకరణ ధరలన్నీ పెరిగాయా లేదా? రూ.22 వేల కోట్లు కేవలం భూసేకరణ నిమిత్తం పెరిగింది. మళ్లా కాలవల్లో కూడా భూసేకరణ జరగలేదు. కాలువలు ఎంత శాతం అయ్యాయని ఇవాళ అడుగుతున్నారు. ఇందాక 90

శాతం అయ్యాయని మా మిత్రులు అవంతి శ్రీనివాస్ గారు చెబుతున్నారు. 90 శాతం ఎక్కడయ్యాయి? ఈరోజుకు కూడా 67 శాతంలోనే ఉన్నాయి. ఈ మధ్య కొన్ని పనులు చేసినప్పటికీ ఎడమ కాలువ పనులు 67 శాతం కూడా ఇంకా పూర్తి కాలేదు. మా మిత్రులు మరి ఎట్లా 90 శాతం పనులు అయ్యాయని చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు. నేను అడుగుతున్నాను. అదే 2005-06లో ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.10,150 కోట్లు. 2010-11 నాటికి ధరలు పెరగడంతో రూ.16,010 కోట్లకు పెరిగింది. మరి ఈరోజున భూసేకరణ చట్టం అన్నీ కలిపి రూ.55,640 కోట్లకు దాదాపు పెరిగింది. దీనిని ఇవాళ సెంట్రల్ కమిటీ అంగీకరించింది. ఇవాళ మేము చేసిందేమిటి ? జాతీయ జల సంఘం ఆధ్వర్యంలో ఎస్ఇ గారు అంగీకరించి, ఆ మొత్తం కూడా కేంద్రానికి పంపించడం జరిగింది. ఆర్థికశాఖ ఇవ్వాలి. టిఏసీ అంగీకరించింది. దీంట్లో మేము పెంచిందేముంది? ఎందుకంటే మా తమ్ముడు అనీల్ కుమార్ గారు కొత్తగా మంత్రి అయ్యాడు కాబట్టి బహుశా తెలిసోతెలియకో మాట్లాడి ఉండొచ్చు. ఇవాళ నేను అడుగుతున్నాను. అవినీతి అవినీతి అని మాట్లాడుతున్నారు కాబట్టి ఇవన్నీ చెప్పాల్సి వస్తోంది. ఇవాళ పట్టిసీమ గురించి చెప్పారు. కాగ్‌లో వచ్చిందన్నారు. ఇవాళ ప్రాజెక్ట్ కాస్టలు ఎందుకు పెరిగాయి. రేపు ముఖ్యమంత్రి గారిని ఒక్కసారి చూడనివ్వండి. వారి మిత్రులే చెప్పారు. మా తమ్ముడు ఉండవల్లి అరుణ్ కమార్ రాజమండ్రి నుంచి మాట్లాడుతుంటాడు "అసలు కాఫర్ డ్యామే అక్కరలేదు, అనవసరంగా కడుతున్నారని". నేను అడుగుతున్నాను కాఫర్ డ్యామ్ అక్కరలేదు, ముందు ఆపమన్నారు, మళ్లా కట్టమన్నారు. మధ్య అసలు రెండు కాఫర్ డ్యాములు కడితేనేగాని ప్రాజెక్టు కాదని చెప్పారు. ముఖ్యమంత్రి గారు చూస్తే ఆయనకే అర్థమవుతుంది ప్రాజెక్టు ఏ దశలో ఉందో అనేది. 71 శాతం పై చిలుకు పూర్తయ్యింది. ఇంకా చేయాల్సింది ఉంది. భూసేకరణ కావాలి. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో కొన్ని మండలాలు ఇంకా రాలేదు. ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఆరోజున అసంబద్ధంగా విభజన చేసేటప్పుడు, ఏదైతే ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు, ఉమ్మడి రాష్ట్రంగా ఏర్పడినప్పుడు, ఆంధ్రప్రాంతం నుంచి విలీనమైన మండలాలను మనకు కలపలేదు. భద్రాచలం డివిజన్ మొత్తం కూడా రాజమహేంద్రవరం కేంద్రంగా, కాకినాడ కేంద్రంగా ఉంది. భద్రాచలం దేవాలయాన్ని ఎవరు కట్టారు? ఎక్కడి ఆదాయంతో కట్టారు? రామదాసుగారు కట్టిన డబ్బు పిఠాపురం, రాజమహేంద్రవరం డివిజన్‌లో వచ్చిన రెవెన్యూను తీసుకెళ్లి అక్కడ దేవాలయాన్ని కట్టారు. అది తెలంగాణా ప్రాంత ఆదాయం కాదు. సెంటిమెంట్ అంతా ఆంధ్రాకు ఉంది. ఆ దేవాలయం కుప్పకూలిపోయే పరిస్థితుల్లో ఉన్నప్పుడు కూడా ఆనాడు ఉన్న నీలంరాజు ఆదిశేషయ్య గారు ఆంధ్రప్రభ ఎడిటర్, కర్నూలు చంద్రమౌళి గారు మంత్రిగా ఉన్నారు. వారు భద్రాద్రి రామాలయం పునరుద్ధరణకు సంఘాన్ని పెట్టి రెండ్రూపాయలు, మూడు రూపాయలు న్యూస్ పేపర్ మీద వచ్చిన డబ్బును పెట్టి

పునరుద్ధరణ చేశారు. అది మన భాగమే కదా! మనకు ఇచ్చిన మండలాలకు వాళ్లు చెప్పేదేమిటి? అశ్వారావుపేట తాలుక పశ్చిమ గోదావరి జిల్లాలో భాగం. ఇవాళ ఏదైతే పులిచింతల ప్రాజెక్టు అంతా కూడా తెలంగాణాకు కట్టబెట్టబడంది. పవర్ ప్రాజెక్టు వాళ్లకు వెళ్లింది. నియంత్రణ వాళ్ల కంట్రోల్‌ల్లోకి వెళ్లిపోయింది. నల్గొండ జిల్లాలోని మునగాల పరగణ కృష్ణాజిల్లాలో భాగం. అది ఎందుకు ఇవ్వలేదు మరి. మీకు అభ్యంతరం ఏమిటి? ఈరోజున ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఇవాళ ఏదైతే సఖ్యతగా సాధిద్దామనుకుంటున్నారో ఇవన్నీ అడగండి. పోలవరం, పులిచింతల మన కంట్రోల్‌ల్లోకి రావాల్సిన అవసరం ఉంది. కృష్ణా డెల్టా ఇవాళ పై నుంచి వచ్చే నీళ్లను చూడాలంటే కష్టం. కనీసం పులిచింతల ప్రాజెక్టు కూడా మన కంట్రోల్‌లో లేకుండా పోయింది, దురదృష్టకరం. అందుకనే చెబుతున్నాము.

ఇవాళ మీరు ప్రవేశపెట్టిన పింఛన్ విధానం, శ్రీ నందమూరి తారక రామారావు గారు భారతదేశంలో ఎక్కడా అమల్లో లేని రోజుల్లోనే రెండు వేలు, మూడు వేల కోట్లు బడ్జెట్ ఉన్నప్పుడే, రూ.30 పెన్షన్ ఇచ్చారు. దానిని రూ.75 చేసింది చంద్రబాబు నాయుడు గారు. తర్వాత కేంద్ర ప్రభుత్వం 18 లక్షల మందికి రూ.400 చొప్పున పింఛన్ డిక్లేర్ చేసి ఇచ్చారు. దానిని రాజశేఖరరెడ్డిగారు ఉన్నప్పుడు 36 లక్షల మందికి రూ.200 చొప్పున ఇచ్చారు.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు : (మైక్ లేకుండా) 74 లక్షల మందికి ఇచ్చారు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి : చెప్పిన మాట ప్రకారం 56 లక్షల మందికి రూ.1000 ఇచ్చి మరలా దానిని రూ.2000 లకు పెంచిన ఘనత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిది, తెలుగుదేశం ప్రభుత్వానిది. Very clear. ఇవాళ మీరు రూ.3000 ఇస్తామన్నారు.

(ఈ దశలో చీఫ్‌విప్ శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్.. శ్రీకాంత్‌రెడ్డి గారూ..

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి : అధ్యక్షా వారు చెప్పిన అంశాలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత మా మీద ఉంది కాబట్టి మాట్లాడుతున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి 600 అవార్డులు వచ్చాయి, ప్రధానమంత్రిగారు కూడా మమ్మల్ని పొగిడారని చెబుతున్నారు. నిన్న కూడా చెప్పారు గ్రామాలు వెలిగిపోతున్నాయి, కావాలంటే ఒక గ్రామానికి రండి వెళ్లి చూద్దామన్నారు. నేను ఈరోజు చెబుతున్నాను గౌరవ ప్రతిపక్ష నాయకుడిగారికి, వాళ్ల 23 మంది సభ్యులందరం కలిసి కొన్ని

గ్రామాలకు వెళ్లదాం, ఆ గ్రామాల పరిస్థితులు ఎలాగున్నాయో, వీళ్ల అయిదేళ్ల పరిపాలనలో ఏ రకంగా నిర్వీర్యమైపోయాయో వారి కళ్లకు చూపిస్తాము. నీళ్లు లేక అల్లాడుతున్న ధారుణమైన పరిస్థితులు ఉన్నాయి. మరోప్రక్క చూస్తే జన్మభూమి కమిటీలోని సభ్యులు మూడు అంతస్తుల భవనాలను కట్టుకుంటారు. తెలుగుదేశం నాయకులు బెంజ్ కార్లలో తిరుగుతున్నారు. మిగిలిన ప్రజానీకం 98 శాతం ఎంత దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో ఉన్నారో ఒక్కసారి గ్రామాలకు వస్తే చూపిస్తాము. అన్నీ అంకెలలో చెప్పుకోవడం కాదు.

అలాగే భద్రాచలం గురించి చెబుతున్నారు. భద్రాచలం అట్లా అయ్యింది అశ్వారావుపేట ఇట్లా అయ్యిందని చెబుతున్నారు. అవును విభజన జరిగినప్పుడు ఈ రాష్ట్రం సమైఖ్యంగా ఉండాలని పోరాడిన ఏకైక వ్యక్తి ఈ రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్‌రెడ్డిగారు ఒక్కరే కదా అధ్యక్షా.. ఇంకెవరు ఉన్నారు? ఆ టైమ్‌లో ఈ సెంటిమెంట్లన్నీ వీళ్లకు ఎందుకు గుర్తుకు రాలేదు? ఆ సమయంలో విభజన లెటర్ ఇవ్వండి, తెలంగాణాను విడిగొట్టండని చెప్పిన వ్యక్తి ఎవరు? కరీంనగర్‌కి పోయి, వరంగల్‌కి పోయి నా లెటర్ వల్లే రాష్ట్ర విభజన జరిగిందనే మాట చెప్పిన వ్యక్తి ఎవరు? రెండు కళ్ల సిద్ధాంతం చెప్పిన ఈయన ఈరోజు ఈలాగున మాట్లాడటం సమంజసం కాదు.

అలాగే పెన్షన్ల గురించి మాట్లాడుతున్నారు. ఎవరికైనా కొత్తగా పెన్షన్‌ను మంజూరు చేయాలంటే ఎవరైనా చనిపోతేగాని మరొకరికి పెన్షన్ ఇవ్వలేని పరిస్థితి ఉండేది. అటువంటి పరిస్థితుల నుంచి శాచ్యురేషన్ మోడ్‌లోకి తీసుకొచ్చి పింఛన్లను అందరికీ ఇవ్వాలని చెప్పి మంజూరు చేసిన ఘనత ఎవరిది? ఇవన్నీ చెప్పకుండా మధ్యలో ఏదో చెప్పుకుంటూపోతే ఎట్లా అధ్యక్షా? వాస్తవాలను మాట్లాడినప్పుడు అన్నీ బయటకొస్తాయి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా నేను చెప్పిన దాంట్లో ఏదైనా అసంబద్ధమైనది ఉందా?

(అంతరాయం)

నేను జరిగిన పరిణామాలను గురించి చెప్పాను. అంత ఉలికిపాటు ఎందుకు సార్? మోదీగారి వెనుక చేరి సలహాలను చెప్పేది మీరే, మోదీగారితో విజయసాయి రెడ్డి గారిని ఉపయోగించి మంతనాలను చేసేది మీరే, మమ్మల్నీ ఎందుకంటారు? We are very clear. మేము చెప్పేది ఒక్కటే, ఇవాళ ఆశా వర్కర్లకు..

మిస్టర్ స్పీకర్: బుచ్చయ్య చౌదరి గారూ.. సభలో లేని సభ్యుల గురించి రిమార్క్సుపాస్ చేయకండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా అదే విషయం ఇవాళ నేను అడుగుతున్నాను. నిన్న అనిల్‌కుమార్ గారు మాట్లాడుతూ మందలగిరి అన్నాడు లోకేష్ బాబు, మంగళగిరి అనడం రాదు మీ పప్పుకి అని అన్నాడా లేదా? మీ రికార్డులను తీశారాలేదా? ఎందుకు తీయలేదని అడుగుతున్నాను? ఎందుకు తొలగించడం లేదు.

(ఈ దశలో గౌరవ జలవనరుల శాఖామంత్రి శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతి గారిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్.. అనీల్‌కుమార్ గారూ..

శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ (నెల్లూరు నగరం): అధ్యక్షా నిన్న నేను మాట్లాడిన వాయిస్ అవుట్‌పుట్‌ని తీసుకొని చూడండి. ఎక్కడా కూడా నేను లోకేశ్ గారి పేరెత్తలేదు. కావాలంటే చూసుకోండి క్లారిఫికేషన్ బాగా చూడండి. నేను లోకేశ్ గారి పేరే ఎత్తలేదు. అది యాక్సెప్ట్ చేస్తే మీ ఇష్టం. నేను అన్న పేరును మీరు గూగుల్‌లో వెతుక్కొని కన్‌ఫార్మ్ చేసుకుంటే దట్ ఈజ్.. నేనైతే మాత్రం లోకేశ్ గారి పేరు ఎత్తలేదు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా రాష్ట్ర విభజన కోరమని తెలంగాణా నుంచి 42 మంది శాసనసభ్యుల్ని దిల్లీకి పంపించిన నాయకుడు, ఆర్టికల్-3ను వాడమని చెప్పింది మీ నాయకుడే, ఆర్టికల్-3 వాడమని కేంద్రానికి సలహానిచ్చింది మీ నాయకుడే, ఇక అవన్నీ ఒద్దుగానీ, ఇప్పుడు మన రాష్ట్రానికి వద్దాం. నేను అడుగుతున్నాను. ఆశా వర్కర్లకు జీతం రూ.10 వేలు చేశామన్నారు. అప్పటికే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రూ.3000 చేశారు. రూ.5,600 ఇన్సెంటీవ్స్ ఉన్నాయి. అంటే జీతం ఇన్సెంటీవ్స్ రెండు కలిపి రూ.8,600 అవుతుంది. మేము జీతం రూ.10 వేలు చేశామన్నారు. అంటే రూ.10 వేలు ప్లస్ ఇన్సెంటీవ్స్ రూ.5,600 ఇస్తారా? క్లారిటీని ఇవ్వండి. అంటే మీరు పెంచింది రూ.1400 లేక రూ.7000? అది మీరు క్లారిటినివ్వండి. అలాగే ఇవాళ దశల వారీగా రూ.3000 పింఛన్ ఇస్తామన్నారు. దశల వారీగా ఇవ్వండి. కానీ మీరు చెప్పిన రూ.3000 పింఛన్ ఇస్తారని నమ్మి ఓట్లు వేశారు. సరే మేము ఓడిపోయాము, మీరు అధికారంలోకి వచ్చారు సంతోషం. కానీ మీరు రూ.250, రూ.250 చొప్పున పెంచుకుంటూ పోతే అయిదు సంవత్సరాల్లో జరిగే నష్టమెంతో తెలుసా? జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా ప్రతి అవ్వకు, తాతకు రూ.18 వేలు నష్టం వాటిల్లుతుంది. అంటే

దీనివల్ల రూ.10 వేల కోట్లను అవ్వాతాతలు నష్టపోతున్నారు. దయచేసి ఇవన్నీ గమనంలోకి తీసుకోమని కోరుతున్నాను.

(అంతరాయం)

మేము పసుపు కుంకుమ ఇస్తామన్నాము ఇచ్చాము. రూ.10 వేలను మూడుసార్లుగా ఇచ్చాము. మళ్లా రూ.10 వేలు ఇచ్చాము. మీరు ఇవ్వాళ ఏమి చెబుతున్నారు.

(ఈ దశలో తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ ఆర్థికశాఖామంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్.. ఫైనాన్స్ మినిస్టర్ గారూ..

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్: అధ్యక్షా గౌరవ శాసనసభ్యుడు అనుభవజ్ఞుడు, ప్రభుత్వం ఏ విధంగా పరిపాలన చేస్తుందనేది ఆయనకు అన్నీ తెలుసు. ఆశా వర్కర్లకు జీతాలను పెంచాలనే ఒక నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. దాని **modalities**, దానిని ఏ విధంగా పెంచుతారు? ఎట్లా పెంచుతారనేది అది ఆటోమేటిక్‌గా ఆ టైమ్ వచ్చేకొద్ది, ఆ డేట్ ఏదైతే డిసైడెడ్ డేట్ వచ్చేసరికి తెలిసిపోతుంది. అంత తొందర ఎందుకో నాకు అర్థంకావడం లేదు. అదేవిధంగా ఈవెన్ పింఛన్లు కూడా ప్రతి ఒక్క స్పీచ్‌లో చెబుతున్నాము ఇంక్లూడింగ్ మ్యానిఫెస్టోలో కూడా, క్రమక్రమంగా పెంచుతాము, దానిని ఏ విధంగా పెంచుతామనేది క్లారిటీని ఇవ్వడం జరిగింది. వాళ్ల మాదిరి (టిడిపి పార్టీని ఉద్దేశించి) అయిదు సంవత్సరాల పాలన చేసిన తర్వాత చివర్లో ఎన్నికలకు వారం రోజులు ఉందనగా, అందరినీ మోసం చేసేదానికి సడెన్‌గా పసుపు-కుంకుమ పథకాన్ని తీసుకురావడం, రూ.2500 ఒకసారి ఇవ్వడం, రూ.3500 మరొక ప్యాకేజీలో ఇవ్వడం, మళ్లీ రూ.4000 లను మరొకసారి ఇవ్వడం, రైతులకు వీళ్లు ఏదైతే రుణమాఫీ చేస్తామని రూ.82 వేల కోట్లు బాధ్యత ఉందో దానిని చేయకపోగా రూ.24 వేల కోట్లకు కుదించి, అది కూడా ఇవ్వకపోగా చివరకు రూ.13 వేలో రూ.14 వేలో ఎంతో ఇచ్చి బ్యాలెన్స్ ఇంకా పెండింగ్ పెట్టి, ఆ బ్యాలెన్స్‌ని ఇంకా కొత్త ప్రభుత్వాలను కట్టమని చెప్పి, దానికి ప్రెస్ కాన్ఫరెన్స్‌లను పెట్టి ఎలక్షన్లకు ఇంకా వారం రోజులు ఉందనగా, వెయ్యి రూపాయలను ఒక్కొక్క రైతుకు వేసేందుకు నానా తిప్పలు పడి, రకరకాల అప్పులు చేసి నోటిఫికేషన్ వచ్చే మూడు నాలుగు రోజుల ముందర వారి అకౌంట్లలో వేసినవాళ్లు కూడా ఇవాళ మాట్లాడుతున్నారంటే నాకైతే ఆశ్చర్యకరంగా ఉంది.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా ఏ ప్రభుత్వమైనా రన్నింగ్, ఆన్–గోయింగ్, ఒక ప్రభుత్వం తర్వాత మరొక ప్రభుత్వం మారినా ఆనాటి ప్రభుత్వ కార్యక్రమాలు అమలవుతుంటాయి. ఇవాళ రైతు రుణమాఫీ, మరి ఆర్థిక శాఖమంత్రి గారు ఏ లెక్కన చెబుతున్నారో గానీ రూ.86 వేల కోట్లు ఎక్కడ నుండి ఊడిపడ్డాయో ఆ లెక్కలు మాకైతే తెలియదు గానీ, ఆ రోజున రూ.1.50లక్షలు ఇస్తానన్న మాట ప్రకారం రూ.24,000 కోట్ల నుండి రూ.25,000కోట్లు అని తేలింది. దాంట్లో రూ.15 వేల కోట్లను మేము విడతల వారీగా ఇచ్చాము. కేంద్ర సహకారం లేనందు వలన, రావాల్సిన లోటు బడ్జెట్ బర్తీ కాకపోవడం వలన విడతల వారీగా ఇచ్చాము. మీమీద ఆ బాధ్యత లేదా? ఇవాళ బాండ్లు ఇచ్చాము. 10శాతం చొప్పున వడ్డీని చెల్లిస్తామని బాండ్లు ఇచ్చారు. వాటిని తీర్చాల్సిన బాధ్యత మీమీద లేదా?

(ఈ దశలో తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా సభ్యులు శ్రీ కాకాణి గోవర్థన్ రెడ్డిగారు గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః గోవర్థన్‌రెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీ కాకాణి గోవర్థన్ రెడ్డి (సర్వేపల్లి)ః అధ్యక్షా ఇప్పుడు బుచ్చయ్య చౌదరి గారు క్లారిటీ ఇవ్వాల్సిందేమంటే – మీరు బేషరతుగా రుణమాఫీ చేస్తామన్నారా లేక లక్షా యాభైవేలు మాత్రమే రుణమాఫీ చేస్తామన్నారా? ఇప్పుడు ఆయన ఏమి చెబుతున్నారు? ఆరోజు ముఖ్యమంత్రి కాకముందు చంద్రబాబు నాయుడు గారు అధ్యక్షుడిగా చేసిన ప్రసంగం మా దగ్గర ఉంది. బేషరతుగా రుణమాఫీ చేస్తానన్న మాట వాస్తవం కాదా? 2014 ఎన్నికల్లో బేషరతుగా రుణమాఫీ చేస్తామని మీరు ఓటు వేయించుకున్నారా లేక లక్షా యాభైవేలు ఇస్తామని ఓట్లు వేయించుకున్నారా? దానికి సమాధానం చెప్పమనండి ముందు.

ఆరోజు మీ స్పీచ్ ఏమిటి? రైతులకు సంబంధించి బేషరతుగా రుణమాఫీ చేస్తామన్నారు. ఆడబిడ్డలు తాకట్టుపెట్టిన బంగారం తిరిగి తెచ్చిస్తాను తల్లీ అని మాట్లాడారు. వాళ్లకు బ్యాంకుల నుంచి నోటీసులొచ్చాయి. కాబట్టి మీరు చెప్పిన దాని గురించి క్లియర్‌గా మాట్లాడండి. మేము చేయలేకపోయామని చెప్పండి తప్ప మేము లక్షా యాభైవేలు రుణమాఫీ చేస్తామని చెప్పామని చెప్పడం సరైన పద్ధతి కాదు. ఈ అసెంబ్లీని దయచేసి తప్పుదారి పట్టించకుండా చూడాల్సిన బాధ్యత తమరి మీద ఉంది కాబట్టి చెబుతున్నాము. మీరు చెప్పినది బేషరతుగా రుణమాఫీ తప్ప లక్షా యాభైవేలని చెప్పిన సందర్భం లేదు. ఆ తర్వాత మీరన్నారు, మీరేమైనా కల కన్నారేమో మేమెప్పుడు చెప్పామని. ఎన్నికలకు ముందు చెప్పారు. ఆ తర్వాత మీరేమైనా కలకన్నారేమోనని మాట మార్చారు తప్ప, ఈరోజు అదే

మాటను మార్చి మీరిక్కడ మాట్లాడటం సరైన పద్ధతి కాదు. మీరు దాని మీద స్పష్టతనివ్వండి. బేషరతుగా అని చెప్పారా? లక్షా యాభైవేలని చెప్పారా అనేది.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా ప్రక్క రాష్ట్రం మిగులు రాష్ట్రం.

(అంతరాయం)

మాట్లాడనివ్వరా అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్..ప్లీజ్..

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి : మేము క్రమశిక్షణ కలిగిన పార్టీగా మేము కూర్చున్నాము. మేము డిస్టర్బ్ చేయలేదు. ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసి అల్లరి చేశారన్నాం. గౌరవ సభ్యులు నా ప్రసంగానికి ఎందుకు అడ్డు తగులుతున్నారు?

(అంతరాయం)

(ఈ దశలో తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ ఆర్థికశాఖామంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్.. లెజిస్లేటీవ్ ఎఫైర్స్ మినిస్టర్ గారూ..

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్: అధ్యక్షా గౌరవ శాసనసభ్యులకు ఒక్క ప్రశ్న 2014 ఎన్నికల్లో బేషరతుగా రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు అడిగారా లేక లక్షా యాభైవేలు మాత్రమే చేస్తాము, తర్వాత కుటుంబరావు గారు ఇచ్చిన ఐడియా ప్రకారం అని చెప్పినారా అనేది క్లారిటీని ఇవ్వమనండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా మేము ఎన్నికలకు ముందు, దేశంలో ఇంతవరకు ఎక్కడా కూడా రుణమాఫీ అనే పదం ఎక్కడా లేదు.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు : (మైక్ లేకుండా) రాజశేఖరరెడ్డి గారు చేశారు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా వ్యవసాయం మీద తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని చెప్పాము. ఈ దేశంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా, రిజర్వ్‌బ్యాంక్ సహకరించకపోయినా, రాష్ట్రం కొత్తగా ఏర్పడినా, ఈ ప్రక్కనున్న తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ఉన్నా, వాళ్లు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే మేము లక్షా యాభైవేలు రుణమాఫీ చేశాము.

11.40 AM

ఈ దేశంలో రుణమాఫీ చేయలేమని చెప్పి చాలా ప్రభుత్వాలు మాట్లాడాయి. అధ్యక్షా, ఈ పాయింట్ వినాలి.

(సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.........

(సభకు అంతరాయం)

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, ఈ పాయింట్ వినాలి. చంద్రబాబు నాయుడు గారు ............

డా. ఆదిమూలపు సురేష్: అధ్యక్షా...............

మిస్టర్ స్పీకర్: అచ్చెన్నాయుడు గారూ........... ఒక నిమిషం కూర్చోండి.

Yes, Suresh garu...............

డా. ఆదిమూలపు సురేష్ (ఎర్రగొండపాలెం): అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు అక్కడ కూర్చోని ఉన్నారు. ప్రతిపక్ష నాయకులు ఒకసారి గమనించాల్సింది ఏమిటంటే, ఈరోజు వాళ్లు ప్రతిపక్షంలో కూర్చోవడానికి గల ప్రధానమైన కారణం ఏమిటంటే, వారు విశ్వసనీయతను కోల్పోవడం. Yes, విశ్వసనీయతను కోల్పోవడానికి గల ప్రధానమైన అంశం ఈ " రైతు రుణమాఫీ" నే సార్. ఎందుకంటే, రుణమాఫీ అంశం క్రింద వాళ్లు చెప్పింది, let them cross their hearts and then speak. అచ్చెన్నాయుడు గారు ఉన్నారు. ఆయన ఆరడుగుల పైన ఉన్నారు. వారికి వాయిస్ ఉంది. వారు మైక్ లేకున్నా కూడా మాట్లాడగలరు. సార్, గట్టిగా మాట్లాడితే అబద్దాలు నిజమైపోతాయి, పెద్ద పెద్దగా చేతులు ఊపుతూ మాట్లాడుతుంటే కనుక నిజంగానే వాళ్లు మాట్లాడుతున్నారని ప్రజలు అనుకుంటారు. I just wanted to putforth through you (Speaker) one straight point to this House to the Leader of the Opposition.

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు స్పష్టంగా చెప్పాలి. షరతులు లేని రుణమాఫీ, ఇంటికి ఒక రుణం, లక్షన్నర రూపాయలు, ఇంటికి యాభై వేల రూపాయలు, లక్ష రూపాయల పైన ఐదు విడతలు, ఐదు విడతలని చెప్పి చివరకు ఎన్నికల ముందర మూడు విడతలిచ్చి, రెండు విడతలివ్వకుండా పసుపు-కుంకుమ క్రింద మొత్తం ఇచ్చేందుకు ఎందుకుపోయారో చెప్పమనండి? Why has he gone to that programme? When he has given promise to

five crores people of Andhra Pradesh, he has given a promise to them. సార్, ఎవరో కుటుంబరావు గారంటా, ఇంకొకరంటా, మరొకరంటా అని వాళ్ల మాటలు నమ్మి ఈరోజు ఆ యొక్క రుణ మాఫీని ఈ విధంగా నీరుకార్చడమే కాకుండా మరల ఈరోజు వచ్చి నాలుగవ విడత రుణమాఫీ మీరు ఇవ్వండి, ఐదవ విడత రుణమాఫీ మీరు ఇవ్వండి అని మమ్మల్ని వాళ్లు అడగడమేమిటి? What is this?

సార్, ఈ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నదేమిటంటే, they just wanted a Leader, మా గౌరవ సభ్యులు చెప్పినట్టుగా torchbearer కావాలి. విశ్వసనీయత, నిబద్ధత కావాలి. మాటిస్తే మాట మీద నిలబడాలి. First let them learn that. Atleast it is not gone to their heads. అది మైండ్‌లోకి ఎక్కించుకోమనండి. Then we will discuss about other things.

సార్, రుణమాఫీ వల్లే వాళ్లు ఈరోజున ప్రజల చేత తిరస్కరణకు గురైనారు. ఈ రాష్ట్ర ప్రజలు ఆ రుణమాఫీ వల్లనే వాళ్లకు ఏ విధంగా 23 సీట్లకు పరిమితం చేశారో, వాళ్లు ఒకసారి అర్థం చేసుకుంటే బాగుంటుందని మీ ద్వారా వాళ్లకు తెలియజేస్తున్నాను.

(సభకు అంతరాయం)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా .............

మిస్టర్ స్పీకర్: మాట్లాడండి చౌదరి గారూ ..........

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: విశ్వసనీయత అనేది వస్తుంది. టైమ్ గడిచే కొద్ది విశ్వసనీయత అంటే ఏమిటో, నిలకడ ఏమిటో, దేని మీద ఎవరు నిలబడతారో, అన్నీ తేలిపోతాయి. ఒక్కొక్కటి తేలుతుంది.

(సభకు అంతరాయం)

అధ్యక్షా, ఈరోజు ఏదైతే భవనాల కోసమో, ఫ్యాక్టరీల కోసమో, పెండ్లిండ్లు, పేరంటాల కోసమో ....

(సభ్యులు శ్రీ సీదిరి అప్పలరాజుగారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈరాష్ట్రానికి ఇచ్చినన్ని నిధులు ఏ రాష్ట్రానికి ఇవ్వలేదు అని అన్నారు)

మిస్టర్ స్పీకర్: రాజు గారూ కూర్చోండి........ ప్లీజ్.... బుచ్చయ్య చౌదరి గారూ, మీరు మాట్లాడండి..

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నిధులన్నీ ఇస్తే మనకు ఈ తిప్పలు ఎందుకు? రాజధానికి రూ. 1,500.00 కోట్లు.

(సభకు అంతరాయం)

ఢిల్లీ లాంటి రాజధాని నిర్మాణానికి రూ. 1,500.00 కోట్లు సరిపోతుందా?

శ్రీ సీదిరి అప్పలరాజు: లెక్కలు చెప్పండి?

మిస్టర్ స్పీకర్: రాజు గారూ కూర్చోండి........... ప్లీజ్.........

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: రేపొద్దున మీరూ లెక్కలు చెబుదురులేండి. అయ్యా మీ ముఖ్యమంత్రి గారు లెక్కలు చెబుతారు. ఎంత ఇచ్చారో, ఎంత రావాలో వారు చెబుతారు, ఏమైందో మీరూ చెబుతురు గానీ ....

మిస్టర్ స్పీకర్: చౌదరి గారూ మాట్లాడండి .........

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, ఇవాళ ఏదైతే రుణమాఫీకి సంబంధించి బయట భవనాల కోసమో, ఫ్యాక్టరీల కోసమో తెచ్చుకున్న రుణాలు కాదు. రైతు పంట రుణాలు గానీ, ఎవరైతే కేవలం వ్యవసాయం కోసం తెచ్చుకున్న ఆ రుణాలను మాఫీ చేస్తాం, అది మాకు తెలుసు, ఆ మొత్తం రూ. 25 వేల కోట్ల లోపు వచ్చింది. దాన్ని క్లియర్ చేసుకుంటూ వచ్చాం. రూ. 1.50 లక్షలకు పరిమితి పెట్టిస్తామని చెప్పాం. ఇచ్చాం. ఆ బ్యాలెన్స్ మొత్తానికి సంబంధించి కూడా లబ్ధిదారులకు బాండ్లు ఇచ్చాం. విడతల వారీగా ఇచ్చి, వాళ్ల మీద భారం లేకుండా చేసి, బాండ్లు జారీ చేసి లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా బాధ్యత వహించింది. 10% వడ్డీ కట్టాలి, అది కట్టమని అడుగుతున్నాం. మీరిచ్చారు కదా, మేం చేయమనడానికి వీలు లేదు. రేపొద్దున బాండ్స్ తీసుకున్నారు కనుక 10% interest తో పే చేయమని అడుగుతున్నాం. అలాగే, ఏదైతే ఉందో, "అన్నదాత సుఖీభవ" క్రింద కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం క్రింద రూ. 4,500.00 కోట్లు ఇచ్చాం. మీరు ఇవ్వండి. ఖరీఫ్ పంటకు ఎందుకు ఇవ్వరు? ఈ పంటకు ఎందుకివ్వరు? మళ్లీ దాలువా పంటకు ఇస్తామని అంటున్నారు. ఖరీఫ్‌కు ఇవ్వండి. ఈ పంటకు మీరు ఇవ్వండి. కేంద్ర ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్ కూడా ఉంది కదా! ఆ మొత్తానికి సంబంధించి మీరు ఏ పేరు పెట్టినా పర్వాలేదు. రైతు బంధు పథకం అన్నారు, దాని ప్రకారమే రైతులకు ఇవ్వండి. రూ. 4,500.00 కోట్లు ఇచ్చి రైతులను ఆదుకోండి. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడండి. అసలే ఈ సంవత్సరం వర్షాలు ఆలస్యంగా మొదలవుతున్నాయి. చాలా ఇబ్బందికరమైన

పరిస్థితి ఉంది. దాన్ని కూడా సరిచేసుకోమని మేమందరం కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మేం కోరేది ఒకటే. ప్రభుత్వం మారినంత మాత్రాన కొన్ని ప్రాధాన్యతలు పోవు. పేర్లు మారినంత మాత్రాన ప్రాధాన్యతలు పోవు. దాన్ని కలిసి పనిచేయడం కోసం ప్రయత్నం చేయండి. మీరు ఇవాళ మా మీద దాడి చేయాలనేది సరైన విధానం కాదు. మేం క్రమశిక్షణగానే ఉంటాం. గత శాసనసభలో జరిగిన అల్లర్లలాగా మేం చేయం. మేం నిర్మాణాత్మకమైన విమర్శ చేసినా, సూచన చేసినా కరెక్టుగానే చేస్తాం. దయచేసి మేం ఒకటే చెబుతున్నాం.

అధ్యక్షా, తమరిని మేం రిక్వెస్ట్ చేసేదొకటే. మాకు కొంత సమయం సరిగా ఇవ్వండి. ఏదో కొంత మంది విమర్శిస్తున్నారు. ఎలాగుంటుందంటే, ఒక సామెత గుర్తుకు వస్తుంది. ఏమిటంటే, " క్రొత్త బిచ్చగాడు పొద్దెరుగడు" అన్న చందాన మమ్మల్ని విమర్శిస్తే ఏమిటి?

(సభకు అంతరాయం)

ఓ.కె. తప్పిపోయి మేం ఇక్కడకు వచ్చాం. మరల అక్కడకు వచ్చేనాటికి మీరు భ్రమ పడకండి. మరల మీరు ఇక్కడకు రావడానికి ప్రయత్నం చేసుకోవద్దు. దయచేసి మీరు discipline గా ఉండండి.

(సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: బుచ్చయ్య చౌదరి గారూ, You must confine to the subject.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, అందుకనే, గవర్నర్ గారి ప్రసంగం నిస్తేజంగా ఉంది. సరైన వివరణ లేకుండా ఉంది. అమరావతి రాజధాని నిర్మాణ పనులన్నీ ఆగిపోయినాయి. నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకసారి పనులు ఆగిపోతే సంవత్సరం, రెండేళ్ల సమయం పడుతుంది. మీరేమైనా చేసుకోండి. అక్కడేమైనా లోటుపాట్లు ఉంటే వెంటనే విచారణ చేసి, ఏమి చేసుకుంటారో చేసుకోండి. కానీ, పనులన్నీ ఆగిపోతే రాజధాని నిర్మాణం మరల రెండేళ్లు వెనక్కు పోతుంది. ప్రభుత్వం దాని పైన ఒక క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. గవర్నర్ గారి ప్రసంగంలో ప్రభుత్వానికున్న క్లారిటీ గురించి చెప్పలేదు. ప్రభుత్వం క్లారిటీ ఇవ్వకపోతే ఇవాళ రైతులు నష్టపోతారు. రాజధాని నష్టపోతుంది. దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా దాని మీద తక్షణమే ఒక నిర్ణయం తీసుకుని సభలో ఒక అనౌన్స్‌మెంట్ ఇచ్చేసి, పనులు ప్రారంభించేలాగా చేయకపోతే ఇప్పుడు ఎమ్మెల్యే క్వార్టర్స్ నిర్మాణ పనులు, సచివాలయ నిర్మాణ పనులు నిలిచిపోతాయి. హైకోర్టు నిర్మాణ పనులు ఆగిపోతాయి. రోడ్డు

పనులు ఆగిపోతున్నాయి. వర్షాకాలం వస్తోంది. అన్నింటిపైన దయచేసి ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: బుచ్చయ్య చౌదరి గారూ, Please conclude your speech....

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: Yes, Sir. చివరిగా నేను మీకు విజ్ఞప్తి చేసేదొకటే. మేం సంఖ్యలో తక్కువ కావచ్చు. కానీ, ప్రధాన ప్రతిపక్షంగా మాకు ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు గానీ, లేక నిర్మాణాత్మకమైన విమర్శ చేయడానికి అవకాశం ఇవ్వవల్సిన అవసరం ఉంది. ఇరవై ముగ్గురే కనుక మీకు పది నిమిషాల టైమ్ ఇస్తాను, మిగాతాదంతా కూడా ఇటే చూస్తాను అంటే సరైంది కాదు. మేం మాట్లాడేటప్పుడు మంత్రుల దగ్గర్నుంచి, ఎమ్మెల్యేలతో మాట్లాడిస్తానంటే అది సరైన విధానం కాదు. దయచేసి మీరు ఆలోచించండి.

మిస్టర్ స్పీకర్: బుచ్చయ్య చౌదరి గారూ, నా conclusive speech లో చెప్పాను. సమస్య తీవ్రమైనప్పుడు అది రాష్ట్ర ప్రజానీకానికి, రాష్ట్రం ప్రగతికి అది ఉపయోగపడుతుందనుకున్నప్పుడు నా విచక్షణాధికారాలతో ఎవరికి ఎంత సమయం ఇవ్వాలన్నది సభ్యులను బట్టి చేస్తానని చెప్పాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: మీకు ఇంకొకటి కూడా చెబుతున్నాను. అదే సమయంలో ఈ time slot అనేది జనరల్‌గా మనకు తెలియనిదేముంది. గవర్నమెంట్ అనేది..... It's a headcounts. దాని ప్రకారం మనకు ఇక్కడున్న strength ను బట్టి సభా సమయం కేటాయించబడుతుంది. అన్ని వేళల మేం 23 మందిమే ఉన్నాం, మీరు మాకు ఇలా చేశారని మాత్రం మీరు అనకండి. కచ్చితంగా ఈ ఇష్యూలో when we will feel that much of seriousness తప్పనిసరిగా అది consider చేస్తాం. కానీ, ఈ సంప్రదాయం అనేది గడచిన అనేక సంవత్సరాలుగా వస్తోంది. కాబట్టి మీరు సమయాన్ని వృథా చేయకుండా సమయ పాలనను పాటించండి. Please, Buchaiah Chowdary garu.........

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంలో కూడా 26 మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఉన్నప్పుడు కూడా time slot చూడలేదు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడుగా ఆరోజు శ్రీ పి.జనార్ధన్ రెడ్డి గారు హౌస్‌లో ఉన్నప్పుడు వారికి ఎక్కువ సమయం కేటాయింపు చేశాం. తమరు ఆ విషయం మనస్సులో పెట్టుకోండి. దాని జోలికి వెళ్లడం లేదు.

మిస్టర్ స్పీకర్: బుచ్చయ్య చౌదరి గారూ, ఆ రోజు నేను సభలో ఉన్నాను. మనం ఎలా సమయం ఇచ్చామో నాకు తెలుసు. దాని మీద చర్చకు వెళ్లొద్దు. Please, conclude చేయండి.

(ఆ సందర్భంలో ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున్న సభ్యులు హర్షధ్వానాలు చేశారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: ఓ.కె. చివరిగా అమ్మ ఒడి, అమ్మ బడి. నేను కాదనడం లేదు. అధ్యక్షా, ఒక క్లారిటీ రావాలి. మొన్ననే నేను ఒక పాఠశాలకు వెళ్లాను. ప్రభుత్వ పాఠశాలల్లో బాగా పనితీరు మెరుగుపడింది. లోకల్‌బాడీ పంచాయితీలు గానీ, మునిసిపాలిటీ పంచాయితీలు గానీ, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు చదువుకుంటున్నారు. అక్కడ రిజల్ట్స్ బాగా వస్తున్నాయి. సౌకర్యాలు చాలా వరకు మెరుగుపడ్డాయి. అయితే, మనం ఏదైతే బడి మానే పిల్లలను ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకుంది. అది చాలా మంచిదే. కానీ, అక్కడ క్లారిటీ రావడం లేదు. అసలు ఎంత మంది పిల్లలకు ఆ మొత్తం ఇస్తారు. క్రొత్తగా బడిలో చేర్చే వాళ్లకు మాత్రమే మొత్తం ఇస్తారా, లేక already పాఠశాలల్లో చదువుతున్న వాళ్లకు ఏ క్లాస్ నుంచి ఏ క్లాస్ దాకా చదువుతోన్న విద్యార్థులకు మొత్తం ప్రభుత్వం ఇస్తుంది? ఒకవేళ ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటూ చదువు మానేసే విద్యార్థులను ప్రోత్సహించేందుకు కూడా ప్రైవేట్ పాఠశాలలకు కూడా మీరు ఆ పథకం వర్తింపజేస్తారా? ఇవాళ ఒక పంచాయితీ స్కూల్ నందు పనిచేస్తున్న టీచర్స్ అడిగారు.

11.50 AM

అయ్యా 115మంది పిల్లలు వచ్చారు, ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయి, డిజిటల్ తరగతులు, మరుగుదొడ్లు అన్నీ ఉన్నాయి మేము పిల్లలను చేర్చుకున్నాము, ప్రైవేట్ పాఠశాలలకు కూడా అదే ఫీజు ఇస్తే మళ్లా వీళ్లంతా అక్కడకు పోతారు, ఈపాఠశాల పరిస్థితి ఏంటి అనిఅడిగారు. దానిమీదనే క్లారిటీ ఇవ్వండి అని నేను అడుగుతున్నాను. ఏ క్లాసు నుండి ఏ క్లాసు వరకు ఇస్తాము, ప్రైవేట్ పాఠశాలకు ఇస్తామా, ప్రభుత్వ పాఠశాలకు ఇస్తామా, ఇద్దరు పిల్లలను పంపించినా ఇస్తామా, ఒక్కరికే ఇస్తామా అన్న విషయంపై క్లారిటీ ఇవ్వాలి. ఎందుకంటే జనవరి 2020లో ఇస్తామంటున్నారు కొంచెం క్లారిటీ ఇవ్వండి. ఇవ్వకపోతే పిల్లలను చేర్చకుండా వెనుకకుపోతారు. ప్రభుత్వ పాఠశాలలు దెబ్బ తింటాయి. ఇప్పుడిప్పుడే పాఠశాలల పనితీరు మెరుగుపడింది. దయచేసి దానిపై ఆలోచన చేయమని కోరుకుంటున్నాను. గవర్నరుగారి ప్రసంగంపై మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు.

MR.SPEAKER : I would like to make an announcement.

## ANNOUNCEMENT

I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairman for the First Session.

1. Sri Peedika Rajanna Dora
2. Sri Nallapareddy Prasanna Kumar Reddy
3. Sri Ambati Rambabu
4. Sri Chinthala Ramachandra Reddy
5. Smt.Viswasarayi Kalavathi
6. Sri Mudinuri Prasada Raju

ఉదయ భాను గారు మీరు మాట్లాడండి.

శ్రీ సామినేని ఉదయభాను (జగ్గయ్యపేట): అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతున్న సందర్భంలో మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : సమయాన్ని పాటించి మాట్లాడండి.

శ్రీ సామినేని ఉదయ భాను : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత రాష్ట్ర పరిస్థితి ఏవిధంగా ఉంది అనేది చూస్తే విభజన చట్టంలో పొందుపర్చబడిన అవకాశాలను ఉపయోగించుకోకుండా ఈ రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసి రాష్ట్రాన్ని మరింత కష్ట పరిస్థితుల్లోకి నెట్టిన సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాక్షస పరిపాలనకు చమరగీతం పాడి రాజన్న రాజ్యం కావాలి, జగనన్న ప్రభుత్వం రావాలి అని కోరుకున్నారు. కాబట్టి ఇవాళ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన సందర్భంలో ఈ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలి, గతంలో ఈరాష్ట్ర పరిస్థితి ఏవిధంగా చిన్నాభిన్నం అయింది, అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రకాలుగా అస్తవ్యస్తం చేశారు. ఈ రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిపోయింది. నేటి ప్రతిపక్ష నాయకులు ఆనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఈ రాష్ట్రాన్ని రూ.2.50 వేల కోట్ల మేరకు అప్పుల్లోకి తీసుకుపోయారు. గాడి తప్పిన ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని, రాజన్న రాజ్యాన్ని తీసుకు రావాలని రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పదవీ ప్రమాణ స్వీకారం చేయగానే గెలిచామనే ఉత్సాహంతో పండుగలు చేసుకోకుండా ముఖ్యమంత్రి గారు ఎటువంటి హంగు, ఆర్భాటాలకు పోకుండా పరిపాలనను గాడిలో పెట్టేందుకే దృష్టి సారించారు. ఏదైతే గత ప్రభుత్వం 600హామీలు ఇచ్చి ఏ హామిని

అమలు చేయకుండా అయిదు సంవత్సరాలు గడిపారు. కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్మోహన్ రెడ్డి గారు ఈ భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి సాహసోపేత కార్యక్రమాలకు చెందిన నిర్ణయాలను మొదటి మంత్రివర్గ సమావేశంలో చర్చించి అమలుకు శ్రీకారం చుట్టారు. ఆశా వర్కర్ల జీతాలు పెంపుదల విషయమై కాని పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారంపై కాని శ్రద్ధ పెట్టడం జరిగింది. గత పది సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులు అనేక సార్లు సమ్మె చేయడం వంటివి చూశాము కాని ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. వారి వృత్తిని దృష్టిలో ఉంచుకుని వారి జీతాలు ముఖ్యమంత్రి గారు రూ.18,000/-లకు పెంచడం జరిగింది. అందుకు రాష్ట్రంలోని పారిశుద్ధ్య కార్మికులంతా హర్షిస్తున్నారు.

రాష్ట్రంలోని అన్ని రకాల సమస్యల పట్ల ముఖ్యమంత్రి గారికి అవగాహన ఉంది. ఈ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడుగా ఉండి 3648 కిలో మీటర్ల మేర ఎండ అనక, వాన అనక 14 నెలల పాటు పాదయాత్ర చేయడం ద్వారా రాష్ట్రం అంతటా పర్యటించారు. ఈరోజు దేశంలోనే కాదు ప్రపంచంలో ఏ రాజకీయనాయకుడు అలా పర్యటించ లేదు. రాష్ట్రంలో ఉండే అన్ని రకాల సమస్యలను అవగాహన చేసుకున్నారు. చిన్న వయస్సులో ఒక మోడల్ ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించబోతున్నారు. ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకువస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. అచ్చెన్నాయుడుగారు మాట్లాడుతూ చెప్పారు, పట్టిసీమ అంటే మాటలా అన్నారు. పట్టిసీమకు రూ.1300కోట్లు ఖర్చుపెడితే ఈవేళ దాని పరిస్థితి ఏవిధంగా ఉందో ఒకసారి చూడండి. మనకు పులిచింతల ప్రాజెక్టు ద్వారా 45 టిఎంసీల నీటిని తీసుకునే అవకాశం ఉంది. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం పులిచింతల ప్రాజెక్టును పక్కకుపెట్టి కేవలం కమీషన్లకు కక్కుర్తిపడి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం పట్టిసీమ ప్రాజెక్ట్‌పై దిగుమతి చేసుకోబడిన విదేశీ మోటార్స్ అమర్చారు. ఆ మోటార్స్ వాడకంతో కొన్ని వందల కోట్ల రూపాయల విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వచ్చింది. ఆ విద్యుత్ బిల్లుల గురించి ఎక్కడా మాట్లాడటం లేదు. ఆ క్రమంలో ఏపీ జెన్‌కోకు కొన్ని వందల కోట్ల రూపాయలు బకాయిలు పడ్డాము. ఆ బకాయిలు చెల్లించకుండా పట్టిసీమతో మేము పంటలు పండించాము, డెల్టా భూములను సశ్యశ్యామలం చేశాము అన్నారు. ఆ భూములు పట్టిసీమ రాకముందు నుంచే పులిచింతల ప్రాజెక్టు కింద బ్రహ్మాండంగా పంటలు పండాయి. పులిచింతలకు కట్టాల్సిన రూ.100 కోట్ల బకాయిలను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం కట్టలేక పోయింది. ఆ కారణంగానే తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయిలో నీరు విడుదల చేయలేక పోయింది. నాగార్జునసాగర్ డ్యామ్‌లో నీరు ఉండి కూడా నీరు

తీసుకోలేక పోయిన దౌర్భాగ్య స్థితి ఆనాటి ప్రభుత్వానిదే. ఇవన్నీ సరిచేసి రాబోయే రోజుల్లో రైతాంగానికి నీరు అందిస్తుందని కూడా మీద్వారా తెలియజేసుకుంటున్నాను.

ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికను 600పేజీలతో తయారు చేసింది. ఆ బుక్‌లెట్‌ను నెట్‌లో ఉంచి తరువాత సంవత్సరం లోగానే తొలగించారు. గతంలో ఏ ప్రభుత్వం అయినా ఎన్నికల సందర్భంలో చెప్పిన మ్యానిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథం ఖురాన్, భగవద్గీత, బైబిల్‌గా భావిస్తాము అటువంటి మ్యానిఫెస్టోను కూడా పక్కన పెట్టింది, ఏవీ అమలు జరుగలేదు. ఈరోజు జగన్మోహన్‌రెడ్డి గారు రెండు పేజీల వరకే ఎన్నికల మ్యానిఫెస్టోను తయారు చేశారు. ఆ అంశాలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తారని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. అధికారం అంటే సింహాసనం కాదు అది కేవలం ప్రజలకు సేవ చేయడం అని భావించాలి. ప్రజలు మనకు ఒక మహత్తరమైన కార్యక్రమాన్ని అప్పగించారు. అన్ని రకాల ప్రభుత్వ కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేస్తాం. " అమ్మఒడి " పథకం కింద ఇచ్చే రూ.15,000/-లతో పేద ప్రజలు ఆనందిస్తున్నారు. పేద పిల్లల పాలిట పూర్వజన్మ సుకృతం. అలాగే రైతు భరోసా కార్యక్రమం కూడా సాగుతుంది. ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో కూడా అనేక రకాల జబ్బులను తొలగించారు. ఆ సొమ్ముతో ముఖ్యమంత్రి సహాయ నిధి అని పెట్టి కేవలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఒక కానుక లాగా ఇచ్చారు తప్ప అది కూడా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, శాసనసభ్యులు ఇళ్లకు తీసుకెళ్లి ఇచ్చారు. జ్వరం వచ్చినా కొద్దిపాటి జబ్బులకు కూడా మూడు లక్షల రూపాయల చొప్పున ఇచ్చారు. కేవలం ఒక వర్గానికే చెందింది. ఆ విధంగా ప్రభుత్వ ఖజానా అంతా లూటీ చేశారు. దానిపై విచారణ జరిపించాల్సి ఉంది. ఆరోగ్య శ్రీ అనేది కొన్ని ఆసుపత్రుల్లోనే ఉండగా ఈ రోజు చిన్నచిన్న ఆసుపత్రులకు కూడా ఆరోగ్య శ్రీ కింద బిల్లులు చెల్లించడం జరిగింది. దానిపై కూడా విచారణ జరిపించాలని నేను కోరుకుంటున్నాను.

**12.00 Noon**

అలాగే పెన్షన్స్. జన్మభూమి కమిటీ కింద ఇవాళ 65 సంవత్సరాలు ఉన్న వారికి పెన్షన్ ఇవ్వాలి, 45 సంవత్సరాలు, 50 సంవత్సరాలు ఉన్నవారికి కూడా ఆనాటి ప్రభుత్వం పెన్షన్ ఇచ్చింది. దీనిమీద కూడా అనేక రకాలుగా కోట్లాది రూపాయల ఖజానా ఖాళీ చేసింది ఆనాటి ప్రభుత్వం.

అలానే ఇవాళ టెండర్లు. టెండర్లకు సంబంధించి గత ప్రభుత్వంలో పప్పుబెల్లాలు లాగా ఖర్చు పెట్టారు. నీటిపారుదల రంగంలో, పంచాయతీరాజ్‌లో, అన్ని రంగాల్లో నామినేషన్ మీద ఇచ్చేశారు. (బెల్స్) ఈవిధంగా ఆనాటి ప్రభుత్వంలో చేసిన అనేక రకాల టెండర్ల విధానంలో ఇవాళ మార్పు చేయాలి.

కాబట్టి ఇవాళ జగన్మోహన్‌రెడ్డిగారు రివర్స్ టెండరింగ్ విధానం పెట్టి దీనిని సక్రమమైన మార్గంలో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు.

అలాగే డ్వాక్రా మహిళలకు రుణమాఫీ గాని, సహకారం గాని, పరిరక్షించడం గాని. అలానే ముఖ్యంగా రైతులు అనేక సంవత్సరాలుగా 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ కావాలని చెప్పి ఇవాళ కోరుకుంటున్నారు. దానిని జగన్మోహన్‌రెడ్డిగారు కూడా అమలుచేస్తానని, ఎంత క్లిష్ట పరిస్థితి వచ్చినా సరే తప్పనిసరిగా 9 గంటలపాటు విద్యుత్ నిరంతరాయంగా ఇవాళ రైతులకు అందిస్తానని ఆయన చెప్పారు.

(బెల్స్)

అలాగే గ్రామ సచివాలయం ఏర్పాట్లు. గ్రామాల్లోని నిరుద్యోగ సమస్య మీద కూడా తప్పకుండా చేయవలసిన కార్యక్రమాలు చేయడానికి ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మరి సమయం తక్కువగా ఉంది, ఇంకా చాలా విషయాలు మాట్లాడాలనుకున్నాను. ఇవాళ డెప్యూటీ స్పీకర్ ఎన్నిక కూడా ఉంది కాబట్టి సమయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నాను. ఈ కొన్ని విషయాల మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: కాపు రామచంద్రారెడ్డి గారు.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి (రాయదుర్గం): అధ్యక్షా, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ఒకసారి కాదు, 100 సార్లు ధన్యవాదాలు చెప్పాలి. ఎందుకంటే, అందులో ఏ వర్గాన్ని కూడా విస్మరించకుండా అన్ని వర్గాలకూ సంబంధించి మేలు చేయడానికి అవకాశం ఉన్న విషయాలన్నీ పొందుపరచడం జరిగింది. పురుషులు, పిల్లలు, పెద్దలు, యువకులు, వృద్ధులు, పట్టా రైతులు, కౌలు రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వికలాంగులు, అవివాహితులకు కూడా రూ.1లక్ష కానుకతోపాటు సమాజంలోని ప్రతీ ఒక్కరికీ మేలు జరిగేలాగా అన్ని వర్గాలనూ దృష్టిలో పెట్టుకుని పొందుపరచడం జరిగింది. కాబట్టి ఇలాంటి మంచి అవకాశం కల్పిస్తున్న జగన్మోహన్‌రెడ్డిగారికి కూడా ధన్యవాదాలు తెలియజేయాలి. ఇక్కడ ఇంతకుముందు చాలామంది మాట్లాడారు. ఒక్క బుచ్చయ్య చౌదరిగారు తప్ప ఇంకా ఎవరూ కూడా గవర్నరుగారి ప్రసంగాన్ని చదివినట్టు అనిపియ్యలేదు. మాట్లాడుతున్నప్పుడు మధ్యమధ్యలో అడ్డం తగలడం తప్ప ఎవరూ ఏదీ రిఫర్ చేయలేదు. కాబట్టి గవర్నరుగారి ప్రసంగం ప్రతులు ఏవైనా మిగిలుంటే వారికి (ప్రతిపక్షం) ఒకసారి పంచాలని చెప్పి మిమ్మల్ని నేను మనవి చేస్తున్నాను. దయచేసి గవర్నరుగారి ప్రసంగం చదువుకొని వచ్చి మాట్లాడితే బాగుండేది.

ఇకపోతే వాళ్ల మానిఫెస్టోలు వాళ్లదగ్గరే లేదు. మా నియోజకవర్గంలో అక్కడ అప్పుడున్న వాళ్ల ఎమ్మెల్యే గారికి రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా మానిఫెస్టోను పంపించారు. వాళ్లు ఎవరూ మానిఫెస్టో చదివినట్లు కూడా నాకు అనిపించటం లేదు. నా దగ్గర ఇంకా కాపీలు ఉన్నాయి, కావాలంటే వాళ్లకు పంపిస్తాను. మానిఫెస్టోలో వాళ్లు పెట్టింది ఏంటి, ఐదేళ్లలో వాళ్లు పొడిచింది ఏంటి? అర్థం కానట్టుగా ఉండీ కూడా ఈరోజు మాట్లాడుతున్నారూ అంటే వాళ్ల ఆత్మాభిమానాన్ని, ఆత్మ సాక్షిని చంపుకుని ఈరోజు మాట్లాడుతున్నారు. ఇది కచ్చితంగా చెబుతున్నాను. ఇక్కడున్న మాజీ ముఖ్యమంత్రిగారు ఒకసారి ఆలోచన చేయండి. మీరు దయచేసి... వాల్మీకులకు ఏమి చెప్పారు, కురువులకు ఏమి చెప్పారు, రజకులకు ఏమి చెప్పారు, నాయీ బ్రాహ్మణులకు ఏమి చెప్పారో ఒకసారి చెప్పండి. కురువులను ఎస్టీల్లో చేర్పిస్తామని చెప్పి 5 సంవత్సరాల్లో ఆ విషయాన్ని కనీసం గుర్తుకు కూడా తెచ్చుకోలేదు. మీరు ఏమి చెప్పారో ఒక్కసారి గుర్తు చేసుకున్నారా? చేనేతలను బిసి-బి నుంచి బిసి-ఎ చేస్తామని చెప్పారు. ఏనాడైనా కనీసం గుర్తుకొచ్చిందా మీకు? ప్రెస్‌లో గాని, అసెంబ్లీలో గాని, కేబినెట్‌లో గాని ఒక్కసారైనా కనీసం మీరు మాట్లాడారా అండి? కనీసం మానిఫెస్టోలో పెట్టిన విషయాలు 5 సంవత్సరాల్లో ఏ ఒక్కరికీ గుర్తు రాకుండా ఉన్నారంటే, ఏంటి అధ్యక్షా, ఏంటి వీళ్ల పరిపాలన? అర్థం చేసుకోవాలి వీళ్లు. వీళ్లు ఎవర్ని మోసం చేయలేదు? రైతుల్ని మోసం చేయలేదా, డ్వాక్రా అక్కచెల్లెళ్లను మోసం చేయలేదా, సైకిల్లు ఇస్తామని హైస్కూల్ పిల్లలను మోసం చేయలేదా, లాప్‌టాప్‌లను ఇస్తామని ఇంటర్ విద్యార్థులను మోసం చేయలేదా, కంప్యూటర్లు ఇస్తామని డిగ్రీ విద్యార్థులను మోసం చేయలేదా, ఎంతమంది, ప్రతీ ఒక్క వర్గాన్నీ మోసం చేయలేదా అని నేను అడుగుతున్నాను? మీరు కంప్యూటర్లు ఇచ్చారా, లాప్‌టాప్‌లు ఇచ్చారా, సైకిల్లు ఇచ్చారా?

(బెల్స్)

ఎవరికి ఇచ్చారు. ఎంతమందికి ఇచ్చారు. ప్రతీ ఒక్కర్నీ అడుగడుగునా మోసం చేస్తూ 5 సంవత్సరాలు దోపిడీ చేసి దోచుకున్నవాళ్లు మీరు. మా నియోజకవర్గంలో కనెకల్ అని ఒక మండలం ఉంది. అక్కడ ఊరి ప్రజలందరూ తీసుకుని పోయి ఒక నదిలో శవాన్ని పాతిపెడతారు. వీళ్లు ఇసుక దోపిడీ కోసం శవాల్ని కూడా తీసేసి ఇసుక దోచుకుని లారీల్లో లోడులు లోడులు పట్టుకుంటే కూడా పట్టించుకోకుండా యథావిధిగా దోచుకున్నవాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారు.

ఇక అధ్యక్షా, సాక్షాత్తూ ఇక్కడున్న మాజీ ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గానికి వచ్చారు. భైరవానితిప్ప అనే ప్రాజెక్టు అప్పుడు ఆ సంవత్సరంలో ఆగస్టు 15న ప్రారంభిస్తామని చెప్పి మాట ఇచ్చారు. 2014 పోయింది, 2015 పోయింది, 2016 పోయింది, 2017 పోయింది. 2018లో ఉదయం చంద్రబాబునాయుడుగారు మా నియోజకవర్గానికి వచ్చి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పైలాన్ కట్టి, కోట్ల రూపాయాలతో ఆ కార్యక్రమానికి జనాన్ని తరలించి జనవరి 14 సంక్రాంతికి నీళ్లు వస్తాయని

చెప్పారు. సంక్రాంతి పోయింది, ఉగాది పోయింది, ఎన్నికలు వచ్చాయి. ఇప్పటికీ ఏం లేదు అక్కడ. రూ.964 కోట్లు మంజూరు చేస్తున్నట్లుగా ఒక పేపర్ ఇచ్చారు. జలదాతకు జేజేలు, జలదాతకు జేజేలు, రూ.964 కోట్లు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి జోహార్లు అని రాయదుర్గం మొత్తం ఎక్కడ చూసినా హోర్డింగ్స్. ఒక్క రూపాయి వచ్చిందా అండి దానిమీద? ఒక్క ఎకరా ల్యాండ్ అక్విజిషన్ అయిందా? ఏమీ కాలేదు. చివరికి సాయంకాలం 5 గంటలకు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఆరోజు ఉదయం 10 గంటలకు అక్కడి స్థానిక శాసనసభ్యులు రూ.194 కోట్లతో నీటి సరఫరా పథకానికి భూమి పూజ. ఉదయం 10 గంటలకు భూమి పూజ. సాయంత్రం 5 గంటలకు ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. ఇలాంటివీ అధ్యక్షా వీళ్లు చేసేది. ఏదైనా మాట్లాడితే మాటకు చేతకు పొంతన ఉండాలి. ఇది చెబుదామనే అధ్యక్షా. "బేషరతుగా, సంపూర్ణంగా" రుణమాఫీ చేసే బాధ్యత వారిది అని చెప్పారు. ఈ వర్డ్స్ ఇప్పుడే వీడియో రికార్డింగ్ ప్లే చేయండి. ఈ రెండు మాటలు ఉన్నాయి. "బేషరుతుగా, సంపూర్ణంగా" అని. ఏ బ్యాంకరూ మీ ఇంటికి రాడు అని.. ఈరోజు ఏం మాట్లాడుతున్నారు? ఏదిబడితే అది మాట్లాడడం. ఏదిబడితే అది చేసేయడం. వాళ్లది నడుస్తూ ఉంది.

(బెల్స్)

ఇదే మాజీ ముఖ్యమంత్రిగారు రాయదుర్గంకు రెయిన్ గన్స్ అని వచ్చారు. మా ప్రాంతంలో గుమ్మగట్ట దగ్గర రెయిన్‌గన్స్ అని వీళ్లే వచ్చి ప్రారంభించారు. అక్కడే ఎవరో ఒక అతనికి మైకు ఇచ్చారు. రైతు పేరు గోవిందు. ఆ గోవిందు అనే వ్యక్తికి మైకు ఇస్తే ఆయన వేదిక పైకి వచ్చాడు. అందరికీ నమస్కారం. నా పేరు గోవిందు. 5 ఎకరాలు వేరుసెనగ పంట వేశాను. వర్షం లేక ఎండిపోతూ ఉంది. చంద్రబాబునాయుడుగారు రెయిన్ గన్స్ ఇచ్చారు. బ్రహ్మాండంగా నా వేరుసెనగ పంట పచ్చగా ఉంది. కావాలంటే చూడండి అని చెప్పించారు. ఆ తర్వాత రోజు విలేఖర్లంతా వచ్చారు. అక్కడేదో చాలా బాగుందట. చూసొద్దాం రండి అని. గోవిందు ఎక్కడ అని గోవిందు ఇంటికెళ్లారు. గోవిందు నీ పొలం ఎక్కడుంది, రెయిన్ గన్‌తో ఎన్ని ఎకరాలు లబ్ధి అయింది చూద్దాం రా అన్నారు. గోవిందుకు అసలు భూమే లేదు.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యుల నవ్వులు)

గోవిందు పేరుతో సెంటు భూమి లేదు. ఏంటి అధ్యక్షా ఇది? దాదాపు రూ.600 కోట్లు రెయిన్ గన్స్ పేరుతో మెక్కేసారు అధ్యక్షా వీళ్లు. అక్కడకు మన ప్రతిపక్ష నాయకులు వచ్చారు. ట్యాంకర్లతో నీళ్లు తెచ్చి ఒక గుంతలో పోసి దానికొక మోటారు పెట్టి రెయిన్ గన్‌కు అమర్చారు. అది అయిపోయింది.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యుల నవ్వులు)

నెక్స్ట్ డే ఏరువాక పౌర్ణమి అని రాయదుర్గానికి వచ్చారు. ఒక పెద్ద పాండ్ తీశారు. నాలుగు ట్యాంకర్లతో నీళ్లు పోశారు. ఏరువాక, అక్కడ గంగా పూజ, హారతి. ఆయన వాయువును ఇట్లా వదిలితే అది కూడా మూతపడిపోయింది. ఆయన ఏరువాక పౌర్ణమిలో నాగలి పట్టి దున్నారు. సహాయం టైంకు ఆ ఎద్దు చచ్చిపోయింది.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యుల నవ్వులు)

ఇది చెప్పేది వాస్తవం. ఎవర్నీ కించపరచాలని ఇది చెప్పట్లేదు. ఇక్కడ వీళ్ల శిష్యులు. యథా గురు తథా శిష్య. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ఒక స్కూల్‌కు విద్యా శాఖాధికారి వచ్చి ఒక ప్రశ్న వేశాడట.

(ఈ సందర్భంలో తెలుగుదేశ ప్రతిపక్ష సభ్యులు వాస్తవాలు మాట్లాడండి అని అన్నారు)

విద్యా శాఖాధికారి స్కూల్‌కు వచ్చి ఎవర్నో ఒక అబ్బాయిని లేపి అరే, శివధనుస్సుని ఎవరు విరగ్గొట్టారురా అని అడిగారట. ఆ అబ్బాయి చెప్పాడట, దేవుని తోడు, మా అమ్మ సాక్షిగా నేను కాదు సార్, నేను కాదు సార్ అని అన్నాడట.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యుల నవ్వులు)

అప్పుడు టీచర్ వైపు చూస్తే, వాడు అలాంటివాడు కాదు సర్ అని టీచర్ అందట. అలాంటి గురు శిష్యులు వీళ్లు.

(బెల్స్)

**12.10 PM**

ఏం చేస్తారో, ఏం తెస్తారో వారికే తెలియదు.

మిస్టర్ స్పీకర్ : రామచంద్రారెడ్డి గారూ కంక్లూడ్ చేయండి.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి : చేస్తాను అధ్యక్షా, 'నీరు-చెట్టు' అని వందల కోట్ల రూపాయలు బొక్కేశారు. ఎన్నో లక్షల చెట్లు అన్నారు, ఈరోజు నేను ఛాలెంజ్ చేస్తున్నాను, మీరు (ప్రతిపక్షం) ఎన్ని లక్షల చెట్లు పెట్టారో, పది శాతం చెట్లు చూపిస్తే మీరు ఏమి చెప్పినా చేస్తాం. అసలు చెట్లు పెట్టకుండా, లేని చెట్లకు నీళ్లు పోయడానికి నెల నెలా బిల్లులు రైజ్ చేసి తిన్నారు.

(బెల్)

ఇలాంటి వాళ్లను ఏం చేయాలి అధ్యక్షా. అక్కడ BTP, Rain Guns, చెప్పిన మాటలు లేవు. Election Schedule announce అయిన తరువాత ఒక పేపర్‌లో, next day morning చేనేతలకు ఒక కళ్యాణమండపం, next day morning రజకులకు ఒక కళ్యాణమండపం, next day morning నాయీబ్రాహ్మణులకు ఒక కళ్యాణమండపం, next day morning కాపు వాళ్లకు ఒక కళ్యాణమండపం అని కులాల కులాలకు ఒక కళ్యాణమండపం అని చెప్పి ఖాళీ పేపర్లు ఇచ్చి ఓట్లు దండుకునే ప్రయత్నం చేశారు. అప్పటి నుంచి ఈరోజు దాకా ఏమీ లేదు.

(బెల్)

చిన్నప్పుడే చదివాం, అందరిపై రాజుకు బ్రహ్మాండమైన పట్టువుందని బట్టలులేకుండా ఊరేగిస్తారు. అలాంటి పరిస్థితి ఉంది, అప్పుడు చెప్పింది ఏమీ లేవు. ఎవరో చిన్నపిల్లాడు చూసి, అరే రాజు గారికి బట్టలు లేవంటా, మూర్ఖులకు బట్టలు కనపడవు, అలాగే ప్రజలను మూర్ఖులు చేశారు వీళ్లు (ప్రతిపక్షం), ఎందుకంటే అక్కడ కనిపించేవి ఏమీ లేవు. వీళ్ల అతి తెలివితో ఇంత అధ్వాన్నమైన పాలన ఈ చరిత్రలో ఎప్పుడూ ఉండదు.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

(బెల్)

ఒక చిన్న ఉదాహరణ అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ : రామచంద్రారెడ్డి గారూ కంక్లూడ్ చేయండి, టైం లేదు.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి : ఒకే ఉదాహరణ అధ్యక్షా, “ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన” కింద అనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రూ.150 కోట్లు కేంద్రం ఇస్తుంది, రూ.30 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. ఆ నిధులతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రెడీ అవుతోంది. ఆ రూ.30 కోట్లు ఐదు సంవత్సరాల నుంచి లేదు. మొన్న మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరోగ్య మంత్రి గారికి చెబితే అందరూ అక్కడికి పోయారు. అక్కడ ఉన్న వాళ్లను ఏమి సమస్య ఉందని అడిగితే 2018లో ఆ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులోకి రావాలి. ఎందుకు రాలేదంటే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.30 కోట్లు ఇవ్వలేదు.

(గౌరవ సభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆవేశంగా మాట్లాడసాగారు)

(బెల్)

కేవలం రూ.30 కోట్ల కోసం జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టారు. ఫ్లైట్లకు వందల కోట్లు మీకు (ప్రతిపక్షం) కావాలి, వందల కోట్లు దోచుకోడానికి కావాలి.

మిస్టర్ స్పీకర్ : రామచంద్రారెడ్డి గారూ టైంను కన్సిడర్ చేయాలి.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి : అనవసరంగా వందల కోట్లు ఖర్చు పెట్టే మీరు (ప్రతిపక్షం), కేవలం రూ.30 కోట్లు ఇచ్చివుంటే హాస్పిటల్ వచ్చివుండేది.

(బెల్)

రాష్ట్రప్రభుత్వం రూ.30 ఇచ్చివుంటే కేంద్రప్రభుత్వం రూ.150 కోట్లు ఇచ్చివుండేది, అనంతపురం సూపర్ స్పెషాలిటీ పూర్తి అయివుండేది. ఎంతోమంది బాగుపడేవారు.

మిస్టర్ స్పీకర్ : రామచంద్రారెడ్డి గారూ కంక్లూడ్ చేయండి.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి : గవర్నర్ గారి ప్రసంగంలో వేరే అంశాలు ఏమీ లేవు, ప్రతివర్గాన్ని, ప్రతిఒక్కరినీ దృష్టిలో పెట్టుకొని ప్రసంగం బ్రహ్మాండంగా ఇచ్చారు. కాబట్టి గవర్నర్ గారి ప్రసంగానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : చెట్టి ఫల్గుణ గారూ... మల్లాది విష్ణు గారు.

(సభ్యులు చెట్టి ఫల్గుణ గారు సభలో లేనందున తదుపరి సభ్యులను పిలవడం జరిగింది)

శ్రీ మల్లాది విష్ణు : ఈరోజు ఈ శాసనసభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(మైక్ సరిగా పనిచేయలేదు)

మిస్టర్ స్పీకర్: మైక్ పనిచేసేటట్టు చూడండి (శాసనసభ టెక్నికల్ సెక్షన్ అధికారులవైపు చూస్తూ).

శ్రీ మల్లాది విష్ణు (విజయవాడ సెంట్రల్)ః గోబెల్స్‌కు వారసులు ఎవరైనా ఉన్నారంటే చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనున్న టీం. 2014-19 సంవత్సరాల మధ్య పనిచేసినవాళ్లు, ఈరోజు ఈ మూడు రోజులుగా శాసనసభలో మాట్లాడుతున్నవాళ్లు అధ్యక్షా. ఈ మాట ఎందుకంటున్నామంటే ప్రభుత్వం ఏర్పడి కొద్దిరోజులు కాకుండానే జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన కార్యక్రమాలకు తూట్లుపొడుస్తూ, తప్పుదోవ పట్టిస్తూ శాసనసభ ద్వారా ప్రజలకు ఒక తప్పుడు సంకేతాల్ని ఇవ్వాలనే ప్రయత్నం మొట్టమొదటి నుంచి మొదలుపెట్టారంటే ఆ మాట చాలా తక్కువ అవుతుందేమో అని ఈ సందర్భంగా అనుకుంటున్నాను.

ఇందాక బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ రుణమాఫీ మీద చర్చ జరిగింది, మా శాసనసభ్యులు కూడా మాట్లాడారు. కానీ చంద్రబాబు నాయుడు గారు 2014లో ఎలక్షన్ కమీషన్‌కు ఒక ఉత్తరం రాశారు. మాకు చాలా అనుభవం ఉంది, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మాకు తెలుసు, దానికి అనుగుణంగా రుణమాఫీ మేము చేయడం జరుగుతుందని ఎలక్షన్ కమీషన్‌కు ఒక ఉత్తరం రాసి మొన్న వాళ్ల (ప్రతిపక్షం) ప్రభుత్వం పోయిన తరువాత ప్రెస్ కాన్ఫెరెన్స్ పెట్టి నాలుగు, ఐదు విడతల రుణమఫీని రాష్ట్ర ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు.

ఆనాడు మా నాయకుడు ఆ మాటకు కట్టుబడి రుణమాఫీ మేము కూడా చేస్తామని అనివుంటే ఆ ఐదు సంవత్సరాలు వీళ్ల (ప్రతిపక్షం) పరిపాలన ఉండేది కాదు. ఆ విషయాన్ని గమనించకుండా తిరిగి, వాళ్లు ఇచ్చిన హామీని, ఆ హామీ ద్వారా ఎన్నికల్లో గెలిచి చేయలేని దాన్ని మళ్లీ ఈ ప్రభుత్వం చేయాలని కోరడం ఎంతవరకు సమంజసమో మనం మాట్లాడుకోవాల్సిన అవసరం కచ్చితంగా ఉంది.

జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్నవాళ్లకు తిండి, బట్ట, విద్య, వైద్యం, ఇళ్లు, రైతాంగాన్ని ఏవిధంగా మనం ఆదుకోవాలి, మహిళలను ఏవిధంగా ఆదుకోవాలి తన తొలి సంతకం ద్వారా, తన తొలి కేబినెట్ ద్వారా పరిపాలన ప్రజలకు అర్థం అయ్యేవిధంగా ఒక సందేశాన్ని పంపడం జరిగింది. అదే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత తన కలెక్టర్ల కాన్ఫెరెన్స్‌లో ఒకేమాట చెప్పారు. మాకు సంబంధించిన కార్యకర్తలు కూడా పది సంవత్సరాల నుంచి అధికారంలో లేరు. మీరందరూ కూడా మావాళ్లు ఎలా చెబితే అలా చేయండని చెప్పడాన్ని బట్టి ఈ ఆంధ్రప్రదేశ్ అవినీతి రాష్ట్రంగా తయారైందని ఈ సందర్భంగా మనం మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది.

అదే జగన్మోహన్ రెడ్డి గారు తన తొలి కేబినెట్‌లో మంత్రులందరికీ ఇచ్చిన సందేశాన్ని ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి, చెప్పనటువంటి ఒక ఉద్బోధ అని, దశ దిశ నిర్దేశించిన దాన్ని, ఆంధ్ర రాష్ట్రంలో పరిపాలన ఏవిధంగా ముందుకు సాగుతుందో, ముందుకు తీసుకువెళ్లాలో అనే అంశాన్ని స్పష్టంగా ప్రతిపక్ష నాయకుడు గారికి ముఖ్యమంత్రి గారికి ఉన్న తేడాను మనం గమనించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేను మనవి చేసుకుంటున్నాను.

చిన్నప్పుడు స్కూల్స్‌లో గానీ, కాలేజీల్లో గానీ విద్యార్థులు కాపీ కొట్టేవాళ్లు, కానీ నలభై సంవత్సరాలు ఇండస్ట్రీ అని, నలభై సంవత్సరాల అనుభవం ఉందని ప్రతిపక్ష నాయకుడు చెబుతుంటారు. జగన్మోహన్ రెడ్డి గారి మాటల్ని, ఎన్నికల మేనిఫెస్టోని కాపీ కొట్టిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు గారేనని, వాళ్ల ప్రభుత్వమే అని ఈ సందర్భంగా మనం మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటున్నానంటే జగన్మోహన్ రెడ్డి గారు తన పాదయాత్ర ద్వారా ముందుకు వెళుతూ ప్రజలనుంచి వచ్చిన సమస్యలను తెలుసుకొని నేను ఈ రాష్ట్రంలో పాతిక వేల ఇళ్లు కట్టిస్తానని..

('పాతిక లక్షల ఇళ్లు' అని అధికార సభ్యులు అన్నారు)

ఇళ్లన్నీ కూడా ఉచితంగా మహిళల పేరు మీద ఇస్తానంటే.. పాతిక లక్షలు.. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు కాకినాడ నుంచి మాట్లాడుతూ, నేను కూడా ఉచితంగా ఇళ్లు ఇస్తానని చెప్పారు. ఆయన మాట చెప్పిన దానికి 15 రోజుల ముందు విజయవాడ నగరంలో ఏమి జరిగిందంటే 12,000 ఇళ్లు, స్థలం లేకపోయినా 4,000 ఇళ్లకు మాత్రమే ఇళ్లకు కొబ్బరికాయ కొట్టి మధ్యలోవుండి 12,000 మంది ప్రజల నుంచి డబ్బులు కట్టించుకొని, వారందరూ అప్పుచేసి, బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టి లోన్స్ తీసుకొని, విజయవాడ నగరంలో 12,000 మంది దగ్గర నుంచి డబ్బులు డిపాజిట్ చేసుకొని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన కార్యక్రమాన్ని కాపీ కొట్టి కాకినాడ నుంచి అధికారం కోసం నేను కూడా ఉచితంగా ఇళ్లు ఇస్తానన్న మాట యధార్థం.

మ12.20

అలాగే మహిళలకు సంబంధించి ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సంబంధించి వయసుని తగ్గించి పెన్షన్లు ఇస్తామని అంటే ఆయన ఆ కార్యక్రమాన్ని కూడా కాపీ కొట్టి అరకు నుంచి నేను కూడా చేస్తానన్న మాట మనం ఒకసారి పరిశీలించాల్సినవసరం ఉంది. ఇదేకాదు, దీనితోపాటు పెన్షన్‌కి సంబంధించి ఇందాక బుచ్చయ్యచౌదరిగారు మాట్లాడారు. నాకు బాగా గుర్తు, చంద్రబాబునాయుడు గారి కాలంలో పెన్షన్ రూ.50లు ఉంటే దానిని పెంచమని చెప్పి కొన్ని సెంటర్స్‌కి వెళ్లి ధర్నా చేసిన పరిస్థితి ఉంది. రాజశేఖర్‌రెడ్డిగారు వచ్చిన తరువాత పెన్షన్ రూ.200లకు పెంచారు. తరువాత రాజశేఖర్‌రెడ్డి గారు నాలుగింతలు చేశారనే ఉద్దేశంతో ఆయన కూడా చేయాలనిపించుకోవడంతో రూ.1000లు చేశారు. మారినటువంటి పరిస్థితులకు అనుగుణంగా ఆ వెయ్యి రూపాయలు కూడా సరిపోదనే ఉద్దే శంతో జగన్మోహన్‌రెడ్డిగారు దానిని నేను రెండు వేల రూపాయలు చేస్తాను.. ఆ రెండు వేల రూపాయలు నేను అన్నాను కాబట్టి చంద్రబాబునాయుడు గారు దానిని ఆయన చేసే ప్రయత్నం చేస్తుంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన ఫిబ్రవరి, మార్చి నెలలో.... తెలివితేటలు అధికారం కోసం రెండు నెలలు కలిపి ఒకే సారి ఇచ్చి వారి చేతిలో పెట్టి, తిరిగి ఏమి చెప్పారంటే మూడు వేల రూపాయలు జగన్మోహన్‌రెడ్డిగారు పెంచుతూ పోతూ ఉంటాను అంటే, నేను కూడా గెలిచిన తరువాత మూడు వేల రూపాయలు చేస్తానని చెప్పిన మాట యదార్థమా కాదా అని ఈ సందర్భంగా వారిని అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం వారి మీద ఉంది. కాబట్టి ఎంత మాయ అంటే ప్రజల్ని మభ్య పెట్టి, ప్రజలను తప్పుద్రోవ పట్టించారని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ సందర్భంలో మనం ఇంకొక విషయం కూడా మాట్లాడాలి. సర్వేల పేరు మీద ఒక పత్రిక యజమాని, ఒక సర్వే కంపెనీకి సంబంధించిన నాయకుడు, రాష్ట్ర ప్రభుత్వం కలిసి, తెలంగాణా ప్రాంతంలో అక్కడ చేసిన కుట్రలు చాలక, అక్కడ ప్రజలు ఇచ్చినటువంటి జవాబుని, తీర్పుని పక్కన బెట్టి కుట్రలు చేశారు. తెలంగాణాలో అక్కడున్న ప్రభుత్వం పోతుందని అక్కడ తెలుగుదేశానికి సంబంధించి డిప్యూటీ సిఎం అవుతారని, అక్కడ సంబంధించిన వారు మంత్రులు అవుతారని ప్రచారం చేసి మళ్లీ ఆంధ్ర రాష్ట్రంలో అదే సర్వే నాయకులు ఇక్కడ తెలుగుదేశం సైకిలు ఎక్కబోతుందని చెప్పారు. మీ ద్వారా ప్రభుత్వాన్ని ఒక్కటే కోరుతున్నాను. ఇలాంటి తప్పుడు సర్వేలు చేసి ప్రజల్ని తప్పుదోవ పట్టించిన వారికి మాజీ ముఖ్యమంత్రిగారు ఆ కంపెనీకి రూ. 1200కోట్ల రూపాయలు రూల్స్‌కి భిన్నంగా, వ్యతిరేకంగా ఆ

కంపెనీకి మేలు చేయాలని జీవో ఇష్యూ చేయడం జరిగింది. దానిమీద కూడా ఈ ప్రభుత్వం విచారణ చేపట్టాల్సినదిగా ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఇందాక తొలి సంతకం మీద తెలుగుదేశంకి సంబంధించి ఎవరో మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో గానీ, భారతదేశంలో గానీ తొలి సంతకం అంటే అది ఒక్క వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారు పెట్టిన తొలి సంతకం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటున్నానంటే ఆయన తొలి సంతకం పెట్టి, కారు ఎక్కే లోపు ఈరాష్ట్రంలో ఉన్నటువంటి రైతులకు సంబంధించి 12వేలకోట్ల రూపాయలు బకాయిలు రద్దు అయ్యాయి. గ్రామ, గ్రామానికి, రైతాంగానికి, ఉచితంగా విద్యుత్ ఆయన ఇంటికి చేరేలోపు చేరాయి. అదీ తొలి సంతకమంటే... మనం ఐదు తొలి సంతకాలు పెట్టాం.. ఏమై పోయాయి (ప్రతిపక్ష పార్టీ నాయకుడిని ఉద్దేశించి) దాని గురించి ఏనాడైనా పట్టించునే పాపాన పోయిందా.. రాజశేఖర్ రెడ్డిగారు చనిపోయిన ఈనాటికి కూడా ఆ తొలి సంతకం చేసిన దానిని రద్దు చేసేటువంటి ధైర్యంగానీ, సాహసం గానీ, రెండు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు ఇప్పటి వరకు కూడా చేయలేకపోయాయంటే ఆ తొలి సంతకం పైన ఏమి మాట్లాడారంటే బట్టలు ఆరేసుకోవడానికి కూడా పనిచేయవు అన్నటువంటి వారు వారి ప్రభుత్వంలో దానిని మార్చాలనే ప్రయత్నం కూడా చేయలేని వారు ... తొలి సంతకం అంటే అదీ. అదీ ప్రజల పట్ల ఉండే గౌరవం, మర్యాదగానీ అని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ముఖ్యమంత్రిగారి సహాయ నిధి విషయం కూడా మీకు తెలియజేయాలి. ముఖ్యమంత్రిగారు ఏవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధి ఇచ్చారంటే.. ఎవరు వచ్చినా, ఆ పార్టీకి సంబంధించిన వారిని పక్కన కూర్చోమని చెప్పి వాళ్లందర్ని కొద్దిసేపు ఉండమని చెప్పి, వేరే పార్టీలకు సంబంధించిన ఎమ్మెల్యేలు గానీ, నాయకులు గానీ వస్తే, ముందుగా అధికారులను పిలిచి వాళ్లకు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్‌ని మొత్తం ఇవ్వమని చెప్పి అందరికి ఒక డైరెక్షన్ ఇచ్చేవాళ్లు. గత ఐదు సంవత్సరాల్లో తెలుగుదేశం లెటర్ హెడ్ మీద తప్ప తరువాత కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులకు డైరెక్టుగా ఆసుపత్రి నుంచే ముఖ్యమంత్రి సహాయనిధి దుర్వినియోగమయ్యింది. కొన్ని ఆసుపత్రుల మీద, అది పంచినటువంటి అధికారులపైన కూడా విచారణ చేపట్టవలసిన అవసరముంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారి సహాయనిధి దుర్వినియోగం అయిపోయిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి ఈరోజున రాజశేఖర్ రెడ్డిగారు,

జగన్మోహన్‌రెడ్డిగారి పరిపాలన అంటే ఒక మానవీయ కోణంలో ప్రజలకు ఏమి సమస్యలు ఉన్నాయి మనం ఏమి చేయాలి. అధికారులు ఏమి చేయాలి...

మిస్టర్ స్పీకర్ : విష్ణు గారు ఆసుపత్రుల్లో చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ అనేది అందరికి కామన్... అలాంటి దుర్వినియోగం జరిగిన సంఘటనలు ఏమైనా ఉంటే మీరు సభాపతికి సమర్పిస్తే అది ఇక్కడి నుంచి ముఖ్యమంత్రిగారికి అందజేయడం జరుగుతుంది.

శ్రీ మల్లాది విష్ణు : అధ్యక్షా, 46మందిని ....

శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి (మైకు లేకుండా) : అధ్యక్షా, కొన్ని వందల, వేల అప్లికేషన్స్ గత ఐదు సంవత్సరాల్లో ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : సీఎం రిలీఫ్ ఫండ్ అనేది **it is common to all.** భవిష్యత్తులో ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఆపన్నులకు, అభాగ్యులకు అందాలి. కాబట్టి అలాంటి సంఘటనలు ఏమైనా జరిగి ఉంటే తప్పనిసరిగా **refer to the Chair. I will forward to the Chief Minister.** కొరుముట్ల శ్రీనివాసులు గారు, రామచంద్రారెడ్డి గారు **you got my point.** మీరు అలాంటిది ఏమైనా ఉంటే ... నేను చెప్పిన పాయింట్‌ని మీరు క్యాచ్ చేసుకోండి.

శ్రీ మల్లాది విష్ణు : అధ్యక్షా,విద్యుత్‌కి సంబంధించి ఆంధ్ర రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వంలో వ్యవస్థను మార్చేశాం. నిరంతర కరెంటుని ఆంధ్ర రాష్ట్రంలో ఇస్తున్నామని చెప్పి సభ్యులు ఎవరో మాట్లాడారు. ఇది చాలా హాస్యాస్పదమైన అంశం. ఎందుకంటున్నానంటే రాజశేఖర్ రెడ్డిగారి టైంలో నెల్లూరుకి సంబంధించి ఫేజ్ -1, ఫేజ్-2 గానీ, రాయలసీమ థర్మల్ విద్యుత్ గానీ అన్నీ కూడా తయారు అయ్యి ఈ 2014 తర్వాత ప్రొడక్షన్ స్టార్ట్ అయ్యింది. కరెంటు ఎక్కువ వచ్చేస్తుందని ఒకటి రెండు పాయింట్‌లు **shut down** చేసి ప్రైవేటు వారి దగ్గర కరెంటుని అత్యధిక రేటుపైన కొనుగోలు చేసి 23జిల్లాలకు ఇవ్వవలసిన కరెంటుని 13జిల్లాలకు ఇవ్వటం మాత్రమే ఆరోజు ఇవ్వడం జరిగింది తప్ప ఒక్క మెగావాటు కూడా 2014-19 వరకు ఆంధ్రరాష్ట్రంలో నూతనంగా ఉత్పత్తి చేయలేదని మీ ద్వారా ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో రెయిజ్ చేస్తున్నాను. కాబట్టి ప్రతీదాంట్లో కూడా మన వాళ్లు మాట్లాడుతూ ఇసుక మీద “ఈనాడు ” అనే పేపర్‌లో ...చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం ఏ ఎమ్మెల్యే, ఏ రీచ్‌లో కర్చీఫ్ వేశారు, పాగా వేశారు, ఎన్ని కోట్లు దుర్వినియోగమయింది, మొత్తం అంతా కూడా పూర్తిగా ఇసుక మీద ఒకపాలసీ తీసుకొని ఒక లైన్‌లో రాస్తే, కనీసం ముఖ్యమంత్రిగారు దానిమీద విచారణకు ఆదేశించకుండా... ఉదాహరణకు ప్రకాశం బ్యారేజ్ నుంచి జగ్గయ్యపేట దాకా లేకపోతే

ప్రకాశం బ్యారేజ్ నుంచి పెనమలూరు, అవనిగడ్డ దాకా.. పాత ముఖ్యమంత్రిగారి గెస్ట్‌హౌస్‌నుంచి చూస్తే అంతా కనపడుతుంది. కృష్ణానదినే ఇబ్బడి ముబ్బడిగా డ్రెడ్జింగ్ చేసేసి, దోచేసి ఆఖరికి గ్రీన్ ట్రైబ్యునల్ 100కోట్ల రూపాయలు ఫైన్ వేసిందంటే గత ప్రభుత్వం పనితీరు ఏవిధంగా ఉందో మనం స్పష్టంగా అర్థం చేసుకోవాల్సిన అవసరముంది.

(అధికార పక్ష సభ్యులు షేం...షేం... అని అన్నారు)

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 2014వ సంవత్సరంలో తెలుగుదేశం ఎమ్మెల్యేని గెలిపిస్తే స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన భూమిని కాజేస్తే, కనీసం ప్రభుత్వం స్పందించి దానిమీద చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. కృష్ణానదిలో 30మంది బోటు ప్రమాదంలో చనిపోయిన వారి గురించి మాట్లాడిన పాపాన పోలేదు. పుష్కరాల్లో 30మంది చనిపోతే దాని గురించి మాట్లాడే పరిస్థితి లేదు. ఎలా ఉందంటే, ముఖ్యమంత్రిగారి కనుసందుల్లోనే అవినీతి జరుగుతూ ఉంటే ఇతరుల మీద దాడి చేయడం తప్ప ప్రభుత్వానికి సంబంధించిన డబ్బులతో జిల్లాల్లో మీటింగులు పెట్టి లేచిన దగ్గర నుంచి ప్రతిపక్ష నేతను విమర్శించడానికి తప్ప ....

మిస్టర్ స్పీకర్ : విష్ణు గారు ఇప్పుడు సమయం 12.30ని.లు అయింది. ఇప్పుడు డెప్యూటీ స్పీకర్ గారి ఎలెక్షన్ ఉంది.

శ్రీ మల్లాది విష్ణు: ఒకే ఒక్క నిమిషంలో క్లోజ్ చేస్తాను సార్...

మ.12.30

రాయలసీమనుంచి ఇతర రాష్ట్రాలకు, జిల్లాలకు వలసపోయి అక్కడ ప్రసాదం తిని బతికారని వారి ప్రభుత్వ పాలనలో వార్తలు వచ్చారు. దాని గురించి మాట్లాడకుండా ఇందాక కాపు రామచంద్రారెడ్డిగారు మాట్లాడినట్లు రెయిన్‌గన్స్ గురించి బాగా ప్రచారం చేసి అంతా బాగుందనే సిద్ధాంతం మీద ప్రజలను మోసంచేసి ఈ రాష్ట్రం అయిదు సంవత్సరాలు వెనుకబడిపోవడానికి, మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకపోవడానికి అనేక విధాలుగా కార్యక్రమాలు చేశారు. నవరత్నాలు అనే కార్యక్రమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, జగన్మోహన్‌రెడ్డిగారికి ప్రజల పట్ల ఉన్న కన్సర్న్‌ను ప్రతిబింబించే విధంగా ఉంది. దానిని బుచ్చయ్య చౌదరిగారు గోబెల్స్‌లాగా విమర్శించడం ప్రారంభించారు. ఈ రాష్ట్ర చరిత్రలో రాజశేఖరరెడ్డిగారి హయాంలో ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడిందో జగన్మోహన్‌రెడ్డిగారి హయాంలో అమ్మ ఒడి అనే కార్యక్రమం కచ్చితంగా జేజేలు పలుకుతుంది. దానిని కూడా విమర్శించి తప్పుపట్టే విధంగా ప్రయత్నం చేసే తెలుగుదేశం పార్టీకి రాబోయే రోజులలో ప్రజలే

మరింతగా బుద్ధి చెప్పే అవకాశం ఉంది. జగన్మోహన్‌రెడ్డిగారి పరిపాలన ఏవిధంగా ఉండబోతుందో దానిని గవర్నర్‌గారి ప్రసంగంలో స్పష్టంగా పొందుపరచారు. అన్ని వర్గాల బాగోగులను జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో చేయబోతున్నామని గవర్నర్‌గారు ప్రసంగంలో తెలిపినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యవిధాన కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 7వ మరియు 8వ నియమములను అనుసరించి ఉప సభాపతి పదవికి సక్రమంగా నామనిర్దేశం చేయబడిన సభ్యుల పేర్లు, ప్రతిపాదకుల పేర్లను సభకు నేను తెలియపరుస్తున్నాను.

| క్రమ సంఖ్య | అభ్యర్థి పేరు | ప్రతిపాదకుని పేరు |
|---|---|---|
| 1 | శ్రీ కోన రఘుపతి | శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి |
| 2 | శ్రీ కోన రఘుపతి | శ్రీబొత్స సత్యనారాయణ |
| 3 | శ్రీ కోన రఘుపతి | శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు |
| 4 | శ్రీ కోన రఘుపతి | శ్రీమతి మేకతోటి సుచరిత |
| 5 | శ్రీ కోన రఘుపతి | శ్రీ పొలుబోయిన అనిల్‌కుమార్ |
| 6 | శ్రీ కోన రఘుపతి | శ్రీ పి.రాజన్న దొర |
| 7 | శ్రీ కోన రఘుపతి | శ్రీ టి.ఆర్థర్ |
| 8 | శ్రీ కోన రఘుపతి | శ్రీమతి కె.భాగ్యలక్ష్మి |
| 9 | శ్రీ కోన రఘుపతి | శ్రీ చెట్టి ఫల్గుణ |
| 10 | శ్రీ కోన రఘుపతి | శ్రీ టి.జె.ఆర్.సుధాకర్‌బాబు |
| 11 | శ్రీ కోన రఘుపతి | శ్రీ మద్దిశెట్టి వేణుగోపాల్ |

సక్రమంగా నామనిర్దేశం చేయబడిన అభ్యర్థి శ్రీ కోన రఘుపతిగారు ఒక్కరే అయినందున ఉప సభాపతి పదవికి శ్రీ కోన రఘుపతిగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ప్రకటించుచున్నాను. శ్రీ కోన రఘుపతిగారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేయుచూ సభాపతి స్థానాన్ని అలంకరించవలసిదరిగా వారిని కోరుతున్నాను. శ్రీ కోన రఘుపతిగారిని సభాపతి స్థానానికి తీసుకురావలసిందిగా సభానాయకుడిని, ఇతర పార్టీల నాయకులను కోరుతున్నాను.

(సభానాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్, శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీ కె.నారాయణస్వామి తదితరులు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ కోన రఘుపతిగారిని అధ్యక్షస్థానం వద్దకు తోడ్కొని వెళ్లారు)

12.40 PM

శ్రీమతి మేకతోటి సుచరిత (ప్రత్తిపాడు): అధ్యక్షా, సౌమ్యులు, మృదు స్వభావి, ప్రజల పక్షపాతి, నిగర్వి అయినటువంటి శ్రీ కోన రఘుపతి గారు శాసనసభ ఉప సభాపతిగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వారిని ఉప సభాపతిగా ఎన్నిక చేసినటు వంటి మా ప్రియతమ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు. అధ్యక్షా, తమరి కుటుంబ నేపథ్యం చూస్తే నిజాయితీ గల గొప్ప రాజకీయ కుటుంబం నుంచి రావడం జరిగింది. తమరి తండ్రి కీర్తిశేషులు కోన ప్రభాకర్ రావు గారు స్వాతంత్రసమర యోధులు మరియు బహుముఖ ప్రజ్ఞాశాలి. వారు నటులు, క్రీడాకారులు మరియు న్యాయవాది. వారు ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా, మూడు రాష్ట్రాలకు గవర్నర్‌గా మరియు పీసీసీ అధ్యక్షులుగా ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి. వారు స్పీకర్‌గా ఉన్నప్పుడు సభా సాంప్రదాయాలకు ఎంతో విలువ ఇచ్చిన వ్యక్తి. అలాగే వారి సంతానంలో అందరూ సాధారణ ప్రభుత్వ ఉద్యోగులుగా ఉద్యోగాలు చేసి రిటైర్ అయ్యారంటే వారు ఎంత నిజాయితీగా ఆ పదవి నిర్వహించారు అన్నది మనకు అర్థమవుతున్నది. కుటుంబంలో మిగతా వారికి భిన్నంగా తమరు పారిశ్రామిక రంగాన్ని ఎంచుకుని తమతోపాటు అనేక మందికి ఉపాధి కలిగించడం జరిగింది.

అధ్యక్షా, తమరు Federation of A.P. Small Scale Industries Association కి Ex-General Secretary గా Uppal Industrial Development Basic Infrastructure ని అభివృద్ధి చేయడంలో తమరు విశేషమైన కృషి చేయడం జరిగింది. ఏదైనా సమస్య తమ దృష్టికి వచ్చినప్పుడు తమరు అధ్యయనం చేయించి తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వతంగా పరిష్కరించడంలో తమరిది విలక్షణ శైలి. చర్చల్లో అయినా ఎవర్నీ నొప్పించకుండా ఒప్పించగలగడం తమరి ప్రత్యేకత. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఆమరణ నిరాహార దీక్ష చేయడంలోనూ, పులిచింతల ప్రాజెక్టు కోసం ఉద్యమం చేసినటు వంటి నేపథ్యం తమరికి ఉంది. తమరు దేశ సమగ్రతను పెంచే విధంగా మార్చి, 2008లో Tiranga run అనే కార్యక్రమాన్ని తీసుకుని యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించాలనడం చాలా గొప్ప విషయం. తమరు తమ తండ్రి గారి పేరు మీద కోన ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి ప్రతీ సంవత్సరం సర్వమత సామరస్యాన్ని పెంపొందించేలా సెమీ క్రిస్మస్, సంక్రాంతి సంబరాలు, రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ప్రజలందర్నీ మమేకం చేయడంలో తమరి గొప్పతనం వ్యక్తమవుతున్నది. అదే విధంగా తమరు ఇప్పటి వరకూ స్త్రీ విద్యను ప్రోత్సహించే విధంగా 150 మంది చిన్నారులను ఉన్నత

విద్యావంతులుగా తీర్చిదిద్దినటు వంటి ఘనత తమది. అదే విధంగా తమరి ట్రస్టు ద్వారా సుమారు 2800 మందికి మరుగుదొడ్లు కట్టించడమే కాకుండా గ్రామాలలో పారిశుధ్యం మరియు ఆరోగ్య ప్రాముఖ్యతను వివరిస్తూ సుమారు 200 అవగాహనా సదస్సులు కూడా తమరు నిర్వహించడం జరిగింది. తమరు 2014 లో ఎంఎల్ఏగా గెలుపొందిన తరువాత ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కూడా తమదైన శైలిలో బాపట్ల ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వ నిధులతోబాటు తమరు తమ స్నేహితుల సహకారంతో రూ.30 లక్షల వరకు అదనపు నిధులు సమకూర్చి ఏడాదికి 120 సర్జరీలు జరిగే ఆసుపత్రిలో నెలకు 140 సర్జరీలు చేసే దిశగా అభివృద్ధి చేయడమన్నదే కాకుండా అక్కడ చక్కగా విధులు నిర్వహించిన వైద్యులందరికీ తమరు ప్రోత్సాహకాలు ఇవ్వడం కూడా జరిగింది. అదే కాకుండా బాపట్లకు **centre of attraction** అయినటు వంటి గడియారపు స్తంభాన్ని తిరిగి నిర్మించడంలో కూడా తమరితోబాటుగా తమరి కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు రూ.6 లక్షలకు పైగా విరాళం మునిసిపాలిటీకి అందించడం జరిగింది. సూర్యలంక సముద్ర స్నానాలు చేయడానికి వచ్చే పర్యాటకులకు అసౌకర్యంగా ఉన్న షాపులను తొలగించి సూర్యలంకకు నాలుగు లేన్ల రోడ్డును నిర్మింపచేసి ఆ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో తమరి పాత్ర మరువలేనిది. అంతేకాకుండా బాపట్లకు తలమానికంగా ఉన్నటు వంటి శ్రీ భావనారాయణ స్వామి గాలి గోపురం నిర్మాణానికి సంబంధించి కేంద్ర పురావస్తు శాఖ వారిని పలుమార్లు కలిసి అప్పటి రాష్ట్రపతి, మాన్యులు శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారి సహాయంతో ఆ పనులకు మార్గం సుగమం చేయించారు. అప్పట్లో తమరి తండ్రి గారు బాపట్ల నియోజక వర్గం ఏర్పాటు చేయడంలో కృషి చేయడం జరిగింది. ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో బాపట్లను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలి అనే తమరి లక్ష్యం కూడా నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. చివరిగా మీరు మా జిల్లా వ్యక్తులు కావడం నా స్వగ్రామం మరియు నా మెట్టినిల్లు తమరు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గంలో ఉండటం నాకు చాలా సంతోషంగా ఉంది. అంతేకాకుండా 2012లో జరిగిన ఉప ఎన్నికలో నేను ప్రాతినిధ్యం వహించిన ప్రత్తిపాడు నియోజక వర్గంలోని పెదనందిపాడుకు తమరు ఇన్‌ఛార్జ్‌గా నియమింపబడటం, పార్టీ అభివృద్ధికి తమరు ఎంతో కృషి చేయడం కూడా నాకు చాలా సంతోషదాయకం. మా జిల్లాకు చెందిన తమరు ఉప సభాపతిగా ఎన్నిక కావడం మాకు చాలా గర్వ కారణంగా ఉంది. అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మేరుగు నాగార్జునః అధ్యక్షా, చాలా ఆనందంగా ఉంది. మా పార్లమెంటు నియోజక వర్గ పరిధిలో తమరు శాసనసభ్యులుగా ఉన్నారు. మీ కుటుంబానికి మా ప్రాంతంలో అపారమైన గౌరవం ఉంది. మీలాంటి వారిని ఉపసభాపతిగా ఎన్నిక చేయడమనేది జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనలో సమాజంలో అట్టడుగున ఉన్న కులాలను పైకి తీసుకుని రావాలన్న ఆలోచనతో పని చేసిన కుటుంబాలకు ఏ పదవి అయినా అర్హత ఉందని చెప్పడానికి మచ్చు తునక ఇది. మీ కుటుంబం, మీ నాన్నగారు గానీ

మీరు గానీ మీతో పేదలు నడిచిన తీరుకు నిలువుటద్దం. మీలాంటి వారు రాబోయే రోజుల్లో మన ప్రాంతంతో బాటు రాష్ట్రానికి మంచి చేయడానికి, ప్రజలకు ఉపయోగపడే అంశాలను పరిగణనలోకి తీసుకుని అందరికీ అందుబాటులో ఉండి సహాయం చేయగలరనే ప్రగాఢమైన విశ్వాసం ఉంది. అలాగే ఈ సభను బ్రహ్మాండంగా నడిపే సమర్థత మీకు ఉంటుందని, మంచి పేరు వస్తుందని ఆ పేరు మన జిల్లాకు కూడా వస్తుందనే ప్రగాఢమైన విశ్వాసంతో మిమ్మల్ని ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందని చెబుతూ మిమ్మల్ని ఎన్నుకోడానికి పురిగొల్పిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**12.50 PM**

శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ (గుంటూరు తూర్పు): అధ్యక్షా ముందుగా సభలో మాట్లాడటానికి అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. అదేవిధంగా కోన రఘుపతిగారిని ఉప-సభాపతిగా నియమించిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారికి కూడా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు హర్షించే విధంగా మిమ్మల్ని నియమించడం జరిగింది. రాష్ట్రంలో ప్రజలందరూ చాలా ఆనందాన్ని వెలిబుచ్చుతున్నారు. అదే విధంగా కోన రఘుపతి గారిది చాలా మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి, మాటకారితనం కలిగిన మనిషి, మాట మీద ఉండే మనిషి, గత ప్రభుత్వంలో ఎంత మంది ఎన్ని రకాలుగా మీకు తాయిలాలను ఇవ్వాలని చూసినా ఎక్కడా వెనుకడుగు వేయకుండా మీరు నీతినిజాయితీగా నిలబడినందుకు మరొక్కసారి మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఎందుకంటే రకరకాలుగా మిమ్మల్ని రోజుకొకసారి, రెండ్రోజులకొకసారి, వారినికొకసారి ఆ విధంగా ఎన్నిసార్లు మీకు ఎన్ని చేసినా కూడా నో అని చెప్పి దిక్కరించినందుకు మరొక్కసారి మీకు హడ్సాప్ తెలియజేస్తున్నాను. అదే విధంగా మీరు ఎన్నో పదవులను అలంకరించారు. బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి విషయంలో గతంలో ఉన్న ప్రభుత్వం మీకు సపోర్ట్ చేయకపోయినా మీ స్వశక్తితో మీకు ఎన్ని అవాంతరాలు ఎదురైనా మీరు బాపట్ల నియోజకవర్గానికి ఎంతో మేలు చేశారు. అదేవిధంగా క్రీడలను కూడా మీ సొంత నిధులతో మీరు చాలా చక్కగా కండక్ట్ చేస్తూ బాపట్ల నియోజకవర్గంలో కోన అంటే మా మనిషి అని అందరూ చెప్పుకునే విధంగా డెవలప్ చేశారు. అదే విధంగా కోన ప్రభాకరరావు మెమోరియల్ ట్రస్ట్‌ని ఏర్పాటు చేసి ఎంతో మందికి ఎడ్యుకేషన్ పరంగా సహాయాన్ని అందిస్తున్నారు. అన్ని రంగాల్లో కూడా బాపట్ల నియోజకవర్గాన్ని మీరు ముందుకు తీసుకెళ్లారు. ఈరోజు ఉపసభాపతిగా మిమ్మల్ని నియమించడాన్ని ఈ ఆంధ్రరాష్ట్రంలోని ప్రజలందరు హర్షించే విధంగా మన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి గారు ప్రతి అడుగు ముందుకు వేస్తూ, ఈ రాష్ట్రంలో ఒక మంచి ముఖ్యమంత్రిగా ఆ భగవంతుడు ఇచ్చిన వరంగా

భావిస్తూ ఉపసభాపతిగా మీరు నియమించబడినందుకు మరొక్కసారి ధన్యవాదాలను తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ అంబటి రాంబాబు (సత్తెనపల్లి): అధ్యక్షా మీరు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో మీకు నా హృదయపూర్వకమైన శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను. మీ గురించి మాట్లాడే ముందు తప్పనిసరిగా మీ తండ్రిగారి గురించి మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మీద ఒక రాజకీయ కుటుంబం. మీ తండ్రిగారు ఈ రాష్ట్రానికి ఎనలేని సేవ చేసిన వ్యక్తి. ఆర్థిక మంత్రిగా, స్పీకర్‌గా, గవర్నర్‌గా, పిసిసి అధ్యక్షుడిగా పని చేసిన ఒక మహానుభావుడు. మీ నేపథ్యం అంతా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం. మీ తండ్రిగారు కేవలం రాజకీయాలకు పరిమితమైన వ్యక్తి మాత్రమే కాదు. మంచి క్రీడాకారులు, నటులు. నాకు బాగా గుర్తు వారు ఒకానొక సందర్భంలో ఒక పాత సినిమాలో హీరోగా కూడా నటించారు. ఆ చిత్రాన్ని మేము ఆ రోజుల్లో చూశాము. ఒకానొక సందర్భంలో రాజకీయంగా ప్రదర్శన కూడా చేశారు. మంచి నటులు. అందువల్లనే మీరు బాపట్లలో కోన ప్రభాకర్‌రావు గారి మెమోరియల్ కళా పరిషత్తుని ప్రతి సంవత్సరం చాలా వ్యయప్రయాసలకోర్చి నిర్వహిస్తారు. ఎందుకు ఈ విషయాలను చెబుతున్నానంటే మీరు ఆ నేపథ్యం నుంచి వచ్చిన వారు. అంతేకాకుండా మీ తండ్రిగారి ఆశయాలలో ఒకటి ప్రధానంగా నాకు గుర్తొస్తుంది. వారు ఎప్పుడూ బాపట్ల హెడ్‌క్వార్టర్‌గా ఒక జిల్లా ఏర్పడాలని, అది నల్లమడకు సంబంధించిన జిల్లాగా ఏర్పాడాలని వారు ఎప్పుడు అనుకునేవారు. అనేక సందర్భాల్లో దాని కోసం ప్రయత్నం చేసేవారు. ఈరోజున జగన్‌మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం 25 పార్లమెంటరీ నియోజక వర్గాలను ఒక్కొక్క నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేయాలనే ఒక మహత్తరమైన నిర్ణయాన్ని వారు ఇంతకు ముందు ప్రకటించారు. మీ నాన్నగారి ఆశయం బాపట్ల హెడ్‌క్వార్టర్‌గా బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గం ఒక జిల్లాగా ఏర్పడబోతోందంటే నిజంగా అది ఈ సందర్భంలో గుర్తు చేసుకోవాల్సిన అంశమని నేను ఈ సందర్భంగా భావిస్తున్నాను.

ఇకపోతే తమరి గురించి చెప్పాలంటే, సౌమ్యులు, నిరాడంబరులు అని అందరి గురించి మీరు మాట్లాడతారు. కానీ నిజంగా నేను చెబుతున్నాను మీరు చాలా సౌమ్యులు చాలా నిరాడంబరంగా ఉండే వ్యక్తి, వివాదరహితంగా ఉండే వ్యక్తి. ఆడంబరాలకు పోయే మనస్తత్వం కలిగినవారు కాదు. ఇంకొక అంశాన్ని కూడా ఇక్కడ చాలా స్పష్టంగా చెప్పాలి. బాపట్ల నియోజక వర్గంలో ఆ రోజుల్లో కోన ప్రభాకర్‌రావు గారు గెలిచి ఉండొచ్చు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో, కులాలు మతాలు అంత ప్రమేయం లేదు. ఆ రోజున ఇండిపెండెన్స్ స్పృహతో, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన స్పృహ,

బ్రిటీష్‌వారి మీద పోరాడిన ఉత్సాహంతో అందరూ ఒకటి అనే భావన ఉండేది. రానురాను సమాజం, సామాజిక వర్గాలుగానూ, మతాలుగానూ విడిపోయిన సందర్భాన్ని మనం చూస్తున్నాము. ఇది వాస్తవం. బాపట్ల నియోజకవర్గంలో మీ సమాజికవర్గం చాలా చిన్నది. అయినప్పటికీ మీకున్న బ్యాగ్రౌండ్‌ని గమనించి మిమ్మల్ని గౌరవించాలనే ఉద్దేశంతో సభానాయకుడు అక్కడ చాలా ఒత్తిడి ఉన్నప్పటికీ కూడా ఆ టిక్కెట్‌ని మీకు కేటాయించారుగానీ మిమ్మల్ని నిరాశపరచలేదు. రెండుసార్లు కూడా మీరు గెలుపొంది శాసనసభకు వచ్చారు చాలా సంతోషం. అలాంటి మంచి మనస్సు ఉండి, ఆ నియోజక వర్గంలో ప్రజారంజికంగా పరిపాలన చేసి, మళ్లీ తిరిగి ఎన్నికైన మీకు ఈరోజు ఉపసభాపతిగా మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషం. ఈ సందర్భంలో మరొక్క విషయాన్ని కూడా నేను చెప్పాలనుకుంటున్నాను. గతంలో కూడా, నేను వేరే విమర్శించాలనే ఉద్దేశం కాదు గానీ, గత శాసన శాసనసభలో డెప్యూటీ స్పీకర్ పరిస్థితిని నేను చూశాను. మొత్తం అయిదు సంవత్సరాల్లో బహుశా ఒక మూడు గంటలో నాలుగు గంటలో అక్కడ కూర్చునే అవకాశాన్ని కల్పించారు. మీరు అలా ఉండకూడదని నేను అనుకుంటున్నాను. సభకు కూడా తమరి ద్వారా స్పీకర్‌గారికి కూడా తెలియజేస్తున్నాను. మీ పాత్రను మీరు నిర్వహించే విధంగా డిప్యూటీ స్పీకర్‌గా మీ పాత్రను మీరు సక్రమంగా నిర్వహించే విధంగా మీరు ఉండాలని నేను ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. మరొక్కసారి మీకు హృదయపూర్వకమైన ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

మా జిల్లా వారు నాకు ఎంతో పరిచయం ఉన్న వారు. ఇక్కడ ఇంకొక విషయం కూడా నేను గుర్తు చేసుకోవాలి. నేను 1989లో మొదటిసారి శాసనసభ్యుడనైనప్పుడు నా టికెట్‌ను నిర్ణయించిన వారిలో కోన ప్రభాకర్‌రావు గారు కూడా ఉన్నారని మనవి చేస్తున్నాను. ఎందుకంటే వారు ఆ రోజున సెలక్షన్ కమిటీలో మెంబర్‌గా ఉన్నారు. వెంగళరావు గారు అధ్యక్షులుగా ఉన్న తరుణంలో అలా తమరి కుటుంబంతో నాకు సన్నిహిత సంబంధం ఉంది. మీ సోదరులు గానీ సోదరీమణులుగానీ లేదా కోన ప్రభాకర్‌రావు గారు గానీ, నేను శాసనసభ్యుడనైనప్పుడు వారు కూడా ఉన్నారు. వారితో కూడా నాకు పరిచయం ఉంది. అటువంటి కుటుంబం నుంచి తమరిని ఎన్నుకోవడం మంచి సాంప్రదాయాలను నెలకొల్పగలిగిన చక్కని మనస్తత్వం, చక్కని క్రమశిక్షణ కలిగిన మీరు ఈ బాధ్యతలో బ్రహ్మాండమైన పేరు ప్రఖ్యాతులను తెచ్చుకోవాలని, మీ భవిష్యత్తు బాగుండాలని, సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ అంతటికీ నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు, మీకు మరొక్కసారి శుభాకాంక్షలను తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి (చీరాల)ః అధ్యక్షా డెప్యూటీ స్పీకర్‌గా మీ సెలక్షన్ జరిగి మీ పేరు బయటకు వచ్చినప్పుడు అందరం చాలా సంతోషించాం. ఎందుకంటే మీ ఫ్యామిలి మీ నాన్నగారి దగ్గర నుంచి నాకు బాగా పరిచయాలు ఉన్నాయి. మేమందరం కలిసి ఎమ్మెల్యేలుగా పని చేయడం జరిగింది. అప్పుడు ఫ్రీక్వెంట్‌గా మీ ఇంటికి వచ్చేవాడ్ని. అప్పుడు మీరందరూ చిన్నపిల్లలు. మీ బ్రదర్స్ పోలీసు డిపార్ట్‌మెంట్‌లో పని చేసేవారు. మీ సిస్టర్స్ అందరం ఒక సమిష్టి కుటుంబంగానే మెలిగాము. అప్పుడు మన పాత గుంటూరు క్రింద ఉండేది. ఇప్పుడు ప్రకాశం జిల్లా ఒంగోలు దగ్గర నుంచి ఇదంతా కూడా అప్పుడు గుంటూరు జిల్లాలో ఉండేవి. జిల్లా ఏర్పడిన తర్వాత డివైడ్ కావడం జరిగింది.

1.00 PM

ఈ సందర్భంగా మీకొక మంచి అవకాశం వచ్చింది. దీనితో పాటు మీ నాన్న గారికి ఎంత మంచి పేరుందో అక్కడున్నటువంటి ప్రజలకందరికీ తెలుసు. అడ్వకేట్‌గా మంచి పేరు సంపాదించారు. తరువాత మాకంటే ముందు ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా మేం వస్తూ ఉండేవాళ్లం. తరువాత మేం ఎమ్మెల్యేలం అయినాం. 1978వ సంవత్సరంలో మేం ఎమ్మెల్యేలం అయినాం. మాకు ప్రత్యక్షంగా చంద్రబాబు నాయుడు గారు, మేమందరం కూడా అప్పటి సభలో సభ్యులుగా ఉన్నాం. ఆయన స్పీకర్ అయిన తరువాత ఒక క్రమశిక్షణతో మెలిగేవారు. అటు, ఇటు అనే భేదం ఆయనకు లేదు. సబ్జెక్ట్ ఉంటే, ఆ సబ్జెక్ట్ డీవియేట్ అయితే వారు ఊరుకునేవారు కాదు. గట్టిగా మందలించేవారు. కంఠం కూడా కాస్తా కటువుగా ఉంటుంది. అదే విధంగా శాసనసభలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి కూడా పార్టీ ఏదనే విచక్షణ అనేది లేకుండా అవకాశాలు ఇచ్చేవారు. అదే విధంగా వారు ఆ తరువాత ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉంటూ వారు అనేక కార్యక్రమాలు మా ప్రకాశం జిల్లాకు ముఖ్యంగా పర్చూరు ప్రాంతానికి కూడా విస్తరింపజేసి సహాయ సహకారాలు ప్రభుత్వపరంగా అందించడం జరిగింది. దానితో పాటు వారు ఆ తదుపరి గవర్నర్‌గా వెళ్లినప్పుడు కూడా వారి దగ్గరుకు గెస్ట్‌లుగా మేం కూడా వెళ్లి చూసివచ్చాం. వారిని చూసివద్దామనే ఆత్రుత మాకు ఉండేది. వారితో మాకు సన్నిహిత సంబంధాలున్నాయి. దానితో పాటు ఇందాక మా మిత్రుడు శ్రీ అంబటి రాంబాబు గారు చెప్పినట్టుగా బాపట్ల నందు టౌన్ హాల్ ఉంది. ప్రజలను కలవడానికి కూడా వారు టౌన్ హాల్ వద్దకు వచ్చేవారు. అందరితో కలిసి వారు అక్కడ మాట్లాడే అవకాశం ఉండేది కాబట్టి దానితో పాటు ఈ నల్లమడ డ్రైన్స్ మీద అప్పుడు వరదలు వచ్చి క్రింద ఉన్నటువంటి ప్రాంతమంతా మునిగే ప్రాంతంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం, బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం అనేది ఉంది కాబట్టి దాని మీద వారు ఆనాడు చాలా చొరవ తీసుకుని అధికార యంత్రాంగాన్నంతా కదిలించి సమస్యలను కూడా చాలా

వరకు పరిష్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మనం గతం ఏది గుర్తు చేసుకున్నా కూడా వారు గుర్తుకు వస్తారు. పెద్ద రాష్ట్రానికి కూడా వారు గవర్నర్‌గా పనిచేసి ఒక మంచి పేరు తెచ్చుకున్నారు కాబట్టి ఆయన తనయుడిగా మీరూ ఆయన్ను మించి పేరు తెచ్చుకున్నా సంతోషం. కనీసం ఆయన అడుగుజాడల్లో ఉంటూ, ఆ చైర్‌కు ఉన్న వాల్యును కాపాడుకోవాలని చెప్పి ఈ సందర్భంగా మీకు అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: అనగాని సత్య ప్రసాద్ గారూ........

శ్రీ అనగాని సత్య ప్రసాద్ (రేపల్లె): థ్యాంక్యూ అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా తమరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మా తరఫున అలాగే తెలుగుదేశం పార్టీ తరఫున పూర్తిగా నేను నా యొక్క శుభాభివందనాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, మీ పేరు ప్రస్తావనకు రాగానే మొట్టమొదటగా అందరికంటే ఎక్కువగా ఆనంద పడింది నేనే. ఎందుకంటే, మే మాసం 23వ తారీఖున ఎలక్షన్ కౌంటింగ్ పూర్తికాగానే ఎలక్షన్ కౌంటింగ్ హాల్ నుంచి బయటకు వచ్చినప్పుడు మనమిద్దరమే అక్కడ ఆ సమయంలో ఉన్నాం. ఆరోజు మిమ్మల్ని నేను "మంత్రి గారూ బాగున్నారా" అని కూడా అడిగాను. మరి ఈరోజున ఇంత మంచి ఉన్నత స్థానానికి మీరు ఎదగడమనేది నిజంగా అదృష్టంగా భావించవచ్చు. ముఖ్యంగా మన ప్రాంతానికి, ఎందుకంటే, మనది వెనుకబడిన ప్రాంతం. ఎప్పుడు కూడా ఆ ప్రాంతం అభివృద్ధి చెందాలని చెప్పే మంచి ఆలోచనతో ఎంతో కష్టపడి పనిచేసే వారు మీరు. అలాగే మీ పూర్వీకులు మరియు మా పూర్వీకులు కూడా సమకాలికులు. అప్పుడు కూడా ఆ ప్రాంతం అభివృద్ధి చెందాలని చెప్పేసి ఒక మంచి కాంక్షతో పనిచేసేటటువంటి చరిత్ర మీ కుటుంబానికి ఉంది. ఎలాంటి పదవి ఇచ్చినా కూడా అద్భుతంగా రాణించేటటువంటి గొప్ప వ్యక్తి తమరి తండ్రి గారు. వారు ఆనాడు స్పీకర్‌గా ఉండటం, మరి మీరు ఈరోజు డిప్యూటీ స్పీకర్‌గా రాణించారంటే మీరు ఆ ప్రాంతానికి చేసినటువంటి సేవలే దానికి కారణమని చెప్పి తెలియజేసుకుంటూ, అలాగే 2014 వ సంవత్సరంలో మరియు 2019 సంవత్సరంలో కూడా మీతో పాటు నేను కూడా శాసనసభకు రావడం జరిగింది. ఆ ప్రాంత అభివృద్ధి కోసం మీరు చేసిన కృషిని నేను చూడటమనేది నిజంగా అది అభినందదాయకం. తప్పకుండా రాబోయే రోజుల్లో కూడా ఏదైతే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ యొక్క ఔనత్యాన్ని మీరు ఇనుమడింపజేసే విధంగా కృషి చేస్తారని నేను ఆశిస్తున్నాను. అలాగే, ఈ సభలో తప్పకుండా అందరికి కూడా ఉన్నటువంటి సమస్యల గురించి సభలో ప్రస్తావించడానికి గానూ మీరు పూర్తిగా అవకాశం కల్పించి అందుకు సహకరిస్తారని ఆశిస్తున్నాను.

అదే విధంగా బడుగు, బలహీన వర్గాలకు వారి యొక్క ఆవేదనను చెప్పే విధంగా మీరు ఈ సభను నడిపిస్తారని కాంక్షిస్తూ తప్పకుండా తెలుగుదేశం పార్టీ పూర్తిగా మీ యొక్క సభ నిర్వహణలో మీకు పూర్తిగా సపోర్ట్‌గా ఉంటుందని చెప్పి నేను తెలియజేసుకుంటూ, మన జిల్లా నుంచి, మన ప్రాంతం నుంచి మీకు ఈ ఉన్నత స్థానం కల్పించిన అందరు సభ్యులకు కూడా ప్రత్యేకమైన నా అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్యూ అధ్యక్షా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మాట్లాడటానికి చాలా మంది ఉన్నారు. అయినా ఉన్నటువంటి సమయభావం వల్ల అవకాశం కల్పించలేకపోతున్నాను. Leader of the Opposition......... Chandrababu Naidu garu........ please........

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, ఈరోజు మీరు డిప్యూటీ స్పీకర్‌గా ఎంపిక కావడం పట్ల మనస్ఫూరిగా మీకు పార్టీ తరపున, వ్యక్తిగతంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఒక రాజకీయ కుటుంబంలో నుంచి మీరు వచ్చారు. మీ తండ్రితో పాటు మేం కలిసి పనిచేసే అవకాశం ఆరోజు వచ్చింది. శ్రీ కోన ప్రభాకర రావు గారితో నేను ఆనాడు కలిసి పనిచేశాను. ఐదు సంవత్సరాల్లో వారు పి.సి.సి. ప్రెసిడెంట్‌గా పనిచేశారు, స్పీకర్‌గా పనిచేశారు, అదే మాదిరిగా ఫైనాన్స్ మినిస్టర్‌గా కూడా పనిచేశారు. అందులో కూడా ఆరోజైతే వారిని దగ్గర్నుంచి చూశాం. చాలా సమర్థవంతంగా, సమయ స్ఫూర్తితో పనిచేసే వ్యక్తి వారు. రెండవది కూడా నిర్మోహమాటంగా చెప్పేవారు. ఏ విషయం వచ్చినా చాలా స్పష్టంగా, నిర్మోహమాటంగా ముందుకుపోయారు. అంతేకాకుండా విలువలతో కూడిన రాజకీయం కోసం వారు ఎప్పుడూ పనిచేశారు. అందుకనే వారిని చూస్తే, ఈ మూడు, నాలుగు పదవులే కాకుండా జాతీయస్థాయిలో గవర్నర్‌గా పనిచేశారు. అతి పెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర రాష్ట్రం గానీ, సిక్కిం రాష్ట్రం గానీ, పుదుచ్చేరి రాష్ట్రానికి గానీ ఇక్కడ కూడా వారు గవర్నర్‌గా పనిచేశారు. వారిలో నేను ఎప్పుడూ చూసేవాడిని. ఒక తపన, సామాజిక బాధ్యత, ఏదో చేయాలనే ఆలోచన వారిలో ఉండేది. అది నిరంతరం వారికి ఉండేది. అలాంటి ఒక కుటుంబం నుంచి వచ్చిన మీరు, మిమ్మల్ని కూడా నేను కొద్ది రోజులుగా దగ్గర్నుంచి చూస్తున్నాను. మీరు కూడా సింపుల్‌గా ఉండటం, ఏదో చేయాలనే తాపత్రయం ఉండటం, ప్రజా సేవ కోసం ముందుకుపోవడం వంటి వాటిని మీలో చూస్తున్నాం. అలాంటి మీ ఎంపిక పట్ల చాలా మేం కూడా మా పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటున్నాం. ఒక విలువలను కాపాడటంలో మీ తండ్రి గారు ఏ విధంగానైతే చేశారో అదే కోవలో మీరు ముందుకుపోవాలని, ఇక్కడ

నుంచి మీ రాజకీయ జీవితం కూడా ఉన్నతమైన రాజకీయ జీవితం ఉండాలని, మీకు అన్ని విధాలుగా భగవంతుడు సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకసారి మీకు అభినందనలు, ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Leader of the House.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, మీకు ముందుగా డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందనలు తెలియజేస్తూ, నా ఈ ప్రసంగాన్ని ప్రారంభిస్తున్నాను.

(ఈ సందర్భంగా ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరుస్తూ వారి హర్షధ్వానాలను వ్యక్తపరిచారు)

మా పార్టీ నుంచి రెండవసారి మీరు ఎమ్మెల్యేగా ఎన్నికకాబడ్డ ఇటువంటి తరుణంలో గతంలో మీ తండ్రి గారి గురించి మంచి స్పీకర్‌గా పనిచేసిన పరిస్థితులు, మూడు రాష్ట్రాలకు మంచి గవర్నర్‌గా కూడా పనిచేసిన ఖ్యాతి వీటి అన్నింటి నేపథ్యంలో మీరు ఇవాళ ఒక మంచి స్పీకర్‌గా రాణిస్తారని చెప్పి సంపూర్ణంగా విశ్వసించి మిమ్మల్ని డిప్యూటీ స్పీకర్‌గా మా పార్టీ తరఫున అందరం కలిసికట్టుగా మిమ్మల్ని ఎన్నుకుంటున్నాం, ఎన్నుకున్నాం. మీరు మంచి చేస్తారని, ప్రతిపక్షానికి కూడా మాట్లాడటానికి మంచి అవకాశాలు మీరు ఇస్తారని చెప్పి ప్రతిపక్షం తరఫున కూడా కోరుకుంటూ మంచిగా నాన్న గారి మాదిరిగానే పేరు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కూడా ఆశిస్తూ, అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఆ సందర్భంగా ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తపరిచారు)

## ప్రకటన

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:** చిన్న ప్రకటన.

గౌరవ సభ్యులందరికీ శాసనసభ ఆవరణలోని సభ్యుల లాంజ్‌లో ఈరోజు లంచ్ ఏర్పాటు చేయడమైనది. మీడియా ప్రతినిధులకు ఎప్పటిలాగానే మీడియా పాయింట్ వద్ద లంచ్ ఏర్పాటు చేయడమైనది.

ప్రజాస్వామ్యపు అత్యున్నత వేదిక అయిన శాసనసభకు ఉప సభాపతిగా నన్ను ఎన్నుకున్నందుకు శాసనసభ్యులందరికీ ప్రత్యేకించి నన్ను ఎంపిక చేసినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడానికి సహకరించినటువంటి ప్రతిపక్ష

పార్టీ సభ్యులందరికి కూడా నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నవ్యాంధ్రప్రదేశ్ రెండవ శాసనసభకు ఉప సభాపతిగా ఎన్నికైనందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. శాసనసభకు రెండవసారి ఎమ్మెల్యేగా ఎన్నికకావడంతో శాసనసభ వ్యవస్థలో ప్రత్యక్షంగానూ మా తండ్రిగారైనటువంటి శ్రీ కోన ప్రభాకర రావు గారు మూడుసార్లు శాసనసభకు ఎంపిక కావడం, సభాపతిగా వారు పనిచేసే కాలంలో దాని దగ్గరగా చూడటం, వీటి వల్ల శాసన నిర్మాణ వ్యవస్థలో పరోక్ష సంబంధం కూడా నాకు ఉండింది.

**1.10 PM**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి స్థానానికి ఘనమైన చరిత్ర ఉంది. అయ్యదేవర కాళేశ్వరరావు గారు.. ఏకగ్రీవంగా రెండు సార్లు శాసనసభ్యునిగా ఎన్నికైనటువంటి బి.వి.సుబ్బారెడ్డి గారు, మాతండ్రి గారు అయినటువంటి కోనా ప్రభాకరరావు గారు వారందరూ కూడా సభాపతి స్థానాన్ని సమర్థవంతంగా పనిచేస్తూ వచ్చారు. అదేవిధంగా ఉప సభాపతులుగా ప్రఖ్యాత స్వాతంత్ర్య సమర యోధులు పద్మశ్రీ కల్లూరి సుబ్బారావు గారు, శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ గారు, ఆలపాటి ధర్మారావుగారు, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు వీరందరూ కూడా ఉప సభాపతులుగా వారి వారి స్థాయిల్లో చక్కగా ఒక గుర్తింపు తెచ్చుకున్నటువంటి పరిస్థితులు. ప్రజాస్వామ్యపు విలువల పరిరక్షణతోపాటు మానవ సమాజపు మనుగడను సమతుల్యంతో, సమ భావంతో, సమన్యాయంతో రూపొందించే అద్భుత వ్యవస్థగా మన శాసన నిర్మాణ వ్యవస్థను భారత రాజ్యాంగం తీర్చిదిద్ది భారత ప్రజలందరకూ కూడా ప్రసాదించింది. ప్రజామోదాన్ని పొంది ప్రజాప్రతినిధులుగా ఎంపికైన మనం వారి స్వరాన్ని ఈ వేదికపై నుండి వినిపించి వారి న్యాయమైన, ధర్మమైన ఆకాంక్షలను నెరవేర్చవలసిన గురుతర బాధ్యతను కలిగి ఉన్నాము. ప్రజల ఉమ్మడి ప్రయోజనాలను నెరవేర్చడంలో వ్యక్తిగత స్వార్థాలకు, వ్యక్తిగత ప్రయోజనాలకు చోటు లేదు.

ఇక్కడ వినిపించే ప్రతి మాట ప్రజా ప్రయోజనాలనే లక్ష్యంగా చేసుకుని వినిపించాలని ఇక్కడ మనం గడిపేటటువంటి ప్రతి క్షణం అత్యంత విలువైనదిగా పరిగణించాలని, పరిగణించాల్సిన అవసరం ఉందని కూడా మీకు తెలియజేస్తున్నాను. నవ్యాంధ్రప్రదేశ్ సమాజం యావత్తు ఈ సభను గమనిస్తోంది, ఈ సభనుండి తమ భవిష్యత్తు తర తరాల కోసం భరోసా ఆశిస్తుంది. నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో రాష్ట్ర ప్రజానీకం మననుండి అర్థవంతమైన చర్చలు నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు ఆచరణయోగ్యం అయిన శాసన నిర్మాణాన్ని ఆశిస్తుంది. ఈ దశలో ప్రతి సభ్యుడు చర్చలో బాధ్యతగా భాగస్వామ్యం తీసుకోవాలని అందుకు సభాపతి వ్యవస్థ నుండి సంపూర్ణంగా సహకారం లభిస్తుందని కూడా నా

బాధ్యతను సంపూర్ణంగా నిష్పక్షపాతంగా నిర్వహిస్తానని కూడా హామీ ఇస్తున్నాను. గత శాసనసభలో మన పెద్దలు నెలకొల్పిన సంప్రదాయాలను, సభా మర్యాదలను పాటించేందుకు పాటుపడుతూ నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులకు సభా వ్యవహారాల విషయంలో అవసరమైన శిక్షణను వారికి అందిస్తామని వారంతా సభాచర్చల్లో పాల్గొనే విధంగా సభా నిర్వహణ కొనసాగించేందుకు దోహదం చేయడం ద్వారా నా బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని కూడా తెలియజేస్తున్నాను. రాజ్యాంగ బద్ధమైన ప్రమాణాలతో సభానిర్వహణ సాగటానికి పాటుపడుతూ జీరో అవర్‌ను సమర్ధవంతంగా నిర్వహించుకోవడం ద్వారా తక్షణం స్పందించాల్సిన ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకు రావడానికి కృషి చేద్దాం. నవ్యాంధ్రప్రదేశ్ రెండవ శాసనసభ సమావేశంలో ఒక అద్భుతమైన ప్రకటనతో మొదలయ్యాయని నేను భావిస్తున్నాను. గౌరవ సభా నాయకులు నవయుగ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు సభా ఔన్నత్యాన్ని కాపాడే విధంగా అద్భుతీయమైన ప్రకటన చేశారు. పార్టీ మారదలచుకున్న వారు వారి శాసనసభ సభ్యత్వాన్ని వదులుకోవలసి ఉంటుందని అందుకు భిన్నంగా జరిగిన సందర్భంలో తప్పనిసరిగా అనర్హత వేటు వేయవలసి వస్తుందని సభాపతి వ్యవస్థను కోరారు. దేశ శాసన నిర్మాణ వ్యవస్థలో ఇంత స్ఫూర్తి దాయకమైనటువంటి ప్రకటన మనము ఎప్పుడూ గతంలో చూడలేదు. అటువంటి ఒక మంచి సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో సభానాయకుని ఆశయాలను నిజం చేద్దామని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఘనమైన వారసత్వాన్ని అందించిన నాతండ్రి స్వర్గీయ కోనా ప్రభాకరరావు గారి ఆశయాలను కొనసాగింపుగా వారి ఔన్నత్యాన్ని పరిరక్షిస్తూ నా కార్య నిర్వహణ ఉంటుందని బాపట్ల ప్రజల ఆకాంక్షల మేరకు నన్ను రెండవ సారి ఈ శాసనసభకు పంపించారు. ఆ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ఈ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం తప్పకుండా ఈ శాసనసభలో నా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన సభ్యులందరకూ పేరుపేరున నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(సభలో చప్పట్లు)

(ఈ సమయంలో గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

మిస్టర్ స్పీకర్ : లీడర్ ఆఫ్ ది హౌస్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, I may be permitted to make a statement Under Rule 338 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

MR.SPEAKER: The Leader of the House is permitted to make the Statement Under Rule 338 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ప్రత్యేక హోదా మీద స్టేట్‌మెంట్‌ను చదవడం జరుగుతుంది. అధ్యక్షా, తరువాత Resolution Move చేయమని Chair ను అభ్యర్థించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో..

## ప్రకటన

అధ్యక్షా,

ఒక రాష్ట్రంగా మనం ఎంతటి అన్యాయానికి గురి అయ్యామో ఈప్రకటన ద్వారా ఈసభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మెజార్టీ ప్రజల అభిప్రాయాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా ఈ రాష్ట్రాన్ని దుర్మార్గంగా విభజించారు. ఇలాంటి విభజన వల్ల కొత్త ఆంధ్రప్రదేశ్ ఇటు ఆర్థికంగా, నిప్పుల మీద నడవాల్సి వస్తుందని, ఉద్యోగాల విషయంలో పూర్తిగా నష్టపోతామని, అన్ని రంగాలో నష్టపోతామని తెలిసి కూడా విభజన విషయంలో మొండిగా ముందుకు వెళ్లిన విషయం మన అందరికీ తెలుసు.

రాష్ట్ర విభజన నష్టాలను ప్రత్యేక హోదా సాధన ద్వారానే అంతో ఇంతో పూడ్చుకోగలుగుతామని, రాష్ట్ర ప్రయోజనాలకోసం ప్రత్యేక హోదా ఇవ్వండి అని ఈ అసెంబ్లీ సాక్షిగా మరోసారి ఎందుకు ఈ తీర్మానం చేయాల్సి వస్తోందంటే.. కారణం గతంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక ప్యాకేజీకి ధన్యవాదాలు చెపుతూ అదేపనిగా ఇదే సభలో గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల.. అయ్యా, మాకు ఆ ప్యాకేజీ వద్దు, హోదాయే కావాలి అని మరోసారి ఇదే అసెంబ్లీ నుంచి తీర్మానాన్ని పంపుతున్నాం. గత అయిదేళ్లలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని గత ప్రభుత్వం సరిదిద్దక పోగా, ఆ అన్యాయాలు మరింతగా పెరగటానికి కారణమయింది. కాబట్టే ఈ రోజు మనమంతా ఇంతటి పోరాటాన్ని చేయాల్సి వస్తోంది.

విభజన ఫలితంగా మనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దాదాపు 59 శాతం జనాభాను, అప్పు-చెల్లింపు బాధ్యతలను వారసత్వంగా పొందాం. కానీ 47 శాతం ఆదాయం మాత్రమే పొందాం. ఆదాయాన్ని, ఉద్యోగాల్ని ఇచ్చే రాజధాని నగరం లేకుండా, అతి తక్కువ మౌలిక సదుపాయాలతో మానవ, ఆర్థిక అభివృద్ధి సూచికల్లో వెనుకబడి వ్యవసాయ రాష్ట్రంగా మిగిలిపోయాం .

1.20 PM

2015-2020 సంవత్సరాల మధ్యలో కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాను పరిగణనలోకి తీసుకున్నాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెవెన్యూ లోటు రూ.22,113 కోట్లు ఉంటుందని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి, అంటే డివల్యూషన్ తర్వాత రెవెన్యూ మిగులు రూ.1,18,678 కోట్లుగా ఉంటుందని 14వ ఆర్థిక సంఘం అంచనా వేసింది. వాస్తవంగా గత 5 సంవత్సరాల్లో మన రెవెన్యూ లోటు రూ.66,362 కోట్లకు విపరీతంగా పెరిగిన పరిస్థితులు చూశాం. ఇది 14వ ఆర్థిక సంఘం అంచనా వేసిన మొత్తం కంటే మూడు రెట్లు అధికంగా ఉంది.

హైదరాబాదు గత అనేక దశాబ్దాలలో దేశంలోని అనేక ఇతర రాజధాని నగరాల మాదిరిగానే అత్యుత్తమ ఆర్థిక కేంద్రంగా ఆవిర్భవించింది. ఉదాహరణకు 2013-2014 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ నుండి రూ.57 వేల కోట్ల సాఫ్ట్‌వేర్ ఎగుమతులు ఉండగా హైదరాబాదు నగరం ఒక్కటే రూ.56,500 కోట్ల ఎగుమతులను అందించింది. 2015-16వ ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ తలసరి ఆదాయం రూ.14,411గా ఉండగా ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం కేవలం రూ.8,397గా మాత్రమే ఉంది.

కొత్త రాష్ట్రానికి ఉన్న సవాళ్లను ఆర్థిక దుస్థితిని దృష్టిలో ఉంచుకుని 5 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని సాక్షాత్తూ పార్లమెంటులోనే ప్రకటన చేశారు. దీంతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన నష్టాన్ని నేరుగా ఆర్థిక సహాయం చేయడం ద్వారా, అభివృద్ధిపరమైన ప్రోత్సాహకాలు, రాయితీలు ఇవ్వడం ద్వారా భర్తీ చేస్తామని పార్లమెంటులో చెప్పారు.


అయితే, రాష్ట్రాన్ని విభజించే సమయంలో అధికార పార్టీ, అలాగే ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటులో చేసిన వాగ్దానాలు నెరవేర్చలేదు. ఇది రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక, సామాజిక దుస్థితికి దారితీసింది. విభజన సమయంలో రూ.97,000 కోట్లు ఉన్న మన రాష్ట్ర రుణం 2018-19 సంవత్సరం నాటికి ఈ 5 సంవత్సరాలలో అత్యధికంగా అక్షరాలా రూ.2,58,928 కోట్లకు ఎగబాకడం చూశాం. రుణంపై వడ్డీ మాత్రమే సంవత్సరానికి రూ.20,000 కోట్లు పైగా ఉంటే, దీనికి అదనంగా అసలు రూపంలో మనం చెల్లించాల్సిన మొత్తం మరో రూ.20,000 కోట్లు ఉంటుంది. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు వినియోగించుకున్న రుణాల కోసం ఇచ్చిన పూచీల రూపంలో భారీ కంటింజెన్సీ లయబిలిటీస్ ఉన్నాయి. మరొకవైపు ఉపాధికల్పన సామర్థ్యం గణనీయంగా పడిపోయింది. మన పిల్లలు ఉద్యోగాల అన్వేషణలో ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారు.

ఈ నిరుత్సాహపూరిత పరిస్థితిని పరిశీలిస్తే రాష్ట్రం ఆర్థికంగా, ద్రవ్యపరంగా కోల్పోయిన వాటిని పూరించేందుకు మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రత్యేక హోదా అన్నది తప్పనిసరి. ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రానికి అత్యధికంగా గ్రాంటులు లభిస్తాయి. ప్రత్యేక హోదా రాష్ట్రాలకు కేంద్రం

నుంచి ఇస్తున్న గ్రాంట్లను తలసరి రూ.5,573గా ఉంటే, ఆంధ్రప్రదేశ్‌కు లభిస్తున్న గ్రాంట్లు తలసరి కేవలం రూ.3,428 మాత్రమే ఉంది. పైగా ప్రత్యేక హోదా రాష్ట్రాలకు మాత్రమే ప్రత్యేక ఆదాయపు పన్ను మినహాయింపులు, జి.ఎస్.టి.కి సంబంధించిన మినహాయింపులు, ఇతర రాయితీలు మొదలైనటువంటి ప్రత్యేక పారిశ్రామిక ప్రోత్సాహకాలను అందిస్తున్నందువల్ల ప్రత్యేక హోదా ప్రాముఖ్యతను సంతరించుకుంది. యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించాలన్నా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దారితీసే సత్వర పారిశ్రామికాభివృద్ధి జరగాలన్నా ప్రత్యేక హోదా ద్వారా వచ్చే ప్రత్యేక ప్రోత్సాహకాలు కీలకం. ప్రత్యేక హోదాతో మాత్రమే మనకు అత్యంత అవసరమైన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, ఫైవ్‌స్టార్ హోటళ్లు, తయారీ రంగంలో పరిశ్రమలు, ఐటీ, అత్యుత్తమ విద్యా సంస్థలు, ఇవన్నీ వస్తేనే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఇవన్నీ రావాలీ అంటే ప్రత్యేక హోదా చాలా అవసరం.

ఒకవైపు నిజం ఇలా ఉంటే హోదా ఇవ్వకపోవడానికి రకరకాల సాకులు, వదంతులు ప్రచారంలో ఉన్నాయి. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే ప్రత్యేక హోదా ఇవ్వడం లేదనే వాదనలు వినిపించాయి. ఈ వాదనలన్నీ సత్యదూరం. నిజం ఏమిటీ అన్నది మరోసారి అందరి ముందూ ఉంచుతున్నాను. 14వ ఆర్థిక సంఘం గౌరవ సభ్యుడు ప్రొఫెసర్ అభిజిత్‌సేన్ రాసిన లేఖను నేరుగా మీ ముందు ఉంచుతున్నాను. ఈ కాపీని కూడా అందరికీ చూపించడం జరుగుతోంది అధ్యక్షా.

(ఈ సమయంలో ఈక్రింద పేర్కొన్న కాపీని సభలోని సభ్యులందరికీ చూపించారు)


Gmail

query

Abhijit Sen <abhijitsenjnu@gmail.com>
To: Jairam Ramesh <jairam54@gmail.com>

The 14th FC did not recommend abolition of special category ... practice of distinguishing between SC and non-SC states ... and grants The Centre was free to retain the distinction for ...

Abhijit
[Quoted text hidden]

ఇందులో 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక కేటగిరి హోదా రద్దుకు సిఫారుసు చేయలేదని ఆయన స్పష్టంగా వివరించారు. ఆయన రాసిన లేఖను మీ పరిశీలనార్థం ఈ సభలో నేను ప్రవేశపెడుతున్నాను.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కేటగిరి హోదాను మంజూరు చేస్తూ 2014, మార్చి 02వ తారీకు నాటి కేంద్ర మంత్రిమండలి చేసిన తీర్మానాన్ని గుర్తు చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఆ కాపీని కూడా సభ ముందు ఉంచుతున్నాను.

2014, మార్చి 02వ తారీఖున చేసిన మంత్రిమండలికి సంబంధించిన కాపీ

Annexure 2

**SECRET**

- 3 –

**[illegible]..09/13/2014** **Other Item 3**

**Bifurcation of the State of Andhra Pradesh and formation of a new State of Telangana - Amendments to Enactment of Legislation - Amendments to "The Andhra Pradesh Reorganisation Bill, 2014".**

The Cabinet considered the note dated 01.03.2014, circulated in the meeting, from the Ministry of Home Affairs (Grih Mantralaya) and decided that the Andhra Pradesh Reorganisation Act, 2014 be amended on the lines proposed in paragraph 3 of the note and in clauses 2, 3 and 4 of Annexure B by introducing an appropriate Bill in the next session of the Parliament with such changes of drafting and consequential nature, as may be considered necessary, in consultation with the Legislative Department

2. The Cabinet further directed the Planning Commission to implement the decision to grant Special Category status for a period of five years to the successor State of Andhra Pradesh comprising thirteen districts

ఆ నిర్ణయాన్ని వెంటనే అమలుచేయాలని కూడా నాటి కేబినెట్, ప్రణాళికా సంఘాన్ని ఆదేశించడమయింది. అయితే, గత రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్లానింగ్ కమిషన్‌తో మాట్లాడి అమలు చేయించకపోవడం వల్లనే హోదా అమలు కాలేదు. ప్రణాళికా సంఘం అమలులో ఉన్నంత కాలం ప్రత్యేక హోదా అమలు కాలేదు. జనవరి 1, 20105 వరకు ప్లానింగ్ కమిషన్ అమలులో ఉంది. ఆ తర్వాతనే నీతి ఆయోగ్ ఏర్పాటుకావడం జరిగింది.

అనేక ఇతర రాష్ట్రాలు ప్రత్యేక హోదాను కోరుతున్నాయనే వాదనలు, అభిప్రాయాలు కూడా వినిపించాయి. అందువలన, ఈ అంశంపై నేను మాట్లాడదలుచుకున్నా. విభజన వల్ల నష్టపోయిన రాష్ట్రానికి ఆర్థికంగా, ద్రవ్యపరంగా వచ్చిన ఇబ్బందుల్ని భర్తీ చేయడానికి ప్రత్యేక హోదాను ఇస్తామని ముందస్తు షరతుతో ఒక్క ఆంధ్రప్రదేశ్ తప్ప మరే రాష్ట్రానికీ భారత పార్లమెంటులో విభజించలేదన్న విషయం ఇక్కడ మన సభ సభ్యులకు, అటు పార్లమెంటు సభ్యులకు కూడా తెలుసు. అన్ని రాష్ట్రాల

నుంచి ప్రాతినిథ్యం ఉన్న పార్లమెంటులో అటు పాలక పార్టీ, ఇటు ప్రతిపక్ష పార్టీలు కూడా దీనికి మద్దతు తెలిపాయి. విభజన కోరుతున్న రాష్ట్రానికి అత్యధిక ఆదాయాన్ని అందించే రాజధానిని ఇవ్వడం చరిత్రలోనే ఇది మొట్టమొదటిసారి. ఇదే సందర్భంలో అత్యధిక ప్రజలు, తక్కువ ఆదాయం ఉన్న రాష్ట్రం కాబట్టే న్యాయం చేయడానికి ప్రత్యేక హోదాను ఇస్తామన్నారు.

ఇక్కడే ఒక ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఇటువంటి పరిస్థితులు దేశంలో చూస్తున్నప్పుడు. హోదా ఇస్తామన్న ముందస్తు హామీతో రాష్ట్రాన్ని విభజించి, ఆ హామీని నిలబెట్టుకోలేని ఆ పార్లమెంటుకు, రాష్ట్రాన్ని విభజించే హక్కు ఉండడం న్యాయమేనా అన్న సంశయం అందరికీ కూడా కలుగుతుంది.

ప్రత్యేక హోదానే రాష్ట్రానికి జీవనాడి అని స్పష్టం అయిన నేపథ్యంలో రాష్ట్రానికి ఇక జాప్యం లేకుండా ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందిగా 5 కోట్ల ప్రజల తరఫున స్టేట్‌మెంట్ ఇస్తూ ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

స్పీకర్‌గారికి అందజేస్తున్నాను.

**1.30 PM**

అధ్యక్షా, I intend to move a Resolution under Rule 77 and requesting you to waive the period of notice under Rule 358 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

MR SPEAKER: On request from the Leader of the House, I am to announce to the House that the notice period to move a Resolution is waived under Rule 358 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష ఉప నాయకుడు శ్రీ కె. అచ్చెన్నాయుడుగారు 'స్పీకర్ సార్ క్లారిఫికేషన్' అంటూ, తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: దేనిమీద క్లారిఫికేషన్? స్టేట్‌మెంట్ మీదా? Resolution కూడా మూవ్ చేస్తారు, రెండింటి మీద కూడా కలిపి మీరు మాట్లాడవచ్చు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, దీంట్లో ఎటువంటి controversies కూడా లేవు. అనవసరంగా వాళ్లు ఏదో జరిగిపోతుంది, ఏదో జరిగిపోతుందని చెప్పి ఏదో అంత ఫీల్ కావల్సిన పని ఏమీ లేదు. బేసికల్లీ రాష్ట్ర ప్రయోజనాల కొరకు.. గతంలో ఇదే చట్టసభలో ప్యాకేజీకి ధన్యవాదాలు తెలుపుతూ, రకరకాల పద్ధతుల్లో జరిగిన డ్రామాల మధ్య రికార్డులను స్ట్రయిట్ చేస్తూ మాకు ఎటువంటి ప్యాకేజీ వద్దు, మాకు ప్రత్యేక హోదానే కావాలని చెప్పి తెలియజేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఇది చదవడం జరుగుతోంది.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ తీర్మానం కూడా పాస్ చేయడం జరుగుతోంది. వీటిలో ఎటువంటి controversy కూడా లేదు. ఇంతకుముందు నేను ఏదైతే తెలుగులో చదివానో, అదే తెలుగులో చదివిందే ఇంగ్లీషులో మళ్లీ ట్రాన్స్‌లేటెడ్ వర్షన్‌ను మళ్లీ నేను చదువుతాను. అదే తీర్మానం కాపీ.

ఇంకొకటి ఏమిటంటే అధ్యక్షా, ఇదే కాపీని నేను నీతి ఆయోగ్‌లో కూడా అందరి ముఖ్యమంత్రుల సమక్షంలో, ప్రధానమంత్రిగారి సమక్షంలో, కేంద్ర మంత్రిమండలి గారి సమక్షంలో కూడా దీనినే చదివి వినిపించాను.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

కాబట్టి ఇది పూర్తిగా రికార్డును స్ట్రయిట్ చేయడం కోసం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ప్రత్యేక హోదా కోరుకుంటున్నారూ అని చెప్పడం కోసం మాకు ఎటువంటి ప్యాకేజీతో సంబంధం లేదు, మాకు అవసరం లేదు, మాకు ప్రత్యేక హోదానే కావాలీ అని చెప్పడం కోసమే ఈ తీర్మానం అనేది ఇక్కడి నుంచి పాస్ చేస్తున్నాము.

## Resolution

అధ్యక్షా,

**The Andhra Pradesh Assembly expresses** serious concern about the distressing situation prevailing in the State of Andhra Pradesh. The Assembly affirms that the erstwhile State of Andhra Pradesh was bifurcated in unjust and inequitable manner against the wishes of majority of the people. The fact that bifurcation would cause serious economic and financial hardships and unjust balance from jobs perspective to the successor State of Andhra Pradesh was completely ignored at the time of bifurcation. Andhra Pradesh inherited nearly 59% of the population, debt, and liabilities of the erstwhile Andhra Pradesh, but only 47% of the revenues. The Fourteenth Finance Commission estimated that post devolution revenue deficit for Andhra Pradesh for the five-year period between 2015-20 would be Rs.22,113crores

and for the same period the Telangana State would have a post-devolution revenue surplus of Rs.1,18,678crores. The Assembly is deeply concerned that the revenue deficit for the past five-year period reached a whopping Rs.66,362crores, which is three times the amount estimated by the Finance Commission.

**The Assembly is aware of the fact** that Hyderabad emerged during the last several decades as a super economic power house, as is the case with several other capital cities in the country. Of the Rs.57,000crores of Software exports from Andhra Pradesh for the year 2013-14, to give an example, Hyderabad city alone accounted for Rs.56,500crores. The present State of Andhra Pradesh has essentially remained an agrarian State, with low economic buoyancy. The per capita revenue for 2015-16 financial year of Telangana stood at Rs.14,411, whereas the same for Andhra Pradesh was a mere Rs.8,397 to draw contrast.

**The Assembly recalls** that the Parliament assured the nation, especially the people of Andhra Pradesh, that it would be granted Special Category Status for a five-year period as a precondition to bifurcation and the residuary state would be adequately compensated through a number of development interventions, investments, and direct financial assistance to mitigate the economic hardships.

**The Assembly expressing its disappointment** that the promises made in the Parliament by the ruling as well as the opposition parties while bifurcating the state have remained unfulfilled leading to a great financial and social distress in the State. The debt of the residuary state which was Rs.97,000crores at the time of bifurcation has now reached a whopping Rs.2,58,928crores by the end of 2018-19. The House express concern that the interest on the debt alone is projected to be over Rs.20,000crores per annum, in addition to the repayment of principal to the tune of another Rs.20,000crores. Further, there are huge contingent liabilities in the form of guarantees given for the loans availed by the State Government entities. The Assembly is concerned that the employment generating potential has dropped so drastically that our children are leaving the state scouting for jobs.

**The Assembly recognises** that the grant of Special Category Status would mean higher grants-in-aid to the State Government; the per capita grants to the Special Category States is Rs.5,573, whereas Andhra Pradesh received only Rs.3,428. The grant of Special Category Status assumes significance because the states that have Special Category Status alone enjoy special industrial incentives such as Income Tax exemption, exemptions pertaining to GST, other concessions, etc. The Assembly reiterates that such special incentives are vital for our agrarian state, as it would enable rapid industrialisation leading to improved employment opportunities for the youth and the overall development of the State.

**The Assembly urges** that the State requires super speciality hospitals, the State requires five-star hotels, the State requires manufacturing industries, and the State requires high-value service industries such as IT, State requires premier

institutions of higher education and research to transform the economic architecture of the State, which is possible only with Special Category Status.

**The Assembly has also noted** that one of the ostensible reasons for not granting special category status to Andhra Pradesh was the recommendations of the Fourteenth Finance Commission. This House is aware that the distinguished member of the 14th Finance Commission, Professor Abhijit Senexplicitly stated taht, "the 14th Finance Commission did not recommend the abolition of the Special Category Status".

**The Assembly has noted** the fact that the Union Cabinet, which met on March 02, 2014 had resolved to accord SCS to Andhra Pradesh and instructed the then Planning Commission to take expeditious action to implement the decision. The Assembly expresses its concern that due to lack of persuasion, the issue remained without any action in the Planning Commission until its abolition on January 01, 2015 when NITI Ayog came in to existence.

**The Assembly expresses its firm opinion** that there are no impediments whatsoever to conferring SCS on Andhra Pradesh.

**The Assembly has noted** the fact that in the history of this country no other state was bifurcated with a pre-condition that special category status would be accorded to compensate the economic and financial hardships such bifurcation would entail, which was supported by both ruling and opposition parties that had representatives from all the states.

**The Assembly reiterates** that this was also the first time that the state demanding bifurcation took away the capital city that contributed significant revenues, while the residuary state was denied the capital city.

**The Assembly reaffirms** that grant of Special Category Status is an essential imperative to compensate the State for the economic and financial deprivation and help launch it on the path of development trajectory.

**Considering that Special Category Status is the Essential Lifeline for Andhra Pradesh, the Andhra Pradesh Assembly Resolves** to request Government of India to confer Special Category Status on the Andhra Pradesh, with all attendant financial benefits and industrial incentives without further delay. The Assembly also resolves to request the Central Government to fulfil all the provisions and assurances relating to the Andhra Pradesh Re-organisation Act 2014 in letter and spirit.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, వాళ్లు ఏదైనా చెప్పాలనుకుంటే గవర్నర్ స్పీచ్ మీద ఎట్లా అయినా గానీ చంద్రబాబునాయుడుగారికి తర్వాత అవకాశం ఉంది. అది ఇప్పుడే ఎటువంటి బ్రేకూ లేకుండా మీరు

కొనసాగించగలిగితే చంద్రబాబునాయుడుగారు ఇప్పుడే తాను చెప్పాలనుకున్న మాటలు కూడా గవర్నరుగారి స్పీచ్‌లో తాను కలిపేసుకొని ఏమైతే మాట్లాడాలనుకున్నాడో అవన్నీ కూడా మాట్లాడవచ్చు.

MR.SPEAKER: Leader of the Opposition.

(ఈ సమయంలో ప్రతిపక్ష పార్టీ శ్రీ కె. అచ్చెన్నాయుడుగారు మాట్లాడేందుకు లేవగా అధికార వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు **Leader of the Opposition** అంటే మీరు ఎందుకు లేచి మాట్లాడుతున్నారని అన్నారు)

1.40 PM

( అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, క్లారిఫికేషన్ కోసం చేయి ఎత్తింది నేను... స్పీకర్ గారిని నేను అడిగాను. కావాలంటే మీరు చూడండి. పెద్దగా కాంట్రవర్సి కాదు. చిన్న సూచన చేస్తున్నాను. రాష్ట్రం విడిపోయిన తరువాత ...

(అధికార పక్ష సభ్యులు "వాళ్ల నాయకుడు మాట్లాడరా" అని అన్నారు)

అందరం కూడా విజ్ఞతతో ఉండాలమ్మ... రాష్ట్రం విడిపోయిన తరువాత ఐదు కోట్ల మంది ఆంధ్ర ప్రజలు ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కోరినటువంటి ఒకే ఒక కోరిక ఈరాష్ట్రానికి ప్రత్యేక హోదా అని మనందరికి తెలుసు. అయితే....

( అధికారపక్ష సభ్యులు నుంచి అంతరాయం)

(బెల్)

తరువాత డిస్కషన్‌కి వచ్చినప్పుడు అన్నీ మాట్లాడదాం. నేను దాని జోలికి వెళ్లడం లేదు. నేను చిన్న సలహా ఇస్తున్నాను. రేపు ప్రత్యేక హోదా పైన డిస్కషన్ పెట్టండి. ఎవరు పారిపోయారు... అన్నీ మాట్లాడ దాం.. నేను దాని జోలికి పోవడం లేదు. నేను ఈరోజు ఏమి చెబుతున్నానంటే .. అందరం కోరుకున్నది.. ఐదు కోట్ల మంది ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే అన్ని విధాలా ముందుకు వెళుతుందని చెప్పి కోరుకున్నాం. మొన్న జరిగిన ఎన్నికల్లో కూడా ప్రజలు మ్యాండేట్ దాని మీద ఇచ్చారని భావిస్తున్నాను. వైఎస్సార్ పార్టీకి 50శాతం జనాభా ఓట్లు వేసినా, తెలుగుదేశం పార్టీ 40శాతం జనాభా ఓట్లు వేసినా మిగతా పార్టీలకు ఓట్లు వేసినా సరే .. ప్రత్యేక హోదాని దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ప్రజలు మ్యాండేట్ ఇచ్చారని నేను భావిస్తున్నాను.

( అధికార పక్ష సభ్యులు నుంచి అంతరాయం)

అందుకే వైఎస్సార్ పార్టీకి మ్యాండేట్ ఇచ్చారు కాబట్టి మీరు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించమని చెప్పి మీకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున మొన్న మీకు మ్యాండేట్ ఇచ్చారు కాబట్టి సాధించమని చెప్పి మేము కోరుతున్నాము. ఇది ఒక సలహాగా తీసుకోమని చెబుతున్నాం. మిగతా డిస్కషన్స్ అన్ని కావాలంటే ఒకరోజు డిస్కషన్ పెట్టండి. గత ఐదు సంవత్సరాలు ఏవిధంగా జరిగింది. ఇప్పుడు ఏవిధంగా జరిగింది.. అన్నీ మాట్లాడదం... ఇది నా సలహా......

(ఆసందర్భంలో శాసనసభ వ్యవహారాల, ఆర్థిక శాఖా మంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా సలహా తీసుకునే దానికి ఏమాత్రం అభ్యంతరం లేదు. ఏ ప్రత్యేక హోదా మనకి రావలసి ఉందో దానిని వదిలిపెట్టేసి, ప్యాకేజ్ కావాలని తీసుకొని, వచ్చిన ప్యాకేజ్‌కు అది ఏం ప్యాకేజ్ వచ్చిందో వారికి తెలుసు. దానివల్ల ఇక్కడ తీర్మానం చేసి, స్టేట్‌మెంట్స్ ఇచ్చి, అక్కడ వీళ్లు ప్యాకేజ్ మాట్లాడి వచ్చిన ఫైనాన్స్ మినిష్టర్ గారిని పొగిడి, ఇవన్నీ చేసిన తరువాత ఎంతో డ్యామేజ్ రాష్ట్రానికి చేసి, ఈరోజు ఆ డ్యామేజ్‌ను సునాయాసంగా సులభంగా రాష్ట్ర ప్రజల తరపున మీరు చేయండి అని చెప్పడం భావ్యం కాదని మేము భావిస్తున్నాం. మేము ఖచ్చితంగా కమిటెడ్‌గా ఉన్నాం, మా సభా నాయకుడు గారు చాలా కమిటెడ్‌గా ఉన్నారు. ఈరోజుకు కాదు మేము 2014ఎలక్షన్లు అయిన దగ్గర నుంచి కూడా కమిటెడ్‌గా ఉన్నాం. ఈరోజుకి కమిటెడ్‌గా ఉన్నాం. ఎప్పటికి కమిటెడ్‌గా ఉంటాం. కానీ వాళ్లు ఇన్నిరకాల ఫ్లిప్ ఫ్లాప్‌లు చేసి ఈరోజు చేయాల్సిన డ్యామేజ్ అంత చేసి ఈరోజు సునాయాసంగా అది సలహా కాదు. ఒక ఉచిత సలహా ఇచ్చినట్లుగా ... ఉచితంగా సలహా ఇవ్వడం మాత్రం కరెక్టు కాదని నేను భావిస్తున్నాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు 'ఇప్పుడే సలహా తీసుకుంటారని అన్నారు కదా' అని అన్నారు)

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు గ్రామీణం)ః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ సభ్యుల మాటలు వింటూ ఉంటుంటే సత్యమేవ జయతే నినాదం సాక్షిగా కింద మహాత్మగాంధీ గారి ఆత్మ క్షోభించే విధంగా అన్నీ సత్యదూరమైన మాటలు. ఇదే చంద్రబాబునాయుడు గారు ప్రత్యేక హోదా సంజీవని కాదు. ప్రత్యేకహోదా ఇచ్చిన రాష్ట్రాలు అభివృద్ధి చెందలేదు అని మాట్లాడిన మాట వాస్తవమా కాదా? ఈరోజు మళ్లీ వీళ్లందరు కలిసి మేమందరం కూడా చెప్పామని మళ్లీ మోసం చేస్తున్నారు. అంతేకాదు. ఇందాక నుంచి సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి గారు నుంచి వారి మాట్లాడిన ప్రతీ మాట కూడా సత్యదూరమే.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు ఒక మాట చెబితే మాట తప్పరు, మడమ తిప్పరు, దానికోసం పోరాటం సాగిస్తారు. మాట చెబితే అడుగడుగునా మాట తప్పే వ్యక్తి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, వారు విలువలు, విశ్వసనీయత గురించి మాట్లాడుతుంటే చాలా అవమానకరంగా ఉంది. ఒక్కనిమిషం...

(ఈ సందర్భంలో ప్రతిపక్షసభ్యులు సభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు మిగతా సభ్యులు లేచి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

కూర్చో అచ్చెన్నాయుడు గారు .. ఇది కరెక్టు కాదు. రెండు నిమిషాలు మాట్లాడటానికి సమయం అడిగాను. వెయ్యి రూపాయలు పెన్షన్ వచ్చే రోజుల్లో, నేను అధికారంలోకి వస్తే రెండు వేల రూపాయలు పెన్షన్ చేస్తానని శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు చెబితే తెలుగుదేశం పార్టీ నాయకులు గౌ.మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఇది అబద్ధం, ఓట్ల కోసం చెబుతున్నారు. ఇది సాధ్యం కాదని చెప్పి జగన్మోహన్‌రెడ్డిగారి పాదయాత్ర ముగిసిన వెంటనే మా నెల్లూరు జిల్లాలోనే రూ. 2000లు పెన్షన్ అమలు చేశారు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

రాజశేఖర్‌రెడ్డిగారు రూ.200లు పెన్షన్ పెంచితే, జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి కాకముందే చంద్రబాబునాయుడు గారి చేత చేయించారు. మేము రెండువేల రూపాయలు ఉన్న పెన్షన్‌ని మూడు వేల రూపాయల దాకా పెంచుకుంటూ పోతామని చెప్పాం. అదేవిధంగా ఇచ్చిన మాట ప్రకారం రూ.250పెంచాం, మేము చెప్పిన మాటకు కట్టుబడి ఉంటాం.

చిట్టచివరిగా ఒక్క మాట. ప్రపంచంలో అనేక విశ్వవిద్యాలయాలు అనేక అంశాల మీద పరిశోధనలు చేసినప్పుడు ఆ పరిశోధనలు నచ్చినప్పుడు వాళ్లకి డాక్టరేట్ బిరుదులు ఇస్తారు. ఈ ప్రపంచంలో ఏదైనా యూనివర్సిటీ సత్యదూరమైన మాటలు చెప్పే దాంట్లో మోసాలు చేసేదాంట్లో, ప్రజలను వంచించే దాంట్లో డాక్టరేట్ ఎవరికైనా ఇవ్వాలి అంటే నారా చంద్రబాబునాయుడు గారికే ఇవ్వాలి... మోసం, దగా ...

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాల నుంచి లేచి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

మీద్వారా చెబుతున్నాను.... వాస్తవం అధ్యక్షా, ... వెన్నుపోటులు, దగా, మోసం డాక్టరేట్ ఎవరికైనా ఇవ్వాలంటే ...

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాల నుంచి లేచి మా నాయకుడిని వేలు పెట్టి చూపుతూ బెదిరిస్తున్నారు సర్ అని అనసాగారు)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాయింట్ అఫ్ ఆర్డర్ అని అన్నారు)

MR.SPEAKER: I will give the opportunity. Please ....

(బెల్)

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గారు మీరు స్పీకర్ చైర్‌ని అడ్రస్ చేస్తూ మాట్లాడండి. Don't point out the Members. Please ....

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి: అధ్యక్షా, కూర్చోమా (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి). ఇదే శాసనసభలో ఆ పక్కన మేము కూర్చొని ఉంటే ఆ పక్కన నుంచి అచ్చెన్నాయుడుగారు, ఉమామహేశ్వరరావు గారు సాక్షాత్తు ముఖ్యమంత్రి గారు "మావైపు వేలు చూపించి నీ అంతు తేలుస్తా, మీ కథ తేలుస్తానంటే సభ సాంప్రదాయం అనుకున్నారా ..ఒక్కమాట దయచేసి గౌ.మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నా యుడు గారికి వారి 23మంది సైన్యానికి ఒక మాట చెప్పండి. రన్నింగ్ కామెంట్రీ కనుక స్టార్ట్ చేస్తే ఈ పక్క 151 మంది ఉన్నారు.

(ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాల నుంచి లేచి నిలబడి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

దయచేసి రన్నింగ్ కామెంట్రీలు చేయవద్దని చెప్పండి. ... సభ సజావుగా నడవాలి. ప్రజా సమస్యలు పరిష్కారంకి ఈ సభ వేదికగా ఉండాలి. గౌ. ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు ఈదేశానికే ఒక రోల్‌మోడల్‌గా ఈ శాసనసభ ఉండాలి. మేము సహకరిస్తాం. అలాగని సత్యదూరమైన మాటలతో ఇష్టారీతిగా మీరిచ్చిన సమయాన్ని వృథా చేసుకుంటూ వాళ్లు వ్యవహరించడం ఇది సమంజసం కాదు. విలువలకు, విశ్వసనీయతకు, నమ్మకానికి మారు పేరు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిగారు. దగాకి, మోసానికి, వెన్నుపోట్లకి మారు పేరు నారా చంద్రబాబునాయుడు గారు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాయింట్ అఫ్ ఆర్డర్ అని అన్నారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరిః అధ్యక్షా, గిల్లకుండానే, గిల్లి గిల్లించుకునే పరిస్థితిలో ఉన్నాం. మేము గిల్లకుండానే గిల్లించుకునే ప్రయత్నం జరుగుతోంది. దయచేసి ఆలోచించండి.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు మీరు గిల్లితే మేము గిల్లించుకుంటామా అని అన్నారు)

తమరిపైన సత్యమేవ జయతే ఆరిపోయి ఉంది. వీళ్లు మాట్లాడిన మాటలకు అది ఆరిపోయింది. అర్థం చేసుకోండి. వాళ్ల విధానం అంత లోప భూయిష్టంగా ఉంది.

**మ.1.50**

రాష్ట్ర ప్రగతి కోసం, రాష్ట్ర హక్కుల కోసం మీరు ప్యాకేజీ తెస్తారా, హోదా తెస్తారా, మేం సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. మాకు అత్యధిక మెజారిటీ ఇస్తే పార్లమెంట్ సభ్యులను, అసెంబ్లీ సభ్యులను ఇస్తే మేం హోదా సాధిస్తామని చెప్పారు. మీరు సాధించండి. వస్తే సీమాంధ్ర ప్రజలకు మంచి జరుగుతుంది. మేం కాదనడంలేదు.

(మీరు మిత్రపక్షంగా ఉండి తీసుకురాలేదు, మేం ఇపుడు కూడా ఎన్డీయేకు మిత్రపక్షం కాదు అని శ్రీ కోటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః సభ్యులు అంతరాయం కలిగించకుండా కూర్చోవాలి. **Sridhar Reddy garu, let them complete their version.** మీరు కూర్చోండి. వారి వెర్షన్ పూర్తి చేయనివ్వండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, రాష్ట్ర విభజన సమయంలో ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగానే ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి మన్మోహన్‌సింగ్ గారు కేబినెట్‌లో నోట్ పెట్టారు. ఆ తరవాత తిరుపతిలో నిర్వహించిన సభలో మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని ఎన్నికల సమయంలో మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా అయిదు సంవత్సరాలు కాదు, పది సంవత్సరాలు ఇవ్వాలని బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థి శ్రీ నరేంద్ర మోదీగారు చెప్పారు. మేం మిత్రపక్షంగా ఉన్నా అనేకసార్లు అడిగినా కూడా మనకు ప్రత్యేక హోదా ఇవ్వలేదు. ఇపుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మేం అడుగుతూ ఉంటాం, తరచుగా అడుగుతాం అన్నట్లుగానే మేం కూడా అడుగుతూ వచ్చాం. మాకు న్యాయం జరగలేదు సరికదా మనల్ని పూర్తిగా తప్పుదోవ పట్టించారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఆరోజున కేంద్రం నీతి ఆయోగ్ ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వడానికి అంగీకరించలేదని చెప్పారు. నీతి ఆయోగ్ అంగీకరించలేదు కనుక మేం ప్రత్యేక హోదా ఇవ్వలేకపోతున్నాం, అందుకు సరిసమానమైన ప్యాకేజ్ ఇస్తాం, మీకు పూర్తిగా అన్ని విధాలుగా ఎక్కడా లోటు లేకుండా చేస్తామని అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రిగారు చెప్పారు. కావాలంటే ఆ నోట్‌ను కూడా మీద్వారా ముఖ్యమంత్రిగారికి పంపిస్తాను. కానీ ఆ తరవాత ప్యాకేజ్ అమలుకు స్పెషల్ పర్పస్ వెహికల్ పెట్టుకోమని, దానిద్వారా అప్పు తెచ్చుకోమని, మేం తర్వాత చూస్తామని కేంద్రం చెప్పింది. మేం ప్రత్యేక హోదా సాధించలేకపోయాం, మేం ప్రతిపక్షంలోకి వచ్చాం. ఈ పరిస్థితులలో కోరేది ఒకటే, మీరు ప్రత్యేక హోదా సాధిస్తామని చెప్పారు కాబట్టి మీరు సాధించండి, మమ్మల్ని దెప్పిపొడవాల్సిన అవసరం లేదు. మేం ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వవద్దని సూచించలేదని నీతి ఆయోగ్ సభ్యులు వేణుగోపాలరెడ్డిగారు స్వయంగా చెప్పారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్: అధ్యక్షా, ఇంతకు ముందే చెప్పినట్లుగా ఏదో పొరపాటు జరిగింది, మేం పొరపాటు చేశామని వారు ఒప్పుకుంటే ఈ చర్చే ఉండదు. సభా సమయం వృథా అవుతుంది. అది చేయకపోగా ఒకసారి సలహా ఇచ్చినట్లుగా, ఒకసారి ఉచిత సలహా ఇచ్చినట్లుగా, ఒకసారి హేళన చేసినట్లుగా మాట్లాడడం కరెక్ట్ కాదు. ప్రధానమంత్రిగారు భారత పార్లమెంట్‌లో హామీ ఇచ్చినదానిని ఆధారం చేసుకొని 2014లో మార్చి 2, 2014న కేంద్ర కేబినెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని తీర్మానించింది.

తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో జూన్ 2014లో ఏర్పాటైన తరవాత వారు రెండు సంవత్సరాలు ప్రత్యేక హోదా గురించి ఏమీ చేయకుండా తేది.1.9.2015లో శాసనసభలో తీర్మానం చేశారు. This house unanimously resolves to request Government of India to accord Special Category Status. కేంద్ర ప్రభుత్వం మార్చి 2, 2014న మంత్రివర్గంలో తీర్మానం చేస్తే వారేమి లోపల లోపల మాట్లాడుకుంటున్నారో ఎవరికీ తెలియదు. అపుడు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో తెలుగుదేశం నుంచి ఇద్దరు కేంద్రంలో మంత్రులుగా, ఇద్దరు భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారు. మనమందరం వెళ్లి కేంద్రం వద్దకు వెళ్లి ప్రత్యేక హోదా డిమాండ్ చేద్దామని అంటే ఏరోజూ మమ్మల్ని ఆహ్వానించలేదు. మమ్మల్ని అంటరానివారిగా దూరం పెట్టారు. మేం ఎన్నో సార్లు మీకు ఏదైనా అవసరం అనిపిస్తే మేం కూడా కలిసి వస్తాం, రాష్ట్రం తరఫున పోరాడతామని మేం పిలుపునిస్తే 2015 సెప్టెంబర్ వరకు అంటే ఒకటిన్నర సంవత్సరం తర్వాత శాసనసభలో తీర్మానం చేశారు. అంతవరకు ఈ ప్రస్తావనే లేదు. అప్పటికి ప్రణాళిక సంఘంలో ఆమోదం పొంది ప్రత్యేక హోదా పెండింగ్‌లో ఉంది. స్పెషల్ ప్యాకేజ్ ప్రకటించేవరకు అంటే 2016 డిసెంబర్ వరకు కూడా పోలవరం ప్రాజెక్టు ప్రస్తావనే లేదు. అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలు పోలవరం

గురించి అసలు పట్టించుకోకుండా చివరకు వచ్చేసరికి ఇవన్నీ ఎవర్ని మభ్యపెట్టాలని ప్రతి సోమవారం పోలవారంగా మార్చారు? ఇవన్నీ రాతపూర్వకంగా ఉన్నాయి, ఇది మొట్టమొదటి తీర్మానం.

శ్రీ అంబటి రాంబాబుః అధ్యక్షా, సభలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా గురించి తీర్మానం పెట్టారు. అచ్చెన్నాయుడుగారు, బుచ్చయ్య చౌదరి గారు దారినపోయే దానిని తెచ్చి నెత్తిన పెట్టుకున్న విధంగా మరలా గతాన్ని తవ్వి చంద్రబాబునాయుడుగారు చేసిన ద్వంద్వ వైఖరిని విమర్శించేందుకు వారు అవకాశం కల్పించారు తప్ప వారేమి పొందుతున్నారో నాకు అర్థం కావడంలేదు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

**I am not yielding. Please let me complete.** నేను మాట్లాడిన తర్వాత మాట్లాడమనండి. మీద్వారా నేను ప్రధాన ప్రతిపక్ష నాయకులకు ఒకటి మనవిచేస్తున్నాను. వారు ముందు ప్రత్యేక హోదా కావాలన్నారు అది అందరికీ తెలిసిన విషయమే. ఆ తర్వాత ప్రత్యేక ప్యాకేజ్ అన్నారు, దానికి ధన్యవాదాలు కూడా చెప్పాను. ఇపుడు మా సభా నాయకుడు దానిని మేం సరిచేస్తున్నామని చెప్పారు. మీరు గతంలో మాకు ప్రత్యేక హోదా వద్దు, మాకు ప్యాకేజ్ కావాలి, ప్యాకేజ్ కావాలన్నారు కాబట్టి దానిని మరలా పక్కన పెట్టి ప్రత్యేక హోదా కావాలని మేం స్టేటెన్ చేస్తున్నామంటే మీరెందుకు మధ్యలో దూరుతున్నారో నాకు అర్థం కావడంలేదు. మీద్వారా ప్రధాన ప్రతిపక్ష నాయకుడికి విజ్ఞప్తి చేస్తున్నాను. పొరపాటున ప్రత్యేక హోదా వద్దు ప్రత్యేక ప్యాకేజ్ కావాలని అన్నందుకు క్షమించమని ఒక్క మాట ప్రధాన ప్రతిపక్ష నాయకుని చెప్పమనండి. అంతా సర్దుకుంటుంది. అది చెప్పకుండా ఏదోదో చెబితే ఎలా కుదురుతుంది? వారు పెద్దలు, గౌరవనీయులు, చాలా అనుభవం కలిగినవారు కాబట్టి తప్పున తప్పు అని ఒప్పుకుంటే ఏమి కొంపలంటుకుపోతాయో నాకు అర్థం కావడంలేదు. నేను ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజ్ అని ఈ రాష్ట్రానికి అన్యాయం చేశాను, నన్ను క్షమించమని వారు ఓడిపోయిన తర్వాత వారిలో మార్పు వచ్చిందని వారే స్వయంగా చెబితే వారికి బ్రహ్మాండమైన క్రేజ్ పెరుగుతుంది. దానిని ఉపయోగించుకోవడానికి కూడా ఎందుకు సందేహిస్తున్నారో తెలియడంలేదు. నేను పొరపాటు చేశానని, జగన్మోహన్‌రెడ్డిగారు దీనిని సరిచేస్తున్నందుకు సంతోషం, నేను పొరపాటు చేశాను, మీరు సరిచేయండి, మీ వెంట నేను వస్తాను అంటేడ శభాష్ చంద్రబాబు నాయుడు గారూ అని మేం కూడా ఇక్కడ తీర్మానం చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఆ మాట మాట్లాడమనండి. వారు పొరపాటు జరిగిందని చెబితే ప్రజలు క్షమిస్తారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, డిస్టర్బ్ చేయకుండా రెండు నిమిషాలు వినాలి. సభలో రికార్డు కావడానికే చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రకటనలోనే అన్ని విషయాలు క్రోడీకరించారు, ఒక్క విషయం కూడా విడిచిపెట్టలేదు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్

గారు రాజ్యసభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పడం, అప్పటి ప్రధాన ప్రతిపక్షం కూడా మద్దతు తెలపడంతో వెంటనే కేబినెట్‌లో తీర్మానించి ప్రణాళికా సంఘానికి పంపించడం, వెంటనే ఎన్నికలు రావడం పూర్తిగా అందరికీ తెలుసు. అదే ముఖ్యమంత్రిగారి ప్రకటనలో ప్రణాళికా సంఘం ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంలేదని చెప్పి ఆ తరవాత వచ్చిన ప్రధానమంత్రిగారు కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వం, ఉన్న రాష్ట్రాలకు కూడా తీసివేస్తున్నామని ఫైనాన్స్ కమీషన్ చెప్పిందని మనకు చెప్పిన తరవాత ఆ విషయమ్మై శాసనసభలో చాలాసార్లు చర్చ జరిగింది. మీరు రికార్డులను ఒకసారి పరిశీలించండి. ఆరోజున ఉన్న ప్రధానమంత్రిగారు, కేంద్ర ఆర్థికమంత్రిగారు మేం ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంలేదు, మేం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చాం కానీ ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. కానీ మేం ప్రత్యేక ప్యాకేజ్‌కు ఒప్పుకోలేదు. కేంద్ర ఆర్థికశాఖమంత్రిగారి ప్రకటన ఉంది, వారు రాసిన లేఖ కూడా ఉంది. ప్రత్యేక హోదా పదం తప్ప ప్రత్యేక హోదాలో వచ్చే ప్రయోజనాలన్నింటినీ కలిపి మేం మీ రాష్ట్రానికి న్యాయం చేస్తామంటేనే మేం ఆరోజు అంగీకరించామని ధైర్యంగా చెబుతున్నాను. మేమేమీ వెనుకడుగు వేయడంలేదు. ప్రత్యేక ప్యాకేజ్‌కు మీరు ఒప్పుకున్నారు, మీరు మాట మార్చారు, యూ టర్న్ తీసుకున్నారని అంటున్నారు కానీ మేమెక్కడా వెనక్కి వెళ్లడంలేదు.

**2.00 PM**

అధ్యక్షా, మేము ఎక్కడా వెనక్కు వెళ్లడం లేదు. ఆరోజు సాక్షాత్తూ 130 కోట్ల మంది జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక ప్రధాన మంత్రి గారు తప్పు చెబుతారని ఎవరైనా భావిస్తారా? మేము ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వడం లేదు, ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఇవ్వము. ప్రత్యేక హోదా అనే పదం తప్ప అన్ని బెనిఫిట్స్ వచ్చే విధంగా మీకు ప్యాకేజీ ఇస్తామని అంటే అంగీకరించి శాసనసభలో తీర్మానం చేశాము. అది దాపరికం కాదు. మరలా కొద్దిరోజులు అయిన తరువాత అదే ప్రభుత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి గారు, అదే ప్రభుత్వం మీరు స్పెషల్ పర్పస్ వెహికిల్ పెట్టుకోండి మేము డబ్బులు ఇస్తామని అంటే మేము దానికి ఒప్పుకోలేదు. మళ్లీ కొద్దిరోజులు పోయిన తరువాత ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక హోదాను ఎక్స్‌టెండ్ చేస్తూ ఏవైతే బెనిఫిట్స్ ఉన్నాయో అవన్నీ కల్పిస్తే ఆరోజు ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు. శాసనసభకు తెలుసు.

(ఈ సందర్భంలో శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

అధ్యక్షా, వారికి తరువాత అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్: అచ్చెన్నాయుడు గారూ కూర్చోండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ఎప్పుడైతే ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చి మనకు ఇవ్వం అని అన్నారో అప్పుడు కేంద్ర ప్రభుత్వంతో తగాదా పడ్డాము. తగాదా పడటమే కాదు, చివరి బడ్జెట్‌లో ప్రత్యేక హోదా అనే ఒక మాట మాట్లాడక పోవడం వలన వెంటనే కేంద్ర ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి మేము పోరాటం చేశాము.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు 'ఆహా.. ఓహో.. అబ్బో..' అన్నారు)

మీరు ఓహో అన్నా, ఆహా అన్నా ఆంధ్రప్రదేశ్‌కు తెలుసు. ఈరోజు రాజకీయంగా....

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః అచ్చెన్నాయుడు గారూ కూర్చోండి.

(శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మరియు శ్రీ ఆదిమూలపు సురేష్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః అచ్చెన్నాయుడు గారూ, మీ అభిప్రాయం చెప్పారు గదా, కూర్చోండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(మైకు లేకుండా)ః అధ్యక్షా, నేను మీద్వారా సభకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియచేస్తున్నాను. రాజకీయంగా ప్రత్యేక హోదా గురించి కేంద్ర ప్రభుత్వంతో మేము పోరాటం చేశాము.

(శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః అచ్చెన్నాయుడు గారూ కూర్చోండి. శ్రీనివాస్ గారూ చెప్పండి.

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావుః అధ్యక్షా, వాస్తవం సార్.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః సార్, ఒక్క నిమిషం.

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావుః అధ్యక్షా, వాస్తవం ఏమిటంటే ఆనాడు అరుణ్‌జైట్లీ గారు, సుజనా చౌదరి గారు స్టేట్‌మెంటు ఇచ్చారు. ఆరోజు నేను సిట్టింగ్ ఎంపీని. తెల్లవారి నేను విశాఖపట్టణంలో

ప్రత్యేక హోదా కోసం, రైల్వే జోన్ కోసం ధర్నా చేస్తే.... మాజీ సీఎం గారు ఇప్పుడు సభలో లేరు. నేను ఆరోజు రిజైన్ చేస్తానంటే రిజైన్ చేయవద్దని కోప్పడిన మాట వాస్తవమా, కాదా మాజీ సీఎం గారు చెప్పాలి.

(సభలో అధికార పక్ష సభ్యుల నవ్వులు)

ఆరోజు నేను అధికార పక్ష ఎంపీగా ఉన్నాను. ఎందుకు యూటర్న్ తీసుకున్నారో కూడా చెబుతాను. జగన్మోహన్ రెడ్డి గారు ప్రత్యేక హోదా కోసం 13 జిల్లాలు తిరుగుతున్నారు, ఆయనకు మైలేజ్ పెరుగుతోంది, ప్రత్యేక హోదా కోసం అడిగితే ఆంధ్ర యూనివర్సిటీలో ప్రొఫెసర్ ప్రసాదరెడ్డి అని... సభలో ఆనాటి ఎడ్యుకేషన్ మినిస్టర్, ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు సభలో లేరు... ప్రసాదరెడ్డి గారి మీద కేసు కూడా పెట్టించారు. ప్రతిపక్ష నాయకుడు మీటింగు పెడితే ప్రసాదరెడ్డి ఏ విధంగా అడుగుతాడని అన్నారు. జగన్మోహన్ రెడ్డి గారికి మైలేజీ పెరుగుతుందని, మైలేజీ కోసం యూటర్న్ తీసుకున్నారు. అచ్చెన్నాయుడు గారు నోరు ఉంది కదా అని అరిచేస్తే అది వాస్తవం కాదు. ఇందాక అంబటి రాంబాబు గారు కరెక్టుగా చెప్పారు. మనం తప్పులు చేస్తాము. మనం మనుష్యులమే. మనమేమీ దేవుళ్లము కాదు. ముందు ప్రత్యేక హోదా ఇవ్వనన్నారు. ప్యాకేజీ అన్నారు. దానికి ఒప్పుకున్నారు. ఎంతో కొంత వస్తుందని అనుకున్నారు. కానీ నేను ఆరోజున ఒప్పుకోలేదు. నేను ఒక్కడినే తిరగబడ్డాను. ఆరోజున నిరాహారదీక్ష చేస్తే నన్ను రాజీనామా చెయ్యి, బైఎలక్షన్ పెడతామని నామీద కోప్పడి ఐదు గంటల్లోనే ఆరుసార్లు సీఎం పేషీ నుంచి ఫోన్లు చేయించి నాతో నిరాహార దీక్ష ఆపుచేయించారు. వెంకయ్యనాయుడు గారు ఫోన్ చేయించారు. సుజనా చౌదరి గారు ఫారిన్‌లో ఉంటే వారిచేత ఫోన్ చేయించి నువ్వు ఒక్కడివేనా ఎంపీవి, మిగిలిన వారు ఎంపీలు కాదా అని చెప్పారు. అదంతా జరిగిపోయింది.

అంబటి రాంబాబు గారు చెప్పినది కరెక్ట్. తప్పులు ఎవరైనా చేస్తారు. మనమేమీ దేవుళ్లము కాదు. ఆరోజు తప్పు జరిగింది. జగన్మోహన్ రెడ్డి గారు ఆనాటి నుంచి ఈనాటి వరకూ ప్రత్యేక హోదా వస్తుందో, రాదో తరువాత సంగతి. ఆయన ఏమాట చెప్పారో దానికి కట్టుబడి ఉన్నారు. ఆయన వెనకాల తిరిగే వాళ్ల మీద కేసులు పెట్టారు. ఇప్పటికీ కూడా ఆయన అదే మాటకు కట్టుబడి ఉన్నారు. కానీ మరలాదానిని హేళన చేసే విధంగా మనం తప్పు చేసి మాట్లాడటం కరెక్టు కాదు. ఇందాక చెప్పాను. ప్రజలు ప్రత్యేక హోదా ఒకటే కాదు, మ్యాండేట్ ఇచ్చి కూడా మనం 5 సంవత్సరాలు ఒక వర్గానికే మేలు చేశాము, మిగిలిన వర్గాలు విస్తరించాము కాబట్టే 151 సీట్లు జగన్మోహన్ రెడ్డి గారికి ఇచ్చారు. ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకోవాలి. చంద్రబాబు నాయుడు గారు వయస్సులో, అనుభవంలో పెద్దలు (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి), సార్ మీమీద రెస్పెక్ట్‌తో మాట్లాడుతున్నాను. ఇన్సల్ట్ చేయాలని కాదు. సార్, మీరు తప్పనిసరిగా ఆత్మ పరిశీలన చేసుకోండి. ప్రక్కనున్న వాళ్ల మాట వినవద్దు. ప్రక్కన ఉన్న వాళ్లు

మిమ్మల్ని misguide అప్పుడు చేశారు. ఇప్పుడు కూడా misguide చేస్తున్నారు. దయచేసి వాళ్ల మాటలు నమ్మవద్దని తెలియచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నవ్వులు)

(ఈ సందర్భంలో శ్రీ సీదిరి అప్పలరాజు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

శ్రీ సీదిరి అప్పలరాజు: అధ్యక్షా, 2014 మార్చి, 2వ తేదీన అప్పుడున్న కేంద్ర ప్రభుత్వం, యూపీఎ ప్రభుత్వం ఒక తీర్మానం పాస్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తున్నామని తీర్మానం చేసింది. అదే సమయంలో దానిని ప్లానింగ్ కమీషన్‌కు పంపించి ఇంప్లిమెంటు చేయండి అని రిజల్యూషన్ ఇచ్చింది. దాని అర్థం దాని తరువాత వచ్చిన ప్రభుత్వం దానిని ఆనర్ చేయాలి. అంటే మనకు 2014, జూన్ 7వ తేదీన తరువాత వచ్చిన ఎన్‌డిఎ గవర్నమెంటు ఆ రిజల్యూషన్‌ని ఆనర్ చేయవలసిన అవసరముంది. ఈ రాష్ట్రంలో ఉన్న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం దానిని సాధించుకోవలసిన అవసరముంది. అప్పటి వరకూ మనకు ప్రణాళిక సంఘము అమలులో ఉన్నది. తేది.01.01.2015 నుంచి నీతి ఆయోగ్ వచ్చింది. అంటే వీళ్లకు ఇంచుమించుగా 7 నెలల సమయముంది. అప్పుడున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని మాకు ప్రత్యేక హోదా ఇవ్వండి అని ఏరోజు కూడా అడగలేదు. ఎప్పుడు వచ్చింది నీతి ఆయోగ్? నీతి ఆయోగ్ వచ్చి ప్రత్యేక హోదా అన్న దానిని మేము ఇప్పుడు ఇవ్వడం లేదు అంటే ఆ ఏడు నెలలు ఏమి చేశారు? ఎవర్ని అడిగారు.

అధ్యక్షా, ఇంకొక విషయం. ప్రత్యేక ప్యాకేజి గురించి మాట్లాడుతూ అచ్చెన్నాయుడు గారు ఒక మాట చెప్పారు. ప్రత్యేక హోదా రాష్ట్రాలకు ఉన్న అన్ని సౌకర్యాలను మీకు ఇస్తున్నాము దానిని ప్యాకేజీ రూపంలో ఇస్తున్నామని అంటే ఒప్పుకున్నామని చెప్పి ఆయన అన్నారు. అధ్యక్షా, ప్యాకేజీలో ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ అన్నీ కూడా 5 సంవత్సరాలకే ఉన్నాయి. రెవెన్యూ డెఫిసిట్ కూడా 5 సంవత్సరాలకే ఉంది. మరి వాళ్ల ఆర్థిక నిపుణులు ఏమి చేస్తున్నారు? మనకు ప్రత్యేక హోదా ఇస్తామన్నది 15 సంవత్సరాలకి. అప్పుడు అడగాలి కదా? అప్పుడు అడగకుండా ఇప్పుడేమో మేము సాధించలేకపోయామని అంటున్నారు. వాళ్లు ప్రయత్నించలేదు అన్న విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈరోజు ఈ సభలో ప్రత్యేక హోదాపైన తీర్మానం చేయడం చాలా సంతోషం. మేము పూర్తిగా ఏకగ్రీవంగా ఆమోదించడానికి అన్ని విధాలుగా

సహకరిస్తామని మీద్వారా ఈ సభకు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ఇక్కడ రెండు, మూడు విషయాలు ప్రజలకు కూడా చెప్పవలసిన అవసరముంది. ఏదైతే ఆరోజు ప్రత్యేక ప్యాకేజీ అని చెప్పారో వీళ్లకు కూడా ఒక ఐడియా ఉండవలసిన అవసరముంది. రేపు మీరు చేసే పోరాటానికి కూడా ఇది ఉపయోగపడవలసిన అవసరముంది. అందుకనే నేను మీదృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, ఆరోజు ప్రత్యేక ప్యాకేజీ ఒప్పుకున్నప్పుడు కూడా చాలా స్పష్టంగా అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి ఇచ్చిన స్టేట్‌మెంటు మీరు చూస్తే "the press note issued by the Ministry of Finance, Government of India on 8-9-2016 states that following the recommendations of the 14th Finance Commission, the class of Special Category States ceases to exist. However, the Central Government has agreed to give a Special Assistance measure for Andhra Pradesh for five years which would make up for additional Central share. The State might have received during these years, i.e. 2015-2016 to 2019-2020 as envisaged in the then Prime Minister's Statement dated 20-02-2014. తేది.20.02.2014 న ఏమి ఇచ్చారంటే on the Floor of Rajya Sabha. For the purpose of Central Assistance, Special Category Status will be extended to the successor State of Andhra Pradesh comprising 13 districts including the four districts of Rayalaseema and three districts of North Coastal Andhra for a period of five years. ఆ స్టేట్‌మెంటు మాత్రమే మేము ఒప్పుకున్నాం తప్ప ఇంకొక దానికి మేము ఒప్పుకోలేదు. పేరు మార్చారు. ఎందుకు మార్చారంటే ఫైనాన్స్ కమీషన్ ఆ పేరు ఇవ్వడం లేదు, స్పెషల్ స్టేటస్ అనే పేరు తీసేశారని చెప్పడం జరిగింది. అది ఎవరు ఇవ్వాలని అంటే **same spirit** మీకు బలం చేకూర్చాలని చెబుతున్నాను. ఫైనాన్స్ మినిస్టర్ గారితో నేను ఆరోజు చెప్పాను. దానికంటే తక్కువ దేనికీ మేము ఒప్పుకోము. ఆరోజు ప్రధానమంత్రి గారు ఏదైతే చెప్పారో, ఆ ప్రధానమంత్రి గారి స్టేట్‌మెంటుకే మీరు కట్టుబడి ఉండాలని చాలా స్పష్టంగా ఇన్సిస్ట్ చేశాము.

**2.10 PM**

ఆరోజు అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన గత ప్రభుత్వంలో ఫైనాన్స్ మినిస్టర్ కావడం, అప్పటి Prime Minister Dr.Manmohan Singh on the Floor of the House మొన్న ఒక ఎంపీగా డిమాండ్ చేశారు. మీరు అడిగారు నేను ఆమోదించాను. మీరు 10 ఏళ్లు అడిగారు మేము 5 ఏళ్లు ఇస్తామని ఒప్పుకున్నాం. కానీ మీరు 10 ఏళ్లు మళ్లీ కావాలంటున్నారు అది కరెక్టు కాదు అంటునే మేము ఒప్పుకుంటున్నాం. మీరు ఎందుకు ఇవ్వరు? ఒక ప్రధానమంత్రిగా ఈ హౌసులో హామీనిచ్చిన తర్వాత ఆ హామీని కాపాడుకోవాల్సిన బాధ్యత, నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఈనాటి ప్రధానమంత్రి మీద ఉంది. ఆరోజు అపోజిషన్ లీడర్‌గా అరుణ్‌జైట్లీ ఉన్నారు. ఆరోజు మీరు అడిగారు మీరు అడిగితే నేను

ఇచ్చాను. ఇప్పుడది నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీమీద ఉందని ఆయనకు చెప్పాను. అలాంటి సందర్భంలో 15 ఏళ్లు అడగలేదు అవన్నీ చెప్పారు. ఇంకొకటి కూడా ఇక్కడ గుర్తు పెట్టుకోవాలి. ఏదైతే ప్లానింగ్ కమీషన్‌కి రెఫర్ చేశారో, ప్లానింగ్ కమీషన్ వారు ఏమన్నారంటే ఇది మాకు సంబంధం లేదు, నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌కి సంబంధం, అక్కడ రెయిజ్ చేయమని తిరిగి పంపించారు. ఆ విషయంలో 29 సార్లు ఢిల్లీకెళ్లాను.

(ఈ దశలో "ధనాన్ని దుర్వినియోగం చేశారు" అని ట్రెజరీ బెంచీల సభ్యులు అన్నారు)

ఎప్పుడు రాజీపడలేదు ఏదీ రాజీపడలేదు. అది గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఆరోజు ఫైనాన్స్ మినిష్టర్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ని చూస్తే, ఇది ఇంపార్టెంట్ ఇష్యూ కాబట్టి I want to straighten అధ్యక్షా అది వాళ్లకు కూడా ఉపయోగపడుతుంది. ఆ రోజు ఫైనాన్స్ మినిష్టర్ మాట్లాడుతూ ఏమన్నారంటే, earlier this month the Centre has released a sum of Rs.1976 crore including Rs.450 crore for the capital of Amaravati and another Rs.350 crore for seven backward districts. Chief Minister Chandrababu Naidu however had been holding out for Special Status insisting that the Centre had given was little అని ఆరోజు కూడా చెప్పించాం. ఇంకొకటి కూడా ఇక్కడ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఒకసారి కాదు రెండుసార్లు కాదు, ఇప్పుడే మా డిప్యూటీ లీడర్ చెప్పారు. చివరిగా, మేము పోరాటం చేశాం. రాజకీయంగా మేము నష్టపోయినా రాష్ట్రం కోసం పోరాటం చేశాము ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు దీనిపైన ఇంకా కాంట్రవర్సీకి పోదల్చుకోలేదు. మీరు ఇప్పుడు ఒక మాట అన్నారు చాలా సంతోషం. There is a Committee. మేము ఆరోజు ఒక కమిటీని వేసి ఈ హక్కులను కాపాడుకోవడానికి మేము ఎప్పటికప్పుడు ఫైట్ చేశాం. ఈరోజు మీరు ముందుకొచ్చారు. చాలా సంతోషం. మీరు ఆరోజు హామీనిచ్చారు. మాకు ఇరవై ఇరవైరెండు మంది ఎంపీలను గెలిపించండి మేము ప్రత్యేక హోదాను తెస్తామని మీరు చెప్పారు. మీకు 22 మంది ఏంపీలను గెలిపించారు. మీరు సాధించమని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ : అధ్యక్షా గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు చెబుతున్నారు గానీ, దీంట్లో కొంత క్లారిటీని ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇవన్నీ కూడా గౌరవ ప్రతిపక్ష నాయకుడు గారు ఎప్పటి నుంచి చెబుతున్నారు? 08.09.2016 తర్వాత జరిగింది చెబుతున్నారు. సీక్వెన్స్ ఆఫ్ ఇవెంట్స్ ఏమిటి? 02.03.2014 నాడు ప్రధానమంత్రి గారు పార్లమెంటులో స్టేట్‌మెంట్‌నిచ్చారు. ఆ తర్వాత ఇమ్మీడియట్‌గా కేబినెట్‌కి దానిని పంపించారు. కేబినెట్ తర్వాత వెంటనే ప్లానింగ్ కమీషన్‌కి

పంపించారు. ప్లానింగ్ కమీషన్ ఎంతవరకు ఉంది అధ్యక్షా? 2015వ సంవత్సరం ప్రారంభం వరకు ప్లానింగ్ కమీషన్ ఉంది. మరి ఒకటిన్నర సంవత్సరం ఏమి జరిగింది? ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసింది? అనే దాని గురించి మనం ప్రస్తావిస్తున్నాం. చివరకు ఎన్నోసార్లు జగన్‌మోహన్‌రెడ్డిగారు అప్పట్లో చెబితే, అప్పుడు వాళ్లు హెకిలిస్తూ హేళన చేస్తూ మీరు ట్యూషన్ పెట్టించుకోండని చెప్పిన మాటను కూడా ఇదే అసెంబ్లీ సాక్షిగా మీకు ఈరోజు గుర్తు చేస్తున్నాను. ఆరోజున కూడా మేము తెలియపరిచినాము. 14వ ఆర్థిక సంఘం ఎక్కడైనా గానీ ప్రత్యేక హోదా ఇవ్వకూడదని కామెంట్ చేయలేదు. వాళ్లేమన్నారంటే డెవల్యూషన్ చేసేటప్పుడు ప్రత్యేక హోదా రాష్ట్రాలకు నాన్-ప్రత్యేకహోదా రాష్ట్రాలకు వ్యత్యాసం లేకుండా మా పని మేము చేస్తున్నామని చెప్పారు. అది వెరీ క్లియర్‌గా తెలియపరిచినా కూడా వాళ్లు ఒప్పుకోలేదు. ఒప్పుకోకపోగా 08.09.2016 సంవత్సరంలో అర్ధరాత్రి ప్యాకేజీకి ఒప్పుకున్న తర్వాత ప్రెస్ వాళ్లకు దిల్లీలో సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి గారు చెప్పిన మాట ఏమంటే, ఎవరు ఏ తల్లైనాగానీ ఏ అత్తైనా గానీ మగ బిడ్డను కంటే వద్దంటారా అన్న మాటను కూడా ఈరోజున నేను గుర్తు చేస్తున్నాను. అంటే వాళ్లు అంత ప్యాకేజీకి కమిటై ఇక్కడికి వచ్చి ఇక్కడ స్టేట్‌మెంట్లిచ్చి తీర్మానాలు చేసి చివరకు ఒక్క భారతదేశంలోనే కాదు యావత్ ప్రపంచంలోనే నరేంద్రమోదీ గారంత గొప్ప వ్యక్తి, రాజకీయ నాయకుడు లేడని చెప్పిన లెజిస్లేటివ్ కౌన్సిల్ క్లిప్పింగ్స్‌ని కూడా ఒక్కసారి చూడొచ్చు. ఈ మధ్య కాలంలోనే అప్పటి ముఖ్యమంత్రిగారు ఏమన్నారు? అప్పటి ప్రతిపక్షనాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు ప్రత్యేక హోదా అంటూ వస్తే పరిశ్రమలు వస్తాయి, ఇన్సెంటివ్స్ ఉంటాయని చెబితే ఢిల్లీలో ఛాలెంజ్ చేసి అందరి ఎదురుగా ప్రెస్ సాక్షిగా **show me one State where any development has taken place** అని చెప్పినది కూడా ఈరోజు నేను గుర్తు చేస్తున్నాను. అప్పటికి మేము చెప్పాము. హిమాచల్‌ప్రదేశ్‌కి, ఉత్తరాంచల్‌కి పరిశ్రమలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎందుకుపోయి అక్కడ కొండ ప్రాంతంలో పరిశ్రమలను పెట్టారు? ప్రత్యేకహోదా ఉండబట్టే కదా అంటే దానికి కూడా **come on show me where Uttanchal show me where Himachal Pradesh** అని అన్నది కూడా మేము ఈ రోజున గుర్తు చేస్తున్నాము.

ఈరోజు సునాయాసంగా ఇవన్నీకాకుండా మాది పొరపాటు జరిగిపోయింది, మేము పొరపాటు చేశాము, పొరపాటు చేసినందున రాష్ట్రం అధోగతిపాలైయ్యింది, ఇప్పుడైనా గానీ మీకు మ్యాన్‌డేట్ వచ్చింది కాబట్టి మీరు చేయండి మేము మీతోబాటు తోడుంటామంటే అది బాగుంటుంది. కానీ మధ్యలో 2016 వరకు ఏమి జరగనట్లు 2016లోనే ఏదో స్టార్ట్ అయినట్లు చెప్పడం కరెక్టుకాదు. ఈ మధ్య కాలంలో వీళ్లు పాస్ చేసిన రిజల్యూషన్స్ కూడా ఉన్నాయి. బ్రహ్మాండంగా అందరినీ పొగుడుతూ,

అప్పటి ప్రధానమంత్రి గారిని, అరుణ్‌జైట్లీగారిని పొగుడుతూ, శాలువాలను కప్పుతూ, ఎన్ని శాలువాలను ఇక్కడి నుంచి దిల్లీకి తీసుకెళ్లారు. ఎన్ని శాలువాలు, ఎన్ని లడ్లు, ఎన్ని వీణలు. ఆ శాలువాలను కలిపితే ఇంచుమించు కొన్ని బిరువాలకు అవుతాయి. 29 సార్లు దిల్లీకి వెళ్లినా 39 సార్లు వెళ్లినా సాధించింది ఏమిటనే పాయింట్ అని మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి : అధ్యక్షా గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యావాదాలను తెలియజేసే చర్చకు పార్టిసిపేట్ చేస్తూ ఈ ప్రత్యేక హోదా అన్న అంశం ఏదైతే చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారో వాళ్ల పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడారో అన్ని కూడా వినే నేపథ్యంలో ఒక రెండు నిమిషాలు ఆ పాయింట్లకు సమాధానం చెప్పిన తర్వాత దీంట్లోకి ఎంటరవుతాను. ఎలాగు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలియజేసే కార్యక్రమంలో ప్రసంగిస్తున్నప్పుడు ఏమైనా మాట్లాడొచ్చు. కానీ ఇక్కడ ఒక్క విషయం ఉంది. చంద్రబాబు నాయుడు గారిని సూటిగా అడుగుతున్నాను. తన గుండె మీద తాను చెయ్యి వేసుకుని తన మనస్సాక్షిని తాను అడగాల్సిన ప్రశ్న ఒకటి ఉంది. తాను 2014 జూన్ 7వ తారీకున ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ముఖ్యమంత్రి అనే వ్యక్తి చేయాల్సిన పనులుంటాయి. ఈయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకమునుపే, అప్పటి కేంద్ర ప్రభుత్వం మార్చి 2, 2014 నాడు ప్రత్యేక హోదాను ఇచ్చే నిర్ణయం తీసుకున్నది. కేంద్ర క్యాబినెట్‌లో తీర్మానం చేసి నిర్ణయం తీసుకుంటుంది. ఫలానా రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ఇవ్వాల్నా లేదా అనే అంశం తీసుకునే అధికారం ఉన్నది కేంద్ర క్యాబినెట్‌కి. ఎందుకంటే కేంద్ర కేబినెట్‌కి ప్రధాన మంత్రి గారే అధ్యక్షత వహిస్తారు కాబట్టి. మార్చి 2, 2014న అప్పటి కేంద్ర కేబినెట్ ప్రత్యేక హోదాను విడిపోయిన ఆంధ్రరాష్ట్రానికి ఇవ్వాలని ఆమోదించి, తీర్మానం చేసి ఆదేశాలను అమలు చేయమని ఆదేశాలను జారీ చేస్తూ ప్లానింగ్ కమీషన్‌కి ఉత్తర్వులను పంపించింది. ప్లానింగ్ కమీషన్ అన్నది ఆదేశాలను అమలు చేసే బాడీ. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యింది 2014 జూన్ 7న, ప్రమాణ స్వీకారం చేశారు. ప్లానింగ్ కమీషన్ అన్నది నీతి ఆయోగ్ వచ్చే దాక ఉంది. 01.01.2015 నాడు నీతి ఆయోగ్ వచ్చింది.

**2.20 PM**

అంటే, ఏడు నెలలపాటు దాదాపుగా చంద్రబాబు నాయుడు గారు కేవలం ప్లానింగ్ కమీషన్‌కు వెళ్లి ప్లానింగ్ కమీషన్‌లో ఆల్‌రెడీ పాస్ అయిపోయిన ఆర్డర్స్‌ను అమలుకు నోచుకోవాల్సిన అంశం, కేవలం అమలుచేయండి అని చెప్పి అడగాల్సిన కార్యక్రమం. దీంట్లో ప్రధానమంత్రులతో పనిలేదు. దీంట్లో కేంద్ర కేబినెట్‌తో పనిలేదు. ఇంకొకరితో పనిలేదు. కేవలం ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ప్లానింగ్ కమీషన్

ఆఫీసుకు వెళ్లి, అయ్యా, గతంలోనే కేంద్ర కేబినెట్ ప్రత్యేక హోదాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ జారీ చేసిన ఉత్తర్వులను అమలుచేయడం ఒకటే తరువాయి, అమలు త్వరగా చేయండని చెప్పి ఒక ముఖ్యమంత్రి గారు పోయి ప్లానింగ్ కమీషన్‌ను అడిగితే సరిపోయేది. ఏడు నెలలుగా ఈయన ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఒక్క రోజు కూడా ఈయన ప్లానింగ్ కమీషన్‌కు లేఖ వ్రాసింది లేదు. ఒక్క రోజు ఈయన ప్లానింగ్ కమీషన్‌కు వెళ్లి కలిసింది లేదు. ఒక్క రోజు ప్లానింగ్ కమీషన్‌కు వెళ్లి, అయ్యా, ఇది అమలుచేయండయ్యా అని అడిగిన పాపానే పోలేదు ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. ఈయన గారు మాట్లాడుతూ, ప్రత్యేక హోదా మీద ఈయనకున్న చిత్తశుద్ధిని ఒక్కసారి చూడాలని అంటే, మొట్టమొదట ప్రత్యేక హోదా కావాలని చెప్పి ఈయన సభలో తీర్మానం చేసింది ఎప్పుడో తెలుసా అధ్యక్షా? **01.09.2015** వ తేదీన. అంటే, అప్పటికి ప్లానింగ్ కమీషన్‌లో ఆదేశాల కోసం వెళ్లిన ఆ ఫైల్ పూర్తిగా తెరమరుగైపోయింది. ప్లానింగ్ కమీషన్ కూడా వెళ్లిపోయింది. నీతి అయోగ్ వచ్చేసింది. నీతి అయోగ్ వచ్చిన తరువాత, అది కూడా తొమ్మిది నెలల తరువాత **01.09.2015** వ తేదీ. అంటే ఈ మనిషికి అసలుకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంది, ప్రత్యేక హోదా తెచ్చుకోవాలని ఏ మాత్రం ఈ మనిషికి ఆరాటం ఉందని చెప్పడానికి ఇంతకన్నా వేరే నిదర్శనమే అవసరం లేదు. కేవలం ముఖ్యమంత్రిగా తన బాధ్యతను తాను నిర్వర్తించి ఉంటే, ప్రత్యేక హోదా అనేది మన రాష్ట్రానికి ఈపాటికే వచ్చి ఉండేది. ఈపాటికే లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు వచ్చేవి. ప్రత్యేక హోదాతో రాష్ట్రం ఇవాళ సస్యశ్యామలంగా ఉండేది. ప్రత్యేక హోదా సాధనతో మన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉండేది. అటువంటి కార్యక్రమం ఆనాడు వారు చేయకుండా ఏ రకంగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించినాడు అన్న సంగతి మనమంతా చూశాం.

అధ్యక్షా, ఈ టాపిక్‌లోకి వస్తే, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజలిచ్చిన అధికారంతో ఈ ప్రజాస్వామ్య దేవాలయంలోకి అడుగుపెట్టాం. అందరి అభివృద్ధిని, సంక్షేమాన్ని, చట్టబద్ధపాలనను పెంపొందించేందుకు మనల్ని ప్రజలు ఇక్కడ కూర్చోబెట్టారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా.........

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా..........

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, ప్లీజ్......... మీరు తరువాత మాట్లాడండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు మాట్లాడుతూ, " you are deviating from the agenda" అని ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున్న చీఫ్ విప్ శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి తదితరులతో అనసాగారు)

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: ఇకమీదట in true letter and spirit....... రాజ్యాంగాన్ని.........

(ఈ సందర్భంలో గౌరవ ప్రతిపక్షనాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వారి స్థానంలో నిల్చున్నారు)

ఏమి అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడతారా! (ఆ సందర్భంలో సభా నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్షనాయకుడైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి వైపు చూడసాగారు)

నాకేమి అభ్యంతరం లేదు. లేచి మాట్లాడండి. మాట్లాడండయ్యా. మేం మీ మాదిరి కాదు చంద్రబాబు నాయుడు గారూ. బంగారంగా మీరు మాట్లాడండి. మేం బంగారంగా వింటాం, బంగారంగా సమాధానం చెబుతాం.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తపరిచారు)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, "స్పీకర్ గారు మైక్ ఇవ్వకున్నా, ఆయన చెబితే ఇస్తున్నారు" అని అన్నారు)

మిస్టర్ స్పీకర్: మాట్లాడండి చంద్రబాబు నాయుడు గారూ........

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: జగన్మోహన్ రెడ్డి గారూ, స్పీకర్ గారు ఇవ్వలేదు కాబట్టి మీరు చెబితేనే మాట్లాడే అవకాశం ఇస్తున్నారు కాబట్టి సంతోషిస్తున్నాం. అంటే, దీన్ని బట్టి చూస్తే, హౌస్‌ను మీరే రన్ చేస్తున్నారనే విషయం అర్థమౌతోంది. ఈ హౌస్‌లో senior most ఎమ్మెల్యేను నేను. మీరు గుర్తుపెట్టుకోవాలి. రెండవసారో, మూడవసారో మీరు ఇక్కడకు రావొచ్చునేమోగానీ, నేను ఈ హౌస్‌లో చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను జగన్మోహన్ రెడ్డి గారూ. నేను ప్రతిపక్షంలో ఉన్నాను. అదే విధంగా రూలింగ్ పార్టీలో ఉన్నా. ముఖ్యమంత్రిగా కూడా ఉన్నాను. దాని గురించి వదిలిపెట్టండి.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి దగ్గర డేటా అంతా ఉంటుంది. ఆయన దగ్గర లేకపోయినా సెక్రటేరియట్‌లో మొత్తం డేటా ఉంటుంది. ఆయన ఒక మాట అన్నారు. కేబినెట్ తీర్మానం చేసి ప్లానింగ్ కమీషన్‌కు పంపించారు కాబట్టి మీరు ప్లానింగ్ కమీషన్‌కు వెళ్లిపోతే మొత్తం అయిపోతుందని ఏదో క్రొత్త theory తీసుకువచ్చారు. నాకైతే అర్థం కావడం లేదు. ప్రధానమంత్రి గారే ఒప్పుకోకపోతే, మీ గవర్నమెంట్‌లో ఒక ఆర్డర్ పంపించి నేను పాస్ చేసి ఉంటే ఇప్పుడు మీరు వస్తానే ఆ డిపార్ట్‌మెంట్

యాక్ట్ చేస్తుందా? ఆ మాత్రం common sense కూడా లేకుండా ముఖ్యమంత్రి గారు నా వైపు తప్పును ఎత్తిచూపించడమనేది చాలా దారుణం. మీరు బురద చల్లాలంటే ఏ బురదైనా చల్లవచ్చు. నేను దాని గురించి బాధ పడటం లేదు. అదే సమయంలో మీకు ఏదైతే ప్రత్యేక హోదా అంశంపైన seniority ఉంటే, మీరు నా మీద బురద చల్లితే మీకు ప్రత్యేక హోదా రాదు. ఆ విషయం కూడా మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, 29.05.2014వ తేదీన నేను నేరుగా ప్రధానమంత్రి గారి దగ్గరకు వెళ్లి ఎట్టి పరిస్థితుల్లో మాకు ప్రత్యేక హోదా ఇవ్వాలని ప్రధానమంత్రి గారికి రెప్రజెంటేషన్ ఇవ్వడం, తొమ్మిది మంది కేంద్ర మంత్రులను కలవడం, అదే సమయంలో ఏడు మండలాలు పోలవరం ప్రాజెక్టు పరిధిలో ఉంటే, అది కూడా తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉంటే, మళ్లీ ఒకవేళ రాష్ట్రం గానీ ఏర్పడితే చాలా ఇబ్బందులు వస్తాయి, మళ్లీ అసెంబ్లీలో తీర్మానం పాస్ చేయాల్సి వస్తుందనే ఉద్దేశంతో నేను ఒకటే చెప్పాను. అవసరమైతే నేను ప్రమాణ స్వీకారం కూడా చేయను. ఆ ఏడు మండలాలు చాలా ముఖ్యం, అర్జెంట్‌గా ఆ మండలాలను బదలాయింపు చేయాలని, ఇవ్వాలని చెప్పి డిమాండ్ చేసి కేంద్ర ప్రభుత్వ first Cabinet లో ఆర్డినెన్స్ ద్వారా ఆ ఏడు మండలాలు మనకు వచ్చాయంటే, ఈరోజు పోలవరం సఫలీకృతం అవుతుందంటే, ఆ రోజు ఏడు మండలాలను మన రాష్ట్రానికి తీసుకువచ్చాం తప్ప ఇంకొకటి కాదు.

అధ్యక్షా, ఇంకొకటి మీరు చూస్తే, 29.05.2014వ తేదీన చెప్పాను. 24.06.2014 వ తేదీన మళ్లీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించడం కోసం ప్రధానమంత్రి గారిని కలిశాను.

(ఈ సందర్భంలో ''అందుకు శ్రీ అవంతి శ్రీనివాస్ గారే సాక్ష్యం'' అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు అన్నారు)

12.09.2014వ తేదీన ఏ.పి.కి ప్రత్యేక హోదాపై 14వ ఆర్థిక సంఘాన్ని కలిశాం. 21.11.2014వ తేదీన కేంద్ర హోం మంత్రి గారైన శ్రీ రాజనాథ్ సింగ్ గారిని, బి.జె.పి. జాతీయ అధ్యక్షుడైన శ్రీ అమిత్ షా తదితరులను కలిశాను. 15.01.2015వ తేదీన బడ్జెట్ సమావేశాలు వస్తూవుంటే, మళ్లీ ప్రధానమంత్రి గారిని కలిసి వారికి రిమైండ్ చేశాం.

అధ్యక్షా, నేను ప్రత్యేక హోదా అంశం పైన 29 సార్లు ఢిల్లీకి వెళ్లాను.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున్న సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి గారు మాట్లాడుతూ ''ఏమి సాధించారు'' అని అన్నారు)

ఇప్పుడు ఒక మాట అన్నారు. నేను సాధించలేకపోయానయ్యా. మీరు సాధిస్తారని మీకు ప్రజలు ఓట్లు వేశారు, సాధించండి. నేను కాదనడంలేదే. జగన్మోహన్ రెడ్డి గారి పార్టీకి ప్రజలు 151 మంది ఎమ్మెల్యేలను ఇచ్చారు. అలాగే 22 మంది ఎంపీలను ప్రజలు గెలిపించారు. మీరు సాధిస్తామని అంటున్నారు. సాధించమనే నేను చెబుతున్నాను.

(ఈ సందర్భంలో చీఫ్ విప్ శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ '' మీరు సిన్సియర్‌గా ప్రయత్నం చేయలేదు'' అని అన్నారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..........

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మేం sincere గా ప్రయత్నం చేశాం. ఒక friendly party గా ఉంటూ కూడా మేం విభేదించాం.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున్న సభ్యులు చీఫ్ విప్ శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ''వెళ్లి శాలువలు కప్పి, మొమెంటోలు, బొకెలు ఇచ్చి వచ్చారు'' అని అన్నారు)

ఈరోజు మీరు నా గురించి అంటున్నారు. ఢిల్లీకి పోయి మొమెంటోలు ఇచ్చారు, శాలువలు కప్పారని అంటున్నారు. మీ ముఖ్యమంత్రి గారు ఏమి చేశారు? శాలువలే కప్పుతున్నారు, ఆ మొమెంటోలే ఇస్తున్నారు. ఇది కాదు. రేపు ఐదేళ్లు ఆ విధంగానే ఇస్తే, వాళ్లకు బీరువాలే కాదు, రూమ్‌లు కూడా చాలవు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది శ్రీకాంత్ రెడ్డి గారూ. వేలెత్తి చూపించేటప్పుడు ఒక వేలు మిమ్మల్ని కూడా చూస్తుంటుందనే విషయాన్ని కూడా మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మేం sincere గా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే అంశంపైన ప్రయత్నం చేశాం. మీరు సాధిస్తామని అంటున్నారు. సాధించమని మరొకసారి మీ బాధ్యతను గుర్తుచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.శ్రీనివాసరావు (శ్రీ అవంతి శ్రీనివాస్): అధ్యక్షా.........

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, శ్రీనివాస్ గారూ.......... Yes, Leader of the House.........

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి మాటలు వింటుంటే నిజంగా '' దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా'' ఉంది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి నవ్వులు)

అసలు, అప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదాకు సంబంధించిన అంశంపైన ఆమోదం తెలిపి, ప్రత్యేక హోదాకు సంబంధించి ఇవ్వమని చెప్పి ఆదేశాలు జారీ చేసి, కేవలం ప్లానింగ్ కమీషన్ అనేది ఉత్తర్వులు, ఆదేశాలు అమలు చేసే బాడీ. ఆ బాడీలోకి అంశం వెళ్లినప్పుడు ఆల్‌రెడీ మనకు ప్రత్యేక హోదా వచ్చేసి ఉంది. నాకు ఆశ్చర్యమనేది ఎక్కడ అనిపిస్తుందంటే, ఈయన తరువాత మళ్లీ ప్రధానమంత్రి దగ్గరకు పోయి, ప్రత్యేకహోదా అనేది ఇప్పుడేదో క్రొత్తగా కావాలన్నట్టుగా, కొత్తగా ఇక్కడేదో మళ్లీ కేబినెట్ తీర్మానం ప్రవేశపెట్టి మళ్లీ కొత్తగా ఇవ్వాలన్నట్టుగా ప్రయత్నం చేశారు. ఆశ్చర్యమేమిటంటే, అదే కేంద్ర కేబినెట్‌లో ఇద్దరు మంత్రులు ఈయన పార్టీకి చెందిన వాళ్లు. మళ్లీ బి.జె.పి. అదే ఎన్.డి.ఏ. అదే ప్రభుత్వంలో ఈయనకు సంబంధించిన కేంద్ర మంత్రులు, ఈయన పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు అక్కడ ఉన్నారు. వీరేదో క్రొత్తగా అక్కడకు పోయినట్టుగా మాట్లాడుతున్నారు. మళ్లీ ఇంకో మాట కూడా వారు అంటున్నారు. పోలవరానికి సంబంధించి ఏడు మండలాలను ఇటువైపుకు ఇవ్వకపోతే, నేను ప్రమాణ స్వీకారం చేయనని అన్నట్టుగా అంటారు.

అధ్యక్షా, బాగుంది. మరి ప్రత్యేక హోదా ఏం పాపం చేసింది అధ్యక్షా?

(ఆ సందర్భంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తపరుస్తూ, "షేమ్, షేమ్" అన సాగారు)

నోరు తెరిస్తే సత్యదూరమైన మాటలు. అధ్యక్షా, ఆయన విజ్ఞతకే విడిచిపెడతాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా.........

మిస్టర్ స్పీకర్: ఆయన్ను కంప్లీట్ చేయనీయండి. తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. ప్లీజ్.......

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, సత్యదూరమైన మాటలు.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా....... జగన్మోహన్ రెడ్డి గారూ, మీరు చెప్పండి స్పీకర్ గారికి, మైక్ ఇవ్వమని మీరు రెకమెండ్ చేయండి.

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం జగన్మోహన్ రెడ్డి గారూ.... No, Achannaidu garu, you must withdraw that word. As a Chair, ఇక్కడ స్పీకర్‌గా ..

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అడుగుతున్నాను సార్.

మిస్టర్ స్పీకర్: ఏంటి అడుగుతారు. అంటే, దాంట్లో malafide intention ఏమిటి? సీఎం గారు మీరు ఆయనకు చెప్పండి, మాకు చాన్స్ ఇవ్వమని అని మీరంటున్నారు. ఆయన ఏనాడో

చెప్పారు, full size freedom మీకిస్తున్నాం. మీరు హౌస్‌ను నడపండి అని వారు మొదటి రోజునే చెప్పారు. ఆ విధమైన పరిస్థితి ఇక్కడ రాలేదు.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: నేను అదే అడుగుతున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..... మీరు నన్నడగాలి. అంతేగానీ, సీఎం గారూ, మీరు ఆయనకు చెప్పండి, స్పీకర్ గారిని చాన్స్ ఇవ్వమని అని మీరు చెప్పడమనేది కరెక్టు కాదు.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: నేను అదే అడుగుతున్నాను, అధ్యక్షా....

MR. SPEAKER: No, stop it.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా....

MR. SPEAKER: No, please sit down. No, నాయుడు గారూ కూర్చోండి. మీకు అవకాశం ఇస్తాను. కానీ, ఇది పద్ధతి కాదు. కూర్చోండి. Don't blackmail the Chair. Don't dictate terms to the Chair. Please, కూర్చోండి.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా....

MR. SPEAKER: It is not correct. అది కరెక్టు కాదు. మీకు మాట్లాడే అవకాశం తప్పనిసరిగా ఇస్తాను. అవకాశాలను సభ్యులందరికీ ఇవ్వాలి, ఇస్తాను. But, ఇది కరెక్టు కాదు.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్: కూర్చోండి. నాయుడు గారూ మీకు తప్పనిసరిగా opportunity ఇస్తాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా..........

MR. SPEAKER: Buchaiah Chowdary garu, you are a senior Member, కూర్చోండి. Yes, Leader of the House......

**2.30 PM**

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, వాళ్ల ప్రవర్తన, తీరు చూస్తుంటే ఏ మాత్రం కూడా మార్పు లేదు. నిజంగా ప్రజలు 23 మంది శాసనసభ్యులను ఇచ్చారు అధ్యక్షా రేపు ఎలక్షన్లు వచ్చే నాటికి

13 సభ్య స్థానాలు కూడా రావు అధ్యక్షా. ప్రజలు ఇచ్చిన అధికారంతో ఈ ప్రజాస్వామ్యపు దేవాలయంలోనికి అడుగుపెట్టాను. Thankfully వాళ్లు ఇచ్చిన అధికారం కాదు కాబట్టి మాట్లాడగలుగుతున్నాము. True to the letter and spirit అధ్యక్షా, రాజ్యాంగాన్ని అమలు జరిపే సభగా ఈ శాసనసభను నడపాలని చెప్పి మనస్ఫూర్తిగా ఆశించే మద్దతు ఇచ్చి మిమ్మల్ని ఆ స్థానంలో మేము కూర్చో పెట్టాము. మేము ఆనాడు ప్రతిపక్షంలో ఉండి మాట్లాడాలని కోరినప్పుడు ఏరోజూ మాకు మైకులు కూడా రాలేదు. 67మంది శాసనసభ్యులతో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మా పరిస్థితి అది. ఈరోజు ఆ సంఖ్య 23 మంది శాసనసభ్యులకు పడిపోయినా కూడా, అయినప్పటికీ ఆ ప్రతిపక్ష నాయకులు లేచి నిలుబడుతానే నేను కూర్చున్నాను, ఆయనకు గౌరవం ఇచ్చి మాట్లాడమన్నాను.

(అధికార పక్ష సభ్యులచే సభలో చప్పట్లు )

రాజ్యాంగాన్ని అమలు చేసే ఈ శాసనసభను గౌరవంగా నడపాలని, నీతి వంతమైన పాలనను అందించాలని అందించడంతోపాటు నీతివంతమైన సభను కూడా నడపాలని మనస్ఫూర్తిగా ఆరాట పడుతున్నాము. ఇప్పుడు ఈ సభలో కొలువు తీరిన ప్రభుత్వం అధ్యక్షా, ప్రజలు, దేవుడు మెచ్చిన ప్రభుత్వం. వారు ఇద్దరూ మెచ్చారు కాబట్టే ఈ ప్రభుత్వం ఈ రోజు ఈ సభలోకి అడుగుపెట్ట కలిగింది. వచ్చే అయిదు సంవత్సరాలు కూడా దేవుని ఆశిస్సులతో ఈ ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుంది. అధ్యక్షా, నేను ఎప్పుడు ఎన్నికల్లో ఒక మాట మాట్లాడుతూ ఉండే వాడిని చెడిపోయిన ఈ రాష్ట్ర రాజకీయ వ్యవస్థను మార్చాలి, ఈ రాజకీయ వ్యవస్థ మారాలి అని చెబుతుండే వాడిని. నేను చేసిన 3,648 కిలో మీటర్ల నా పాదయాత్రలో కూడా ఇవే మాటలే గట్టిగా కూడా చెప్పాను. నేను ఏమి చెప్పానో చిత్తశుద్ధితో మనస్ఫూర్తిగా అదే చేస్తున్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తమ స్థానం నుండి లేచి స్పీకర్ సార్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు)

ఈ మూడు వారాల పాటు జరిగిన పాలన కూడా ఇదే మాదిరిగా జరుగుతుంది. అధ్యక్షా వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు ఎందుకంటే 'కుక్కతోక వంకర' అన్న చందంలాగా ఎప్పుడూ అలాగే ఉంటాయి.

గ్రామం నుండి అసెంబ్లీ వరకు చెడిపోయిన ఈ వ్యవస్థను మార్చడానికి అడుగులు వేస్తున్నాము. గత మూడు వారాలుగా ప్రభుత్వాన్ని గమనించిన ప్రతి వారికి అర్థమౌతాయి ఈ

మాటలు. ఏ గ్రామాన్ని తీసుకున్నా కూడా ఇసుక, మట్టి, రేషన్ కార్డు, పెన్షన్, ఇల్లు, కులం సర్టిఫికేట్, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, బీమా, కార్పోరేషన్ల ద్వారా ఇచ్చే సొమ్ము చివరకు మరుగుదొడ్లు కూడా కేవలం గ్రామాల్లో జరుగనున్న అభివృద్ధిని దోచుకోవడమో లేదా లంచం లేనిదే ఏపని జరుగని పరిస్థితి ఉంది. ఈ వ్యవస్థను సర్వనాశనం చేసిన పరిస్థితులు గ్రామ స్థాయిలో కనిపిస్తున్నాయి. అధ్యక్షా ఇటువంటి చెడిపోయిన ఈ వ్యవస్థను పైనుండి కింది వరకు పూర్తిగా మార్చాలని నిర్ణయంతోనే నేను ఇక్కడికి వచ్చాను. కింద నుండి అసెంబ్లీ దాక చెడిపోయిన ఈ రాజకీయ వ్యవస్థను మార్పు తీసుకు రావాలి. ఇదే మాటలను నా 3648 కిలోమీటర్ల పాదయాత్రలో అడిగాను ఆ మాటలు ఇవే. ఎన్నికల సందర్భంలోనూ నేను మాట్లాడిన మాటలు కూడా ఇవే. ఒక్క అవకాశం ఇవ్వండి చెడిపోయిన ఈ వ్యవస్థను మారుస్తాను అని అడిగాను. ఈ రోజు ప్రజలు దీవెనలతోనూ, దేవుని ఆశీర్వాదంతోనూ ఈ రాష్ట్రంలో 151 మంది శాసనసభ్యులతో 22 మంది పార్లమెంట్ సభ్యులతో అధికారంలోకి వచ్చాము. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా కనీ, వినీ ఎరుగని విధంగా 50శాతం ఓట్ షేర్‌తో ప్రజలు దేవుడు ఆశీర్వదించారు. అధ్యక్షా, ఈ అవినీతి, దుర్వవస్థను మార్చి నీతివంతమైన పరిపాలనను అందించాలనే నిర్ణయంతోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాను. చెప్పిన మాటలకు కట్టుబడే జూడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసే దిశగా నిష్టతో అడుగులు వేశాను. ఇంత వరకు ఏ రాష్ట్రంలో కూడా బహుశా ఇది జరుగ లేదు. దేశం మొత్తం మన వైపు చూడాలి transparency అన్నది ఎలా ఉంటుందో దేశానికే చూపించాలని ఆరాటపడ్డాము.

జూడీషియల్ కమిషన్ అన్నది ఒక ప్రభుత్వం వెళ్లి మాకొక జడ్జిని ఇవ్వండి అని చీఫ్ జస్టిస్‌ను అడిగిన పరిస్థితి ఎప్పుడు లేదు. జడ్జిని ఇవ్వడని కోరాము. హై వాల్యూ కలిగిన ఏ టెండరు అయినా కూడా ఆ టెండర్లను నేరుగా జడ్జికే ఇస్తాము. ఎవరైతే జుడిషియల్ కమిషన్‌గా అపాయింట్ అవుతారో ఆ జడ్జి గారిని వారం రోజుల పాటు ఆ టెండర్లను public display లో ఉంచండి ఆపై ఎవరైనా సూచనలు, సలహాలు ఇస్తే తీసుకోండి మాకు వ్యతిరేకులు అయిన పార్టీలు అయినా కూడా, మాకు వ్యతిరేకులు అయిన మనుష్యులు అయినా కూడా అటువంటి సూచనలు, సలహాలు ఇచ్చినట్లైతే తీసుకోండి వారు ఏ సలహాలు ఇచ్చినా కూడా జడ్జి గారు ఆ సలహాలు తీసుకున్న తరువాత ఆ జడ్జి గారు తన దగ్గర ఉన్న టెక్నికల్ టీమ్‌కు అయ్యే ఖర్చును కూడా మా ప్రభుత్వమే భరిస్తుందనిచెప్పి జడ్జిగారికి భరోసా ఇచ్చాము. ఆ జడ్జి గారికి అందిన సూచనలు, సలహాలను తీసుకుని తరువాత ఆ జడ్జిగారు ప్రభుత్వాన్ని పిలిచి తన own wisdom లో ఈ మార్పులు చెయ్యండని, ఈ విధంగా మార్చండి అని ఆ జడ్జి గారు ఏ సూచనలు ఏ సలహాలు ఇచ్చినా ఫర్వాలేదు టెండర్లుకు ముందే ఆ

సూచనలు, సలహాలు చేసిన తరువాతనే టెండర్లకు పోతాము అని చెప్పిన పరిస్థితిని దేశ చరిత్రలో ఎక్కడా లేదు అధ్యక్షా.

(చప్పట్లు )

జుడీషియల్ కమిషన్‌ను వేయమని నిష్టతో అడుగులు వేశాము. పారదర్శక పరిపాలన ఇవ్వాలని నిష్టతో శ్రీకారం చుట్టాము. అధ్యక్షా, రివర్స్ టెండరింగ్ ద్వారా అవినీతి దుబారాలకు అడ్డుకట్ట వేస్తున్నాము. ఇరిగేషన్ దగ్గర నుండి ఏ కాంట్రాక్టు తీసుకున్నా కూడా ప్రాజెక్టులు కట్టడం కాదు అవినీతి కాంట్రాక్టుల ద్వారా వేల కోట్లు సంపాదించుకోవడమనే దుష్ట సంస్కృతిని కూకటివేళ్లతో సహా పెకిలించి వేసేదానికి సన్నాహాలు చేస్తున్నాము. ప్రతి పని మీద అధ్యయనం జరుగుతుంది. Team of Engineers ను వేశాము. ప్రతి వర్క్ మీద అధ్యయనం జరుగుతుంది. అధ్యయనం చేసిన తరువాత ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ రకంగా అంచనాలను పెంచి వేసి ఏ రకంగా tailormade pre-qualification criteria పెట్టి వీళ్లకు కావల్సిన వాళ్లకు నచ్చిన వాళ్లకు మాత్రమే పెంచిన రేట్లతో ఏ రకంగా పనులు అప్పగించారో అన్నది ఆ ఇంజనీర్లు తేలుస్తారు.

**2.40 PM**

తేల్చిన తర్వాత ఆ కాంట్రాక్టర్లను రివర్స్ టెండరింగ్ ద్వారా పబ్లిసైజ్ చేస్తాం. రివర్స్ టెండరింగ్ ద్వారా పబ్లిసైజ్ చేసిన ఆ వర్కులలో కేవలం ప్రి క్వాలిఫికేషన్ క్రైటీరియాను మాత్రం మారుస్తాం. ఎక్కువ మంది వచ్చి ప్రి క్వాలిఫికేషన్ క్రైటీరియాలో పార్టిసిపేట్ చేసే పరిస్థితి క్రియేట్ చేస్తాం. దానివల్ల ఏకంగా 15 నుంచి 20శాతం వరకు వర్కులలో రేట్లు తగ్గుతాయి. ఏ స్థాయిలో అవినీతి జరిగిందీ అన్న సంగతి వేరే ఎవ్వరికీ కూడా చెప్పాల్సిన పని లేకుండా ప్రజలందరికీ కూడా అర్థమయ్యే పరిస్థితి తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తున్నాము.

అధ్యక్షా, ముఖ్యమంత్రులు, ఉద్యోగులు, మంత్రులు ఎవరైనా కూడా కావచ్చు. వీళ్లందరూ కూడా ప్రజా సేవకులు. ప్రతీ ఒక్కరూ నీతివంతంగా ఉండాల్సిందే, అవినీతి అన్నది సహించబోము అని కరాఖండిగా చెబుతున్నాను.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

నీతివంతమైన పాలన అందిస్తేనే పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి జరుగుతుంది. ప్రపంచమంతా కూడా ఇదే చెబుతుంది. Least corrupt nations కు సబంధించి

టాప్-10 లిస్ట్ తీసుకుంటే ప్రపంచ దేశాలు డెన్మార్క్, న్యూజిలాండ్, ఫిన్‌లాండ్, స్వీడన్, సింగపూర్ ఇంకా ఇటువంటి అనేక దేశాలు కనిపిస్తాయి. అక్కడ చూస్తే per capita income, ఎక్కడైతే కరప్షన్ తక్కువగా ఉంటుందో అక్కడ per capita income చాలా ఎక్కువగా, నంబర్ వన్‌గా కూడా కనిపించే పరిస్థితులు ఉన్నాయి. అవినీతిని తుడిచేస్తే అందరి సంపద పెరుగుతుంది. పారదర్శక పాలన ఇవ్వగలిగితే రోల్ మోడల్‌గా నిలుస్తాం. రోల్ మోడల్‌గా దేశానికే కాదు, కరెక్ట్‌గా చేయగలిగితే ప్రపంచాన్ని కూడా మించగలిగే పరిస్థితులు వస్తాయి.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, మనకు 972 కిలోమీటర్ల సముద్ర తీరం ఉంది. రైల్, రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ ఉన్నాయి. వీటిని ఇంకా "transparency" అన్న ఒక పదం తీసుకుని రాగలిగితే అవినీతికి నిజమైన అడ్డుకట్ట వేయగలిగితే అభివృద్ధి అన్నది మన కళ్లెదుటనే కనిపిస్తుంది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

వనరుల దోపిడీని అరికట్టి వనరుల ఉపయోగం దిశగా అడుగులు వేయాలి. నీతివంతమైన రాష్ట్రాన్ని నిర్మించుకుంటేనే ప్రతీ కుటుంబానికి భవిష్యత్తు కూడా ఉంటుంది. దేశమంతా మనవైపు చూసేలా ఈ వ్యవస్థల్లో పూర్తిగా మార్పులు తీసుకుచ్చే దిశగా అడుగులు వేస్తున్నాం.

ప్రత్యేక హోదా ఇవ్వండీ అని ఒకవైపు అడుగుతూనే ఉంటాము. 250 ఎంపీ సీట్లు వచ్చి ఉండుంటే ఈ పరిస్థితి బహుశా ఉండేది కాదేమో. కానీ మన ఖర్మ కొద్ది వాళ్లకు (కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీని ఉద్దేశించి) 353 ఎంపీ సీట్లు వచ్చి, వాళ్లకు సొంతంగానే 303 ఎంపీ సీట్లు వచ్చిన పరిస్థితులు చూస్తున్న నేపథ్యం ఉంది. ప్రత్యేక హోదా అన్నది మన శ్వాస. కాబట్టి దానికోసం కేంద్రం ఇచ్చేదాకా, వాళ్ల మనసులు కరిగేదాకా అడుగుతూనే ఉంటాము. దానికోసం ఒత్తిడి తీసుకొస్తూనే ఉంటాం. కానీ అదే సమయంలో పారదర్శక పాలనతో అవినీతి లేని రాష్ట్రం అనే ప్రత్యేక స్లోగన్‌తో మనకు మనం పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు ఇవన్నీ కూడా ఎక్కువగా మన రాష్ట్రానికి తెచ్చుకునే దిశగా అడుగులు వేస్తూనే ఉంటాము.

అధ్యక్షా, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత 9 సంవత్సరాలుగా చూస్తున్నాము. 3,648 కిలోమీటర్ల నా పాదయాత్రలో కూడా, 13 జిల్లాల్లో సాగిన ఆ పాదయాత్రలో కూడా ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబం పడే కష్టాలను, ప్రతీ రైతు, అణగారిన సామాజికవర్గాలు పడే కష్టాలను, విద్యార్థులు, నిరుద్యోగులు పడే కష్టాలను, పేదింటి అక్కచెల్లెమ్మలు పడే కష్టాలను, చిరుద్యోగులు, చిరు వ్యాపారాలు

చేసుకునేవారు పడే కష్టాలను అన్నీ కూడా దగ్గరనుంచి చూశాను. వీరందరి జీవితాలను మార్చాలన్న పట్టుదలతోనే ఈరోజు నేను ఇక్కడ నిల్చొని ఉన్నాను. ఈ రాష్ట్రంలో ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబం ఏం కోరుకుంటుందో నేను విన్నాను. విన్న తర్వాత మంచి చేయడం కోసమే ఈ శాసనసభలో ముఖ్యమంత్రిగా ఇవాళ నేను మాట్లాడుతున్నాను.

నవరత్నాల అమలుతో ప్రతీ పేదవాడికి, పేదవాడి సంకెళ్లను తెంచాలని చెప్పి ఆరాటపడుతున్నాను. అన్ని సామాజికవర్గాల్లో కూడా వాళ్లు ఆర్థికంగా, సామాజికంగా, వాళ్లందరూ కూడా ఎదిగి, ఆత్మగౌరవంతో జీవించగలిగితే నిజంగా ముఖ్యమంత్రిగా నాకు సంతృప్తి అనేది ఉంటుంది. ఈ దిశగా అడుగులు వేస్తూ సామాజిక న్యాయంలోనే దేశంలోనే నంబరు వన్‌గా ఎప్పుడో చేస్తామన్న మాటలు నేను చెప్పడం లేదు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ ఉన్నవాళ్లు ఇటువంటి మాటలు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ఇప్పుడేం చేస్తావయ్యా అని అంటే ఇప్పుడేం చేస్తారో అన్న మాటలు చెప్పరు. 2029లో ఏమి జరుగుతుంది, 2050లో ఏమి జరుగుతుంది, ఇంకా అవకాశం ఉంటే 2070లో ఏం జరుగుతుందో చెప్పే మాటలు ఇవాళ నేను చెప్పడం లేదు. సామాజిక న్యాయంలో దేశంలోనే నంబర్ వన్‌గా ఎప్పుడో చేస్తామని మాట నేను చెప్పడం లేదు. మంత్రిమండలి ఏర్పాటులోనే దేశ చరిత్రలోనే అత్యున్నత సామాజిక కేబినెట్‌ను ఇచ్చానని చెప్పి గర్వంగా కూడా ఇవాళ నేను చెబుతున్నాను.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

నామినేటెడ్ పదవుల్లోనూ, నామినేటెడ్ వర్కుల్లోనూ రాబోయే రోజుల్లో సామాజిక న్యాయం వర్థిల్లేట్టుగా చేస్తామని చెప్పి గట్టిగా చెబుతున్నాను. నా సొంత సామాజికవర్గాన్నే తగ్గించుకుని మరీ ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారంలోనూ, రాష్ట్ర అధికారంలోనూ వాటా ఇవ్వటం ద్వారా ఒక విప్లవానికి శ్రీకారం చుట్టామని చెప్పి కూడా గర్వంగా ఇవాళ చెబుతున్నాను.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

నామినేటెడ్ పదవుల్లోనే కాదు, నవరత్నాల ద్వారా ఈ రాష్ట్రంలో 90శాతం మంది జనాభాకు సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన న్యాయం అందుతుందని చెప్పి గర్వంగా ఇవాళ నేను చెప్పగలుగుతున్నాను. నవరత్నాలు అమలు ద్వారా అందరికీ విద్యను నినాదంగా కాకుండా ప్రాథమిక హక్కుగా ఏర్పాటుచేస్తామని కూడా గర్వంగా చెబుతున్నాను.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఏ మనిషీ వైద్యం అందక నిస్సహాయంగా చనిపోరాదన్న లక్ష్యంతో గట్టిగా ఈ కార్యక్రమానికి "వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" అని పథకాన్ని పెట్టి గొప్పగా చేయించే కార్యక్రమాన్ని చేస్తున్నాము. అధ్యక్షా, ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తూ గెలిచే వరకూ ఒక మాట, గెలిచిన తర్వాత మరో మాట అన్నట్టుగా కాకుండా, మానిఫెస్టో అంటే ఇంత లావు పుస్తకాలు తీసుకొచ్చి వందల పేజీల పుస్తకాలు పెట్టి ప్రతీ కులానికీ ఒక పేజీని చేర్చి ఎన్నికలు అయిపోయిన తర్వాత ఆ కులంతో పని లేదు, ఆ మానిఫెస్టోతోనూ పనిలేదు అన్నట్టుగా ఆ మానిఫెస్టోను తీసుకొచ్చి డస్ట్‌బిన్‌లో పడేసే పరిస్థితి కాకుండా మానిఫెస్టో అన్నదానికి ఒక అర్థం తెచ్చే విధంగా, అది ఎప్పుడూ కూడా మాకు కనిపించే విధంగా ఉండాలని చెప్పి కేవలం రెండే రెండు పేజీలతో మానిఫెస్టో తీసుకొచ్చాం.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఆ మానిఫెస్టోలో ఏదైతే చెప్పామో, ఈరోజు నా సీఎం పేషీలో, నా సీఎం చాంబర్స్‌లో కూడా నా మేనిఫెస్టో నా కళ్లెదుటనే కనిపిస్తుంది.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

నా కళ్లెదుటనే, నా కళ్లెదుట ఉన్న గోడకు ఇటువైపు ఒక పేజి, అటువైపు ఒక పేజి కనిపిస్తాయి. నేను ప్రతీ రోజూ చూసేటప్పుడు అవి నాకు కనపడాలి. నాకు ఒక్కడికే కనిపించే పరిస్థితి కాదు. మంత్రులందరి చాంబర్‌లో, మంత్రులందరూ కూడా అదే కార్యక్రమం చేస్తున్నారు. మానిఫెస్టో అన్నది వాళ్ల కళ్లముందునే కనిపించే కార్యక్రమం జరుగుతోంది ఈరోజు. మేనిఫెస్టో అన్నది ఒక్క మంత్రులతోనే పరిమితం కాలేదు. ప్రతీ సెక్రటరీకి, ప్రతీ హెచ్‌ఓడికి ఇదే మేనిఫెస్టో వాళ్ల కళ్లెదుటనే కనిపించేట్టుగానే అందరికీ కూడా ఆదేశాలు జారీ చేశాం. మానిఫెస్టో అన్నది చెత్తబుట్టలో పడేసే కార్యక్రమం కాదు.

**2.50 PM**

మేనిఫెస్టో అన్నది ఒక బైబిల్‌గా, ఒక ఖురాన్‌గా, ఒక భగద్గీతగా ఈ ప్రభుత్వం భావిస్తున్నదన్న సంకేతం ప్రతిఒక్కరిలో పోయేటట్లు చేశాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ మేనిఫేస్టో అమలుచేసే కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా కింద ప్రతి రైతుకు పెట్టుబడి రాయితీ కింది, పెట్టుబడి సహాయం కోసం ప్రతి రైతుకు తోడుండే కార్యక్రమం. చెప్పినదానికంటే ముందే

నాలుగేళ్లల్లో తరువాత అని చెప్పాం, రెండవ ఏడాది నాలుగు సంవత్సరాలు అని చెప్పాం, చెప్పినదానికంటే ముందే ఈ ఏడాదే అక్టోబర్ 15 నుంచే అమలుచేస్తామని గర్వంగా చెబుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి సహాయం కింద ఏటా ఒకేసారి వారి పాత అప్పులతో సబంధం లేకుండా unencumbered amount ప్రతి రైతు చేతిలోనూ రూ.12,500 పెట్టబోతున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

బోరువేయడానికి నియోజకవర్గానికి ఒకటి చొప్పున.. ఎన్నికల్లో ఏదైతే మాట చెప్పామో, బోర్లు వేసుకుంటే అప్పులపాలు అయ్యే పరిస్థితి ఏ రైతన్నలకు రాకూడదని, ఏ రైతు కూడా ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి రాకూడదని ఆ బోరు వేస్తూ... వేస్తూ... వేస్తూ... ఆ బోరులో నీళ్లు పడకా...పడకా...పడకా... ఆ రైతన్నలు చివరకు అప్పుల బాధ పెరిగి ఆత్మహత్య చేసుకొనే పరిస్థితులు రాకూడదని అక్షరాలా ఇదే బడ్జెట్‌లో, నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 బోర్లమిషన్స్ కొనమని ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది.

(ట్రెజరీ సభ్యులు బల్లలు చరిచారు)

'సున్నావడ్డీ పథకం', రైతన్నలకు మంచి, మేలు జరగాలంటే రైతన్నలు తీసుకున్న రుణాల మీద సున్నావడ్డీకే రుణాలు ఇచ్చే పరిస్థితి తెరమరుగైన పరిస్థితులు మన రాష్ట్రం మనం చూశాం. సున్నావడ్డీకే రుణాలు ఇచ్చే పథకం రద్దైపోయిన పరిస్థితులు చూశాం. నేను ఈవాళ గర్వంగా చెబుతున్నాను. 'వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం'తో మళ్లీ 'సున్నా వడ్డీ' కే రైతన్నలకు రుణాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని చెబుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

రైతన్నలకు, అక్కచెల్లమ్మలకు వీరిద్దరికీ కూడా 'సున్నా వడ్డీ' కే రుణాలు ఇచ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుడుతున్నాం. 'సున్నా వడ్డీ' కే రుణాలు ఇచ్చే పథకాన్ని చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే రద్దుచేశారు. మే 2016 నుంచి అక్కచెల్లమ్మలకు 'సున్నా వడ్డీ' కే రుణాలు ఇచ్చే పథకాన్ని పూర్తిగా రద్దు చేసిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. దాన్ని చంద్రబాబు

నాయుడు గారి హయాం నుంచి మళ్లీ రాజన్నరాజ్యం దిశ అడుగులు వేస్తూ 'సున్నా వడ్డీ' కే రుణాలు ఇచ్చే పథకాన్ని గొప్పగా శ్రీకారం చుడుతున్నాం.

రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టుకోవాల్సిన అవసరం లేకుండా, ఆ ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టినా కూడా ఇన్సూరెన్స్ రాని పరిస్థితుల్లో బ్యాంకర్ల చుట్టూ తిరిగే పరిస్థితులు పూర్తిగా తెరమరుగయ్యేటట్లు చేస్తున్నాం. రైతులకు సంబంధించిన పూర్తిగా ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే కడుతుంది. ప్రీమియం కట్టడమే కాకుండా రైతులకు సంబంధించిన ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ కూడా ఇక ప్రభుత్వమే వెంటపడి ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ తీసుకొచ్చి రైతన్నలకు పూర్తిగా డిస్ట్రిబ్యూట్ చేసే కార్యక్రమం కూడా చేస్తుందని చెప్పడానికి గర్వపడుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

కరవు, వరదలు వచ్చినపుడు రైతన్నలను ఆదుకునే పరిస్థితులను రైతన్న ఎదురుచూస్తున్నాడు. బాధాకరమైన విషయం ఏమంటే రైతులు ఆదుకొనాలని ఎదురుచూస్తున్నప్పుడు, ఆ ఇన్‌పుట్ సబ్సిడీ వస్తుందని ఎదురుచూస్తున్నప్పుడు, ఆ రైతన్నల పరిస్థితి ఈవాళ ఏమిటో తెలుసా అధ్యక్షా... గత ప్రభుత్వాలు చేసిన, గత ప్రభుత్వంలో పెండింగ్‌లోనున్న ఇన్‌పుట్ సబ్సిడీ అక్షరాలా రెండు వేల కోట్ల రూపాయలు. ఎక్కడైనా కరవు, వరదలు వచ్చినపుడు గత ప్రభుత్వం వెంటనే చేయాల్సిన పని ఏమంటే ఖరీఫ్‌లో రైతన్నలకు నష్టం జరిగితే, రబీ వచ్చేసరికి ఆ రైతన్నకు తోడ్పాటు ఇస్తాం. రబీ వచ్చేసరికి రైతన్నకు ఆదుకోవడం కోసం ఆ రైతన్నకు అండగా నిలుస్తాం ఆ ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం. అటువంటివి ఈ ఐదు సంవత్సరాల్లో చంద్రబాబు నాయుడు గారి పాలనలో ఎప్పుడూ కూడా జరగలేదు. రైతన్నలకు సంబంధించిన సబ్సిడీలు రెండు వేల కోట్ల రూపాయలు అక్షరాలా పెండింగ్‌లో పడిన పరిస్థితులు చూశాం. అధికారంలోకి వచ్చిన ఇరవై రోజులలోపే ఆ రైతులకు సంబంధించిన పెండింగ్ ఇన్‌పుట్ సబ్సిడీ రెండు వేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ సంతకాలు కూడా పెట్టాను అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

అదేమాదిరిగా రైతన్నలకు ఇటువంటి పరిస్థితులు రానేరాకూడదనే ఉద్దేశంతో రైతన్నల కోసం 'ప్రకృతి వైపరీత్యాల నిధి'గా రాష్ట్రప్రభుత్వం నుంచి రెండు వేల కోట్ల రూపాయలు ఈమేరకు మనం పెడితే కేంద్రనుంచి కూడా మరో రెండు వేల కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం వస్తుందని ఆశిస్తూ రెండు వేల కోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వం నుంచి పెట్టాల్సిన 'ప్రకృతి వైపరీత్యాల నిధి'గా రూ.2,000 కోట్లు ఇదే బడ్జెట్ సమావేశంలో పెట్ట రైతన్నలకు తోడుగా ఉండే కార్యక్రమం కూడా చేయబోతున్నాం.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

అదే రకంగా రైతు తన పంటను అయినకాడికి అమ్ముకుంటున్న దుస్థితి నుంచి తప్పించేందుకు, ఏ పంటలకు గిట్టుబాటు ధరలు రాని పరిస్థితుల నుంచి రైతన్నలను ఆదుకునేందుకు ప్రతి రైతన్నకు తోడుగా ఉండేందుకు, రైతన్నల కోసం ఈ బడ్జెట్ సమావేశాల్లోనే రూ.3,000 కోట్లతో పనుల 'స్థిరీకరణ నిధి'ని ప్రవేశపెడుతున్నాం.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఏ రైతన్నలకు కూడా గిట్టుబాటు ధరలు రాకా నష్టపోయే పరిస్థితి ఏ రైతన్నలకు రానీకుండా చేయడం కోసం మా ప్రభుత్వం అన్ని రకాలుగా కట్టుబడివుందని చెప్పడానికి గర్వపడుతున్నాను.

ప్రభుత్వ బడులను ఒకసారి వెళ్లి చూస్తే ఆశ్చర్యం కల్గిస్తున్నాయి. కారణమేమంటే గత ప్రభుత్వంలో ప్రభుత్వ బడులను గొప్పగా నడపాలని ఏరోజూ లేదు. అదే ప్రభుత్వ బడులకు సంబంధించి పుస్తకాలు ఇవ్వాల్సిన సమయంలో పుస్తకాలు అందవు. పుస్తకాలు మామూలుగా స్కూల్స్ తెరిసేసరికే జూన్ మొదటి వారం, రెండవ వారంలోపు కచ్చితంగా కనీసం స్కూల్స్ పుస్తకాలు పిల్లలకు అందాలి. అటువంటిది సెప్టెంబర్ నెల దాటినా కూడా స్కూల్ పుస్తకాలు అందని పరిస్థితి ఆరోజు రాష్ట్రంలో చూశాం.

'మధ్యాహ్న భోజనం' పథకానికి సంబంధించి పిల్లలకు పెట్టే భోజనంలో సరుకులు కొనుగోలు చేసే బిల్లులు ఏకంగా ఆరు నెలల నుంచి, ఎనిమిది నెలలపాటు పెండింగ్‌లో పెట్టిన పరిస్థితులు ఈవాళ చూస్తున్నాం. స్కూల్స్ నడపడం కోసం, ఆ స్కూల్స్‌కు పిల్లలకు సంబంధించిన స్కూల్ యూనిఫాం ఇవ్వాలి. గత సంవత్సరానికి సంబంధించి మూడు జతల బట్టలు కూడా పూర్తిగా ఇవ్వని పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో స్కూల్స్ నడుస్తున్నాయి. స్కూల్స్‌లో టీచర్ పోస్టులు ఉన్నా భర్తీ చేసే పరిస్థితులు ఉండదు. ఇటువంటి స్కూల్స్‌లో కనీస వసతులు లేక బాత్రూంలు అధ్వాన్నంగా ఉన్న పరిస్థితుల్లో బాత్రూంలకు వెళ్ళలేని పరిస్థితుల్లో ఈవాళ స్కూల్స్ ఉన్నాయి. ప్రభుత్వ బడుల రూపురేఖలు పూర్తిగా మార్చబోతున్నామని గర్వంగా ఈవాళ చెబుతున్నాం.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజు అధికారంలోకి వచ్చిన డే వన్ నుంచే ప్రతి స్కూల్‌కు ఫోటోలు తీయమన్నాం. దాదాపుగా నలభై వేల స్కూల్స్ ఉన్నాయి. అన్ని స్కూల్స్ ఫోటోలు తీయమన్నాం. ఫోటోలు తీసిన తరువాత, రెండు

సంవత్సరాలలోపే స్కూల్ ఫోటోలు ఈవాళ చూపిస్తున్నాం, రెండేళ్లలోపే మళ్లీ స్కూల్స్ ఫోటోలు తిరిగి చూపిస్తాం, మార్చిన తరువాత సూపర్‌గా ఉంటాయని నేను ఈవాళ గర్వంగా చెబుతున్నాను. ప్రతి స్కూల్లో బాత్రూంల దగ్గరి నుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు ఏమేమి కావాలో, బాత్రూంలు, నీళ్లు, ఫర్నీచర్, ఫ్యాన్లు మొత్తం ఏమేమి కావాలో అన్నీ కూడా సమకూరుస్తాం. స్కూళ్లను పూర్తిగా ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌గా మారుస్తాం, తెలుగును కంపల్సరీ సబ్జెక్ట్‌గా చేస్తాం. స్కూల్స్‌కు పూర్తిగా ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌గా చేసి గవర్నర్‌మెంట్ స్కూల్స్‌ను ఈవాళ నీరుగారిన పరిస్థితుల నుంచి నారాయణ స్కూల్స్‌కన్నా ఏమాత్రం కూడా తక్కువ లేకుండా చేస్తానని హామీ ఇస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

స్కూల్స్‌ల్లో 'మధ్యాహ్న భోజనం' పథకానికి సంబంధించి నాణ్యతను కూడా పెంచేందుకు ఇదే బడ్జెట్‌లోనే ఆ మేరకు నిధులు కూడా కేటాయిస్తూ నిర్ణయాలు తీసుకొనే కార్యక్రమాలు చేస్తున్నాం .'మధ్యాహ్న భోజనం' పథకం ఈ బడ్జెట్ సమావేశాల్లోనే క్వాలిటీ మార్చిచూపిస్తాం.

అధ్యక్షా, అదేవిధంగా ఈ స్కూల్స్‌కు సంబంధించిన ప్రక్షాళన చేసే కార్యక్రమంలో 'రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్' ను పూర్తిగా గాలికి వదిలేసిన పరిస్థితులు మనకు కనిపిస్తున్నాయి. ప్రతి ప్రయివేట్ విద్యా సంస్థలోనూ పేదలకు 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలి. ఈ ఐదు సంవత్సరాలల్లో ప్రయివేట్ స్కూల్స్‌లకు ప్రభుత్వం అమ్ముడుపోయే పరిస్థితి. ఏ ప్రయివేట్ స్కూళ్లల్లో కూడా 'రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్' ను అమలుచేస్తూ 25 శాతం సీట్లను పేదలకు ఇచ్చే కార్యక్రమం కనీసం ఏ ఒక్క స్కూళ్లో కూడా జరగని అన్యాయమైన పరిస్థితులు ఈ ఐదు సంవత్సరాల్లో జరిగింది. దీనిని పూర్తిగా మార్చబోతున్నాము అని చాలా గర్వంగా చెబుతున్నాను.

(ఈ సమయంలో ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

మ.3.00

రైట్ టు ఎడ్యుకేషన్ యాక్టుని మళ్లీ పునరుద్దరించే కార్యక్రమం చేయబోతున్నాం. ఆ రైట్ టు ఎడ్యుకేషన్ యాక్టుని పూర్తిగా తీసుకువచ్చి ప్రతీ ప్రైవేటు స్కూల్స్‌లోను 25శాతం పేదలకు ఉచితంగా సీట్లు ఇచ్చే కార్యక్రమం ఏదైతే రైట్‌గా ఉందో, ఏదైతే రైట్ టు ఎడ్యుకేషన్ యాక్టులో వచ్చే వెసులుబాటు ఉందో దానిని పూర్తిగా వాడబోతున్నామని చెబుతున్నాను. అదేరకంగా స్కూళ్లకు, కాలేజీలకు సపరేటుగా రెండు ఫీజు రెగ్యులేటరి అండ్ క్వాలిటీ మానిటరింగ్ కమీషన్లు ఏర్పాటు చేయబోతున్నాం. ప్రైవేటు

స్కూల్స్‌లోను, కాలేజీల్లోను ఫీజులు తగ్గించి చదువుల భారం పేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ఏమాత్రం కూడా వారికి భారం లేకుండా తగ్గించే కార్యక్రమం చేస్తూ ఫీజు రెగ్యులేటరీ అండ్ క్వాలిటీ మానిటరి కమీషన్లకు శ్రీకారం చుట్టబోతున్నాం. ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే దానికి సంబంధించిన చట్టాలను కూడా తీసుకువస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజు చదువులకు సంబంధించి 2011 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో చదువు రాని వారి సంఖ్య ఎంత అని చూస్తే అక్షరాల 33శాతం. దేశ సగటున చదువు రాని వారి సంఖ్య ఎంత అని చూస్తే 26శాతం. దీనిని పూర్తిగా మార్చేందుకు మన రాష్ట్రంలో ఈ ఐదు సంవత్సరాల్లో చదువు రాని వారి సంఖ్య ఎంత అని అంటే అది సున్నాకు తీసుకువచ్చే దిశగా అడుగులు వేస్తూ అమ్మఒడి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాం. ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించబోతున్నామని చెబుతూ, జనవరి 26వ తారీఖున రిపబ్లిక్ డే నాడున రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం క్రియేట్ చేసి, 'అమ్మఒడి' పథకం కింద తల్లులు ఎవరైతే బడికి పంపిస్తారో ఆ ప్రతీ తల్లికి జనవరి 26వ తారీఖున ఈ సంవత్సరానికి సంబంధించిన 15వేల రూపాయలు ఆ తల్లి చేతుల్లో పెట్టబోతున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఆ తల్లి చేయాల్సిందలా కేవలం తన పిల్లలను బడికి పంపించడం మాత్రమే... నాలుగు నెలల క్రితం వరకు నాలుగు సంవత్సరాల పది నెలలు చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం... ఎన్నికలకు కేవలం మూడు నాలుగు నెలల ముందు ఏ అవ్వని, ఏ తాతని అడిగిన నీకు పెన్షన్ ఎంతా అంటే వాళ్లు చెప్పే మాటలు రెండే రెండు. ఒకటి (తన చూపుడు వేలిని సభకు చూపిస్తూ) ఇలా చూపిస్తారు వెయ్యి రూపా యలు అని. లేకపోతే అసలు ఇచ్చేవారు కాదు (తన చేతిని ఊపుతూ సభకు) చూపించారు. ఎన్నికలకు మూడు నెలల ముందు నాలుగు సంవత్సరాల పదినెలల పాటు వారి పెన్షన్ ఎంతా అంటే ఇంత అని చెప్పి వేలు ఎత్తి వెయ్యి అని చూపించేవారు. అటువంటివారికి ఎన్నికలకు ముందు వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్‌ను అక్షరాల రెండు వేల రెండు వందల యాభై రూపాయలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న మొట్ట మొదటి నిర్ణయమని చెప్పడానికి గర్వపడుతున్నాను. మాట చెప్పాం మాట ప్రకారం దీనిని మూడు వేల రూపాయలకు పెంచుకుంటూ పోతాం. ప్రతీ సంవత్సరం రెండు వందల యాభై రూపా యలు పెంచుకుంటూ పోతామని ఆ ప్రతీ అవ్వ, ప్రతీ తాతకు తోడుగా మేమున్నామని గర్వపడు తున్నాం.

అదేమాదిరిగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఏదైతే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టామో, ఏదైతే ఎన్నికలప్పుడు చేస్తామని మాట చెప్పామో ఆ ప్రతీ మాటను కూడా అమలు చేసే దిశగా అడుగులు వేస్తూ కూడా ఎన్నికలు వచ్చేంతవరకు అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలనే ఆలోచన చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వానికి ఏరోజు రాలేదు. అంగన్‌వాడీలకు తెలంగాణా కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ జీతం ఇస్తామని ఎన్నికనాడు ఇచ్చిన మాట ప్రకారం పూర్తిగా నెరవేరుస్తూ ఆదేశాలు జారీ చేశాం. తెలంగాణా కన్నా అంగన్‌వాడీలకు, హోంగార్డులకు జీతం పెంచేందుకు ఆదేశాలు జారీ చేశాం. డ్వాక్రా యానిమేటర్స్ చాలీ చాలని జీతాలతో బ్రతుకుతున్న పరిస్థితుల్లో ఎన్నికలకు ముందు మాట ఇచ్చాం. ఆ మాట చెప్పిన ప్రకారం పదివేల రూపాయలు పెంచుతూ ఆదేశాలు జారీ చేశాం. ఎన్నికలప్పుడు మాట ఇచ్చాం. చాలీచాలని జీతాలతో బ్రతుకుతున్న ఆశావర్కర్లకు తోడుగా ఉంటామని చెప్పి మాట ఇచ్చాం, చెప్పిన మాట ప్రకారం ఆశావర్కర్లకు పదివేల రూపాయలు పెంచుతూ ఆదేశాలు జారీ చేశాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

నిజంగా పారిశుద్ధ కార్మికులు చేసే పనిని మామూలుగా ఎవరూ కూడా చేయలేరు. ఆ పారిశుద్ధ కార్మికుల కాళ్లు మొక్కి మనం ఆశీర్వాదం తీసుకోవాలి.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే వాళ్లు చేసే పనులు ఎవరూ చేయలేరు. అటువంటి పారిశుద్ధ కార్మికులు జీతాలు పెంచమని అర్థించిన కూడా కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు. పైగా వాళ్లను తీసేసే కార్యక్రమాలు జరిగిన పరిస్థితులు కూడా మనం చూశాం. మమ్మల్ని తీయవద్దు అని మొరపెట్టుకుంటున్నా కూడా ఏ మాత్రం కనికరం లేని పరిస్థితుల్లో ఔట్‌సోర్సింగ్ పేరుతో ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్లకు దోచిపెట్టే పరిస్థితిని మనం అంతా కూడా చూస్తున్నాం. దానిని మారుస్తూ, ఎన్నికలప్పుడు ఇచ్చిన మాట ప్రకారం పారిశుద్ధ కార్మికులకు మేలు చేసే దిశగా, వారికి తోడుగా ఉండేందుకు వాళ్ల జీతాలను రూ.18,000లకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ మాట నెరవేరుస్తూ ఆర్‌టీసీ కార్మికులను విలీనం చేస్తామని మాట చెప్పాం. విలీనం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పి గర్వంగా ఇదే శాసనసభ ద్వారా చెబుతున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

అదేరకంగా కాంట్రాక్టు ఉద్యోగులుగా ఎవరైతే ఉన్నారో వారిని రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల ప్పుడు చెప్పిన మాట ప్రకారం వాళ్ల క్వాలిఫికేషన్‌ను, సర్వీసును ఈరెండింటిని పరిగణనలోనికి తీసు కుంటూ వీలైనంత మందిని రెగ్యులరైజ్ చేసేందుకు మంత్రులతో కూడిన కమిటీలు ఏర్పాటు చేశామని గర్వపడుతున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా ఔట్‌సోర్సింగ్‌లో ఎవరైతే పనిచేస్తున్న వారి జీతాలు ... ఆశ్చర్యమేమంటే ఔట్‌సోర్సింగ్ అనే పేరు చెప్పి ఇచ్చే జీతాలు తక్కువ కానీ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్‌కి విపరీతమైన మేలు జరుగుతున్నాయి. ఏ స్థాయిలో ఈమేలు జరుగుతున్నాయంటే నేను వేరే చెప్పనవసరం లేదు. బహుశా అందరికీ తెలిసిందే చివరికి ఎలక్ట్రిసిటీ మీటర్ దగ్గర నుంచి డబ్బులు కలెక్టు చేసుకునే కార్యక్రమం. ఏదైతే ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్‌కి ఇచ్చారో వీరికి ఒకమీటర్‌కి రూ.400లు. వాళ్లు ఎంప్లాయ్‌కి ఇచ్చేది రూపాయి, రూపాయిన్నర మిగిలిందంతా వాళ్లింత, పెద్దలింత అని పంచుకుంటారు. ఈ పరిస్థితిని పూర్తిగా మారుస్తున్నాం. ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్‌కి ఎవరైతే ఉన్నారో వారందరిని తీసేయమని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఎంప్లాయిస్ ఎవరైతే ఉన్నారో వాళ్ల బాగోగులు కోసం జీతాలు పెంచేదిశగా చర్యలు తీసుకుంటున్నాం. ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్‌ని ఎవరైతే తీసుకువస్తారో వాళ్లు no profit moto కిందే వచ్చేటట్టుగా చర్యలు తీసుకొని ప్రభుత్వం ఏదైతే ఇస్తుందో నేరుగా ఎంప్లాయ్‌కి చెందేటట్టుగా చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేశామని గర్వపడుతున్నాం.

అదేమాదిరిగా ప్రభుత్వం వచ్చిన ఇరవై రోజుల్లోనే వైద్యం ఖర్చు వెయ్యి రూపాయలు దాటితే నెలకి జీతం నలభై వేల రూపాయలు వచ్చే వాళ్లకి కూడా అంటే సంవత్సరానికి ఐదు లక్షల రూపాయల లోపు ఆదాయం ఉన్న వాళ్లకి ఆరోగ్యశ్రీ వర్తింపచేసే దిశగా అడుగులు వేస్తున్నాం. అదేవిధంగా నెట్‌వర్క్ ఆసుపత్రులకు సంబంధించి రివ్యూ తీసుకుంటే రూ.400కోట్లు పైగా బకాయిలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పి లెక్కలు తేలుతున్నాయి. నెట్‌వర్క్ ఆసుపత్రులకు సంబంధించి వీళ్ల ఇవ్వాల్సిన డబ్బులు నెలల తరబడి పెండింగ్ పెట్టిన కారణంగా ఆరోగ్యశ్రీ సేవలు సరిగ్గా అందని పరిస్థితి ఈరోజు చూస్తున్నాం.

108 నెంబర్ పరిస్థితి చూస్తే, ఇవాళ ఏమి పరిస్థితి ఉందంటే 608 మండలాల్లో ప్రతీ మండలానికి ఒక అంబులెన్సు ఉండి 20ని.ల్లోనే **response time** ఉండి ఏ ఒక్కరికి ఆరోగ్యం బాగోలేకపోతే సేవలు అందించాల్సిన 108 పరిస్థితి చూస్తే అక్షరాల ఆ అంబులెన్స్‌ని తీసుకురావడం కోసం 350కొత్త అంబులెన్సులను కొంటే తప్ప ఆ పరిస్థితి రాదు అని చెప్పి లెక్కలు తేల్చిన నేపథ్యంలో మొత్తం 350 కొత్త అంబులెన్సులు కొనుగోలు చేయమని చెప్పి ఆదేశాలు జారీ చేశామని చెప్పడానికి గర్వపడుతున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

మ.3.10

అదే రకంగా 104 అంబులెన్సులు ఎన్ని ఉన్నాయా అని చూస్తే కనిపించే పరిస్థితి లేదు. ప్రతి మండలానికి 104 అంబులెన్స్ ఒకటి ఉండాలని 650 మండలాలకు 650 అంబులెన్సులు కొనుగోలుచేసేందుకు ఆదేశాలు జారీచేశాం.

(అధికారపక్ష సభ్యుల చప్పట్లు)

వైద్యమండలి మెరుగుపడాలని, వైద్యం ఖర్చు వెయ్యి రూపాయపపలు దాటితే ఆ మొత్తం పేదవారిమీద పడకూడదనే ఈ ప్రభుత్వం ముందడుగు వేస్తున్నది. మెడికల్ అడ్వైజరీ కమిటీలో నిపుణులతో కూడిన డాక్టర్లను సభ్యులుగా చేర్చి ఆ కమిటీకి రెండు నెలల సమయం ఇచ్చి ఆయా జిల్లాలలోని పేరుగాంచిన డాక్టర్లతో మాట్లాడి వారి సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకున్న తరవాత ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎలా మెరుగుపరచాలి, ఏమేమి చర్యలు తీసుకుంటే ప్రజలకు మంచి చేయగలిగేందుకు ఒక రిపోర్టును ఇవ్వమని కోరాం. ఆ కమిటీ సూచనలు, సిఫార్సులకు అనుగుణంగా ఆరోగ్యశ్రీ పథకంకింద వైద్యాన్ని దేశం మొత్తం మనవైపు చూసేలా చేస్తామని ఏమాత్రం సంకోచం లేకుండా తెలియజేస్తున్నాను.

దేశంలో ఎక్కడా ఎపుడూ జరగని విధంగా రాష్ట్ర చరిత్రలో కూడా ఎపుడూ జరగని విధంగా ఇదే సంవత్సరం ఉగాది నాటికి అక్షరాలా 25లక్షల ఇళ్ల పట్టాలు జారీ చేసేందుకు శ్రీకారం చుట్టబోతున్నాం. అందుకోసం బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆవిధంగా నిధులు పూర్తిగా కేటాయించి ఉగాది నాటికి పండుగలాగా చేస్తానని తెలియజేస్తున్నాను. ప్రతి గ్రామంలో ఎంత మంది ఇళ్ల స్థలాలు కావాలో ఆ గ్రామంలోనే వారందరికీ అక్కడే ఇళ్లస్థలాలు కేటాయించి మహిళలు, అక్కచెల్లెళ్లమ్మల పేరుతో అక్కడే రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చేందుకు ఈ సంవత్సరమే శ్రీకారం చుడుతున్నామని తెలియజేస్తున్నాను. మేం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పొందుపరచిన ప్రకారం అగ్రిగోల్డ్ బాధితులకు రూ.1150కోట్లు కేటాయించేందుకు జరుగనున్న బడ్జెట్ సమావేశాలలోనే కేటాయించేందుకు తగిన ఆదేశాలు జారీచేశాను. అక్షరాలా తొమ్మిది లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు మేలు జరుగుతుంది.

అదే మాదిరిగా గాంధీగారి జయంతి అయిన అక్టోబర్ రెండో తేదీన గ్రామ సచివాలయాలు ఏర్పాటుచేసేందుకు అడుగులు వేస్తున్నాం. ఈ వ్యవస్థలో మార్పు రావాలంటే గ్రామ సచివాలయాన్ని, గ్రామ వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి గ్రామంలో వ్యవస్థను పూర్తిగా మార్చి ప్రక్షాళన తీసుకొచ్చే విధంగా అడుగులు వేస్తున్నాం. గ్రామాలలోని లబ్ధిదారులకు మేలు, మంచి జరగాలి, లబ్ధిదారులనుంచి ఏ ఒక్కరూ కూడా లంచాలు తీసుకొనే పరిస్థితి లేకుండా చూడాలి. ఈ దిశగా అడుగులు వేస్తూ గ్రామ సచివాలయాలను అక్టోబర్ రెండో తేదీన ఏర్పాటుచేసి ఆ గ్రామంలోని పది మందికి ఉద్యోగాలు కల్పిస్తూ ప్రారంభించబోతున్నామని గర్వంగా చెబుతున్నాను. ఆగస్టు 15వ తేదీన గ్రామంలోని ప్రతి 50 కుటుంబాలకు ఒకరు చొప్పున అక్షరాలా నాలుగు లక్షల మందిని నియమించి ఒక్కొక్కరికి రూ.5000 గౌరవ వేతనం ఇచ్చి వారిని గ్రామ వాలంటీర్లుగా నియమించబోతున్నాం. ఎక్కడా ఎటువంటి అవినీతి, పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలను డోర్ డెలివరీ చేయబోతున్నామని గర్వంగా తెలియజేస్తున్నాను. వారు అవినీతికి పాల్పడకుండా ఉండేందుకే అయిదు వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తున్నాం. వారు చేయాల్సిన పని కేవలం ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఇంటివద్దనే అందించడం.

ప్రభుత్వం పౌరసరఫరాల శాఖద్వారా అందించే బియ్యం తినే పరిస్థితి లేదు. కిలో బియ్యాన్ని మనం రూపాయికి ఇస్తున్నాం, వారు తిరిగి డీలర్లకే ఏడు రూపాయలకు తిరిగి అమ్ముతున్నారు, ఆ బియ్యం తిరిగి రైస్ మిల్లులకు వస్తుంది, మనమే మరలా ఆ బియ్యాన్ని కొని సరఫరా చేసున్నాం. మనం తినే బియ్యాన్నే కొనుగోలు చేయాలని, ఆ బియ్యాన్ని పూర్తిగా ఫిల్టర్ చేసి, స్క్రీనింగ్ చేసి వాటిని ఐదు కేజీలు, పది కేజీలు, పదిహేను కేజీల ప్యాకెట్లుగా మార్చి వాటిని డోర్ డెలివరీ చేసేందుకు సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి శ్రీకారం చుడుతున్నాం. వేలిముద్రలు పడడంలేదని తిరస్కరించకుండా వారిని వీడియో స్క్రీనింగ్ చేసి లబ్ధిదారులకు సరకులు అందకపోవడం అనేది లేకుండా ప్రతి ఒక్కరికి డోర్ డెలివరీ చేయబోతున్నాం. బియ్యం నుంచి పింఛన్లు, అమ్మ ఒడి, రైతు భరోసా లాంటి ప్రభుత్వం

అందించే పథకాలను నేరుగా డోర్ డెలివరీ చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. వీటిని అమలుచేయడంలో ఎక్కడా ఎటువంటి అవినీతి, అన్యాయం జరగకూడదని స్పష్టంగా ఆదేశాలు ఇస్తున్నాం. ఎక్కడైనా ఎవరికైనా అర్హత ఉండి కూడా లబ్ధి జరగకపోతే, గ్రామ వాలంటీర్లు ఎవరైనా అవినీతికి పాల్పడితే నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికే ఫిర్యాదు చేసేలా కాల్ సెంటర్‌ను ఏర్పాటుచేయబోతున్నాం. ఎవరికైనా అన్యాయం జరిగిందని ఫోన్‌లో ఫిర్యాదు వచ్చి అది నిజమని తేలితే ఆ గ్రామ వాలంటీర్‌ను వెంటనే తొలగిస్తామని గర్వంగా చెబుతున్నాను.

లబ్ధిదారుల కులం, మతం, ప్రాంతం చూడకూడదు, అలాగే రాజకీయ పార్టీలకు చెందినవారని కూడా చూడకూడదని ఆదేశాలు జారీచేస్తున్నాం. ఎన్నికలు అయ్యేవరకు ఆ పార్టీ, మా పార్టీ, ఒకసారి ఎన్నికల పూర్తయిన తరవాత అందరూ మా పార్టీవారే అని భావించమని ఆదేశాలు జారీ చేస్తున్నాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వోద్యోగులకు మధ్యంతర భృతి 27శాతం ఇస్తామని హామీ ఇచ్చాం, ఆ ప్రకారం మధ్యంతర భృతి 27శాతం పెంచుతూ ఆదేశాలు జారీ చేశాం, అది జూలై 1వ తేదీ నుంచి అమలవుతుంది. అదే విధంగా సీపీఎస్‌ను రద్దుచేస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చాను, ఆ దిశగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసేందుకు పరిశీలన చేయవలసిందిగా కమిటీను ఏర్పాటుచేశాను. ఆ విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేస్తున్నామని సగర్వంగా చెబుతున్నాను.

ఇంతకు ముందు చెప్పినట్లుగా నవరత్నాలు మా ప్రభుత్వానికి భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాంటిది. ఆ మాటను నిలబెట్టుకుంటూ పరిపాలన ప్రారంభించాం. నేను గర్వంగా కాకుండా వినమ్రంగా చెబుతున్నాను. మూడు వారాలు తిరగక ముందే మూడింటి రెండు వంతుల వాగ్దానాల అమలుకు సిద్ధం చేశాం. మా పార్టీకి ఓటువేయని ప్రజలను కూడా నిండు మనస్సుతో దీవించాలని కోరుతున్నాను.

**3.20 PM**

అధ్యక్షా, మరొకసారి చెబుతున్నాను. సంక్షేమ పథకాల అమలులో కులం చూడము, మతం చూడము, ప్రాంతాలు చూడము, పార్టీలు చూడము, రాజకీయాలు కూడా చూడమని చెప్పి మరొక్కసారి ఇదే సభ ద్వారా ప్రతీ ఒక్కరికీ తెలియచేస్తున్నాను. ఎంచి చూడగ మనుషులందున మంచి, చెడులు రెండే కులములు అని ఒక మహాకవి గారు చెప్పారు. మంచిని పెంచుతూ చెడును అంటే అవినీతిని, అన్యాయాన్ని ఎవరు చేసినా ఎంతటి వారైనా కూడా సహించేది ఉండదు అని మరొక్కసారి ఈ సభ ద్వారా చెబుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, చివరిగా మరొక విషయం. ఈ రాష్ట్ర విభజన ఎలా జరిగిందో ఎవరు చేశారో అందరికీ తెలుసు. ఆ తరువాత కొత్త రాష్ట్రాన్ని నేనైతేనే అభివృద్ధి చేస్తాను అని చెప్పిన వారు గత 5 సంవత్సరాలుగా ప్రజలందరికీ తెలుసు. అధ్యక్షా, 2014లో మన రాష్ట్రానికి తగిలిన గాయాలు గత 5 సంవత్సరాలుగా మానకపోగా ఆ గాయాల నుంచి గత పాలకులు రక్తం పిండిన పరిస్థితిని కూడా మనమంతా గమనించాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సర్వ నాశనమైపోయింది. ఆస్తులు పోయి అప్పులు పెరిగాయి. రైతు రాష్ట్రం సర్వ నాశనమైపోయిన పరిస్థితులు ఈరోజు మన రాష్ట్రంలో కనిపిస్తున్నాయి. రంగాల వారీగా మనం ఎక్కడ ఉన్నాం, ఆర్థిక పరిస్థితి, అవినీతి కోణం, వ్యవసాయం, పరిశ్రమలు సేవారంగం, చదువులు, ఉద్యోగాలు, నీటి ప్రాజెక్టులు ఇలా ప్రధానంగా 10 అంశాలు తీసుకుంటే రాష్ట్రం ఏ రకంగా వెనుకబాటుకు అన్యాయాలకు గురైందన్న వాస్తవం పత్రాల రూపంలో త్వరలో ప్రజల ముందు ఉంచుతాం. ఇందులో రాజకీయంగా కక్ష సాధింపులు ఎక్కడా లేవు. అవినీతి చేసిన వారికి మాత్రం కచ్చితంగా శిక్షలు తప్పవు అని మాత్రం కచ్చితంగా చెబుతున్నాను.

అధ్యక్షా, పేదలు, పేదలుగా ఉండటానికి వీలు లేదు. చదువుకునే స్తోమత లేని పిల్లలు అంటూ ఉండటానికి వీలు లేదు. స్వాతంత్ర్యం వచ్చిన 72 సంవత్సరాల తరువాత కూడా కొన్ని సామాజిక వర్గాలకు సమానత్వం అందని ద్రాక్షగా మిగలడానికి వీలు లేదు. నా ప్రయత్నం నేను చేస్తున్నాను. సహకరించండి అని ప్రతిపక్షాలను, మీడియాను కొంత మంది ఎల్లో మీడియా కూడా ఉన్నారు కాబట్టి మీద్వారా వాళ్లను కూడా అభ్యర్థిస్తున్నాను. సహకరించకపోయినా నా అడుగులు ముందుకే అని స్పష్టం చేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి కరతాళ ధ్వనులు చేశారు – కొంత మంది అధికార పక్ష సభ్యులు జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు)

MR.SPEAKER: Now, the Government Resolution moved by the Hon'ble Chief Minister is before the House.

Now, the question is:

**" ఒక రాష్ట్రంగా మనం ఎంతటి అన్యాయానికి గురి అయ్యామో ఈప్రకటన ద్వారా ఈసభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మెజార్టీ ప్రజల అభిప్రాయాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా ఈ రాష్ట్రాన్ని దుర్మార్గంగా విభజించారు. ఇలాంటి విభజన వల్ల కొత్త ఆంధ్రప్రదేశ్ ఇటు ఆర్థికంగా, నిప్పుల మీద నడవాల్సి వస్తుందని, ఉద్యోగాల విషయంలో పూర్తిగా నష్టపోతామని, అన్ని రంగాలో నష్టపోతామని తెలిసి కూడా విభజన విషయంలో మొండిగా ముందుకు వెళ్లిన విషయం మన అందరికీ తెలుసు.**

రాష్ట్ర విభజన నష్టాలను ప్రత్యేక హోదా సాధన ద్వారానే అంతో ఇంతో పూడ్చుకోగలుగుతామని, రాష్ట్ర ప్రయోజనాలకోసం ప్రత్యేక హోదా ఇవ్వండి అని ఈ అసెంబ్లీ సాక్షిగా మరోసారి ఎందుకు ఈ తీర్మానం చేయాల్సి వస్తోందంటే.. కారణం గతంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక ప్యాకేజీకి ధన్యవాదాలు చెపుతూ అదేపనిగా ఇదే సభలో గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల.. అయ్యా, మాకు ఆ ప్యాకేజీ వద్దు, హోదయే కావాలి అని మరోసారి ఇదే అసెంబ్లీ నుంచి తీర్మానాన్ని పంపుతున్నాం. గత అయిదేళ్లలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని గత ప్రభుత్వం సరిదిద్దక పోగా, ఆ అన్యాయాలు మరింతగా పెరగటానికి కారణమయింది. కాబట్టే ఈ రోజు మనమంతా ఇంతటి పోరాటాన్ని చేయాల్సి వస్తోంది.

విభజన ఫలితంగా మనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దాదాపు 59 శాత జనాభాను, అప్పు–చెల్లింపు బాధ్యతలను వారసత్వంగా పొందాం. కానీ 47 శాతం ఆదాయం మాత్రమే పొందాం. ఆదాయన్ని, ఉద్యోగాల్ని ఇచ్చే రాజధాని నగరం లేకుండా, అతి తక్కువ మౌలిక సదుపాయాలతో మనవ, ఆర్థిక అభివృద్ధి సూచికల్లో వెనుకబడి వ్యవసాయ రాష్ట్రంగా మిగిలిపోయాం .

2015–2020 సంవత్సరాల మధ్య కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాను పరిగణనలోకి తీసుకున్నాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెవెన్యూ లోటు రూ.22,113 కోట్లు ఉంటుందని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి డివల్యూషన్ తర్వాత రెవెన్యూ మిగులు రూ.1,18,678 కోట్లుగా ఉంటుందని 14వ ఆర్థిక సంఘం అంచనా వేసింది.  వాస్తవంగా గత 5 సంవత్సరాలలో మన రెవెన్యూ లోటు రూ.66,362 కోట్లుకు విపరీతంగా పెరిగింది.  ఇది 14వ ఆర్థిక సంఘం అంచనా వేసిన మొత్తం కంటే మూడు రెట్లు అధికంగా ఉంది.

హైదరాబాదు గత అనేక దశాబ్దాలలో దేశంలోని అనేక ఇతర రాజధాని నగరాల మాదిరిగానే అత్యుత్తమ ఆర్థిక కేంద్రంగా ఆవిర్భవించింది.  ఇందుకు నిదర్శనం 2013–2014 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ నుండి రూ.57 వేల కోట్ల సాఫ్ట్‌వేర్ ఎగుమతులుగా ఉండగా హైదరాబాదు నగరం ఒక్కటే రూ.56,500 కోట్ల ఎగుమతులను అందించింది.  2015–16 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ తలసరి ఆదాయం రూ.14,411గా ఉండగా ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం కేవలం రూ.8,397గా ఉంది.

కొత్త రాష్ట్రానికి ఉన్న సవాళ్లను ఆర్థిక దుస్థితిని దృష్టిలో ఉంచుకుని 5 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని సాక్షాత్తూ పార్లమెంటులోనే ప్రకటన చేశారు. దీంతోపాటుగా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన నష్టాన్ని నేరుగా ఆర్థిక సహాయం చేయడం ద్వారా, అభివృద్ధిపరమైన ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా, రాయితీలు ఇవ్వడం ద్వారా భర్తీ చేస్తామని పార్లమెంటులో చెప్పారు.

అయితే, రాష్ట్రాన్ని విభజించే సమయంలో అధికార పార్టీ, అలాగే ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటులో చేసిన వాగ్దానాలు నెరవేర్చలేదు. ఇది రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక, సామాజిక దుస్థితికి దారితీసింది. విభజన సమయంలో రూ.97,000 కోట్లు ఉన్న మన రాష్ట్ర రుణం 2018-19 నాటికి ఈ 5 సంవత్సరాలలో అత్యధికంగా అక్షరాలా రూ.2,58,928 కోట్లకు ఎగబాకడం చూశాం. రుణంపై వడ్డీ మాత్రమే సంవత్సరానికి రూ.20,000 కోట్లు పైగా ఉంటే, దీనికి అదనంగా అసలు రూపంలో మనం చెల్లించాల్సిన మొత్తం మరొక రూ.20,000 కోట్ల మేరకు ఉంటుంది. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం సంస్థలు వినియోగించుకున్న రుణాల కోసం ఇచ్చిన హామీల రూపంలో భారీ కంటింజెన్సీ లయబిలిటీస్ చెల్లింపు బాధ్యతలు ఉన్నాయి. మరొకవైపు ఉపాధికల్పన సామర్థ్యం గణనీయంగా పడిపోయింది. మన పిల్లలు ఉద్యోగాల అన్వేషణలో ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారు.

ఈ నిరుత్సాహపూరిత పరిస్థితిని పరిశీలిస్తే రాష్ట్రం ఆర్థికంగా, ద్రవ్యపరంగా కోల్పోయిన వాటిని పూరించేందుకు మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రత్యేక హోదా అనేది తప్పనిసరి. ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రానికి అత్యధికంగా గ్రాంటులు లభిస్తాయి. ప్రత్యేక హోదా రాష్ట్రాలకు కేంద్రం నుంచి ఇస్తున్న గ్రాంటులను తలసరి రూ.5,573గా ఉంటే, ఆంధ్రప్రదేశ్‌కు లభిస్తున్న గ్రాంటులు తలసరి కేవలం రూ.3,428 మాత్రమే ఉంది. పైగా ప్రత్యేక హోదా రాష్ట్రాలకు మాత్రమే ప్రత్యేక ఆదాయపు పన్ను మినహాయింపు, జి.ఎస్.టి.కి సంబంధించిన మినహాయింపులు, ఇతర రాయితీలు మొదలైనటువంటి ప్రత్యేక పారిశ్రామిక ప్రోత్సాహకాలను అందిస్తున్నందువల్ల ప్రత్యేక హోదా ప్రాముఖ్యతను సంతరించుకుంది. యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించాలన్నా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దారితీసే సత్వర పారిశ్రామికాభివృద్ధి జరగాలన్నా ప్రత్యేక హోదా ద్వారా వచ్చే ప్రత్యేక ప్రోత్సాహకాలు కీలకం. ప్రత్యేక హోదాతో మాత్రమే మనకు అత్యంత అవసరమైన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, ఫైవ్‌స్టార్ హోటళ్లు, తయారీ రంగంలో పరిశ్రమలు, ఐటీ సేవలు, అత్యుత్తమ విద్యా సంస్థలు, ఇవన్నీ వస్తేనే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.

ఒకవైపు నిజం ఇలా ఉంటే ప్రత్యేక హోదా ఇవ్వకపోవడానికి రకరకాల సాకులు, వదంతులు ప్రచారంలో ఉన్నాయి. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే ప్రత్యేక హోదా ఇవ్వడం లేదనే వాదనలు వినిపించాయి. ఈ వాదనలన్నీ సత్యదూరం. నిజం ఏమిటన్నది మరోసారి అందరి ముందూ ఉంచుతున్నాను. 14వ ఆర్థిక సంఘం గౌరవ సభ్యుడు ప్రొఫెసర్ అభిజిత్‌సేన్ రాసిన లేఖను నేరుగా నేను మీ ముందు ఉంచుతున్నాను. అందులో 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక కేటగిరి హోదా రద్దుకు సిఫారుసు చేయలేదని ఆయన స్పష్టంగా వివరించారు. పరిశీలనార్థం ఈ ప్రతిష్టాత్మక సభ సమక్షంలో నేను ప్రవేశపెడుతున్నాను.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కేటగిరి హోదాను మంజూరు చేస్తూ 2014, మార్చి 02 నాటి కేంద్ర మంత్రిమండలి చేసిన తీర్మానాన్ని గుర్తు చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఆ కాపీని సభ ముందు ఉంచుతున్నాను. ఆ నిర్ణయాన్ని వెంటనే అమలుచేయాలని కూడా నాటి కేబినెట్ ప్రణాళికా సంఘాన్ని ఆదేశించడమయింది. అయితే, గత రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్లానింగ్ కమిషన్‌తో మాట్లాడి అమలు చేయించకపోవడం వల్లనే హోదా అమలు కాలేదు. 1 జనవరి 2015 వరకు. ఆ తర్వాతనే ప్రణాళికా సంఘం రద్దై నీతి ఆయోగ్ ఏర్పడింది.

అనేక ఇతర రాష్ట్రాలు ప్రత్యేక కేటగిరి హోదాను కోరుతున్నాయనే వాదనలు, అభిప్రాయాలు కూడా వినిపించాయి. అందువలన, ఈ అంశంపై నేను మాట్లాడదలుచుకున్నా. విభజన వల్ల నష్టపోయిన రాష్ట్రానికి ఆర్థికంగా, ద్రవ్యపరంగా వచ్చిన ఇబ్బందుల్ని భర్తీ చేయడానికి ప్రత్యేక హోదాను ఇస్తామని ముందస్తు షరతుతో ఒక్క ఆంధ్రప్రదేశ్ తప్ప మరే రాష్ట్రాన్నీ భారత పార్లమెంటులో విభజించలేదన్న విషయం ఇక్కడ మన సభ సభ్యులకు, అటు పార్లమెంటు సభ్యులకు కూడా తెలుసు. అన్ని రాష్ట్రాల నుంచి ప్రాతినిథ్యం ఉన్న పార్లమెంటులో అటు పాలక పార్టీ, ఇటు ప్రతిపక్ష పార్టీకూడా దీనికి మద్దతు తెలిపాయి. విభజన కోరుతున్న రాష్ట్రానికి అత్యధిక ఆదాయాన్ని అందించే రాజధానిని ఇవ్వడం చరిత్రలోనే ఇది మొదటిసారి. ఇదే సందర్భంలో అత్యధిక ప్రజలు, తక్కువ ఆదాయం ఉన్న రాష్ట్రం కాబట్టే న్యాయం చేయడానికి ప్రత్యేక హోదాను ఇస్తామన్నారు.

ఇక్కడే ఒక ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఇటువంటి పరిస్థితులు దేశంలో చూస్తున్నప్పుడు. హోదా ఇస్తామన్న ముందస్తు హామీతో రాష్ట్రాన్ని విభజించి, ఆ హామీని నిలబెట్టుకోలేని ఆ పార్లమెంటుకు, రాష్ట్రాన్ని విభజించే హక్కు ఉండడం న్యాయమేనా అన్న సంశయం అందరికీ కలుగుతుంది.

ప్రత్యేక హోదానే రాష్ట్రానికి జీవనాడి అని స్పష్టం అయిన నేపథ్యంలో రాష్ట్రానికి ఇక జాప్యం లేకుండా ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందిగా 5 కోట్ల ప్రజల తరపున స్టేట్‌మెంట్ ఇస్తూ ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను ."

(Pause)

The motion was adopted and the Resolution was passed.

MR.SPEAKER: Now, the question is:

That the following motion moved by Sri Budi Mutyala Naidu, Government Whip is before the House.

**"That the Members of Fifteenth Andhra Pradesh Legislative Assembly assembled in the First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 14.06.2019."**

(Pause)

The motion of Thanks on Governor's Address has been adopted.

MR.SPEAKER: Now, I would like to present the current session statistics is before the House.

## 15TH ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## STATISTICS FOR THE FIRST SESSION
## FROM 12.06.2019 TO 18.06.2019

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | ::: | 5 |
| 2. | No. of Hours for which the Assembly worked | ::: | 19Hrs. 25Mts. |
| 3. | No. of Speeches made by the Members | ::: | 175 |
| 4. | No. of Statements made by the Ministers | ::: | 1 |
| 5. | No. of Government Resolution adopted | ::: | 1 |

## PARTY POSITION IN THE ASSEMBLY AS ON 18.06.2019

| | | | |
|---|---|---|---|
| 1. | Y.S.R. Congress Party | ::: | 151 |
| 2. | Telugu Desam Party | ::: | 23 |
| 3. | Janasena Party | ::: | 01 |
| | **Total** | ::: | **175** |

**Now, with the consent of the House, I adjourn the House Sine Die.**

**(The House then adjourned Sine Die at 3.26PM)**

**“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”**